ఈ వామదేవ్య గానానంతరము గృహస్థులయిన స్త్రీ పురుషులగు కార్యకర్తలు, సద్ధర్మప్రవర్తకులును, లోకప్రియులును, పరోపకారులైన సజ్జనులును, విద్వాంసులునునగు వారలకును, అట్లే సదా విద్యాభివృద్ధి కొఱకును, అందరి హితముకొఱకును ప్రవర్తించు త్యాగులును, పక్షపాత రహితులును నగు సంన్యాసులకును, నమస్కారముచేసి, ఆసన, అన్న, జల, వస్త్ర, పాత్ర, ధనాదుల దానముచే శక్తికొలది వారిని యుత్తమరీతి సత్కరించవలెను. పిమ్మటఁ జూచుటకు వచ్చినవారినిగూడ సత్కారపూర్వకముగా సాగనంప వలయును. ఇఁక సంస్కార కార్యములఁ జూడఁగోరిన వారు వచ్చినచో వేర్వేరుగాను మౌనముగాను గూర్చుండఁదగును. ఎవ్వరు మాటలాడుటయు సందడిచేయుటయుఁ గూడదు. అందరు ధ్యానావస్థితులును ప్రసన్నవదనులునై యుండఁదగును. విశేషముగ కర్మచేయువారును, కర్మచేయించు వారును శాంతితోడను, ధైర్యముతోను విచారపూర్వకముగాను క్రమముగాను గర్మచేయఁ జేయించఁదగును. ఈ సామాన్య విధి సంస్కారము లన్నిటియందుఁ గర్తవ్యమై యున్నయది.

ఇతి సామాన్యప్రకరణమ్.

యున్నవారనగా న్యూనాతిన్యూనము ౧౬ (పదియారు) సంవ త్సరములు గల కన్యకయు, ౨౫ [ఇరువదైదు] సంవత్సరములు గల పురుషుఁడును అవశ్యముగా నుండఁదగుననుట. ఇంతకంటె నెక్కువ వయస్సుగల వారైయున్నఁ గడుయుత్తమ మనుట స్పష్టము. ఏలయనఁ బదియారవ సంవత్సరమునకు లోఁగా గర్భాశయమున, శిశువు యొక్క శరీరము తగినట్లు వృద్ధి నొందుట కవకాశమును, గర్భధారణ పోషణ సామర్థ్యమును, కదాపి యుండదు. ఇఁక ౨౫ (ఇరువదైదు) సంవత్సరములు లేని పురుషుని వీర్యముకూడ నుత్తమమై యుండదు. ఇందులకు ప్రమాణము:—

పంచవింశేతతోవర్షే పుమాన్నారీతుషోడశే ।
సమత్వాగతవీర్యౌతౌ జానీయాత్ కుశలోభిషక్ ॥౧॥
సుశ్రుతే సూత్రస్థానే. అధ్యాయము. ౩౫.
ఊనషోడశవర్షాయా మప్రాప్తః పంచవింశతిమ్ ।
యద్యాధత్తేపుమాన్ గర్భం కుక్షిస్థః స విపద్యతే ॥౨॥
జాతోవానచిరంజీవేజ్జీవేద్వాదుర్బలేంద్రియః ।
తస్మాదత్యంతబాలాయాం గర్భాధానంన కారయేత్ ॥౩॥
సుశ్రుతే శారీరస్థానే. అ. ౧౦.

ఇవి సుశ్రుతమందలి శ్లోకములు. శారీరక యున్నతి అథవా యవనతియొక్క విధి వైద్యక శాస్త్రమం దున్నట్లు అన్యత్రలేదు. దానిమూల విధాన మనునది వేదారంభమున నిక ముందుకుఁ వ్రాయబడును అనగా నేయే వర్షమం దేయే

ధాతువు ఏయే పరిమాణముగ సమానస్థితినై యుండునో అథవా
వృద్ధి క్షయములఁ బొందునో యను నీ విధానమంత వైద్యక
శాస్త్రమునఁగలదు. కాన గర్భాధానాది సంస్కారము లొన
రించుటయందు వైద్యక శాస్త్రముయొక్క యాశ్రయము
విశేషముగాఁ గొనఁదగును. ఇఁక చూడుడు! విద్వాంసులందరు
యెవరి వచనములఁ బ్రమాణముగా నొప్పుకొనుచున్నారో
యట్టి పరమవైద్యులగు సుశ్రుతాచార్యులు, వివాహ గర్భా
ధానముయొక్క సమయమును గూర్చి, న్యూనాతిన్యూనము
౧౬ సంవత్సరములు గల కన్యయు నిరువదైదు సంవత్సరములు
గల పురుషుఁడును సమర్థులగుదురని వ్రాయు
చున్నారు. ఇరువదైదవ సంవత్సరమున నెంత సామర్థ్యము
పురుషుని శరీర మందుండునో, యంతటి సామర్థ్యమే పదియా
రవ సంవత్సరమున కన్యక శరీర మందుండును. కావున వైద్యులు
పూర్వోక్తంబైన అవస్థయందు నిరువురను సమ వీర్యవంతులనగా
సమానమైన సామర్థ్యము గల వారినిఁ దెలుసుకొనిరి ||౧|| పది
యారు సంవత్సరములకంటెఁ దక్కువ వయస్సుగల స్త్రీ
యందు, యిరువదైదు సంవత్సరములకంటెఁ దక్కువ వయస్సు
గల పురుషుఁడు, గర్భాధాన మొనరించినచో నాగర్భ ముదర
మందే చెడిపోవును ||౨|| ఉత్పన్నమైనను చాలాకాలము బ్రతు
కఁడు అథవా కదాచిత్తు జీవించినను మిక్కిలి దుర్బలమైన శరీ
రేంద్రియములు గలవాడగును. కాన నత్యంత బాలా అనగా
బదియారు సంవత్సరములకంటెఁ దక్కువ వయస్సు గల స్త్రీ
యందు కదాపి గర్భాధాన మొనరించఁ గూడఁదనుట ||౩||

చతస్త్రో వస్థాఃశరీరస్య వృద్ధిర్యౌవనం సంపూర్ణతా కించిత్పరి హాణిశ్చేతి। ఆషోడశాద్ వృద్ధిరాచతుర్వింశ తేర్యౌవనమాచత్వా రింశతః సంపూర్ణతా తతః కించిత్పరిహాణిశ్చేతి॥

అర్థము-పదియారవ సంవత్సరమున కుపరాంతము మనుష్యుని శరీరమందలి సమస్త ధాతువులకు వృద్ధియు, ఇరువదైదవ సంవత్సరమునుండి యువావస్థకారంభమును, నలుబదవ సంవత్సరమున యువావస్థకు పూర్ణత్వమును "అనగా సమస్తధాతువులకు పూర్ణపుష్టి" కలుగును. తదనంతరము ధాతు వీర్యములకు కొంతకొంత హానియు సంభవించుచున్నది. అనగా ౪౦ (నలుబదవ) సంవత్సరమున నవయవము లన్ని పూర్ణత్వమును బొందుచున్నవనుట. ఇఁక నన్నపానములనుండి యుత్పన్నములగు ధాతు వీర్యములు కొంతకొంత క్షీణించుట కారంభించును. శీఘ్రముగ వివాహము చేసుకొనఁదలచినచో కన్యక ౧౬ (పదియారు) సంవత్సరములు కలదియు బురుషుఁడు ౨౫ (ఇరువదైదు) సంవత్సరములు కలవాఁడును అవశ్యముగా నుండఁదగును. ౨౦ (ఇరువది) సంవత్సరముల యీడుఁగల కన్యకయు, ౪౦ (నలుబది) సంవత్సరముల యీడుఁగల పురుషుడును యున్న మధ్యమ సమయమును, ౨౪ ఇరువది నాల్గేండ్ల యీడుగల కన్యకయు, ౪౮ నలుబదెనిమిదేండ్ల యీడుగల పురుషుడును యున్న నుత్తమ సమయమును నై యున్నది. తమ కులమునకు మేలును యుత్తమ సంతానమును "దీర్ఘాయువులుగాను, సుశీలురుగాను, బుద్ధిబల పరాక్రమ యుక్తులుగాను, శ్రీమంతులుగాను", జేయఁగోరువారు ౧౬ (పదియారవ) సంవత్సరమునకు లోగా కన్యకను, ౨౫

(ఇరువదైదవ) సంవత్సరమునకు లోఁగా పురుషునకును కదాపి వివాహము చేయఁగూడదు. ఇదియే సవరణాల కన్నిటికి సవరణాయు, సౌభాగ్యముల కన్నిటికి సౌభాగ్యమును, ఉన్నతుల కన్నిటి కున్నతిఁ గలుగఁ జేయు కర్మయు, నై యున్నయది. కాన నీ యవస్థయందు, తమ సంతానమున కుత్తమ సంతానము కలుగుటకుఁగాను, బ్రహ్మచర్య యుక్తముగ విద్యా సుశిక్షల బొందఁ జేయఁదగును.

ఋతుదాన కాలము.

ఋతుకాలాభిగామీ స్యాత్స్వదారనిరతస్సదా।
పర్వవర్జం వ్రజేచ్చైనాం తద్వ్రతో రతికామ్యయా ॥౧॥
ఋతుః స్వాభావికః స్త్రీణాం రాత్రయః షోడశ స్మృతాః।
చతుర్భిరితరైః సార్ధ మహోభిః సద్విగర్హితైః ॥౨॥
తాసామాద్యాశ్చతస్రస్తు నిన్దితైకాదశీ చ యా।
త్రయోదశీ చ శేషాస్తు ప్రశస్తా దశరాత్రయః ॥౩॥
యుగ్మాసు పుత్రా జాయన్తే స్త్రియోఽయుగ్మాసు రాత్రిషు।
తస్మాద్యుగ్మాసు పుత్రార్థీ సంవిశేదార్తవే స్త్రియమ్ ॥౪॥
పుమాన్ పుంసోఽధికే శుక్రే స్త్రీ భవత్యధికే స్త్రియాః।
సమే పుమాన్ పుంస్త్రియౌ వా క్షీణేఽల్పే చ విపర్యయః ॥౫॥
నిన్ద్యాస్వష్టాసు చాన్యాసు స్త్రియో రాత్రిషు వర్జయన్।
బ్రహ్మచార్యేవ భవతి యత్ర తత్రాశ్రమే వసన్ ॥౬॥

మనుస్మృతౌ అ. ౩.

అర్థము—మన్వాది మహర్షులు ఋతుదాన సమయము యొక్క నిశ్చయ మీప్రకారముగఁ జేసియున్నారు. అనగా

సదా పురుషుఁడు ఋతుకాలమందే స్త్రీతో సమాగమము జేయవలెను. తన స్త్రీని దప్ప యన్యస్త్రీ త్యాగము సర్వదా చేయఁదగును. స్త్రీయు నట్లే తన వివాహిత పురుషునిఁదప్ప యన్యపురుషుల నుండి సదా వేరైయుండఁదగును. పతివ్రతా స్త్రీ తన వివాహిత పురుషుని వదలి పరపురుష సంగమెప్పుడును చేయనట్లు, స్త్రీ వ్రతుఁడనగా నెవఁడు తన వివాహిత స్త్రీ తోడనే ప్రసన్నుఁడయి యుండునో యట్టిపురుషుఁడు ఋతుదానము చేయవలసినప్పుడు, పూర్వోక్తంబనగా నా ఋతుదానముయొక్క ౧౬ (పదియారు) దినములందు పౌర్ణమీ, అమావాస్య, చతుర్దశీ అథవా అష్టమీ తటస్థించినచో వానిఁ వదలివేయఁదగును. వీనియందు స్త్రీ పురుషులు కదాపి రతి క్రియల నలుపఁగూడదు. ||౧||

స్త్రీలకు స్వాభావికముగా ఋతుదాన కాలము ౧౬ (పదియారు) రాత్రు లయియున్నది. అనగా రజోదర్శన దినము మొదలుకొని ౧౬ (పదియారవ) దినపర్యంతము ఋతుసమయము. వాని యందలి మొదటి నాల్గు రాత్రులనగా రజస్వలా యయిన దినము నుండి నాల్గు దినములు నిందితములైయున్నవి. ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ రాత్రములందు పురుషుడు స్త్రీని దాకుటయు, స్త్రీ పురుషునితో సంబంధమును, కదాపి చేయఁగూడదు. అనగా నారజస్వలమైన స్త్రీ తాకిన నీళ్ళయినఁ ద్రాగఁవలదు. ఆస్త్రీయు నేపనిఁ జేయఁగూడదు. కాని యే కాంతమందు కూర్చుండి యుండఁదగును. ఏలయన నీనాల్గు రాత్రులందు సమాగమ మొనర్చుట వలన

మును మహారోగకారకము నై యున్నది. రజః అనగా స్త్రీ శరీరము లోనుండి యొక విధమైన వికృతమను యుష్ణ రుధిరము, పుండులో నుండి చీముకాని రక్తముకాని వెడలునట్టిదై యున్నది ॥౨॥

ఋతుదానమందు మొదటి నాల్గు రాత్రులు నిందితములై యున్నటులే పదునొకండవ పదుమూడవ రాత్రిలును, నిందిత ములై యున్నయవి. తక్కిన దశరాత్రములు ఋతుదానమందు శ్రేష్ఠములు ॥౩॥

పుత్రేచ్ఛగలవారు ఆరవ, ఎనిమిదవ, పదియవ, పండ్రెండవ, పదునాల్గవ పదియారవ యను నారు రాత్రములు ఋతుదాన మందు యుత్తమములని నెరుగఁదగును. కాని వీని యందును యుత్తరోత్తరములు శ్రేష్ఠములు. కన్యేచ్ఛ కలవారు ఐదవ, ఏడవ, తొమ్మిదవ, పదియేనవ యను నాలుగు రాత్ర ములు* యుత్తమములని దెలిసి యుండఁదగును. కాన పుత్రేచ్ఛ కలవారు యుగ్మరాత్రిలందు ఋతుదాన మొసంగవలెను ॥౪॥

పురుషుని యొక్క వీర్యాధిక్యత చేసి పుత్రుడును, స్త్రీ యొక్క యార్తవాధిక్యత చేసి కన్యయు, తుల్యములయిన నపుం సకుఁడునులేదా గొడ్డురాలుయు, క్షీణాల్ప వీర్యములు చేసి గర్భము నిలువకపోవుటయు, నిలిచి పడిపోవుటయుఁ దటస్థించును ॥౫॥

పూర్వము చెప్పఁబడిన నిందితములగు నెనిమిది రాత్రి లందు స్త్రీసంగమును వర్జించు నతఁడు గృహాశ్రమ మందుండియు బ్రహ్మచారిగాఁ బరిగణింపఁ బడుచున్నాడు ॥౬॥

*దినమందు ఋతుదానము నిషేధమైనందున రాత్రిలు గణింపఁబడినవి.

అథ గర్భాధానవిధిం వక్ష్యామః.

నిషేకాదిశ్మశానాన్తో మన్త్రైర్యస్యోదితో విధిః ।
మనుస్మృతి ద్వితీయాధ్యాయే. శ్లోకము ॥౧౬॥

అర్థము——మనుష్యుల యొక్క శరీరములును ఆత్మలును యుత్తమము లగుటకు నిషేకమనగా గర్భాధానము మొదలు కొని శ్మశానాంత మనగా అంత్యేష్టి "శ్మశానమునకు చివరగా మృతశరీరమును విధిపూర్వకముగా దహనము చేయు" పర్యంతము ౧౬ సంస్కారములగు చున్నవి. శరీరమున కారంభము "గర్భాధానము" మొదలుకొని శరీరమునకంతము "భస్మము" చేయు, వరకు పదియారు విధములయిన నుత్తమ సంస్కారము లొనరించవలెను. వానిలో మొదటిది గర్భాధాన సంస్కారము.

"గర్భస్యాధానం వీర్యస్థాపనం స్థిరీకరణం యస్మిన్యేన వా కర్మణా తద్ గర్భాధానమ్" గర్భధారణ మనగా వీర్యస్థాపనము, వీర్యమును గర్భాశయమున స్థిరపరచుట యనునది యే కర్మ వల్ల జేయనగునో దానిని గర్భాధానమందురు. ఎట్లు బీజక్షేత్రములు యుత్తమములై యున్న నన్నాది పదార్థములు కూడ నుత్తమములైనవి కలుగుచున్నవో, యట్లే యుత్తమ బలయుక్తులగు స్త్రీ పురుషుల వలన సంతానము కూడ నుత్తమమైనది కలుగుచున్నయది. దీనిఁజేసి పూర్ణయువావస్థను బొంది యథావత్ బ్రహ్మచర్యపాలనమును విద్యాభ్యాసమును జేసి

ఓం త్వన్నో అగ్నే వరుణస్య విద్వాన్ దేవస్య హేళో వయాసి సీష్ఠాః । యజిష్ఠో వహ్నితమః శోశుచానో విశ్వా ద్వేషాంసి ప్రముముగ్ధ్యస్మత్ స్వాహా॥ ఇదమగ్నీ వరుణాభ్యామ్ - ఇదన్న మమ ॥౧॥ ఓం సత్వన్నో అగ్నే వమోభవో తీనే దిష్ఠో అస్యా ఉషసోవ్యుష్టౌ । అవయక్ష్వనో వరుణంరరాణో వీహిమృళీకం సుహవోన ఏధి స్వాహా॥ ఇదమగ్నీ వరుణాభ్యామ్-ఇదన్న మమ ॥౨॥ ఋ. మం. ౪ సూ. ౧ మం. ౪-౫.

ఓం ఇమంమే వరుణశ్రుధీ హవమద్యా చ మృళయ । త్వామవస్యురాచకే స్వాహా॥ ఇదంవరుణాయ - ఇదన్న మమ ॥౩॥ ఋ. మం. ౧ సూ. ౨౫ మం. ౧౯.

ఓం తత్త్వాయామి బ్రహ్మణా వన్దమానస్తదాశాస్తే యజమానో హవిర్భిః । అహేళమానో వరుణేహ బోధ్యురుశంస మాన ఆయుః ప్రమోషీః స్వాహా॥ ఇదంవరుణాయ - ఇదన్న మమ ॥౪॥ ఋ. మం. ౧ సూ. ౨౪. మం.-౧౧.

ఓం యేతేశతం వరుణయే సహస్రం యజ్ఞియాః పాశా వితతా మహాన్తః । తేభిర్నో అద్య సవితోత విష్ణుర్విశ్వేముంచన్తు మరుతః స్వర్కాః స్వాహా॥ ఇదం వరుణాయ సవిత్రేవిష్ణవే విశ్వేభ్యో దేవేభ్యో మరుద్భ్యఃస్వర్కేభ్యః - ఇదన్న మమ ॥౫॥

ఓం అయాశ్చాగ్నే స్య నభిశస్తిపాశ్చ సత్యమిత్త్వమయా సి । అయానో యజ్ఞం వహాస్యయానో ధేహి భేషజంగ్ స్వాహా॥ ఇదమగ్నయే అయసే - ఇదన్న మమ ॥౬॥ కాత్యా ౨౫-౧౧.

ఉపనిషది గర్భలంభనమ్.

ఇది ఆశ్వలాయన గృహ్యసూత్రములందలి వచనము. ఉపనిషత్తు నందు గర్భస్థాపన విధి యెట్లు వ్రాయఁబడి యున్నదో యటులే యొనరించఁదగును. అనగా బూర్వోక్త సమయము లందు "౧౬వ ౨౪వ సంవత్సరములందు" వివాహము చేసుకొనిన పిదప ఋతుదాన విధానము వ్రాయఁబడి యున్నటులే యుపనిషత్తు నందును గలదు.

అథ గర్భాధానం స్త్రియాః పుష్పవత్యాశ్చతురహాదూర్ధ్వం స్నాత్వావిరజాయాస్తస్మిన్నేవదివా "ఆదిత్యం గర్భమితి."

ఇది పారస్కర గృహ్య సూత్రములందలి వచనము. ఇవ్విధముగనే గోభిలీయ శౌనక గృహ్య సూత్రము లందును విధానము కలదు. తదనంతరము—స్త్రీ రజస్వలయై నాల్గవ దినమున కుపరాంత మైదవ దినము స్నానముచేసి రజ రోగ రహితురాలై నపుడా దినము "ఆదిత్యంగర్భమితి" ఇత్యాది మంత్రములతో నెట్టి రాత్రియందు గర్భస్థాపనచేయు కోరిక కలదో దానికిఁ బూర్వము, దినమందు సుగంధ్యాది పదార్థముల సహితముగ, మొదటి సామాన్య ప్రకరణమందు వ్రాయఁబడిన ప్రమాణముగా హవనము చేసి నిమ్నలిఖిత మంత్రములతో నాహుతుల నివ్వఁదగును. ఇఁట పత్ని పతికి ప్రక్కన గూర్చుండఁదగును. పతి వేదికనుండి పశ్చిమాభిముఖుడై కాని, పూర్వ దక్షిణ ఉత్తర దిశలందు యథాభీష్టముఖుఁడైకానిఁ గూర్చుండవలెను. ఋత్విజులు కూడ నలు దిశలందు యథాముఖులయి కూర్చుండవలెను.

ఓం అగ్నే ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పాపీ లక్ష్మీస్తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదమగ్నయే ఇదన్నమమ ॥౧॥

ఓం వాయో ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పాపీ లక్ష్మీస్తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదం వాయవే ఇదన్నమమ ॥౨॥

ఓం చన్ద్ర ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పాపీ లక్ష్మీస్తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదం చన్ద్రాయ ఇదన్నమమ ॥౩॥

ఓం సూర్య ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పాపీ లక్ష్మీస్తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదం సూర్యాయ ఇదన్నమమ ॥౪॥

ఓం అగ్నివాయుచన్ద్రసూర్యాః ప్రాయశ్చిత్తయో యూయం దేవానాం ప్రాయశ్చిత్తయః స్థ బ్రాహ్మణో వో నాథకామ ఉపధావామి యాస్యాః పాపీ లక్ష్మీస్తనూస్తామస్యా అపహత స్వాహా । ఇదమగ్ని వాయు చన్ద్ర సూర్యేభ్యః ఇదన్నమమ ॥౫॥

సామవేద మంత్ర బ్రాహ్మణ ప్ర. ౧ ఖం, ౪ మం. ౯.

ఓం అగ్నే ప్రాయశ్చిత్తేత్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పతిఘ్నీ తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదమగ్నయే-ఇదన్నమమ ॥౬॥

ఓం వాయో ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పతిఘ్నీ తనూస్తామస్యా అపజహి స్వాహా । ఇదం వాయవే ఇదన్నమమ ॥౭॥

ఓం చంద్రప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మ
ణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పతిఘ్నీ తనూస్తా
మస్యా అపజహి స్వాహా । ఇదం చంద్రాయ-ఇదన్న మమ ॥౮॥
ఓం సూర్య ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మ
ణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యాః పతిఘ్నీ తనూస్తామస్యా
అపజహి స్వాహా । ఇదం సూర్యాయ-ఇదన్న మమ ॥౯॥
ఓం అగ్ని వాయుశ్చంద్రసూర్యాః ప్రాయశ్చిత్తయో యూయం
దేవానాం ప్రాయశ్చిత్తయః స్థ బ్రాహ్మణో వో నాథకామ
ఉపధావామి యాస్యాః పతిఘ్నీ తనూస్తామస్యా అపహత స్వాహా ।
ఇదమగ్ని వాయుచంద్రసూర్యేభ్యఃఇదన్న మమ ॥౧౦॥
పారస్కర కాం-౧౧॥

ఓం అగ్నే ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి
బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యా అపుత్ర్యాస్త
నూస్తామస్యా అపజహి స్వాహా । ఇదమగ్నయే-ఇదన్న మమ ॥౧౧॥
ఓం వాయో ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రా
హ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యా అపుత్ర్యాస్తనూ
స్తామస్యా అపజహి స్వాహా । ఇదం వాయవే-ఇదన్న మమ ॥౧౨॥
ఓం చంద్రప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మ
ణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యా అపుత్ర్యాస్తనూస్తా
మస్యా అపజహి స్వాహా । ఇదం చంద్రాయ-ఇదన్న మమ ॥౧౩॥
ఓం సూర్యప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రా
హ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాస్యా అపుత్ర్యాస్తనూ
స్తామస్యా అపజహి స్వాహా । ఇదం సూర్యాయ-ఇదన్న మమ ॥౧౪॥

ఓం అగ్నివాయుచన్ద్రసూర్యాః ప్రాయశ్చిత్తయో యూయం దేవానాం ప్రాయశ్చిత్తయః స్థ బ్రాహ్మణో వో నాథకామ ఉపధావామి యాఽస్యై అపుత్రఘ్నీ తనూస్తామస్యై అపహత స్వాహా । ఇదమగ్నివాయుచన్ద్రసూర్యేభ్యః-ఇదన్న మమ ॥౧౫॥

ఓం అగ్నే ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాఽస్యై అపసవ్యా తనూస్తామస్యై అపజహి స్వాహా । ఇదమగ్నయే-ఇదన్న మమ ॥౧౬॥

ఓం వాయో ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాఽస్యై అపసవ్యా తనూస్తామస్యై అపజహి స్వాహా । ఇదం వాయవే ఇదన్న మమ ॥౧౭॥

ఓం చన్ద్ర ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాఽస్యై అపసవ్యా తనూస్తామస్యై అపజహి స్వాహా । ఇదం చన్ద్రాయ ఇదన్న మమ ॥౧౮॥

ఓం సూర్య ప్రాయశ్చిత్తే త్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామ ఉపధావామి యాఽస్యై అపసవ్యా తనూస్తామస్యై అపజహి స్వాహా । ఇదం సూర్యాయ-ఇదన్న మమ ॥౧౯॥

ఓం అగ్నివాయుచన్ద్రసూర్యాః ప్రాయశ్చిత్తయో యూయం దేవానాం ప్రాయశ్చిత్తయః స్థ బ్రాహ్మణో వో నాథకామ ఉపధావామి యాఽస్యై అపసవ్యా తనూస్తామస్యై అపహత స్వాహా । ఇదమగ్నివాయుచన్ద్రసూర్యేభ్యః-ఇదన్న మమ ॥౨౦॥

పార. గృ. సూ. కాం. ౧ కం-౧౧ సూ. ౨.

ఈ యిరువది మంత్రములతో నిరువది యాహుతుల నివ్వఁదగును* ఇఁక నీ యిరువది యాహుతుల నొనరించఁగా మిగిలిన యత్కించిత ఘృతమును కంచుపాత్రయందు మూసి పెట్టి యుంచఁదగును. తదనంతరము అన్నముచే నాహుతు లొనర్చుట కీ విధిఁగావింపఁబడఁవలెను. అనగా నొక వెండి పాత్ర యందుఁగాని కంచుపాత్ర యందుఁగాని యన్నము నుంచి యందు ఘృతము, పాలు, శర్కరఁగలిపి కొంతకాల మూఁగ వలెను. ఘృతము మున్నగునవి యన్నమందు బాగుగ మిశ్రమైన పిదప క్రింద వ్రాయఁబడిన నొక్కొక మంత్రముతో నొక్కొక యాహుతిని యగ్నియందు యివ్వఁదగును. స్రువయందలి శేష ములను ఎదుటఁ నీళ్ళతోఁబెట్టి యుంచిన కంచుపాత్ర యందు వేయుచుండఁవలెను.

ఓం అగ్నయే పవమానాయ స్వాహా । ఇదమగ్నయే పవమానాయ-ఇదన్నమమ. ౧

ఓం అగ్నయే పావకాయ స్వాహా। ఇదమగ్నయే పావకాయ- ఇదన్నమమ. ౨

ఓం అగ్నయే శుచయే స్వాహా। ఇదమగ్నయే శుచయే-ఇదన్నమమ. ౩

ఓం అదిత్యై స్వాహా । ఇదమాదిత్యై ఇదన్నమమ. ౪

ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే-ఇదన్నమమ. ౫

---

* ఈ యిరువది యాహుతుల నొనరించుఁనపుడు వధూ తన కుడిచేతితో వరుని కుడిభుజమును స్పృశించి యుండఁదగును.

ఓం యదస్య కర్మణోఽత్యరీరిచం యద్వా న్యూనమిహాకరమ్।
అగ్నిష్టత్స్విష్టకృద్విద్యాత్సర్వం స్విష్టం సుహుతం కరోతు మే।
అగ్నయే స్విష్టకృతే సుహుతహుతే సర్వప్రాయశ్చిత్తాహుతీనాం
కామానాం సమర్ద్ధయిత్రే సర్వాన్నః కామాన్త్సమర్ద్ధయ స్వాహా॥
ఇదమగ్నయే స్విష్టకృతే—ఇదన్న మమ. ౮

కాత్యాయన శ్రౌ. సూ. ౯ క-౫ తథా పార గృ. కాం ౧. క-౨ సూ-౮.

ఈ యాగమంత్రములతో పై చెప్పబడిన యన్నాహుతుల నివ్వవలెను. తదనంతరము పూర్వ సామాన్యప్రకరణోక్తంబగు ౩౨-౩౪ వ పుటలలో వ్రాయబడిన ఎనిమిది మంత్రములతో నష్టాజ్యాహుతుల నొసరించవలెను. ఆయెనిమిది (౮) మంత్రములతోను అట్టి నిమ్నలిఖిత మంత్రములతోను, ఆజ్యాహుతుల నివ్వవలెను.

విష్ణుర్యోనిం కల్పయతు త్వష్టా రూపాణి పింశతు। ఆసించతు
ప్రజాపతిర్ధాతా గర్భం దధాతు తే స్వాహా. ౧

గర్భం ధేహి సినీవాలి గర్భం ధేహి సరస్వతి। గర్భం తే అశ్వినా
దేవా వాధత్తాం పుష్కరస్రజా స్వాహా. ౨

హిరణ్యయీ అరణీయం నిర్మన్థతో అశ్వినా। తంతేగర్భం
హవామహే దశమే మాసి సూతవే స్వాహా. ౩

ఋ. మం. ౧౦ సూ. ౧౮౪.

రేతో మూత్రం విజహాతి యోనిం ప్రవిశ దింద్రియమ్। గ
ర్భో జరాయుణావృత ఉల్బం జహాతి జన్మనా। ఋతేన సత్యమిం

ద్రియం విపానంగ్ శుక్రమంధస ఇంద్ర స్యేంద్రియ మిదం పయోఽ
మృతం మధు స్వాహా. ౪

యజు. అ. ౧౯ మం ౭౬॥

యత్తే సుసీమే హృదయం దివి చంద్రమసి శ్రితమ్ । వేదా
హం తన్మాం తద్విద్యాత్ ॥ పశ్యేమ శరదఃశతం జీవేమ శరదః
శతంగ్ శృణుయామ శరదః శతం ప్రబ్రవామ శరదః శతమదీ
నాః స్యామ శరదః శతం భూయశ్చ శరదః శతాత్ స్వాహా. ౫

పారస్కర కా-౧. కం. ౧౧॥

యథేయం పృథివీ మహీ భూతానాం గర్భమాదధే । ఏవా తే
ధ్రియతాం గర్భో అనుసూతు సవితవే స్వాహా. ౬

యథేయం పృథివీ మహీ దాధారేమాన్ వనస్పతీన్ । ఏవా తే
ధ్రియతాం గర్భో అనుసూతుం సవితవే స్వాహా. ౭

యథేయం పృథివీ మహీ దాధార పర్వతాన్ గిరీన్ । ఏవా తే
ధ్రియతాం గర్భో అనుసూతుం సవితవే స్వాహా. ౮

యథేయం పృథివీ మహీ దాధార విష్ఠితం జగత్ । ఏవా తే
ధ్రియతాం గర్భో అనుసూతుం సవితవే స్వాహా. ౯

అథర్వ. కాం-౬ సూ. ౧౭.

ఈ ౯ మంత్రములతో తొమ్మిది ఆజ్యాహుతులను అట్లే
"మోహనభోగ" పరమాన్నాహుతుల నిచ్చి క్రింద వ్రాయం
బడిన మంత్రములతో సహా నాల్గు ఘృతాహుతుల నివ్వాదగును.

ఓం భూరగ్నయే స్వాహా । ఇదమగ్నయే ఇదన్న మమ ౧

ఓం భువర్వాయవే స్వాహా । ఇదం వాయవే-ఇదన్న మమ. ౨

ఓం స్వరాదిత్యాయ స్వాహా । ఇదమాదిత్యాయ-ఇదన్న మమ. ౩

ఓం అగ్నివాయ్వాదిత్యేభ్యః ప్రాణాపానవ్యానేభ్యః స్వాహా।
ఇదమగ్నివాయ్వాదిత్యేభ్యః ప్రాణాపానవ్యానేభ్యః-ఇదన్న మమ ౪

అనంతరము క్రింద వ్రాయఁబడిన మంత్రములతో రెండు ఘృతాహుతు లివ్వఁదగును.

ఓం యదస్యాగ్నిః స్విష్టకృత్ కృతం యత్కర్మణోఽత్యరీరిచం దేవా గాతు విదః స్వాహా । ఇదం దేవేభ్యో గాతువిద్భ్యః-ఇదన్న మమ. ౧

ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే ఇదన్న మమ ౨

పారస్కర కాం. ౧ కం. ౨॥

ఈ కర్మయు ఆహుతులను గావించి ౩౧ వ పుటలో వ్రాయఁబడిన ప్రమాణముగ "యదస్య కర్మణోఽత్యరీరిచం-" అను మంత్రముతో నొక 'స్విష్టకృత్' ఘృతాహుతి నొసర్చఁదగును. ఈ మంత్రములతో నాహుతుల నొసరించునపుడు, ఎదుటఁ నీళ్ళతోఁ బెట్టియుంచిన కంచు పాత్రయందు ప్రోగు చేయఁబడినట్టి, స్రువయందలి ప్రతి యాహుతిలో శేషించిన ఘృతమును, "అనగా నాహుతులందలి మిగిలిన ఘృతమును," వధు గైకొని స్నాన గృహము లోనికిఁ వెళ్ళి పాద నఖములు మొదలుకొని శిరఃపర్యంత మంగము లన్నిటిమీఁద నా ఘృత

మును రాచి, మర్దనము చేసికొని స్నానము చేయఁదగును. అటు పిమ్మట శుద్ధమగు గుడ్డతో నొడలిని తుడుచుకొని, శుద్ధమైన వస్త్రముల ధరియించి కుండమువద్దకు రావలెను. అప్పుడు వధూవరు లిరువురు కుండ ప్రదక్షిణము చేసి సూర్య దర్శనము చేయఁదగును. ఆసమయమున:-

ఓం ఆదిత్యం గర్భం పయసా సమంగ్ధి సహస్రస్య ప్రతిమాం విశ్వరూపం। పరివృంగ్ధి హరసా మాభిమంస్థాః శతాయుషం కృణుహి చీయమానః. యజు. అ౧౩ మం. ౪౧. ౧

సూర్యో నో దివస్పాతు వాతో అన్తరిక్షాత్। అగ్నిర్నః పార్థివేభ్యః. ౨

జోషా సవితర్యస్య తే హరః శతం సవాం అర్హతి। పాహి నో దిద్యుతః పతంత్యాః. ౩

చక్షుర్నో దేవః సవితా చక్షుర్న ఉత పర్వతః। చక్షుర్ధాతా దధాతు నః. ౪

చక్షుర్నో ధేహి చక్షుషే చక్షుర్విఖ్యై తనూభ్యః। సం చేదం వి చ పశ్యేమ. ౫

సుసందృశం త్వా వయం ప్రతిపశ్యేమ సూర్య। విపశ్యేమ నృచక్షసః. ఋ మం.౧౦ సూ.౧౫౮. మం ౧-౫॥ ౬

ఈ మంత్రములద్వారా పరమేశ్వరుని ధ్యానించి వధు-

ఓం (అముక (౧) గోత్రా శుభదా, అముక (౨) దా అహం భో భవంతమభివాదయామి)

---

(౧) ఈ స్థానమందు వరునియొక్క గోత్రమునుఁగాని కులనామమునుఁగాని యుచ్చరించవలెను.

(౨) ఈస్థానమందు వధూతననామము నుచ్చరించవలెను.

ఇట్టి వాక్యముఁజెప్పి తనపతికి నమస్కారముచేయవలెను. తదనంతరము తనపతియొక్క పితృ పితామహాదులకును, అచ్చటఁ గల యన్యమాననీయులైనఁ బురుషులకును, పతియొక్క తల్లి కిని, అన్యకుటుంబముల యొక్కయు, బంధువులయొక్కయు, వృద్ధులగు స్త్రీలకును, ఇవ్విధముగానే వందన మాచరించఁదగును. ఈ ప్రమాణముగ వధూ, వరగోత్రమునఁ జేరి "అనగా వధూ పత్నీత్వమును, వరుఁడు పతిత్వమును బొంది"న పిమ్మట పత్నీ పతులిరువురు, వేదికకు పశ్చిమ భాగమున శుభాసనముపై పూర్వాభి ముఖులై కూర్చుండి వామదేవ్య గానము చేయ వలెను. అటువెనుక యిరువురు యథోక్తంబగు * భోజనము చేయవలయును. పురోహితులు మున్నగు మండలివారి కందఱి కును సన్మానార్థము యథాశక్తి భోజనముఁజేయించి సత్కార పూర్వకముగ నందరిని సాగనంపవలెను. తదనంతరము రాత్రి

---

* ఉత్తమ సంతానము కలుగుటకు ముఖ్యహేతువు, వధూవరుల యథోక్తంబగు సుత్తమాహారము. కాన పత్నీ పతులు తమ శరీరాత్మల పుష్టికై బల బుద్ధ్యాదుల వర్ధింపఁ జేయు సర్వౌషధములను సేవించ వలయును. సర్వౌషధులివి- రెండు ఖండములుకల మండ్రిపసుపు, రెండవది తినే పసుపు, చందనచూర్ణము (ఈ నామము దక్షిణ దేశమున ప్రసిద్ధము కోష్ఠు, జటామాంసి, ఆకాశవల్లీ (ఈ నామము కూడ దక్షిణ దేశమున ప్రసిద్ధము) శిలాజిత్తు, కర్పూరము, తుంగగడ్డలు, భద్రగోథయను నీ యోషధు లన్నిటిని చూర్ణముచేసి, అన్ని టిని సమభాగము చేసి గోక్షీరము లందుఁగలిపి, కాచి మేడికఁర

యందు నియతసమయమున నిరువురు శరీరారోగ్యము కలిగి యత్యంత ప్రసన్నులుగను, ఇరువురి యంతశ్శుద్ధి (మనసు స్వస్థ్య)యు నున్నపుడు గర్భాధానక్రియ సలుపవలెను. ఒకజాము రాత్రి గడచిన పిమ్మటను, జాము రాత్రి మిగిలియుండు నంతకును, గర్భాధానక్రియ సలుపుటకు సముచితమై యున్నయది. వీర్యము గర్భాశయమునందు ప్రవేశించు సమయము తటస్థించినపుడు,

---

పాత్రియందు పెరుగు పేరఁబెట్టవలయును. మేడిచెట్టు పాత్రతోఁ జేయబడిన కవ్వముతోనే గిలకొట్టి, వెన్నదీసి, నెయ్యి చేసుకొని యందు సుగంధితములైన ద్రవ్యములనఁబడు నిందును పువ్వు, కస్తూరి, జాజికాయ, జాపత్రి, ఏలకులను గలిపి "అనగా నొక సేరు పాలయందు అయిదు తులముల యెత్తుగ బూరోక్త సర్వౌషధములను కలిపి" సిద్ధము చేసుకొనఁదగును. నెయ్యి వేసుకొనిన పిదప, ఒక సేరునం దొకగుంజయెత్తు కస్తూరిని, ఒక మాషయెత్తు కుంకుమపువ్వును, రెండేసి మాషల యెత్తు జాజికాయ మున్నగునవియు గలిపి ప్రతిదినము ప్రాతఃకాలమం దాఘృతముతో ౨౯-౩౦ పుటలలో వ్రాయఁబడి ప్రమాణానముగ ౪ (నాల్గు) ఆఘారావాజ్య భాగాహుతులను, అట్లే ౩౬ వ పుటలో వ్రాయఁబడిన (విష్ణుర్యోనిం...) ఇత్యాది యేను మంత్రములను, యంతమందు "స్వాహా" అను పదమును జేర్చి పఠియించి ఏ రాత్రియందు గర్భస్థాపన విధి గావించవలసియున్నదో నాటిదినమందు హోమమొనరించి, అట్టి ఘృతమును ఇరువురు క్షీరు అథవా అన్నముతోఁ గలిపి యథారుచి భోజనము చేయఁ దగును. ఇవ్విధముగ గర్భస్థాపనముఁ గావించినచో సుశీలురును,

ఇరువురు స్థిరశరీరులును, ప్రసన్న వదనులును నయి ముఖమున కెదుట ముఖమును, నాసిక కెదుట నాసికాదులను అట్లే శరీర మంతటిని సరిగా నుంచవలెను. పురుషుడు వీర్యప్రక్షేపము చేయ వలెను. వీర్యము స్త్రీయొక్క శరీరమున ప్రాప్తమగు సమయ మున స్త్రీ తన పాయు వను మూత్రేంద్రియమును అట్లే యోనీం ద్రియమును పైకీడ్చుకొని, వీర్యమును లాగి గర్భాశయమున స్థిరపరచవలెను. తదనంతరము కొంత కాలము నిలిచి స్నానము చేయవలెను. చలికాలమైయున్న, కుంకుమపువ్వు, కస్తూరి, జాజికాయ, జాపత్రి, చిన్న ఏలకులు వేసి మొదలే కాచి యుంచిన చల్లని పాలను యథేష్టముగ పానముచేసి పిదప వేర్వే రుగ శయనించవలెను. గర్భము నిలిచినట్లు స్త్రీ పురుషులకు

విద్వాంసులును, దీర్ఘాయువులును, తేజస్వులును, బలాఢ్యులును, రోగ రహితులును నగు పుత్రులు పుట్టుదురు. కన్యేచ్ఛ కలదేని నీళ్ళయందు బియ్యమును వండి, పూర్వోక్తంబగు ఘృతమును మేడిపాత్రయందు పేరబెట్టిన పెరుగుతో గలిపి భోజనము చేయుటవలన నుత్తమ గుణయుక్తురాలైన పుత్రికయు బుట్టును వలన–"ఆహారశుద్ధౌ సత్వశుద్ధిః సత్వశుద్ధౌ ధ్రువాస్మృతిః" ఇది ఛాందోగ్యోపనిషత్తు యందలి వచనము అనగా శుద్ధాహారంబగు మద్యమాంసాది రహితములైన ఘృతదుగ్ధాదులగు బియ్యము, గోధుమలు, మున్నగు వాని దినుటజేసి యంతఃకరణముల శుద్ధియు, బల, బుద్ధి, పురుషార్థారోగ్యముల ప్రాప్తియునగును. కాన బూర్ణయువావస్థయందు వివాహము చేసుకొని, ఈ ప్రకారమున విధిగాపించి ప్రేమపూర్వకముగ గర్భాధాన

దృఢ నిశ్చయము కలిగెనేని దానికి రెండవ దినమును, గర్భము నిలిచెనను దృఢ నిశ్చయము కలుగనిచో నొక మాసమునకనంతరమును, "రజస్వల యగు సమయమున స్త్రీ రజస్సురాలు కాక పోయిన గర్భము నిలిచినదని నిశ్చయముగా దెలిసినను" అనగా రెండవ దినముఁగాని రెండవ మాసారంభమునఁగాని క్రింద వ్రాయఁబడిన మంత్రములతో నాహుతుల నొసఁగించ దగును*

మొనరించిన, సంతానమును కులమును సదా యుత్కృష్టతను గాంచుచుండును. రజస్సురాలగుట కెప్పుడు ౧౨-౧౩ దినములు తక్కువగా యుండునో యప్పుడు శుక్లపక్షమందు ౧౨ దినముల వరకు పూర్వోక్తంబగు ఘృతమును గలిపినట్టి భోజనముఁ జేయుచు ౧౨ దినముల వ్రతముకూడ సలుపఁదగును. మిత హారియై ఋతుకాలమందు పూర్వోక్తరీత్యా గర్భాధానక్రియఁ గావించినచో నత్యుత్తమ సంతానము కలుగును. ఎట్లు సమస్త పదార్థములను యుత్కృష్టములనుగా జేయు విద్యాకలదో యటులే యుత్కృష్టమైన సంతానము కలుగుటకీవిద్యయే కలదు. దీనిపై మనుజులు విశేషముగా ధ్యానముంచఁదగును. ఏలన నిది లేకపోయిన కులమునకు హానియు, నీచత్వమును ఇది యున్న కులమునకభివృద్ధియు నుత్తమతయు నవశ్యముగా సంప్రాప్తమగును.

*రెండు ఋతు కాలములు వ్యర్థములయ్యెనేని, అనగా రెండు పర్యాయములు రెండుమాసము లందలి గర్భాధాన క్రియ నిష్ఫలమై గర్భస్థితి కలుగక పోయెనేని మూడవ మాస

దశమాసాంఛశయానః కుమారో అధిమాతరి । నిరైతు జీవో
అక్షతో జీవో జీవంత్యా అధి స్వాహా. ౩

ఋ. మం. ౫ సూ. ౭౮. మం. ౭, ౮, ౯.

ఏజతు దశమాస్యో గర్భో జరాయుణా సహ । యథాయం
వాయు రేజతి యథా సముద్ర ఏజతి । ఏవాయం దశమాస్యో
అస్రజ్జరాయుణా సహ స్వాహా. ౧

యస్యైతే యజ్ఞియో గర్భో యస్యై యోనిర్హిరణ్యయీ ।
అంగాన్యహ్రుతా యస్యతం మాత్రా సమజీగమంగ్ స్వాహా. ౨

యజు. అ. ౮ మం. ౨౮, ౨౯.

పుమాంగ్ సౌమిత్రావరుణౌ పుమాంగ్ సావశ్వినావుభౌ । పు
మానగ్నిశ్చవాయుశ్చ పుమాన్గర్భస్తవోదరే స్వాహా. ౧

పుమానగ్నిః పుమానింద్రః పుమాన్దేవో బృహస్పతిః । పుమాంగ్
సంపుత్రం విన్దస్వ తం పుమాననుజాయతాం స్వాహా. ౨

సా. వే. మన్త్రబ్రా. ప్ర. ౧. ఖం. ౪ మం. ౮, ౯.

ఈ మంత్రములతో నాహుతుల నొసరించి గాని, వ్రాయఁబడిన సామాన్య ప్రకరణమందలి శాంత్యాహుతుల నొనరించిగాని, పునః ౩౪ వ పుటలో వ్రాయఁబడిన ప్రమాణముగఁ బూర్ణాహుతుల నొసర్చఁదగును. స్త్రీయొక్క భోజనాచ్ఛాదనములను నియమముగా జరుపవలెను. మాదకములగు మద్యాదులను, రేచకములగు కరక్కాయ మున్నగువానిని, క్షారములగు అతిలవణాదులను, అత్యామ్లముల ననగా నధిక

పులుసును, రూక్షములగు శనగలు మున్నగువానిని, తీక్ష్ణములగు అధికముగ నెర్రమిరపకాయలు మున్నగు వానిని స్త్రీ కదాపి సేవించఁగూడదు. కాని ఘృతదుగ్ధ మిష్టములను, సోమలతా అనగా తిప్పతీగె మున్నగు ఓషధులను, బియ్యము, మిష్టములు, పెరుగు, గోధుమలు, మినుములు, పెసలు, కందులు మున్నగు నన్నములను, పుష్టికారకములైన శాకములను, దినవలయును. అందు ప్రతి ఋతువునకుఁ దగిన వస్తువులను, అనగా ఉష్ణ కాలమందు చల్లనివగు తెల్ల ఏలకులు మున్నగువానిని, శీత కాలమందు కుంకుమ పువ్వు కస్తూరి మున్నగువానిని, వేసికొని తినుచుండవలెను. సదా యుక్తాహార విహారములఁ గావించఁ దగును. సంతానము మిక్కిలి బుద్ధిగలదియు, రోగరహితమై శుభ గుణ కర్మ స్వభావములు కలదియు నగుటకుఁ గాను, పెరుగుయందు శుంఠిని బ్రాహ్మియను యౌషధమును, స్త్రీ విశేషముగా సేవించుచుండఁదగును.

ఇతి గర్భాధానవిధిః సమాప్తః.

ప్రజాపతిరనుమతిః సినీవాల్యచీక్లృపత్ ।
స్త్రైషూయమన్యత్ర దధత్పుమాంసము దధదిహ. ౩

అథర్వ. కాం. ౬ సూ ౧౧ మం. ౧, ౨, ౩.

పురుషుడు వీర్యవంతుఁడు కావలయునని యే యీ మంత్రముల యభిప్రాయము. ఇందు కాశ్వలాయన గృహ్య సూత్రములు ప్రమాణములు—

అథాస్యై మండలాగారచ్ఛాయాయాం దక్షిణస్యాం నాసికాయామజీతామోషధీం నస్తః కరోతి. ౧

ప్రజావజ్జీవపుత్రాభ్యాం హైకే. ౨

అ. ౧-౧౩. ౫-౬.

గర్భస్థితి కలిగిన రెండవ లేక మూడవ మాసమందు మర్రి పూడలను గాని, ఆకులను గానిఁ దీసికొని కుడి ముక్కు పుటమున స్త్రీకి వాసన చూపించఁ దగును. ఇఁక నన్య పుష్టికరముల ననగా తిప్పతీగె అథవా బ్రాహ్మిఅను ఔషధములను, తినిపించవలయును. ఇటులే పారస్కర గృహ్య సూత్రములును ప్రమాణములుఁ గలవు.

అథ పుంసవనం పురాస్యందత ఇతి మాసే ద్వితీయే తృతీయే వా. ౧౧

పారస్కర కాం. ౧ కం-౧౪. ౧-౨.

ఇఁక, పూర్వము ఋతుదాన మొసగఁబడి గర్భస్థితి కలిగిన రెండవ యథవా మూడవ మాస మందే పుంసవన

సంస్కార మొనరింపఁబడుచున్నదో దానినే పుంసవనమందురు. ఇవ్విధముగనే గోభిలీయ అట్లే శౌనక గృహ్యసూత్రము లందును వ్రాయఁబడి యున్నది.

అథ క్రియారంభః.

౨ వ పుట మొదలుకొని ౧౩ వ పుటయందలి శాంతి ప్రకరణమువరకు వ్రాయఁబడిన ప్రమాణముగ "విశ్వాని దేవ-" ఇత్యాది చతుర్వేద మంత్రములద్వారా యజమానుఁడును పురోహితులును ఈశ్వరోపాసనము సలుపఁదగును. అట యుపస్థితులయి యున్న బురుషులు కూడఁ బరమేశ్వరోపాసన యందు మనస్సు నిలుపఁదగును. ౭ వ పుటలో వ్రాయఁబడిన స్వస్తివాచనమును అట్లే ౧౧ వ పుట యందలి శాంతిప్రకరణమును గావించి, ౧౪ వ పుటలో వ్రాయఁబడిన ప్రమాణముగా యజ్ఞదేశము, యజ్ఞశాల ౧౫ వ పుటలోని యజ్ఞకుండము, ౧౭ వ పుటలోని యజ్ఞ సమిధలు, హోమ ద్రవ్యములు, పాకస్థాలీ మున్నగువానిఁ సిద్ధపఱచుకొని, ౨౭-౨౮ వ పుటలలో వ్రాయఁ బడిన ప్రమాణముగ "అయన్త ఇధ్మ" ఇత్యాదులను "ఓం అదితే-" ఇత్యాది ౪ మంత్రము లందుఁ జెప్పఁబడిన కర్మను, ౪ ఆఘారావాజ్య భాగాహుతులను, ౪ వ్యాహృత్యాహుతులను, ౩౧ వ పుటలో వ్రాయఁబడిన "ఓం ప్రజాపతయే స్వాహా" ॥౧॥ అట్లే "ఓం యదస్యకర్మణో" ॥౨॥ ఈ రెండాహుతులనుఁ గావించి, క్రింద వ్రాయఁబడిన రెండు మంత్రములతో రెండాహుతులను కూడ నొనరించఁదగును.

ఓం ఆ తే గర్భో యోనిమేతు పుమాన్ బాణ ఇవేషుధిమ్।
ఆ వీరోऽత్ర జాయతాం పుత్రస్తే దశమాస్యః స్వాహా ॥౧॥

అథర్వ-కాం. ౩ సూ. ౨౩.

ఓం అగ్నిరైతు ప్రథమో దేవతానాం సోऽస్యై ప్రజాం ముంచతు మృత్యుపాశాత్। తదయం రాజా వరుణోऽనుమన్యతాం యథేయం స్త్రీ పౌత్రమఘం న రోదాత్ స్వాహా ॥౨॥

మంత్రబ్రా-ప్ర. ౧. ౧. ౧౦.

ఈ రెండు మంత్రములనుం జెప్పి రెండాహుతుల నొసరించిన పిదప ఏకాంత ప్రదేశమున స్త్రీయొక్క హృదయము మీఁద జెయ్యినుంచి నిమ్నలిఖిత మంత్రమును పఠించవలెను.

ఓం యత్తే సుసీమే హృదయే హితమంతః ప్రజాపతౌ।
మన్యేऽహం మాం తద్విద్వాంసమాహం పౌత్రమఘన్నియామ్॥

మం బ్రా. ౧. ౫. ౧౦.

తదనంతరము ౩౫-౩౬ వ పుటలలో వ్రాయఁబడిన ప్రమాణముగ సామవేద ఆర్చికమును మహా వామదేవ్య గానమునుం జేసి సంస్కార సమయమునం దేతెంచిన స్త్రీ పురుషులను సాగనంపవలయును. మరల లేతమర్రి చిగురాకులను తిప్ప తీగెను సన్నగా నూరి వస్త్రగాలితము చేసి గర్భిణీ స్త్రీకి దక్షిణ నాసాపుటమునఁ వాసనఁ జూపించవలెను. అనంతరము-

హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్।
సదాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ. ౧

యజు. అ ౧౩ మం. ౪.

అథ పుంసవనమ్.

గర్భస్థితి జ్ఞానము కలిగిన సమయమునుండి రెండవ లేదా మూడవ మాసమునఁ బుంసవన సంస్కారమునకు సమయము. ఆసమయమందే పుంసవన సంస్కార మొనరించఁదగును. దాని వల్ల పురుషత్వమనగా వీర్యలాభము కలుగును. శిశు జననానంతరము రెండుమాసములు గడచిపోవు నంతవఱకుఁ బురుషుఁడు బ్రహ్మచారిగా నుండి, స్వప్నమందైనను వీర్యము నష్టము కాకుండఁ వర్తించఁదగును. వీర్యము స్థిరముగానుండి, రెండవ సంతానము కూడ నుత్తమమైనది కలుగుటకుఁగాను భోజనాచ్ఛాదన, శయన, జాగరణాది వ్యవహారములను గూడ నటులే జరుపఁదగును.

అత్ర ప్రమాణాని.

పుమాంగ్ సౌ మిత్రావరుణౌ పుమాంగ్ సావశ్వినావుభౌ ।
పుమానగ్నిశ్చ వాయుశ్చ పుమాన్ గర్భస్తవోదరే. ౧
పుమానగ్నిః పుమానింద్రః పుమాన్ దేవో బృహస్పతిః ।
పుమాంగ్ సం పుత్రం విందస్వతం పుమాననుజాయతామ్. ౨

మం. బ్రా. ౧. ౪. ౮-౯.

శమీ మశ్వత్థ ఆరూఢస్తత్ర పుంసవనం కృతమ్ ।
తద్వై పుత్రస్య వేదనం తత్ స్త్రీష్వా భరామసి. ౧
పుంసి వై రేతో భవతి తత్ స్త్రియా మను షిచ్యతే ।
తద్వై పుత్రస్య వేదనం తత్ప్రజాపతి రబ్రవీత్. ౨

ప్రజాపతిరనుమతిః సినీవాల్యచీకౢపత్ ।
స్త్రైషూయమన్యత్ర దధత్పుమాంసము దధదిహ. ౩

అథర్వ. కాం. ౬ సూ ౧౧ మం. ౧, ౨, ౩.

పురుషునకు వీర్యవంతుఁడు కావలయుననియే యీ మంత్రముల యభిప్రాయము. ఇంకను ఆశ్వలాయన గృహ్య సూత్రములు ప్రమాణములు.--

అథాస్యై మండలాగారచ్ఛాయాయాం దక్షిణస్యాం నాసికాయామజీతామోషధీం నస్తః కరోతి. ౧

ప్రజావజ్జీవపుత్రాభ్యాం హైకే. ౨

ఆ. ౧-౧౩. ౫-౬.

గర్భస్థితి కలిగిన రెండవ లేక మూఁడవ మాసమందు మర్రి పూఁడలను గాని, ఆకులను గానిఁ దీసికొని కుడి ముక్కు పుటమున స్త్రీకి వాసన చూపించఁదగును. ఇఁక సస్య పుష్టికరముల ననగా తిప్పతీగె అథవా బ్రాహ్మీఅను ఔషధములను, తినిపించవలయును. ఇటులే పారస్కర గృహ్య సూత్రములను ప్రమాణములుఁ గలవు.

అథ పుంసవనం పురాస్యందత ఇతి మాసే ద్వితీయే తృతీయే వా. ౧౧

పారస్కర కాం. ౧ కం_౧౪. ౧_౨.

ఇఁక, పూర్వము ఋతుదాన మొసగఁబడి గర్భస్థితి కలిగిన రెండవ యథవా మూఁడవ మాస మందే పుంసవన

సంస్కార [illegible] [illegible] [illegible],
ఇవ్విధముగనే గోభిలీయ [illegible] [illegible] [illegible]
వ్రాయఁబడి యున్నది.

[illegible]

౨ వ పుట [illegible] [illegible] శాంతి ప్రకరణమువరకు వ్రాయఁబడిన [illegible] "[illegible] దేవ-" ఇత్యాది చతుర్వేద మంత్రముల ద్వారా [illegible] పురోహితులును ఈశ్వరోపాసనము [illegible]. అట యుపస్థితులయి యున్న పురుషులు [illegible] యందు మనస్సు నిలుపవలెను. ౭ వ [illegible] [illegible] స్వస్తివాచనము అట్లే ౧౧ వ పుట [illegible] శాంతిప్రకరణమును గావించి, ౧౪ వ పుటలో వ్రాయఁబడిన [illegible] యజ్ఞదేశము, యజ్ఞశాల ౧౬ వ పుటలోని [illegible], ౧౭ వ పుటలోని యజ్ఞ సమిధలు, హోమ [illegible], [illegible] మున్నగువానిఁ సిద్ధపఱచుకొని, ౨౭-౨౮ వ [illegible] వ్రాయఁబడిన ప్రమాణముగ "అయన్త ఇధ్మ" ఇత్యాదివాను "ఓం అదితే-" ఇత్యాది ౪ మంత్రము లందుఁ జెప్పఁబడిన కర్మను, ౪ ఆఘారావాజ్య భాగాహుతులను, ౪ వ్యాహృత్యాహుతులను, ౩౧ వ పుటలో వ్రాయఁబడిన "ఓం ప్రజాపతయే స్వాహా" ॥౧॥ అట్లే "ఓం యదస్యకర్మణో" ॥౨॥ ఈ రెండాహుతులనుఁ గావించి, క్రింద వ్రాయఁబడిన రెండు మంత్రములతో రెండాహుతులను కూడ నొసరించవలెను.

ఓం ఆ తే గర్భో యోనిమేతు పుమాన్ బాణ ఇవేషుధిమ్ ।
ఆవీరో జాయతాం పుత్రస్తే దశమాస్యః స్వాహా ॥౧॥

అథర్వ-కాం. 3 సూ. ౨3.

ఓం అగ్నిరేతు ప్రథమో దేవతానాం సోఽస్యై ప్రజాం ముంచతు మృత్యుపాశాత్ । తదయం రాజా వరుణోఽనుమన్యతాం యథేయం స్త్రీ పౌత్రమఘం న రోదాత్ స్వాహా ॥౨॥

మంత్రబ్రా-ప్ర. ౧. ౧. ౧౦.

ఈ రెండు మంత్రములనుఁ జెప్పి రెండాహుతుల నొసరించిన పిదప ఏకాంత ప్రదేశమున స్త్రీయొక్క హృదయము మీఁద చెయ్యినుంచి నిమ్నలిఖిత మంత్రమును పతి పఠించవలెను.

ఓం యత్తే సుసీమే హృదయే హితమన్తః ప్రజాపతౌ ।
మన్యేఽహం మాం తద్విద్వాంసం మాహం పౌత్రమఘం నియామ్॥

మం బ్రా. ౧. ౫. ౧౦.

తదనంతరము 5౫-3౬ వ పుటలలో వ్రాయఁబడిన ప్రమాణముగ సామవేద ఆర్చికమును మహా వామదేవ్య గానమునుఁ జేసి సంస్కార సమయమునం దేతెంచిన స్త్రీ పురుషులను సాగనంపవలయును. మరల తేలమర్రి చిగురాకులను తిప్ప తీగెను సన్నగా నూరి వస్త్రగాలితము చేసి గర్భిణీ స్త్రీకి దక్షిణ నాసాపుటమునఁ వాసనఁ జూపించవలెను. అనంతరము-

హిరణ్యగర్భః సమవర్త్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్ ।
సదాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ. ౧

యజు. అ ౧3 మం. ౪.

అథ సీమన్తోన్నయనమ్.

ఇకఁ మూఁడవ సంస్కారమును సీమంతోన్నయనమునుఁ జెప్పుచున్నారము. దీనివలన గర్భిణీస్త్రీకి మనస్సంతుష్టి, ఆరోగ్యము గర్భస్థైర్యము ఉత్కృష్టతో నిలుచును, గర్భము దినదినాభివృద్ధిఁ గాంచును. ఇందుకుఁ గల ప్రమాణములు వ్రాయఁబడుచున్నవి.

చతుర్థే గర్భమాసే సీమన్తోన్నయనమ్. ౧

అపూర్యమాణపక్షే యదా పుంసా నక్షత్రేణ చన్ద్రమా యుక్తః స్యాత్. ౨

అథాస్యై యుగ్మేన శలాటుగ్రప్సేన త్రేణ్యా చ శలల్యా త్రిభిశ్చ కుశపిఞ్జూలైరూర్ధ్వం సీమన్తం వ్యూహతి భూర్భువః స్వరోమితి, త్రిః। చతుర్వా॥ ఇవి ఆశ్వలాయన గృహ్యసూత్రములు ౧.౧౪.౧-౪.

పుంసవనవత్ప్రథమే గర్భే మాసే షష్ఠేఽష్టమే వా॥ పా. ౧ ౧౫. ౨-౩

ఇది పారస్కర గృహ్యసూత్ర ప్రమాణము. ఇటులే గోభిలీయ శౌనక గృహ్యసూత్రము లందును వ్రాయఁబడి యున్నది.

గర్భము నిలిచిన మాసమునుబట్టి నాల్గవ మాసమున శుక్లపక్షమందు మూలమున్నగు పురుష నక్షత్ర యుక్తముగ నేదినము చంద్రుఁడుండునో యట్టి దినమందు సీమంతోన్నయన

సంస్కార మొనరించఁదగును. పుంసవన సంస్కారము చేసి యారవ లేక ఎనిమిదవ మాసమున, పూర్వపక్షము శుభనక్షత్రముల యుక్తముగా చంద్రుఁడున్న దినమున, సీమన్తోన్నయన సంస్కార మొనరించఁదగును. ఇందు ముందు ౨-౩౬ పుటల యందలి విధిఁగావించి "అదితేఽను మన్యస్వ" ఇత్యాదులతో ౨౮-౨౯ వ పుటలో వ్రాయఁబడినట్లు, వేదికకు పూర్వాది దిక్కులందుఁ జలముఁ జిలుకరించి—

ఓం దేవ సవితః ప్రసువ యజ్ఞం ప్రసువ యజ్ఞపతిం భగాయ। దివ్యో గంధర్వః కేతపూః కేతన్నః పునాతు వాచస్పతి ర్వాచం నః స్వదతు స్వాహా. య. అ. ౧౧ మం. ౭.

ఈ మంత్రముతోఁ గుండము చుట్టు నీళ్లు చల్లి ఆఘారావాజ్య భాగాహుతులను, ౪ వ్యాహృత్యాహుతులను అనగా నెనిమిది యాహుతులను, ౨౯-౩౧ వ పుటలలో వ్రాయఁబడినట్లు, యొనరించి—

ఓం ప్రజాపతయే త్వా జుష్టంనిర్వపామి॥

అనగా బియ్యము, నువ్వులు, పెసలు ఈ మూటిని సమ భాగముగఁ దీసికొని—

ఓం ప్రజాపతయే త్వా జుష్టంప్రోక్షామి॥

అనగా వీనిఁగడగి ముద్గోదనమును పచనముచేసి యందు పుష్కళముగా నెయ్యివేసి క్రింది మంత్రములతో నెనిమిది ఆహుతుల నొనరించఁ దగును.

అద్భ్యః సంభృతః పృథివ్యై రసాచ్చ విశ్వకర్మణః సమవర్తతాగ్రే। తస్య త్వష్టా విదధద్రూపమేతి తన్మర్త్యస్య దేవత్వమాజానమగ్రే.

య. అ ౩౧ మం. ౧౭.

ఈ రెండు మంత్రములను పఠియించి, పతి తన గర్భిణీ పత్నియొక్క గర్భాశయము మీదఁ జెయ్యినుంచి యీ మంత్రమును పఠించ వలయును.

సుపర్ణోఽసి గరుత్మాంస్త్రివృత్తే శిరో గాయత్రం చక్షుర్బృహద్రథన్తరే పక్షౌ స్తోమ ఆత్మా ఛందాంగ్ స్యంగాని యజూంగ్ షినామ। సామ తే తనూర్వామదేవ్యం యజ్ఞాయజ్ఞియం పుచ్ఛం ధిష్ణ్యాః శఫాః। సుపర్ణోఽసి గరుత్మాన్దివం గచ్ఛ స్వః పత.

౧

య. అ. ౧౨ మ. ౪.

దీనికిఁ బిమ్మట స్త్రీ నియమముగా యుక్తాహార విహారములఁ గావించు చుండఁవలెను. విశేషముగా తిప్పతీగె, బ్రాహ్మి, ఔషధములను, పాలయందు శొంఠిని, కలిపి కొంచెముగాను పుచ్చుకొనుచుండఁ వలయును. అధికశయనము, అధిక భాషణము, అధికముగ చేదు, కారము, పులుసు మున్నగు తీక్ష్ణ పదార్థములను, రేచకములగు కరకాయ మున్నగు వానిని త్యజించి సూక్ష్మాహార మొనరించఁ దగును. క్రోధము, ద్వేషము, లోభము మున్నగు దోషములందుఁ జిక్కఁదగదు. సదా ప్రసన్న చిత్తురాలై యుండఁదగునను నిత్యాది శుభాచరణముల నొవరించఁవలెను.

ఇతి పుంసవనసంస్కారవిధిః సమాప్తః

ఓం ధాతా దదాతు దాశుషే ప్రాచీం జీవాతు మక్షితామ్ । వయం దేవస్య ధీమహి సుమతిం వాజినీవతః స్వాహా॥ ఇదం ధాత్రే-ఇదన్న మమ. అథర్వ. కాం. ౭ సూ ౧౭॥ ౧

ఓం ధాతా ప్రజానాముత రాయ ఈశే ధాతేదం విశ్వం భువనం జజాన । ధాతా కృష్టీరనిమిషాభిచష్టే ధాత్ర ఇద్ధవ్యం ఘృతవజ్జుహోత స్వాహా॥ ఇదం ధాత్రే-ఇదన్న మమ. ౨

ఓం రాకామహం సుహవాం సుష్టుతీ హువే శృణోతు నః సుభగా బోధతు త్మనా । సీవ్యత్వపః సూచ్యాచ్ఛిద్యమానయా దదాతు వీరం శతదాయముక్థ్యం స్వాహా॥ ఇదం రాకాయై-ఇదన్న మమ. ౩

యాస్తే రాకే సుమతయః సుపేశసో యాభిర్దదాసి దాశుషే వసూని । తాభిర్నో అద్య సుమనా ఉపాగహి సహస్రపోషం సుభగే రరాణా స్వాహా॥ ఇదం రాకాయై-ఇదన్న మమ. ౪

ఋ. మం ౨ సూ ౩౨ మం. ౪—౫॥

నేజమేష పరాపత సుపుత్రః పునరాపత । అస్యై మే పుత్రకామాయై గర్భమాధేహి యః పుమాన్ స్వాహా. ౫

యథేయం పృథివీ మహ్యుత్తానా గర్భమాదధే । ఏవం తం గర్భమాధేహి దశమే మాసి సూతవే స్వాహా. ౬

విష్ణోః శ్రేష్ఠేన రూపేణాస్యాం నార్యాం గవీన్యామ్ । పుమాంసం పుత్రానాధేహి దశమే మాసి సూతవే స్వాహా. ౭

ఈ యేడుమంత్రములతో నేడును ౩౨ వ పుటలోని "ప్రజాపతే నత్వ—" అను మంత్రముతో నొకటియు నిట్లన్ని కలసి

౮ ఎనిమిది ముద్గౌదనాహుతుల నొసగి, ౩౭ వ పుటలో వ్రాయఁబడినట్లు "ఓం ప్రజాపతయే–" అను మంత్రముతో నొక యన్నాహుతుని ౩౧ వ పుటలోని "ఓం యదస్య కర్మణో–" అను మంత్రముతో నొక ముద్గౌదనాహుతుని, యొసఁగించఁదగును. తదనంతరము ౩౩–౩౪ వ పుటలలో వ్రాయఁబడిన "ఓం త్వన్నో అగ్నే–" అను మంత్రములతో నెనిమిది ఆజ్యాహుతులను ఆ ౩౧ వ పుటయందలి "ఓం భూరగ్నయే–" అను వ్యాహృతి మంత్రములతో నాలుగు ఆజ్యాహుతులను గావించి, పతి పత్నులు ఏకాంత స్థానమునకుఁజని యుత్తమమైన ఆసనముపై పత్ని కూర్చుండినపిదప, పతి తనపత్ని వీపువైపునకుఁ ముఖముచేసి కూర్చుండి––

ఓం సుమిత్రియా న ఆప ఓషధయః సన్తు। దుర్మిత్రియాస్తస్మై సన్తు యోఽస్మాన్ ద్వేష్టి యం చ వయం ద్విష్మః.

యజు. అ. ౬ మం. ౨౨. ౧

మూర్ధానం దివో అరతిం పృథివ్యా వైశ్వానరమృత ఆజాతమగ్నిమ్। కవిం సమ్రాజమతిథిం జనానామాసన్నా పాత్రం జనయన్త దేవాః.

య. అ. ౭ మం. ౨౪. ౨

ఓం అయమూర్జావతో వృక్ష ఊర్జీవ ఫలినీ భవ। పర్ణం వనస్పతే నుత్వా నుత్వా సూయతాం రయిః. 3

ఓం యేనాదితేః సీమానం నయతి ప్రజాపతిర్మహతే సౌభగాయ। తేనాహమస్యై సీమానం నయామి ప్రజామస్యై జరదష్టిం కృణోమి. ౪

మన్త్రబ్రాహ్మణ. బ్రా. ౧, ౫, ౧—౨.

ఓం రాకామహంగ్ సుహవాంగ్ సుష్టుతీ హువే శృణోతు నః సుభగా బోధతుత్మనా। సీవ్యత్వపః సూచ్యాచ్ఛిద్యమానయా దదాతు వీరంగ్ శతదాయుముక్థ్యమ్. ౫

ఓం యాస్తేరాకే సుమతయః సుపేశసో యాభిర్దదాసి దాశుషేవ సూని। తాభిర్నో అద్యసుమనా ఉపాగహి సహస్రపోషం సుభగేరరాణా. ఋ. మం. ౨ సూ ౩౨. ౬

కింపశ్యసి ప్రజాం పశూన్ సౌభాగ్యం మహ్యందీర్ఘాయుష్ట్వం పత్యుః. సా. బ్రా. ౧. ౫. ౧—౫. ౭

ఈ మంత్రములను పఠించి పతి తనచేతితోఁ దనపత్ని యొక్క వెంట్రుకలందు సుగంధితమైన నూనె నంటి దువ్వెనతో సవరించి మేడి పుల్లతోఁగాని, అర్జునవృక్షము యొక్క పుల్లతోఁ గాని, మృదువైన కుశాగ్రభాగముతోఁగాని, ఏదు ముల్లుతోఁ గాని వెంట్రుకలను సరిచేసి పాపడిఁదీసి, వెనుక కందముగా సిగనుఁ గట్టి యజ్ఞశాలకు తీసికొని రావలెను. ఆసమయమున వీణా మున్నగు వాద్యములఁ వాయించఁదగును. పిదప ౩౭, వ పుట యందు వ్రాయఁబడిన సామవేద గానముఁ గావించి, పిదప-

ఓం సోమ ఏవ నో రాజేమా మానుషీః ప్రజాః।
అవిముక్త చక్ర ఆసీరంస్తీరే తుభ్యం అసౌ†॥
పారస్కర కాం. ౧ కం. ౧౬. ౪.

---

†ఇట నొక నదీనామము నుచ్చరించవలెను.

ఆరంభమున సీమంత్రమును గానముచేసి పిదప అన్య మంత్రముల గానము చేయందగును. తదనంతరము మొదట నాహుతులొసరించుటకుఁవలసిన మిగిలిన ముద్గోదనమందు పుష్కలముగా ఘృతము వేసి గర్భిణీ స్త్రీ తన ప్రతిబింబమును ఆఘృతమందు చూడందగును. ఆసమయమునఁ పతి తన పత్నినుండి "కింపశ్యసి" అని అడుగవలెను "ప్రజాంపశ్యామి" అని స్త్రీ యుత్తర మిడవలెను. పిమ్మట ఏకాంతమునందు వృద్ధురాండ్రును, కులీనులును, సౌభాగ్యవతులును, పుత్రవతులును, గర్భిణీలును నగు స్వకుల స్త్రీలును బ్రాహ్మణ స్త్రీలును కూర్చుండి ప్రసన్న వదనులై సంతోషకరమైన మాటల నుడువవలెను. ఆ ముద్గోదనము నాగర్భిణీస్త్రీ తినవలెను. దగ్గర కూర్చుండియున్న యుత్తమ స్త్రీలందరిట్లాశీర్వదించఁదగును.

ఓం వీరసూస్త్వంభవ, జీవసూస్త్వంభవ, జీవపత్నీత్వం భవ॥

ఇట్టి శుభప్రదములును మంగళకరములును నగు వచనములనుఁ జెప్పవలెను. అనంతరము సంస్కారమునకుఁ విచ్చేసిన మనుష్యులను యథాయోగ్యముగ సత్కరించి స్త్రీలు స్త్రీలను, పురుషులు పురుషులను, సాగనంప వలెను.

ఇతి సీమంతోన్నయన సంస్కారవిధిః సమాప్తః.

ఈ మంత్రమును బఠించి ముసల మూర్ధని యుంచ(దగును,

కుమారం జాతం పురాన్యైరాలంభాత్ సర్పిర్మధునీ హి-
రణ్య నికాషం హిరణ్యయేన ప్రాశయేత్ ॥

ఆశ్వ. అ. ౧ క. ౧౫ సూ. ౧.

దాది యున్న గుస్త్రీలు శిశు శరీరమునుండి జరాయును (మాయ) వేరుపరచి ముఖము, ముక్కు, చెవులు, కన్నులు మున్నగు వానియందలి మలమును దూరపరచి, కోమలములైన వస్త్రములతోఁ దుడిచి శుద్ధిచేసి శిశువును తండ్రి చేతిలో నుంచదగును. తండ్రి చలియు గాలియు చొరనట్టి స్థానమందుఁ గూర్చుండి, జానెడు బొడ్డును విడచి మీఁదిదారముతోఁ గట్టి యాకట్టుమీఁదినుండి బొడ్డును గోసి కించిదుష్ణమైన జలముతోఁ శిశువునకు స్నానము చేయించి, నిర్మలమైన గుడ్డతోఁ దుడిచి నూతన వస్త్రములఁ దొడగించి, ప్రసవగృహమునకుఁ బయటఁ బూర్వోక్తప్రకారముగఁ జేయించిన గుండమందుఁ గాని రాగితోఁ జేయఁబడిన గుండమందుగాని, పూర్వము వ్రాయబడినట్లు సమిధలను బేర్చి, ౨౬ ౨౭ వ పుటలలోని సామాన్య ప్రకరణమందలి, అగ్న్యాధాన సమిధాధానములొనర్చి, అగ్నిని ప్రజ్వలింపజేసి సుగంధితములైన ఘృతాదులను వేదికవద్ద నుంచుకొని యుండఁదగును. పురోహితునికై వేదికకు దక్షిణ భాగమందు వేయఁ బడియున్న శుభాసనము మీఁదఁ బురోహితుఁడు*

* ధర్మాత్ముఁడును, శాస్త్రోక్తములైన విధులను బూర్ణముగా నెరుగువాఁడును, విద్వాంసుఁడును, సద్ధర్మ ప్రవర్తకుఁడును

యుత్తరాభి ముఖుఁడుగాను, యజమానుఁడనగా శిశువు తండ్రి పశ్చిమ భాగమందాసనము మీద, కాళ్లు చేతులు శుద్ధిచేసుకొని ఉపవస్త్రము వేసికొని పూర్వాభిముఖుఁడుగాను, కూర్చుండఁదగును. సామగ్రి నంత తన దగ్గఱను పురోహితుని దగ్గఱను యుంచుకొని, పురోహితుఁడు పదవిని స్వీకరించుట కిట్లనఁదగును—

ఓం ఆవసోః సదనే సీద॥ తదనంతరము పురోహితుడు—

ఓం సీదామి

ఇట్లని ఆసనముపై కూర్చుండి ౨౭వ పుటలో వ్రాయఁబడినట్లు "అయన్త ఇధ్మ—" అనెడి 3 మంత్రముల ద్వారా చందనపు కఱ్ఱలతో సమిధాధాన మొనరించఁదగును. ప్రదీప్తమైన సమిధలపై పూర్వోక్తముగ సిద్ధముచేసి యుంచిన ఘృతముతో ౨౯—౩౦వ పుటలలో వ్రాయఁబడిన ౪ అఘారావాజ్య భాగాహుతులును, ౪ వ్యాహృత్యాహుతులును అనగా నీ రెండు కలసి మొత్తమెనిమిది ఆజ్యాహుతులొనరించఁదగును. తదనంతరము—

ఓం యా తిరశ్చీ నిపద్యతే అహం విధరణీ ఇతి । తాం త్వా ఘృతస్య ధారయా యజే సంరాధనీమహమ్ । సంరాధిన్యై దేవ్యై దేష్ట్ర్యై స్వాహా । ఇదం సంరాధిన్యై-ఇదన్న మమ ॥ ఓం విపశ్చిత్పుచ్ఛమభరత్తద్ధాతా పునరాహరత్ । పరేహి త్వం విపశ్చి త్పుమానయం జనిష్యతేఽసౌ నామ స్వాహా ॥ ఇదం ధాత్రే ఇదన్న మమ॥ సా. వే. మంత్రబ్రాహ్మణ ౧, ౫, ౬, ౭.

వ్యసనములేనివాఁడును, సుశీలుఁడును, వేదప్రియుఁడును, పూజనీయుడును, సర్వోపకారియునగు గృహస్థునకు పురోహితుడని పేరు.

ఈ రెండుమంత్రములతో రెండాజ్యాహుతుల నొనర్చి ౩౫-౩౬వపుటలలో వ్రాయఁబడిన సామ దేవ్యగానము చేసి ౨-వ పుటయందు వ్రాయఁబడినప్రకారముగా ఈశ్వరోపాసనముఁ సలుపఁదగును. అనంతరము తేనె, నెయ్యి, యీరెంటిని సమముగా గలిపి, మొదటఁ జేయించి యుంచినట్టి బంగారు పుల్లతో శిశువుయొక్క నాలుకమీఁద "ఓమ్" అను నీయక్షరమును వ్రాసి వాని కుడిచెవిలో "వేదోసీతి" సీగుప్తనామము వేసమని వినఁజెప్పి పూర్వము కలిపియుంచిన నెయ్యిని, తేనె నా బంగారు పుడకతో శిశువునకు క్రింద వ్రాయఁబడిన మంత్రములఁ బఠించుచుఁ గొంచెము కొంచెముగా ప్రాశనము చేయించఁదగును___

ఓం ప్రతే దదామి మధునో ఘృతస్య వేద సవిత్రా ప్రసూతం మఘోనామ్ । ఆయుష్మాన్ గుప్తో దేవతాభిః శతంజీవ శరదో లోకే అస్మిన్. ఆశ్వ. అ. ౧ కం. ౧౫ సూ. ౧ ౧

మేధాం తే మిత్రా వరుణా మేధా మగ్నిర్దధాతు తే । మేధాం తే అశ్వినా దేవా వాధత్తాం పుష్కరస్రజా. ౨

సా. వే. మం. బ్రా. ౧. ౫. ౯.

ఓం భూస్త్వయి దధామి. ౩

ఓం భువస్త్వయి దధామి. ౪

ఓం స్వస్త్వయి దధామి. ౫

ఓం భూర్భువః స్వస్సర్వం త్వయి దధామి. ౬

పార. కా. ౧ కం. ౧౬ సూ. ౪.

ఓం సదసస్పతి మద్భుతం ప్రియ మింద్రస్య కామ్యమ్ ।
సనిం మేధా మయాసిషంగ్ స్వాహా. 2

ఋ. మ. ౧ సూ ౧౮ తథా యజు. ౩౨X౧౩.

ఈ యొక్కొక్క మంత్రముతో నేమ పర్యాయములు ఘృత-మధు ప్రాశనము చేయించిన పిదప బియ్యమును యవ్వలను శుద్ధిచేసి నీళ్లతో నూరి బట్టలో వడియఁబోసి యొక పాత్రయందుంచుకొని, అంగుష్ఠానామికలతోఁ గొంచెముగఁ దీసుకొని

ఓమ్ ఇదమాజ్యమిదమన్న మిదమాయురిదమమృతమ్ ॥

సా. వే. మం. బ్రా. ౧. ౫. ౮.

ఈ మంత్రము నుచ్చరించి శిశువు నోటియందొక బిందువు నిడువ వలెను. ఇది గోభిలీయ గృహ్యసూత్రములందలి మతము. అందరిది కాదు. పిమ్మట శిశువుయొక్క కుడిచెవి మీద ముఖమునుంచి, తండ్రి యీక్రింది మంత్రములను పఠించఁదగును—

ఓం మేధాన్తే దేవః సవితా మేధాం దేవీ సరస్వతీ । మేధా
న్తే అశ్వినా దేవా వాధత్తాం పుష్కరస్రజౌ. ౧

ఆశ్వ. ౧. ౧౫. ౨.

ఓం అగ్నిరాయుష్మాన్స వనస్పతిభిరాయుష్మాఁస్తేన
త్వాయుషాయుష్మన్తం కరోమి.

ఓం సోమ ఆయుష్మాన్ స ఓషధీభిరాయుష్మాంస్తేన-* ౩
ఓం బ్రహ్మ ఆయుష్మత్ తద్ బ్రాహ్మణైరాయుష్మత్తేన- ౪
ఓం దేవా ఆయుష్మంతస్తే ఽమృతేనాయుష్మంతస్తేన- ౫
ఓం ఋషయ ఆయుష్మంతస్తే వ్రతైరాయుష్మంతస్తేన- ౬
ఓం పితర ఆయుష్మంతస్తే స్వధాభిరాయుష్మంతస్తేన- ౭
ఓం యజ్ఞ ఆయుష్మాన్ స దక్షిణాభిరాయుష్మాంస్తేన- ౮
ఓం సముద్ర ఆయుష్మాన్ స స్రవంతీభిరాయుష్మాంస్తేన
త్వాయుషాఽయుష్మంతం కరోమి. ౯

పా. కాం. ౧ కం. ౧౬ సూ. ౫.

ఈ త్రొమ్మిది మంత్రములను జపించవలెను. ఈ ప్రకారముగానే ఎడమ చెవి మీద ముఖమునుంచి మరల నీ త్రొమ్మిది మంత్రములను జపించఁదగును. తదనంతరము చేతితో శిశువుయొక్క భుజమును సూక్ష్మముగ "అనగా చేతిబరువు పడనట్లు" స్పృశించి క్రిందవ్రాయఁబడిన మంత్రముల నుచ్చరించఁదగును.

ఓం ఇంద్ర శ్రేష్ఠాని ద్రవిణాని ధేహి చిత్తిం దక్షస్య సుభగత్వ మస్మే పోషం రయీణా మరిష్టిం తనూనాం స్వాద్మానం వాచః సుదినత్వమహ్నామ్. ఋ. మం. ౨ సూ. ౨౧ మం. ౬. ౧

అస్మే ప్రయంధి మఘవన్నృజీషిన్నింద్ర రాయో విశ్వవారస్య భూరేః। అస్మే శతం శరదో జీవసే ధా అస్మే వీరాంఛశ్వత ఇంద్ర శిప్రిన్. ఋ. మం. ౩ సూ. ౩౬ మం. ౧౦. ౨

* ఇట మొదటి మంత్రమందలి తక్కినభాగ మను "త్వా-" ఇత్యాదిపరపదములను మంత్రముల కనంతరము చెప్పకొనఁదగును.

ఓం అశ్మా భవ పరశుర్భవ హిరణ్యమస్తృతం భవ। వేదో వై పుత్ర నామాసి స జీవ శరదః శతమ్. పార. ౧-౧౬-౧౮. 3

ఈ మూడు మంత్రములు జపించవలెను. పిదప-

త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషమ్।
యద్దేవేషు త్ర్యాయుషం తన్నో అస్తు త్ర్యాయుషమ్॥౧॥

యజు. అ. 3. మం. ౬౨.

ఈ మంత్రమును మూడుమార్లు జపించవలెను. పిమ్మట శిశువుయొక్క భుజముమీదినుండి చెయ్యిదీసి శిశువు జన్మించిన చోటుకు వెళ్లి-

ఓం వేద తే భూమి హృదయం దివి చన్ద్రమసి శ్రితమ్। వేదాహం తన్మాం తద్విద్యాత్ పశ్యేమ శరదః శతం జీవేమ శరదః శతం శృణుయామ శరదః శతమ్॥౧॥

పారస్క., కాం. ౧కం. ౧౬ సూ. ౧౭.

ఈ మంత్రమును జపించవలెను, అట్లే-

యత్తే సుసీమే హృదయం హితమన్తః ప్రజాపతౌ। వేదాహం మన్యే తద్ బ్రహ్మ మాహం పౌత్రమఘం నిగామ్. ॥౨॥

యత్పృథివ్యా అనామృతం దివి చన్ద్రమసి శ్రితమ్। వేదామృతస్యాహం నామ మాహం పౌత్రమఘం రిషమ్ ॥3॥

ఇన్ద్రాగ్నీ శర్మ యచ్ఛతం ప్రజాపతీ। యథాయన్న ప్రమీయతే

పుత్రోఽజనిత్ర్యా అధి ||౪||

యద దశ్చంద్రమసి కృష్ణం పృథివ్యాహృదయంగ్ శ్రితమ్ ।
తదహం విద్వాంగ్ స్తత్పశ్యన్ మాహం పౌత్రమఘంగ్ రుదమ్ ||౫||

సా. వే. మ. బ్రా. ౧. ౫ ౧౦-౧౩

ఈ మంత్రములను పఠించుచు సుగంధితమైన జలమును బాలెంతయొక్క శరీరము మీఁద జిలుకరించదగును.

కోఽసి కతమోఽస్యేషోఽస్యమృతోఽసి। ఆహస్పత్యం మాసం ప్రవిశాసౌ ||౬||

సత్వాహ్నే పరిదదాత్వహస్త్వా రాత్ర్యై పరిదదాతు రాత్రిస్త్వా హోరాత్రాభ్యాం పరిదదాత్వహోరాత్రౌ త్వార్ధమాసేభ్యః పరిదత్తామర్ధమాసాస్త్వా మాసేభ్యః పరిదదతు మాసాస్త్వర్తుభ్యః పరిదదత్వృతవస్త్వా సంవత్సరాయ పరిదదతు సంవత్సర స్త్వాయుషే జరాయై పరిదదాత్వసౌ. సా. వే. మం. బ్రా. ౧. ౫. ౧౪-౧౫. ||౭||

ఈ మంత్రములను పఠించి శిశువున కాశీర్వాద మొసంగవలెను, పునః-

అంగాదంగాత్సంగ్ స్రవసి హృదయా దధిజాయసే । ప్రాణన్తే ప్రాణేన సన్దధామి జీవమే యావదాయుషమ్ ||౮||

అంగా దంగా త్సంభవసి హృదయాదధి జాయసే । వేదోవై పుత్రనామాసి సజీవ శరదః శతమ్ ||౯||

అశ్మాభవ పరశుర్భవ హిరణ్యమస్తృతంభవ । ఆత్మాసి పుత్ర మామృథాః సజీవ శరదః శతమ్ ||౧౦||

పశూనాంత్వా హింకారేణాభి జిఘ్రామ్యసౌ ॥౧౦॥

సా. వే. మం బ్రా. ౧. ౫. ౧౬-౧౯.

ఈ మంత్రములను పఠించి పుత్రుని శిరస్సు నాఘ్రాణించవలెను అనగా వాసన చూడదగును. ఈ ప్రకారముగానే పుత్రునియందును మాతాపితృల యందును యధిక ప్రేమ వర్ధిల్లుటకుగాను, పరదేశమునకు బోవునప్పుడును, పరదేశము నుండి వచ్చునప్పుడును, సహా యీక్రియ నొనర్పఁదగును.

ఓం ఇడాసి మైత్రావరుణీ వీరే వీరమజీజనథాః ।
సాత్వం వీరవతీ భవ యాస్మాన్వీరవతో౽కరత్ ॥౧౧॥

పారస్కర. కాం ౧కం. ౧౬సూ. ౧౯.

ఈ మంత్రముద్వారా ఈశ్వరుని బ్రార్థించి బాలెంతకు సంతోషము కలుగఁజేసి పిదప స్త్రీయొక్క రెండుస్తనములను సుగంధముతోఁగూడిన కొంచముష్ణమైననీళ్ళతోఁగడిగి బాగుగాఁ దుడచి—

ఓం ఇమంగ్ స్తనమూర్జస్వన్తం ధయాపాం ప్రపీనమగ్నే శరీరస్య మధ్యే । ఉత్సంజుషస్వ మధుమన్త మర్వన్త్సముద్రియంగ్ సదనమావిశస్వ ॥౧॥ యజు అ. ౧౭ మం. ౮౭.

ఈ మంత్రమును పఠించి మొదట దక్షిణస్తనమును శిశువునోటఁ బెట్టవలెను. పిమ్మట—

ఓం యస్తే స్తనఃశశయో యో మయోభూర్యో రత్నధా వసు
విద్యః సుదత్రః। యేన విశ్వా పుష్యసి వీర్యాణి సరస్వతీ తమిహ
ధాతవే కః ॥౧॥ ఋ. ౧ సూ. ౧౬౪ మం. ౪౯.

ఈ మంత్రమును పఠించి వామస్తనమును శిశువునోట బెట్టఁదగును. తదనంతరము-

ఓం ఆపో దేవేషు జాగృథ యథా దేవేషు జాగృథ। ఏవమ
స్యాంగ్ సూతికాయాంగ్ సుపుత్రికాయాం జాగృథ ॥౧॥
పారస్కర కాం. ౧కం. ౧౬. సూ ౨౨.

ఈ మంత్రమువల్ల బాలెంతనెత్తివైపునకొక కలశమును జలముతో బూర్ణముగా నింపి దశరాత్రములవరకు దాని నచ్చటనే పెట్టియుంచదగును. అట్లే బాలింత ప్రసవమైన స్థాన మందే పది దినములవరకుండదగును. ప్రతిదినముదయమును సాయంకాలము నను సంధివేళలందచ్చట గ్రిందవ్రాయబడిన మంత్రములతో సన్నమును ఆవాలనుగలిపి, పది దినములవరకు సరిగా నాహుతు లొనరించుచుండ దగును.

ఓం శండా మర్కా ఉప వీరః శౌండికేయ ఉలూఖలః। మలి
మ్లుచో ద్రోణాస్ సశ్చ్యవనో నశ్యతాదితః స్వాహా॥ ఇదం శండా
మర్కా ఉపవీరాయ, శౌండికేయాయోలూఖలాయ, మలిమ్లుచోద్రో
ణాసశ్చ్యవనో నశ్యతాదితేభ్యశ్చ-ఇదన్న మమ ॥౧॥

ఓం ఆలిఖన్న నిమిషః కింవదన్త ఉపశ్రుతిః। హర్యక్షః కుంభీశత్రుః
పాత్ర పాణిర్నృమణిర్హంత్రీ ముఖః సర్షపారుణశ్చ్యవనో నశ్యతాదితః
స్వాహా॥ ఇదమాలిఖన్న నిమిషాయ కింవదద్భ్యః ఉపశ్రుత హర్యక్షాయ

కుంభీశత్రివే పాత్రిపాణయే హంత్రి ముఖాయస ర్షపారుణాయ -
ఇదన్నమమ పారస్కర. కాం. ౧ కం. ౧౬ సూ. ౨౩. ||౨||

ఈ మంత్రములతో పది దినములవరకు హోమ మొన రించి పిదప మంచి విద్వాంసులును ధర్మాత్ములును వైదిక మతావలంబులును నగువారు బయటను, శిశువుయొక్క తండ్రి లోపలను, నిలువఁబడి ఆశీర్వాద రూపమైన నీ నిమ్నలిఖిత మంత్రిపాఠమానంద పూర్వకముగ జేయవలయును.

మానోహాసిషు ఋషయో దైవ్యాయే తనూపాయే నస్తన్వస్త
నూజాః। అమర్త్యామర్త్యాఁ అభినః సచధ్వమాయుర్ధత్త ప్రతరం జీవ
సేనః. అథర్వ కాం. ౬ అను. ౪ సూ. ౪౧. ||౧||

ఇదం జీవేభ్యః పరిధిం దధామి మైషాం ను గాదపరో అర్థమేతమ్।
శతం జీవన్తః శరదః పురూచీస్తిరో మృత్యుం దధతాం పర్వతేన ||౨||

అథర్వ కాం. ౧౨ అ. ౨ మం. ౨౩.

వివస్వాన్నో అభయం కృణోతు యః సుత్రామా జీరదానుః
సుదానుః ఇహేమే వీరా బహవో భవంతు గోమదశ్వవన్మయ్యస్తుపు
ష్టమ్ అథర్వ. కాం.౧౮ అ.౩ మం.౬౧. ||౩||

ఇతి జాతకర్మ సంస్కారవిధిః సమాప్తః.

అథ జాతకర్మసంస్కారవిధిః

దీనికి సమయమును, ప్రమాణమును, కర్మనొనర్చు విధియు నీప్రకారమని తెలియఁ దగును.

సోష్యన్తీ మద్భిరభ్యుక్షతి॥ పా. కాం. ౧. కం. ౧౬.

ఇది పారస్కర గృహ్యసూత్రప్రమాణము. ఇటులే ఆశ్వలాయన, గోభిలీయ శౌనక గృహ్యసూత్రము లందును వ్రాయఁబడియున్నది.

ప్రసవసమయము తటస్థించినప్పుడు క్రిందవ్రాయఁబడిన మంత్రములతోఁ గర్భిణి స్త్రీయొక్క శరీరము మీదఁ జలముచే మార్జన మొనరించఁ దగును—

ఓం ఏజతు దశమాస్యో గర్భోజరాయుణా సహ॥ యథాయం వాయు రేజతి యథా సముద్ర ఏజతి। ఏవాయం దశమాస్యో అస్రజ్జరాయుణాసహ॥ య. అ. ౮. మం. ౨౮.

దీనితోఁ మార్జన మొనరించిన పిదప—

ఓం అవైతు పృశ్ని శేవలంగ్ శుభే జరాయ్వత్తవే। నైవ మాఁసేన పీవరీం న కస్మింశ్చనాయతనమవజరాయు పద్యతామ్॥
పా. కాం. ౧. కం. ౧౬. సూ. ౨.

ఈ మంత్రమునుఁ జపించి మరల మార్జన మొనర్పఁదగును.

కుమారం జాతం పురాఽన్యైరాలంభాత్ సర్పిర్మధునీ హి-
రణ్య నికాషం హిరణ్యయేన ప్రాశయేత్॥
ఆశ్వ. అ. ౧ క. ౧౫ సూ. ౧.

దాది మున్నగు స్త్రీలు శిశు శరీరమునుండి జరాయును (మాయ) వేరుపరచి ముఖము, ముక్కు, చెవులు, కంఠము మున్నగు వానియందలి మలమును దూరపఱచి, కోమలమైన వస్త్రములతోఁ దుడిచి శుద్ధిచేసి శిశువును తండ్రియొక్క వడిలో నుంచదగును. తండ్రి చలియు గాలియు చొరనట్టి స్థానమందుఁ గూర్చుండి, జానెడు బొడ్డును విడచి మీఁదికిఁ దారముతోఁ గట్టి యాకట్టుమీఁదినుండి బొడ్డును గోసి కించిదుష్ణమైన జలముతోఁ శిశువునకు స్నానముచేయించి, నిర్మలమైన గుడ్డతోఁ దుడిచి నూతన వస్త్రములఁ దొడగించి, ప్రసవగృహమునకుఁ బయటఁ బూర్వోక్తప్రకారముగఁ జేయించిన గుండమందుఁగాని రాగితోఁ జేయఁబడిన గుండమందుగాని, పూర్వము వ్రాయబడినట్లు సమిధలను జేర్చి, ౨౬ ౨౭ వ పుటలలోని సామాన్య ప్రకరణమందలి, ఆగ్న్యాధాన సమిధాధానములొనర్చి, అగ్నిని ప్రజ్వలింపజేసి సుగంధితములైన ఘృతాదులను వేదికవద్ద నుంచుకొని యుండఁదగును. పురోహితునికై వేదికకు దక్షిణ భాగమందు వేయఁ బడియున్న శుభాసనము మీఁదఁ బురోహితుఁడు*

* ధర్మాత్ముఁడును, శాస్త్రోక్తములైన విధులను బూర్ణముగా నెరుగువాడును, విద్వాంసుఁడును, సద్ధర్మ ప్రవర్తకుఁడును

యుత్తరాభిముఖుండుగాను, యజమానుండనగా శిష్యుని తండ్రి పశ్చిమ భాగాన మంచి ఆసనము మీద, కాష్ఠపాత్రలు శుద్ధిచేసికొని ఉపవస్త్రము వేసికొని పూర్వాభిముఖుండుగాను, కూర్చుండ దగును. సామగ్రి నంత తన దగ్గరను పురోహితుని దగ్గరను యుంచుకొని, పురోహితుండు వరణము స్వీకరించుటకు ఇట్లనవలెను—

ఓం ఆవసోః సదనే సీద॥ తదనంతరము పురోహితుడు—

ఓం సీదామి

ఇట్లని ఆసనముపై కూర్చుండి ౨౨ వ పుటలో వ్రాయఁబడినట్లు "అయన్త ఇధ్మ—" అనెడి 3 మంత్రముల ద్వారా చందనపు సమిధలతో సమిధాధానము చేయవలెను. ప్రదీప్తమైన సమిధలపై పూర్వోక్తముగా సిద్ధముచేసి యుంచిన ఘృతముతో ౨౦-౨౧వ పుటలలో వ్రాయఁబడిన రీతిగా ౪ ఆఘారావాజ్యభాగాహుతులను, ౪ వ్యాహృత్యాహుతులను అనగా ౮ రెండు కలసి మొత్తము ఎనిమిది ఆజ్యాహుతుల నొసంగవలెను. తదనంతరము—

ఓం యా తిరశ్చీ నిపద్యతే అహం విధరణీ ఇతి । తాం త్వా ఘృతస్య ధారయా యజే సంరాధనీమహమ్ । సంరాధన్యై దేవ్యై దేష్ట్ర్యై స్వాహా । ఇదం సంరాధన్యై దేష్ట్ర్యై ఇదన్న మమ ॥
ఓం విపశ్చిత్పుచ్ఛమభరత్తద్ధాతా పునరాహరత్ । పరేహి త్వం విపశ్చిత్ పుమానయం జనిష్యతేఽసౌ నామ స్వాహా ॥ ఇదం ధాత్రే ఇదన్న మమ॥ సా. మం. బ్రా. ౧, ౫, ౧, ౨.

వ్యసనములేనివాఁడును, సుశీలుఁడును, వేదప్రియుఁడును, పూజనీయుఁడును, సర్వోపకారియునగు గృహస్థుని పురోహితునిగా చేసికొనవలెను.

ఈ రెండుమంత్రములతో రెండాజ్యాహుతుల నొసర్చి ౩౫-౩౬వపుటలలో వ్రాయఁబడిన వామదేవ్యగానము చేసి ౨-౭వ పుటయందు వ్రాయఁబడినప్రకారముగా ఈశ్వరోపాసనముఁ సలుపఁదగును. అనంతరము తేనె, నెయ్యి, యీరెంటిని సమముగా గలిపి, మొదటఁ జేయించి యుంచినట్టి బంగారు పుల్లతో శిశువుయొక్క నాలుకమీఁద "ఓమ్" అను నీయక్షరమును వ్రాసి వాని కుడిచెవిలో "వేదోసీతి" నీగుప్తనామము వేసమని వినఁజెప్పి పూర్వము కలిపియుంచిన నెయ్యిని, తేనెనా బంగారు పుడకతో శిశువునకీ క్రింద వ్రాయఁబడిన మంత్రములఁ బఠించుచుఁ గొంచెము కొంచెముగా ప్రాశనము చేయించఁదగును___

ఓం ప్ర తే దదామి మధునో ఘృతస్య వేద సవిత్రా ప్రసూతం మఘోనామ్ । ఆయుష్మాన్ గుప్తో దేవతాభిః శతంజీవ శరదో లోకే అస్మిన్. ఆశ్వ. అ. ౧ కం. ౧౫ సూ. ౧ ౧

మేధాం తే మిత్రా వరుణౌ మేధా మగ్ని ర్దధాతు తే । మేధాం తే అశ్వినా దేవా వాధత్తాం పుష్కరస్రజా. ౨

సా. వే. మం. బ్రా. ౧. ౫. ౯.

ఓం భూస్త్వయి దధామి. ౩

ఓం భువస్త్వయి దధామి. ౪

ఓం స్వస్త్వయి దధామి. ౫

ఓం భూర్భువః స్వస్సర్వం త్వయి దధామి. ౬

పార. కా. ౧ కం. ౧౬ సూ. ౪.

ఓం సదసస్పతి మద్భుతం ప్రియ మింద్రస్య కామ్యమ్ ।
సనిం మేధా మయాసిషం స్వాహా. ౨

ఋ. మ. ౧ సూ ౧౮ తథా యజు. ౩౨।౧౩.

ఈ యొక్కొక్క మంత్రముతో నేను పర్యాయములు ఘృత-మధు ప్రాశనము చేయించిన పిదప బియ్యమును యవలను శుద్ధిచేసి నీళ్లతో నూరి బట్టతో వడియఁబోసి దానిని పాత్ర యందుంచుకొని, అంగుష్ఠానామికలతోఁ గొంచెముగఁ దీసుకొని

ఓమ్ ఇదమాజ్యమిదమన్నమిదమాయురిదమమృతమ్ ॥

సా. వే. మం. బ్రా. ౧. ౫. ౮.

ఈ మంత్రము నుచ్చరించి శిశువు నోటియందొక బిందువు నిడవ వలెను. ఇది గోభిలీయ గృహ్యసూత్రములందలి మతము. అందరిదికాదు. పిమ్మట శిశువుయొక్క కుడిచెవి మీద ముఖముంచి, తండ్రి యీక్రింది మంత్రములను పఠించఁదగును—

ఓం మేధాన్తే దేవః సవితా మేధాం దేవీ సరస్వతీ । మేధాన్తే అశ్వినౌ దేవా వాధత్తాం పుష్కరస్రజౌ. ౧

ఆశ్వ. ౧. ౧౫. ౨.

ఓం అగ్నిరాయుష్మాన్త్స వనస్పతిభిరాయుష్మాఁస్తేన త్వాయుషాయుష్మన్తం కరోమి.

ఓం సోమ ఆయుష్మాన్ స ఓషధీభిరాయుష్మాంస్తేన-* ౩
ఓం బ్రహ్మ ఆయుష్మత్ తద్ బ్రాహ్మణై రాయుష్మత్తేన- ౪
ఓం దేవా ఆయుష్మన్తస్తేఽమృతేనాయుష్మన్తస్తేన- ౫
ఓం ఋషయ ఆయుష్మన్తస్తే వ్రతై రాయుష్మన్తస్తేన- ౬
ఓం పితర ఆయుష్మన్తస్తే స్వధాభిరాయుష్మన్తస్తేన- ౭
ఓం యజ్ఞ ఆయుష్మాన్ స దక్షిణాభిరాయుష్మాంస్తేన- ౮
ఓం సముద్ర ఆయుష్మాన్ స స్రవన్తీభిరాయుష్మాంస్తేన
త్వాయుషాఽయుష్మన్తం కరోమి. ౯

పా. కాం. ౧ కం. ౧౬ సూ. ౫.

ఈ తొమ్మిది మంత్రములను జపించవలెను. ఈ ప్రకారముగానే ఎడమ చెవి మీద ముఖమునుంచి మరల నీ తొమ్మిది మంత్రములను జపించఁదగును. తదనంతరము చేతితో శిశువుయొక్క భుజమును సూక్ష్మముగ "అనగా చేతిబరువు పడనట్లు" స్పృశించి క్రిందివ్రాయఁబడిన మంత్రముల నుచ్చరించఁదగును_

ఓం ఇంద్రశ్రేష్ఠాని ద్రవిణాని ధేహి చిత్తిం దక్షస్య సుభగత్వ మస్మే పోషం రయీణా మరిష్టిం తనూనాం స్వాద్మానం వాచః సుదినత్వమహ్నామ్. ఋ. మం. ౨ సూ. ౨౧ మం. ౬. ౧

అస్మే ప్రయంధి మఘవన్నృజీషిన్నింద్ర రాయో విశ్వవారస్య భూరేః। అస్మే శతం శరదో జీవసే ధా అస్మే వీరాంఛశ్వత ఇంద్ర శిప్రిన్. ఋ. మం. ౩ సూ. ౩౬ మం. ౧౦. ౨

* ఇట మొదటి మంత్రమందలి తక్కినభాగ మను "త్వా-" ఇత్యాదిపరపదములను మంత్రముల కనంతరము చెప్పుకొనఁదగును.

ఓం అశ్మాభవ పరశుర్భవ హిరణ్య మస్తృతం భవ। వేదో వై
పుత్ర నామాసి సజీవ శరదఃశతమ్. పార. ౧_౧౬. ౧౮. 3

ఈ మూడు మంత్రములఁ బఠించవలెను. పిదప-

త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషమ్।
యద్దేవేషు త్ర్యాయుషం తన్నో అస్తు త్ర్యాయుషమ్॥౧॥

యజు. అ. 3. మం. ౬౨.

ఈ మంత్రమును మువ్మారు జపించవలెను. పిమ్మట శిశువుయొక్క భుజముమీదినుండి చెయ్యిఁదీసి శిశువు జన్మించిన చోటునకుఁవెళ్లి-

ఓం వేద తే భూమి హృదయం దివి చంద్రమసి శ్రితమ్ । వే
దాహం తన్మాం తద్విద్యాత్పశ్యేమ శరదః శతం జీవేమ
శరదఃశతంగ్ శృణుయామ శరదః శతమ్ ॥౧॥

పారస్క, కాం. ౧కం. ౧౬ సూ. ౧౭.

ఈ మంత్రమును జపించవలెను, అట్లే-

యత్తే సుసీమే హృదయంగ్ హితమన్తః ప్రజాపతౌ । వేదా
హం మన్యే తద్ బ్రహ్మామాహం పౌత్రమఘం నిగామ్. ॥౨॥

యత్పృథివ్యా అనామృతం దివి చంద్రమసి శ్రితమ్ । వేదామృ
తస్యాహం నామమాహం పౌత్రమఘంగ్ రిషమ్ ॥3॥

ఇంద్రాగ్నీ శర్మయచ్ఛతం ప్రజాపతీ। యథాయన్న ప్రమీయతే

పుత్రోజనిత్ర్యా అధి ||౪||

యద దశ్చంద్రమసి కృష్ణం పృథివ్యాహృదయంగ్ శ్రితమ్ ।
తదహం విద్వాంగ్ స్తత్పశ్యన్ మాహం పౌత్రమఘంగ్ రుదమ్ ||౫||

సా. వే. మ. బ్రా. ౧. ౫ ౧౦-౧౩

ఈ మంత్రములను పఠించుచు సుగంధితమైన జలమును బాలెంతయొక్క శరీరము మీాద జిలుకరించదగును.

కోసి కతమో స్యేషో స్యమృతో సి । ఆహస్పత్యం మాసం ప్రవి శాసా ||౬||

సత్వాహ్నే పరిదదాత్వహస్త్వా రాత్ర్యై పరిదదాతు రాత్రిస్త్వా హో రాత్రాభ్యాం పరిదదాత్వ హోరా త్రేత్వార్ధమా సేభ్యః పరి దత్త్వార్ధమాసాస్త్వా మాసేభ్యః పరిదదతు మాసాస్త్వర్తుభ్యః పరిద దత్వృతవస్త్వా సంవత్సరాయ పరిదదతు సంవత్సర స్త్వాయుషే జరాయై పరిదదాత్వసౌ. సా. వే. మం. బ్రా. ౧. ౫. ౧౪-౧౫. ||౭||

ఈ మంత్రములను పఠించి శిశువున కాశీర్వాద మొసంగవలెను, పునః-

అంగాదంగాత్సంగ్ స్రవసిహృదయా దధిజాయసే । ప్రాణ స్తే ప్రాణేన సన్దధామి జీవమే యావదాయుషమ్ ||౮||

అంగా దంగా త్సంభవసి హృదయాదధి జాయసే । వేదోవై పుత్రనామాసి సజీవ శరదః శతమ్ ||౯||

అశ్మాభవ పరశుర్భవ హిరణ్యమస్త్రు తంభవ । ఆత్మాసి పుత్ర మామృథాః సజీవ శరదః శతమ్ ||౧౦||

పశూనాంత్వా హింకారేణాభి జిఘ్రామ్యసౌ ॥౧౧॥

సా. వే. మం బ్రా. ౧. ౫. ౧౬-౧౮.

ఈ మంత్రములను పఠించి పుత్రుని శిరస్సు నాఘ్రాణించవలెను అనగా వాసన చూడదగును. ఈ ప్రకారముగానే పుత్రునియందును మాతాపితృల యందును యధిక ప్రేమ వర్ధిల్లుటకుగాను, పరదేశమునకు బోవునప్పుడును, పరదేశమునుండి వచ్చునప్పుడును, సహా యీక్రియ నొనర్చఁదగును.

ఓం ఇడాసి మైత్రావరుణీ వీరే వీరమజీజనథాః ।
సాత్వం వీరవతీ భవ యాస్మాన్వీరవతోఽకరత్ ॥౧౧॥

పారస్కర. కాం ౧కం. ౧౬సూ. ౧౯.

ఈ మంత్రముద్వారా ఈశ్వరుని బ్రార్థించి బాలెంతకు సంతోషము కలుగఁజేసి పిదప స్త్రీయొక్క రెండుస్తనములను సుగంధముతోఁగూడిన కొంచముష్ణమైననీళ్ళతోఁగడిగి బాగుగాఁ దుడచి—

ఓం ఇమంగ్ స్తనమూర్జస్వన్తం ధయాపాం ప్రపీనమగ్నే శరీరస్య మధ్యే । ఉత్సంజుషస్వ మధుమన్త మర్వన్త్సముద్రియంగ్ సదనమావిశస్వ ॥౧॥ యజు అ. ౧౭ మం. ౮౭.

ఈ మంత్రమును పఠించి మొదట దక్షిణస్తనమును శిశువునోటఁ బెట్టవలెను. పిమ్మట-

ఓం యస్తే స్తనశ్శశయో యో మయోభూర్యో రత్నధా వసువిద్యః సుదత్రః। యేన విశ్వా పుష్యసి వీర్యాణి సరస్వతీ తమిహ ధాతవేకః ॥౧॥ ఋ. ౧ సూ. ౧౬౪ మం. ౪౯.

ఈ మంత్రమును పఠించి వామస్తనమును శిశువునోట బెట్టఁదగును. తదనంతరము-

ఓం ఆపో దేవేషు జాగృథ యథా దేవేషు జాగృథ। ఏవమ
స్యాంగ్ సూతికాయాంగ్ సుపుత్రికాయాం జాగృథ ॥౧॥
పారస్కర కాం. ౧కం. ౧౬. సూ ౨౨.

ఈ మంత్రమువల్ల బాలెంతనెత్తివై పునకొక కలశమును జలముతో బూర్ణముగా నింపి దశరాత్రములవరకు దాని నచ్చటనే పెట్టియుంచదగును. అట్లే బాలింత ప్రసవమైన స్థానమందే పది దినములవరకుండదగును. ప్రతిదినముదయమును సాయంకాలము నను సంధివేళలందచ్చట గ్రిందవ్రాయబడిన మంత్రములతో సన్నమును ఆవాలనుగలిపి, పది దినములవరకు సరిగా నాహుతులొనరించుచుండ దగును.

ఓం శండా మర్కా-ఉప వీరః శౌండికేయఽ ఉలూఖలః। మలిమ్లుచో ద్రోణా సశ్చవనో నశ్యదాదితః స్వాహా॥ ఇదంశండా మర్కా-ఉపవీరాయ, శౌండికేయాయోలూఖలాయ, మలిమ్లుచోద్రోణసశ్చవనో నశ్యతాదితేభ్యశ్చ-ఇదన్నమమ ॥౧॥

ఓంఆలిఖన్న నిమిషః కింవదన్త ఉపశ్రుతిః। హర్యక్షః కుంభీశత్రుః పాత్ర పాణిర్నృమణిర్హాంత్రీ ముఖఃసర్ష పారుణశ్చవనో నశ్యతాదితః స్వాహా॥ ఇదమాలిఖన్న నిమిషాయ కింవద్భ్యః ఉపశ్రుత హర్యక్షాయ

సంభీశత్రిసే పాత్రిపాణయే హంత్రే ముఖాయ యస ప్రహారకాయ -
ఇనన్నమమ పారస్క.ర. కాం. ౧ కం. ౧౬ సూ. ౨౩. ||౭||

ఈ మంత్రములతో పది దినములవరకు హోమ మొనరించి పిదప మంచి విద్వాంసులును ధర్మాత్ములును వైదిక మతావలంబులును నగువారు బయటను, శిశువుయొక్క తండ్రి లోపలను, నిలువఁబడి ఆశీర్వాద రూపమైన సీ నిమ్నలిఖిత మంత్రపాఠమానంద పూర్వకముగ జేయవలయును.

మానోహాసిషు ఋషయో దైవ్యా యే తనూపా యే నస్తన్వస్త
నూజాః। అమర్త్యామర్త్యాఁ అభినః సచధ్వమాయుర్ధత్త ప్రతరం జీవ
సేనః. అథర్వ కాం. ౬ అను. ౮ సూ. ౪౧. ||౧||

ఇదం జీవేభ్యః పరిధిం దధామి మైషాం ను గాదపరో అర్థమేతమ్।
శతం జీవన్తః శరదః పురూచీస్తిరో మృత్యుం దధతాం పర్వతేన ||౨||

అథర్వ కాం. ౧౨ అ. ౨ మం. ౨౩.

వివస్వాన్నో అభయం కృణోతు యః సుత్రామా జీరదానుః
సుదానుః ఇహేమే వీరా బహవో భవంతు గోమదశ్వవన్మయ్యస్తుపు
ష్టమ్ అథర్వ. కాం. ౧౮ అ. ౩ మం. ౬౧. ||౩||

ఇతి జాతకర్మ సంస్కారవిధిః సమాప్తః.

అథ నామకరణ సంస్కార విధింవక్ష్యామః

అత్ర ప్రమాణమ్. నామ చాస్మై దద్యుః ॥౧॥

ఘోష వదాద్యన్తరన్తః స్థమభి నిష్ఠానాన్తం ద్వ్యక్షరమ్ ॥౨॥

చతురక్షరం వా ॥౩॥

ద్వ్యక్షరం ప్రతిష్ఠాకామశ్చతురక్షరం బ్రహ్మవర్చ సకామః ॥౪॥

యుగ్మాని త్వేవ పుంసామ్ ॥౫॥

అయుజాని స్త్రీణామ్ ॥౬॥

అభివాదనీయం చ సమీక్షేత తన్మాతాపితరౌ విదధ్యాతామోప
నయనాత్ ॥౭॥

ఇత్యాశ్వలాయన గృహ్యసూత్రేషు॥ అ. ౧ ఖం. ౧౫ సూ. ౪-౧౦.
దశమ్యాముత్థాప్య పితా నామకరోతి. ద్వ్యక్షరం చతురక్షరం వా ఘోషవదాద్యన్తరన్తఃస్థం. దీర్ఘాభినిష్ఠానాన్తం కృతం కుర్యాన్న తద్ధితమయుజాక్షరమాకారాన్తగ్ం స్త్రియై శర్మ బ్రాహ్మణస్య వర్మ క్షత్రియస్య గుప్తేతి వైశ్యస్య ॥ పా. ౧. ౧౭. ౧-౪.

ఈ ప్రకారముగానే గోభిలీయ శౌనక గృహ్య సూత్రములందును వ్రాయబడి యున్నది—

నామకరణమనగా పుట్టిన శిశువునకు మంచి పేరు బెట్టవలెననుట. దానికి సమయము:—పుట్టినదినమునుబట్టి (౧౦) పది దినములు వదలి (౧౧) పదకొండవ దినమందుగాని, (౧౦౧) నూటయొకటవ దినమందుగాని రెండవ వర్షారంభమున జన్మ

దివసమందుగాని, పేరుఁబెట్టఁదగును. పేరుఁబెట్టునున్న దినమందా
నందముతో నిష్ట మిత్రహితైషు లందరిని పిలచి ఆదరించి
యజమానుడగు శిశువు తండ్రియు, ఋత్విజులును క్రియారంభము
జేయఁదగును. ౨-౩౯వ పుటలలో వ్రాయబడినట్లు మనుష్యు
లందరు ఈశ్వరోపాసనమును, స్వస్తివాచనమును, శాంతిప్రకరణ
మును గావించి సామాన్యప్రకరణమందలి సంపూర్ణవిధి నొనర్చి,
(౪) నాల్గు ఆఘారావాజ్య భాగాహుతులును, (౪) నాల్గు వ్యా
హృత్యాహుతులును. ౩౩-౩౪వ పుటలలోని "త్వన్నో
అగ్నే-" ఇత్యాది ఎనిమిది మంత్రములతో నెనిమిది ఆజ్యా
హుతులును అనగా నన్నిఁగలసి (౧౬) పదియారు ఘృతా
హుతు లొనర్పఁదగును. తదనంతరము శిశువునకు బాగుగ
స్నానముచేయించి శుద్ధమైన వస్త్రములఁ దొడిగించి, కుండము
వద్దకుఁ దల్లి వానిని తండ్రివెనుకనుండి తీసుకొనివచ్చి, దక్షిణభాగ
మున నిలువఁబడి, శిశువుయొక్క తలను యుత్తరదిక్కునుంచి
తండ్రిచేతికివ్వవలెను. మరల స్త్రీ యటులే పతి వెనుకనుండివచ్చి
యుత్తరభాగమందు తూర్పునకు ముఖముచేసి కూర్చుండఁ
దగును. పిదప తండ్రి శిశువుతలను యుత్తరమునకును, కాళ్ళను
దక్షిణపు దిక్కునకును యుంచి తన భార్యకివ్వఁదగును. ఇఁక
నా సంస్కారమందు మొదట కర్తవ్యమైయున్న ప్రధాన
హోమ మొనరించదగును. పూర్వోక్త ప్రకారముగ ఘృత
మును, సామగ్రినంతటిని సిద్ధముచేసుకొని యుంచుకొనవలెను.
మొదట నాఘృతమందు గరిటను ముంచి "ఓం ప్రజాపతయే
స్వాహా" ఈ మంత్రముతో నొక యాహుతినొసగి, పిదప
పతిథి నక్షత్రములందు శిశువు జన్మించెనో యాతిథి నామముల

నక్షత్రనామమును యుచ్చరించి, ఆ తిథినక్షత్ర దేవతాది నామములతో (౪) ఆహుతు లివ్వవలయును. అనగా నొకటి తిథి నామముతోను, రెండవది తిథి దేవతా నామముతోను, మూడవది నక్షత్రనామముతోను, నాల్గవది నక్షత్ర దేవతా నామములతోను, అంతమందు చతుర్థీవిభక్తి ప్రత్యయమును "స్వాహా" పదమును జేర్చి (౪) నాలుగు ఆజ్యాహుతు లొనర్చఁదగును. ఎట్లనగా నొకఁడు పాడ్యమినాడు అశ్వినీ నక్షత్రమునఁ జన్మించినచో—

ఓం ప్రతిపదే స్వాహా. ఓం బ్రహ్మణే స్వాహా.
ఓం అశ్విన్యై స్వాహా. ఓం అశ్విభ్యాం స్వాహా.

* గోభి. ప్ర. ౨ ఖం. ౮ సూ. ౬-౧౨.

---

*తిథి దేవతాః- ౧॥ బ్రహ్మన్. ౨॥ త్వష్టృ ౩॥ విష్ణు ౪॥ యమ. ౫॥ సోమ. ౬॥ కుమార. ౭॥ ముని. ౮॥ వసు. ౯॥ శివ ౧౦॥ ధర్మ. ౧౧॥ రుద్ర. ౧౨॥ వాయు. ౧౩॥ కామ. ౧౪॥ అనంత ౧౫॥ విశ్వేదేవ. ౩౦॥ పితర.

నక్షత్ర దేవతాః- అశ్వినీ-అశ్వి. భరణీ- యమ. కృత్తికా -అగ్ని. రోహిణీ- ప్రజాపతి. మృగశీర్ష-సోమ. ఆర్ద్రా-రుద్ర. పునర్వసు- అదితి. పుష్య-బృహస్పతి. ఆశ్లేషా-సర్ప. మఘా-పితృ. పూర్వాఫల్గుణీ-భగ. ఉత్తరాఫల్గుణీ-అర్యమన్. హస్త-సవితృ. చిత్రా-త్వష్టృ. స్వాతి-వాయు. విశాఖా- చంద్రాగ్నీ, అనురాధా-మిత్ర. జ్యేష్ఠా-ఇంద్ర మూల-నిరృతి. పూర్వాషాఢా

తదనంతరము ౩౧ వ పుటలో వ్రాయఁబడిన స్విష్టకృత మంత్రముతో నొకయాహుతియు నదేపుటలో వ్రాయబడినట్లు (౪) నాల్గు వ్యాహృత్యాహుతులును అనగా నన్నికలిసి ౫ ఆహుతులొనర్చిన పిదప తల్లి శిశువునెత్తుకొని శుభాసనముపై కూర్చుండవలయును. తండ్రి శిశువు నాసికనుండి వెలుపలికి వచ్చుచున్న వాయువును స్పృశించి-

కోఽసి కతమోఽసి కస్యాసి కోనామాసి। యస్యతే నామామన్మహియం త్వా సోమే నాతితృపామ। భూర్భువః స్వః సుప్రజాః ప్రజాభిః స్యాంగ్ సువీరో వీరైః సుపోషః పోషైః॥

యజు. అ. ౭ మం. ౨౯.

(ఓం కోఽసి కతమోఽ స్యేషోఽస్య మృతోఽసి। ఆహస్పత్యం మాసం ప్రవిశాసౌ) సా. వే. మం. బ్రా. ౧, ౫, ౧౪.

ఈ "అసౌ"అను పదమునకుఁ బిమ్మట నిర్ణయింపఁబడిన శిశునామము ననగాఁ బుత్రుడయ్యేనేని, నిమ్నలిఖిత ప్రమాణముగ రెండక్షరములుకల నామమును గాని నాలుగు అక్షరములుకల నామమునుగాని ఘోష సంజ్ఞకముగను, అంతఃస్థవర్ణయుక్తముగనుఁ బెట్టవలయును. అనగా నైదు వర్గము

అప్. ఉత్తరాషాఢా-విశ్వేదేవ. శ్రవణ-విష్ణు. ధనిష్ఠా-వసు. శతభిజ్-వరుణ. పూర్వాభాద్రపదా-అజపాద. ఉత్తరాభాద్రపదా- అహిర్బుధ్న్యః. రేవతీ-పూషన్॥

లందలి రెండేసి యక్షరములను వదలి మూడవ, నాలుగవ అట్లే ఐదవ యక్షరములును య, ర, ల, వ, అను నీ నాలుగువర్ణము లును నామమున నవశ్యముగా నుండదగు ననుట* ఎట్లనగా దేవః లేక జయదేవః, బ్రాహ్మణుడయ్యేనేని దేవశర్మా, క్షత్రియుఁడయ్యేనేని దేవవర్మా, వైశ్యుడయ్యేనేని దేవగుప్తా, శూద్రుడయ్యేనేని దేవదాసః ఇత్యాదులు. స్త్రీయయ్యేనేని ఒకయక్షరము కల నామముగాని, మూడు అక్షరములు కల నామముగాని, ఐదు అక్షరములుకల నామముగానిఁ బెట్టఁదగును. ఎట్లనగా శ్రీ, హ్రీ, యశోదా, సుఖదా, సౌభాగ్యప్రదా ఇత్యాదులు. నామమును ప్రసిద్ధమగునట్లుచ్చరించి మరల "అసౌ" అను పద స్థానమున శిశునామమునుఁ జేర్చి పునః "ఓంకోఽసి——" అను పై వ్రాయఁబడిన మంత్రమును పఠించవలెను.

ఓం సత్వాహ్నే పరిదదాత్వహస్త్వా రాత్ర్యై పరిదదాతు రాత్రి స్త్వాహోరాత్రాభ్యాం పరిదదాత్వహో రాత్రౌ త్వార్ధ-

---

* గ, ఘ, జ, ఝ, ఞ, డ, ఢ, ణ, ద, ధ, న, బ, భ, మ ఈ స్పర్శములును, య, ర, ల, వ ఈ నాలుగు అంతస్థములును హ, ఈ యొక యూష్మమునను నీ యక్షరములు నామమందుండ వలయును. స్వరములందే స్వరమైన నుండవచ్చును. ఎట్లన- భద్రః, భద్రసేనః, దేవదత్తః, భవః, భవనాథః, నాగదేవః, రుద్రదత్తః, హరిదేవః, ఇత్యాది పురుషుల నామములు సమాక్షరములు కలవిగా నిడఁదగును. అట్లే స్త్రీలకు విషమాక్షర నామముల నిడవలయును. కాని యంతమందు దీర్ఘ స్వరమును,

మాసేభ్యః పరిదత్త్వార్ధమాసేభ్యస్త్వా మాసేభ్యః పరిదదతు మాసాస్త్వర్తుభ్యః పరిదదత్వృతవస్త్వా సంవత్సరాయ పరిదదతు సంవత్సరస్త్వాయుషే జరాయై పరిదదాతు, అసౌ ।

సా. వే. మం. బ్రా. ౧. ౫, ౧౫.

ఈ మంత్రములద్వారా శిశువును జాతకర్మ సంస్కారమునఁ వ్రాయఁబడినట్లాశీర్వదింపఁదగును. ఇవ్విధముగ శిశువునకుఁ బేరుఁ బెట్టి, సంస్కారమునకు వచ్చిన వారికిం దెల్పి నామమును వినిపించి 3౫-3౬. వ పుటలలో వ్రాయఁబడిన రీతిన్ మహావామదేవ్య గానము నొనరించవలెను. తదనంతరము కార్యార్థము వచ్చియున్న మనుష్యుల నాదరపూర్వకముగ సత్కరించి సాగనంపఁదగును. వెడలునప్పుడందరు ౨-౭ వ పుటలలో వ్రాయఁబడినట్లు ఈశ్వరస్తుతి ప్రార్థనోపాసనలఁ సలిపి శిశువున కాశీర్వాద మొసంగఁదగును. అనగా—

"హే బాలక ! త్వమాయుష్మాన్ వర్చస్వీ తేజస్వీ శ్రీమాన్ భూయాః"

తద్ధితాన్తమునై యుండఁదగును. ఎట్లన—శ్రీః, హ్రీః, యశోదా, సుఖదా, గాంధారీ, సౌభాగ్యవతీ, కల్యాణక్రీడా ఇత్యాదులు. కాని స్త్రీలకీ ప్రకారమైన నామముల నెప్పుడును బెట్టఁగూడదు. అందుకుఁ బ్రమాణము "నర్క్షవృక్ష నదీనామ్నీం నాన్త్యపర్వత నామికామ్। న పక్ష్యహిప్రేష్యనామ్నీం న చ భీషణనామికాం॥

ఓ వత్సా! నీవు ఆయుష్మంతుడవును, ధర్మాత్ముడవును, కీర్తివంతుడవును, పురుషార్థపరుడవును, ప్రతాపవంతుడవును, పరోపకార మొనర్చువాడవును అగుదువుగాక.

ఇతి నామకరణ సంస్కారవిధిః సమాప్తః

మనస్మృతౌ." (ఋక్ష) రోహిణీ, రేవతీ, ఇత్యాదులు. (వృక్ష) చంపా, తులసీ ఇత్యాదులు (నదీ) గంగా, యమునా, సరస్వతీ ఇత్యాదులు. అన్త్య, చాండాలి, ఇత్యాదులు (పర్వత) వింధ్యాచలా, హిమాలయా ఇత్యాదులు. (పక్షి) కోకిలా, హంసా ఇత్యాదులు. (అహి)సర్పిణీ, నాగీ ఇత్యాదులు. (ప్రేష్య) దాసీ, కింకరీ ఇత్యాదులు. (భయంకర) భీమా, భయంకరీ, చండికా, ఇత్యాది నామములు నిషిద్ధములై యున్నయవి.

అథ నిష్క్రమణ సంస్కారవిధిం వక్ష్యామః

శుద్ధముగానున్న వాయు ప్రదేశమునకు, గృహమునుండి శిశువును భ్రమణార్థము తీసుకొనిపోవుట నిష్క్రమణ సంస్కార మనఁబడుచున్నది. దానికి సమయము- ఎప్పుడు యుచితమనిఁదోచునో యపుడే శిశువును బయటికిఁ దీయవలయును; అథవా నాల్గవ మాసమునందవశ్యముగా భ్రమణము చేయించదగును. అందుకు ప్రమాణము—

చతుర్థే మాసి నిష్క్రమణికా. సూర్యముదీక్షయతి తచ్చక్షురితి॥

పార. కా, ౧. ౧౭. ౫-౬.

ఇది ఆశ్వలాయన గృహ్యసూత్రము లందలి వచనము

జననాద్యస్తృతీయో జ్యౌత్స్నస్తస్య తృతీయాయామ్.

గో. ౨. ౮. ౧

ఇట్లు పారస్కర గృహ్యసూత్రము లందుఁగలదు.

అర్థము- నిష్క్రమణ సంస్కారకాల భేదములు రెండు. ఒకటి శిశుజననానంతరము మూఁడవ శుక్లపక్షమందు తదియ నాఁడుఁగాని, రెండవది నాల్గవ మాసమున శిశువు జన్మించిన తిథి యందుఁగాని, ఈ సంస్కారము నాచరించఁదగును.

ప్రాతఃకాలమున సంస్కారదినమున సూర్యోదయమైన పిమ్మట శిశువునకు శుద్ధమైన జలముతో స్నానముఁ జేయించి

శుద్ధమైన మంచి వస్త్రములఁ దొడిగించవలెను. పిదప శిశువు యొక్క తల్లి శిశువును యజ్ఞశాలకు దీసుకొనివచ్చి పతియొక్క దక్షిణపార్శ్వమునుండి తిరిగి పతి యెదుటి కేతెంచి శిశువుయొక్క మస్తకము నుత్తరమునకు, వక్షమును పైకి ననగా వెలికిలుగ నుంచి పతిచేతికివ్వవలయును. మరల నక్లే పతివెనుకకుఁదిరిగి వామ భాగమందు పశ్చిమాభి ముఖియై నిలువఁబడఁదగును—

ఓం యత్తే సుసీమే హృదయంగ్ హితమన్తః ప్రజాపతౌ ।
వేదాహం మన్యే తద్ బ్రహ్మమాహం పౌత్రమఘం నిగామ్ ॥౧॥

ఓం యత్పృథివ్యా అనామృతం దివిచంద్ర మసిశ్రితం ।
వేదా మృతస్యాహ నామమాహం పౌత్రమఘంగ్ రిషమ్ ॥౨

ఓం ఇంద్రాగ్నీ శర్మయచ్ఛతం ప్రజ్ఞాపతీ। యథాయన్న ప్రమీయేత పుత్రోజనిత్ర్యాఅధి । సా. వే. మం. బ్రా ౧. ౫. ౧౦. ౧౨

ఈ మూడు మంత్రములచేఁ బరమేశ్వరు నారాధించి ౨-౩౯వ పుటలలో వ్రాయఁబడినట్లు పరమేశ్వరోపాసన స్వస్తి వాచనము, శాంతి ప్రకరణము మొదలుగాగల సామాన్య ప్రకరణోక్తంబగు సమస్తవిధిఁ గావించి శిశువునుఁ జూచి, ఈ క్రింద వ్రాయఁబడిన మూడు మంత్రములఁ బఠించుచు శిశువు యొక్క తలను స్పృశింపఁదగును—

ఓం అంగా దంగా త్సంభవసి హృదయా దధిజాయసే,
ఆత్మావై పుత్రనామాసి సజీవ శరదః శతమ్ ॥౧॥

ఓం ప్రజాపతేష్ట్వా హింకారేణావజిఘ్రామి । సహస్రాయుషా౽సౌ జీవ శరదః శతమ్ ॥౨॥

గవాం త్వా హింకారేణావజిఘ్రామి । సహస్రాయుషా౽సౌ జీవ శరదః శతమ్. పార. కాం. ౧. కం. ౧౮. సూ. ౨-౪. ॥౩॥

అస్మేక్రింద వ్రాయఁబడిన మంత్రమును శిశువుయొక్క కుడిచేవిలోఁ జపించవలయును——

అస్మే ప్రయంధి మఘవన్నృజీషిన్నింద్ర రాయో విశ్వవారస్య భూరేః। అస్మే శతంగ్ం శరదో జీవసే ధా అస్మే వీరాంఛశ్వత ఇంద్ర శిప్రిన్ ఋ. మ. ౩. సూ. ౩౬. మం. ౧౦. ॥౧॥

అనంతరము——

ఇంద్ర శ్రేష్ఠాని ద్రవిణాని ధేహి చిత్తిం దక్షస్య సుభగత్వమస్మే । పోషం రయీణామరిష్టిం తనూనాం స్వాద్మానం వాచః సుదినత్వమహ్నామ్ ఋ. మ. ౨ సూ. ౨౧. మం. ౬. ॥౨॥

ఈ మంత్రమును ఎడమచెవిలోఁ జపించి, ఉత్తరమునకు నెత్తిని దక్షిణమునకు కాళ్లనుయుంచి శిశువును పత్నికివ్వఁదగును. ఇఁక మౌనముగనుండి స్త్రీయొక్క శిరస్సును స్పృశింపవలయును. తదనంతర మానందపూర్వకముగా లేచి శిశువునకు సూర్యావలోకనముఁ జేయించుచు నీక్రింద వ్రాయఁబడిన మంత్రమును బఠించదగును——

ఓం తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్ । పశ్యేమ శరదః శతం జీవేమ శరదః శతంగ్ం శృణుయామ శరదః శతం ప్రబ్ర

వామ శరదః శతమదీనాః । స్యామ శరదః శతం భూయశ్చ శరదః శతాత్
య. ౩౬. మం. ౨౪

ఈ మంత్రము నుచ్చరించి, శుద్ధమైనగాలియందు శిశువును కొంచెము సేపు త్రిప్పి, యజ్ఞశాల యందలికిఁ దీసుకొని వచ్చి యందరు—

"త్వం జీవ శరదః శతం వర్ధమానః"

ఈ వచనముఁ జెప్పి ఆశీర్వాదించవగును. పిమ్మట శిశువు యొక్క తలిదండ్రులు సంస్కారమున కరుదెంచిన స్త్రీ పురుషులను యథాయోగ్యముగ సత్కరించి సాగనంపవలయును. ఇఁక రాత్రియందు చంద్రుఁడుదయించినపుడు, శిశువుతల్లి శిశువునకు శుద్ధమైన వస్త్రములఁ దొడగించి, కుడివైపునుఁడి పతి ఎదుటికేతెంచి, ఉత్తరమునకు నెత్తిని దక్షిణమునకు కాళ్లనుచేసి తండ్రిచేతికిచ్చి మరల కుడివైపునుండియే తిరిగి ఎడమవైపున కరుదెంచి జలముతో అంజలి నింపుకొని చంద్రుని యెదుటఁ నిలువఁబడి-

ఓం యదదశ్చంద్రమసి కృష్ణం పృథివ్యా హృదయగ్ం శ్రితమ్
తదహం విద్వాంగ్ స్తత్పశ్యన్మాహం పౌత్రమఘగ్ం రుదమ్
సా. వే. మం. బ్రా. ౧. ౫. ౧౩.

ఈ మంత్రము ద్వారా పరమాత్మని స్తోత్రముచేసి జలమును భూమిమీదఁ విడిచిపెట్టవలయును. అనంతరము శిశువు తల్లి మరల పతి వెనకకుఁ దిరిగి పతియొక్క కుడివైపునుండి

ముందుకే తెంచి, పతినుండి శిశువునుఁ గైకొని యట్లే పతివెనుక నుండి ఎడమ వైపునకు వచ్చి, శిశువు నెత్తిని యుత్తరమునకును కాళ్లను దక్షిణమునకును యుంచి నిలువఁ బడఁదగును. ఇఁక శిశువు తండ్రి జలముతో, అంజలి నింపుకొని "ఓం యదదశ్చ"- అను నీ మంత్రముతోనే పరమేశ్వరునిఁ బ్రార్థించి భూమిమీద నీటిని విడిచిపెట్టి ఇరువురు ప్రసన్నవదనులై ఇంటిలోనికి రాదగును.

ఇతి నిష్క్రమణ సంస్కారవిధిః సమాప్తః

అథాన్న ప్రాశనవిధిం వక్ష్యామః

శిశువున కన్నము జీర్ణమగు నంతటి శక్తికలిగినపపుడే అన్నప్రాశన సంస్కార మొనరించఁ దగును. ఇం దాశ్వలాయన గృహ్యసూత్రములు ప్రమాణములు—

షష్ఠే మాస్యన్న ప్రాశనమ్ ॥౧॥

ఘృతౌదనం తేజస్కామః ॥౨॥

దధి మధు ఘృత మిశ్రితమన్నం ప్రాశయేత్ ॥౩॥

ఆ. ౧. ౧౬. ౧, ౪, ౫.

ఈ ప్రకారముగానే పారస్కర గృహ్యసూత్రాదులందునుగలదు.

ఆరవ మాసమునందు శిశువునకన్న ప్రాశనము చేయించఁ దగును. శిశువు తేజస్వి కావలెనను కోరికగలవారు, ఘృతయుక్తమైన అన్నమునుగాని, దధిమధు ఘృతములు మూఁడునుఁగలిసినట్టి యన్నమునుగాని, సిద్ధపఱచుకొని, క్రిందవ్రాయఁబడిన విధముగ నన్నప్రాశనము చేయించఁదగును. అనగా ౨-౩౧వ పుటలలోఁ బూర్వము వ్రాయఁబడినట్లు సంపూర్ణవిధిఁ గావించి, శిశువు జన్మించిన దినమందీ సంస్కార మొనరించ నగును. ఇఁక క్రింద వ్రాయఁబడిన ప్రమాణముగ నన్నమును పచనముచేసి, సిద్ధపఱచుకొనఁదగును.

ఓం ప్రాణాయ త్వా జుష్టం ప్రోక్షామి । ఓం అపానాయ త్వా...। ఓం చక్షుషే త్వా... ఓం శ్రోత్రాయ త్వా...। ఓం [illegible] స్విష్టకృతే త్వా...॥

బియ్యమును కడిగి శుద్ధిచేసుకొని [illegible] పచనముఁ జేయుచు పక్వమగు వరకు తగినంతటి [illegible] వేయఁదగు నటులయ్యే, ఈ క్రింది మంత్రములను [illegible] పాత్రియము. బాగుగా పక్వమైనన్నము దించుకొని కొంచెము చల్లారిన పిదప హోమస్థాలియందుఁ దీసియుంచి—

ఓం ప్రాణాయ త్వా జుష్టం [illegible] । [illegible] త్వా...। ఓం చక్షుషే త్వా। ఓం శ్రోత్రాయ త్వా...। ఓం అగ్నయే స్విష్టకృతే త్వా...॥ [illegible] ౧. ౧. ౬-౩,

ఈక్రింది మంత్రములతోఁ గార్హపత్య [illegible] యజమానునకును, పురోహితునకును, ఋత్విజులకును [illegible] ముందుఁ బెట్టియిచ్చి ౨౫-౨౭ వ పుటలలో [illegible] ముగా అగ్న్యాధాన సమిధాధానము [illegible], మరియు రక్షఘారావాజ్యభాగాహుతులను, వ్యాహృతి [illegible] ఆహుతులను అనగా నెనిమిది ఆజ్యాహుతులు [illegible] బడిన మంత్రములతోఁ బర్యాయము చేయవలెను [illegible] లివ్వఁదగును.

[illegible] [illegible] వదన్తి । [illegible] [illegible]

పస్తుష్టుత్తైతు స్వాహా । ఇదంవాచే ఇదన్నమమ ॥౧॥
ఋ. మం. ౮ సూ. ౧౦౦.

వాజో నోఽఅద్యప్రసువాతిదానం వాజో దేవాం ఋతుభిః కల్ప యాతి । వాజోహిమా సర్వవీరం జజాన విశ్వా ఆశా వాజ పతిర్జ యేయంగ్ స్వాహా । ఇదంవాచే వాజాయ ఇదన్నమమ ॥౨॥
య. అ. ౧౮ మం-౩౩.

ఈ రెండు మంత్రములతో రెండాహుతు లొనరించఁద గును. అనంతర మా యన్నమం దింకను నెయ్యివేసి—

ఓం ప్రాణేనాన్నమశీయ స్వాహా । ఇదంప్రాణాయ ఇదన్నమమ ॥౧॥

ఓం అపానేన గంధానమశీయ స్వాహా । ఇదమపానాయ ఇదన్నమమ ॥౨॥

ఓం చక్షుసా రూపాణ్యశీయ స్వాహా । ఇదంచక్షుషే ఇదన్నమమ
పార. కాం. ౧ కం. ౧౯ సూ. ౪ ॥౩॥

ఈ మంత్రములతో నాలుగాహుతు లొనర్చి ౩౦ వ పుటలో వ్రాయఁబడిన "ఓం యదస్య కర్మణో—" అను మంత్ర ముతో నొక స్విష్టకృత్ ఆహుతి యొనరించఁదగును. అనంత రము ౩౧ వ పుటలో వ్రాయఁబడిన వ్యాహృతి ఆహుతులు ౪ నాల్గును, ౩౩-౩౪ వ పుటలలో వ్రాయఁబడిన "ఓం త్వన్నో—" ఇత్యాది ౮ ఆజ్యాహుతులును, అన్నిఁగలిసి ౧౨ ఆజ్యాహుతు లొనరించఁదగును. పిదప ఆహుతులవలన మిగిలిన యన్నమందు కొంచెము పెరుగును, తేనెను యథాయోగ్యముగాఁ గలిపి, ఇఁక

నందు పక్వముచేసి యుంచినట్టి సుగంధ యుక్తంబగు నన్నమును గూడఁ గొంచెము కలిపి, శిశువునకు తగురీతిగ-

ఓం అన్నపతేఽన్నస్య నో దేహ్యనమీవస్య శుష్మిణః । ప్ర
ప్రదాతారం తారిష ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే ॥౧॥

యజు. అ. ౧౧. మం. ౮౩.

ఈ మంత్రమును జదివి కొంచెము కొంచెముగా పూర్వోక్తంబైన అన్నమును శిశువునోటిలోఁ బెట్టవలయును. ఇష్టమైనంత తినిపించి శిశువుయొక్క నోటిని తనచేతులను కడిగి శుద్ధిచేసుకొని 37వ పుటలో వ్రాయఁబడిన మహావామదేవ్య గానముచ్చరించి శిశువుయొక్క తలిదండ్రులును, వచ్చిన అన్య వృద్ధ స్త్రీ పురుషులును పరమాత్మను బ్రార్థించి—

త్వమన్నపతిరన్నాదో వర్ధమానో భూయాః.

అను నీవాక్యము ద్వారా శిశువు నాశీర్వదించి, పిమ్మట సంస్కారమునకేతెంచిన పురుషులను, శిశువుయొక్క తండ్రియు స్త్రీలను శిశువుయొక్క తల్లియు, సత్కరించి సంతోషపూర్వకముగ సాగనంపఁ దగును.

ఇత్యన్నప్రాశన సంస్కారవిధిః సమాప్తః.

అథ చూడాకర్మ సంస్కారవిధిం వక్ష్యామః

ఈ యెనిమిదవది చూడాకర్మ సంస్కారము. దీనినే కేశచ్ఛేదన సంస్కారమనియు నందురు. ఇందాశ్వలాయన గృహ్యసూత్రములందలి మతమీ ప్రకారముగా నున్నయది—

తృతీయే వర్షే చౌలమ్ ॥౧॥
ఉత్తరతోఽగ్నేర్వ్రీహి యవమాషతిలానాం శరావాణి నిదధాతి ॥౨॥
ఆ. ౧-౧౭. ౧—౨.

ఈ ప్రకారముగ పారస్కర గృహ్యసూత్రము లందునుఁ గలదు—

సాంవత్సరికస్య చూడా కరణమ్॥ పా. ౨. ౧. ౧

గోభిలీయ గృహ్యసూత్రములందలి మతము కూడ నీవిధముగానే యున్నయది. ఈ చూడాకర్మ సంస్కారమనగా, ముండనము శిశువు జన్మించిన మూడవ సంవత్సర మందుఁగాని, ఒక సంవత్సరమందే కాని, ఉత్తరాయణ కాలమందు శుక్లపక్ష యుక్తమై యానందోత్సాహములతోఁ గూడిన శుభదిన మందాచరింపఁ బడవలయును.

విధి—ఆరంభమున ౨-౩౭వ పుటలందు వ్రాయఁబడిన విధిఁగావించి, నాలుగు అటికలనుఁ దీసుకొని, ఒక దానియందు

బియ్యమును, రెండవ దానియందు యవలను, మూడవదాని యందు మినుములను, నాల్గవ దానియందు నువ్వులను నిం[illegible] వేదికకు యుత్తరభాగమునందు ఉంచవలెను. [illegible] వ పుటలో వ్రాయబడిన రీతిని "ఓం అదితేఽనుమన్యస్వ—" ఇత్యాది మూడు మంత్రములతో కుండముచుట్టు మూడు ప్రక్కలను, [illegible] వ పుటలో వ్రాయబడినట్లు "ఓం దేవ సవితః ప్రసువ—" అను నీ మంత్రముతో కుండముచుట్టు నలుప్రక్కలను నీటిని జిలుకరించి, పూర్వోక్త [illegible] – [illegible] వ పుటలలో వ్రాయబడిన అగ్న్యాధాన సమిదాధానములను చేసి, అగ్నిని ప్రదీప్తముచేసి, ప్రదీప్తమగు సమిధలపై [illegible] – [illegible] వ పుటలందు వ్రాయబడిన ఆఘారావాజ్యభాగాహుతులు ౪ నాల్గును, వ్యాహృత్యాహుతులు ౪ నాల్గును అట్లే [illegible] వ పుటలందు వ్రాయబడిన అష్టాజ్యాహుతులను అనగా మొత్తముగలిసి ౧౬ పదియారు ఆజ్యాహుతుల నొసంగి, [illegible] వ పుటయందు వ్రాయబడిన ప్రమాణముగ "ఓం భూర్భువః స్వః । అగ్న ఆయూంషి—" ఇత్యాది మంత్రములతో ౪ ప్రధాన హోమాజ్యాహుతు లొసగి పిదప [illegible] వ పుటలో వ్రాయబడిన ౪ నాల్గు వ్యాహృత్యాహుతులను, స్విష్టకృత్ మంత్రముతో నొక యాహుతిని సన్నిగలిసి [illegible] ఆజ్యాహుతుల నొసంగవలెను. ఇంత క్రియ గావించి కర్మకర్త పరమాత్మను ధ్యానించి, మొదట మంగలి వానిదిక్కు జూచి—

ఓం ఆయమగన్సవితా క్షురేణోష్ణేన వాయ ఉదకేనేహి ।
ఆదిత్యా రుద్రా వసవ ఉన్దన్తు సచేతసః సోమస్య రాజ్ఞో వపత
ప్రచేతసః. అథర్వ-కాం-౬. సూ-౬౮. మం. ౧. ॥౧॥

ఈ మంత్రమును జపియించి తండ్రి శిశువు యొక్క పృష్ఠ భాగమునఁ గూర్చుండి కొంచెము వేడి నీళ్ళను, కొంచెము చల్లని నీళ్ళను రెండు పాత్రలయందుఁ దీసికొని (ఉష్ణేనవాయ ఉదకే నైధి. పార· కాం. ౨ కం-౧.) ఈ మంత్రము నుచ్చరించి రెండు పాత్రల యందలి జలము నొకేపాత్రయందుఁ గలిపి, పిదప కొంచెము జలమును, కొంచెము వెన్ననుగాని, పెరుగునుగాని, మీగడనుగానిఁ దీసికొని-

ఓం అదితిః శ్మశ్రువపత్వాప ఉన్దను వర్చసా । చికిత్సతు ప్రజాపతిర్దీర్ఘాయుత్వాయ చక్షసే ॥౧॥

పారస్కర-కాం· ౨ కం. ౧ సూ. ౯.

ఓం సవిత్రా ప్రసూతా దైవ్యా ఆప ఉన్దన్తు । తేతనూం దీర్ఘాయుత్వాయ వర్చసే ॥౨॥ అధర్వ. కాం· ౬ సూ. ౬౮ మ. ౨

ఈ మంత్రముల నుచ్చరించి శిశువుయొక్క తల వెంట్రుకలందు మూడు పర్యాయములు చేతినిఁ ద్రిప్పి వెంట్రుకలను తడుపవలెను. అనంతరము దువ్వెనఁ దీసికొని కేశములను సవరించి యొకచోటఁ జేర్చవలయును అనగా నటు యిటు చెదిరి యుండకుండఁ జూచుకొనఁ దగును. పిదప "ఓం ఓష ధే త్రాయస్వైనంగ్ మైనంగ్ హింగ్ సీః. య. అ. ౪ మం. ౧." అను నీ మంత్రమునుఁ జదివి మూడు దర్భపోచలనుఁ దీసికొని కుడివైపున నున్న వెంట్రుకల నన్నిటినిఁ చేతితో వత్తిపట్టి (ఓం విష్ణోర్దంగ్ష్ట్రోసి. మం. (బ్రా. ౧, ౬, ౪.) ఈ మంత్రముచేఁ గత్తి దిక్కునకుఁ జూచి——

ఓం శివో నామాసి స్వధితిస్తే పితా నమస్తే మామాహింసీః.
యజు. అ. 3 మం. ౬3.

ఈ మంత్రము నుచ్చరించి కత్తిని కుడిచేతఁ బట్టుకొనవలెను, పిమ్మట—

ఓం స్వధితే మైనంహింసీః య. అ. ౪ మం ౧.
ఓం నివర్త యామ్యాయుషేఽన్నాద్యాయ ప్రజననాయ రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ. య. అ. 3 మం. ౬3.

ఈ రెండు మంత్రముల నుచ్చరించి యాకత్తిని ఆదర్భపోచలను వెంట్రుకల దగ్గఱకుఁ దీసికొని పోయి—

ఓం యేనావపత్సవితా క్షురేణ సోమస్య రాజ్ఞో వరుణస్య విద్వాన్।
తేన బ్రహ్మాణో వపతేదమస్య గోమానశ్వావానయమస్తు ప్రజావాన్॥
అథర్వ. కాం. ౬ సూ, ౬౮ మం. 3.

ఈ మంత్రమునుఁ జదివి దర్భపోచల యుక్తముగ కేశఛేదన మొనరించఁ దగును* ఆ ఛేదింపఁబడిన వెంట్రుకలను, దర్భలను జమ్మిచెట్టు యొక్క ఆకుల యుక్తముగ ననగా నిట శమీవృక్ష పత్రములనుఁ గూడ మొదటనేదెచ్చి యుంచుకొన

---

* కేశఛేదనరీతి ఈ ప్రకారమైయున్నది. దర్భలను, కేశములను రెంటిని యుక్తితోఁ బట్టుకొని అనగా నిరువైపుల నుండి పట్టుకొని మధ్యనుండి కేశములఁ గత్తితోఁ గోయుగవలెను. కత్తికి మారుగా కత్తెరతోఁ గత్తిరించినను మంచిదే.

వలెను, వాని నన్నిటిని శిశువు యొక్క తండ్రియుఁ దల్లియుఁ దీసి యొక చట్టియందుంచఁదగును. ముండనముఁ జేయునపుడు రాలిన వెంట్రుకలను గోమయముతో నెత్తి చట్టియందుగాని, తత్సమీపముననగాని, యుంచఁదగును. తదనంతర మీ ప్రకార ముగనే—

ఓం యేన ధాతా బృహస్పతే రగ్నేరిన్ద్రస్య చాయుషేఽవపత్
తేన త ఆయుషే వపామి సుశ్లోక్యాయ స్వస్తయే.

అశ్వలా. ౧, ౧౭, ౧౩.

ఈ మంత్రమునుండి రెండవ పర్యాయము రెండవవైపు నున్న కేశములను ఛేదించుచు నదేరీతిగా చట్టియం దుంచఁ దగును. పిమ్మట—

ఓం యేన భూయశ్చ రాత్ర్యాం జ్యోక్ చ పశ్యాతి సూర్యమ్ ।
తేన త ఆయుషే వపామి సుశ్లోక్యాయ స్వస్తయే॥

ఆ. ౧. ౧౭. ౧౩.

ఈ మంత్రమునుండి మూడవపర్యాయ మదేరీతిగ కేశములను ఛేదించి; ఉపర్యుక్తంబగు "ఓం యేనావపత్ . . ." "ఓం యేనధాతా . . ." "ఓం యేనభూయశ్చ . . ." ఈ మూడు మంత్రములను, అశ్లే—

యేన పూషా బృహస్పతేర్వాయోరిన్ద్రస్యచావపత । తేనతే వపామి
బ్రహ్మణా జీవాతవే జీవనాయ దీర్ఘాయుష్ట్వాయ॥

సా. వే. మం. బ్రా. ౧. ౬. ౭.

ఈ యొక మంత్రమును, అనగా నీనాలుగు మంత్రములనుఁ జదివి నాల్గవ పర్యాయము ఆ ప్రకారముగనే కేశములఁ గొరుగఁవలయును. అనగా మొదట కుడివైపు వెంట్రుకలఁ ఛేదించు విధి పూర్ణమైన పిదప యెడమవైపు వెంట్రుకల ఛేదించే విధిఁ గావించవలెను. తదనంతరము ముందటి వెంట్రుకలను ఛేదించవలయును కాని నాల్గవ పర్యాయము ఛేదించునపుడు "యేన పూషా-" అను నీ మంత్రమునకుఁ బదులు—

ఓం యేన భూరిశ్చరాదివం జ్యోక్ చ పశ్చాద్ధి సూర్యమ్ । తేన తేవపామి బ్రహ్మణా జీవాత వే జీవనాయ సుశ్లోక్యాయ స్వస్తయే॥౧॥
పార. ౨-౧. ౧౬.

ఈ మంత్రము నుచ్చరించి ముండనముఁ గావించఁదగును. అనంతరము—

ఓం త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం । యద్దేవేషు త్ర్యాయుషం తన్నో అస్తు త్ర్యాయుషం ॥౧॥
య. అ. ౩. మం. ౬౨.

ఈ యొక్క మంత్రమునుఁ జదివి నెత్తి వెనుకనుండి వెంట్రుకల నొక పర్యాయము గొరిగి, ఈ ప్రకారముగానే (ఓం త్ర్యాయుషం-) మంత్రమునుఁ జదువుచు చేతియొక్క పృష్ఠభాగముచే శిశువు నెత్తిమీదఁ జేతినిఁ ద్రిప్పి మంత్ర మాసాంతమైనట్లు కత్తిని మంగలివాని చేతికిచ్చి—

ఓం యత్ క్షురేణ మర్చయతా సుపేశసా వప్తావపసికేశాన్।

శుంధి శిరో మాస్యాయుః ప్రమోషీః.
అథర్వ. కాం. ౮. సూ. ౨. మం. ౧౭.

ఈ మంత్రము నుచ్చరించి క్షౌరకునిచేతఁ గత్తిని సాన ఱాయి మీఁదఁ మెత్తగ నూరించి, శీతోష్ణమైనఁ జలముతోఁ శిశువుయొక్క నెత్తిని యోగ్యరీతిని చేతితోఁ దిన్నగాఁ దడిపి సావధానచిత్తుఁడవై కత్తి తగలకుండ మృదువైన చేతితోఁ క్షౌరము చేయుమని, శిశుపుతండ్రి క్షౌరకునితోఁ జెప్పి, వేదిక కుత్తర దిక్కున కా క్షౌరకునిఁ గొని పోయి, వాని యెదుటఁ శిశువును పూర్వాభి ముఖునిఁజేసి కూర్చుండఁబెట్టి, ఉంచఁదగి నన్ని వెంట్రుకల నుంపించ వలెను కాని యైదు దిక్కులందు కొన్ని కొన్ని వెంటు్రకల నుంపించఁ దగును. లేదా ఒకేవైపు వెంట్రుకల నుంపించవచ్చును. లేదా ఒక పర్యాయము వెంట్రు కల నన్నిటినిఁ గొరిగించ వచ్చును. రెండవ పర్యాయము వెంట్రు కలను బాగుగ నుంచ నగును. క్షౌరమైనపిదప వేదికవద్ద పడి యున్నట్టియుఁ బెట్టియుంచఁ బడినట్టియుఁ నివ్వఁగగిన పదార్థ ములను, మొదట నన్నాదులచే నింపి పెట్టినట్టి యటికెలను, మంగలివానికివ్వఁదగును. గొరుగఁబడిన వెంట్రుకలను, దర్భ లను, జమ్మి ఆకులను గోమయమునుఁ దీసికొని పోయి, నిర్జన ప్రదేశమందుఁగాని, గోశాల వద్దగాని, తటాక నదీ తీరము లందుఁగాని పాతి పెట్టుమని మంగలివానికిఁ జెప్పి, యివ్వవల యును. లేదా వానిచే నట్లు చేయించుట కేపురుషునయిన వెంటఁ బంపవలయును. వానికిఁ దగిన ధనమును, వస్త్రమునుఁగూడ నివ్వఁదగును. ముండనమైనట్లు వెన్నగాని పెరుగుమీఁది

మీఁగడనుగాని చేతితోఁ దీసికొని శిశువు నెత్తికి రాచి, స్నానము జేయించి, ఉత్తమ వస్త్రములనుఁ దొడిగించి, తండ్రి శిశువు నెత్తుకొని, శుభాసనము మీఁద పూర్వాభిముఖుఁడై కూర్చుండి ౩౫ వ పుటలో వ్రాయఁబడిన సామవేద మందలి మహా వామదేవ్య గాన మొనరించఁ దగును. పిదప శిశువు తల్లి స్త్రీలను, శిశువు తండ్రి పురుషులను యథా యోగ్యముగ సత్కరించి సాగనంపఁదగును. అరుగు నపు డందరును, శిశువు యొక్క తల్లి దండ్రులును, పరమేశ్వరుని ధ్యానముచేసి—

ఓం త్వం జీవ శరదః శతం వర్ధమానః

ఈ మంత్రము నుచ్చరించుచు శిశువు నాశీర్వదించి తమ తమ గృహములకు వెళ్ళవలయును, ఇఁక శిశువు యొక్క తల్లి దండ్రులు ప్రసన్న చిత్తులై శిశువునుగూడ ప్రసన్నునిగా నుంచు నట్లు మెలఁగఁ దగును.

ఇతి చూడాకర్మ సంస్కారవిధిః సమాప్తః.

అథ కర్ణవేధసంస్కారవిధిం వక్ష్యామః

అత్ర ప్రమాణమ్-కర్ణవేధో వర్షేతృతీయే పంచమే వా ॥౧॥

ఇది ఆశ్వలాయన గృహ్య సూత్రము లందలి వచనము. పుట్టిన మూడవ సంవత్సర మందైనను, ఐదవ సంవత్సర మందైనను, శిశువు చెవులుగాని ముక్కుగాని కుట్టించుటకు యుచితమైన సమయము. చెవులుగాని ముక్కుగాని కుట్టించుటకు నిశ్చయింపఁబడిన దినము ప్రాతఃకాలమందు శుద్ధమైన జలముచే శిశువునకు స్నానము చేయించి, వస్త్రాలంకారము చేసి, తల్లి యజ్ఞశాల యందలికి శిశువును దీసికొని రావలయును. ౨-౩౬ వ పుటల వరకు వ్రాయఁబడిన విధి నంతయు గావించి, ఆ శిశువు యెదుట తిను పదార్థమును గాని ఆట వస్తువులను గాని యుంచి—

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః । స్థిరైరంగైస్తుష్టువాంగ్ సస్తనూభిర్వ్యశేమహి దేవహితం యదాయుః. ఋ. మం. ౧. సూ. ౮౯. తథా-యజు. ౨౫. ౨౧

ఈ మంత్రమునుఁ జదివి, నరము మున్నగువాని గనిపెట్టి కుట్టగల చరక సుశ్రుతాది వైద్యగ్రంథముల నెరుగునట్టి సద్వైద్యులచేత చెవులుగాని ముక్కుగాని కుట్టించఁ దగును. పై వ్రాయఁబడిన మంత్రముచే కుడిచెవిని అట్లే—

వక్ష్యన్తీ వేదాగనీ గన్తి కర్ణం ప్రియంగ్ సఖాయం పరిషస్వజానా।
యోషేవశిఙ్క్తే వితతాధి ధన్వంజ్యా౽ఇయంగ్ సమనే పారయన్తీ॥
ఋ. మం. ౬. సూ. ౭౫॥ య. ౨౯-౪౦.

ఈ మంత్రమును జదివి రెండవ యెడమ చెవిని కుట్టించ నగును. అనంతర మా వైద్యుడే, యా ఛిద్రములందు, అవి మూసికొనక పోవుటకై, పుల్లలను (పోగులను) బెట్టవలయును. అట్లే చెవులకు బాధకలుగక శీఘ్రముగా మానుటకు గాను, వానిపై ఓషధ లేపనము జేయవలయును.

ఇతి కర్ణవేధ సంస్కారవిధిః సమాప్తః

అథోపనయన*సంస్కారవిధిం వక్ష్యామః

అత్ర ప్రమాణాని—అష్టమే వర్షే బ్రాహ్మణముపనయేత్ ॥౧॥

గర్భాష్టమే వా ॥౨॥

ఏకాదశే క్షత్రియమ్ ॥3॥

ద్వాదశే వైశ్యమ్ ॥౪॥

ఆషోడశాద్ బ్రాహ్మణస్యానతీతః కాలః ॥౫॥

ఆద్వావింశాత్ క్షత్రియస్య, ఆచతుర్వింశాద్వైశ్యస్య, అతఊర్ధ్వం పతిత సావిత్రికాభవన్తి. ఆశ్వ. ౧. ౧౯. ౧-౬. ॥౬॥

ఇవి ఆశ్వలాయన గృహ్యాసూత్రము లందలి ప్రమాణములు. ఈ ప్రకారముగనే పారస్కరాది గృహ్యసూత్రము లందును ప్రమాణముఁ గలదు.

అర్థము—జన్మించిన దినము మొదలుకొని గాని. లేదా గర్భము స్థిర పడిన దినము మొదలుకొని గాని, యెనిమిదవ యేట బ్రాహ్మణ కుమారునకును, జన్మదినమునుండి గాని గర్భ

---

* ఉప-అనగా సమీపము, నయన-అనగా బొందుట అథవా ప్రాప్తమగుట అని యర్థములు.

స్థిర దినము నుండి గాని పదునొకండవ యేట క్షత్రియ కుమారునకును, జన్మదినమునుండి గాని గర్భస్థిర దినము నుండి గాని పండ్రెండవ యేట వైశ్యకుమారునకును, యజ్ఞోపవీతము గావించఁ దగును. అట్లే ౧౬వ సంవత్సరమునకుఁ బూర్వము బ్రాహ్మణకుమారునకును, ౨౨వ సంవత్సరమునకుఁ బూర్వము క్షత్రియకుమారునకును, ౨౪వ సంవత్సరమునకుఁ బూర్వము వైశ్యకుమారునకును, యజ్ఞోపవీతము కాఁదగును. పూర్వోక్త కాలములందు వీరలకు యజ్ఞోపవీతము కాకపోయె నేని, వీరు పతితులుగా భావింపఁ బడుదురు.

శ్లోకః—బ్రహ్మవర్చ సకామస్య కార్యం విప్రస్య పంచమే ।
రాజ్ఞో బలార్థినః షష్ఠే వైశ్యస్యే హార్థినోఽష్టమే ॥౧॥

ఇది మనుస్మృతి యందలి శ్లోకము. బాలకులు కూడఁ జదువుకొనదగు సామర్థ్యము గలవారై యున్నచో, శీఘ్రము గానే విద్యా బల వ్యవహారములందు ప్రవేశపెట్ట గోరువారు, బ్రాహ్మణ కుమారునికి జన్మదినమునుండి గాని గర్భస్థిర దినము నుండి గాని యైదవ సంవత్సరమునను, క్షత్రియకుమారునికి జన్మ దినమునుండి గాని గర్భ స్థిర దినమునుండిగాని యారవ సంవత్సర మునను, వైశ్య కుమారునికి జన్మదినమునుండి గాని గర్భ స్థిర దినమునుండి గాని యెనిమిదవ సంవత్సరమునను, యజ్ఞోపవీత మొనరించ వచ్చును. కాని బాలకుని తలి దండ్రులకు, పూర్ణ బ్రహ్మచర్యా నంతరము, వివాహమైనపుడే యియ్యది సంభవ మగును. అట్టివారలకే యిట్టి శ్రేష్ఠబుద్ధియు, శీఘ్రముగా జదువు కొను సామర్థ్యమును గల నుత్తమసంతాన మలవడును. కాన

కుమారుని యొక్క బుద్ధియు, శరీరస్థితియు చదువుకొన దగినదై యున్నప్పుడే యజ్ఞోపవీతము గావించఁ దగును.

యజ్ఞోపవీతమునకు కాలములు. ఉత్తరాయణమందు సూర్యుడున్నప్పుడు—

వసన్తే బ్రాహ్మణ ముపనయేత్. గ్రీష్మే రాజన్యమ్. శరది వైశ్యమ్. సర్వకాల మేకే. ఇవి శతపథబ్రాహ్మణ మందలి వచనములు.

అర్థము—వసన్తర్తువునందు బ్రాహ్మణునికిని, గ్రీష్మర్తువునందు క్షత్రియునకును, శరదృతువునందు వైశ్యునకును యజ్ఞోపవీత మొనరించ వలయును. లేక అన్ని ఋతువులందును ఉపనయనము గావచ్చును. దానికి ప్రాతఃకాలమే ఉపయుక్తమగు సమయము.

పయోవ్రతో బ్రాహ్మణో యవాగూవ్రతో రాజన్య ఆమిక్షావ్రతో వైశ్యః. ఇయ్యది శతపథబ్రాహ్మణ మందలి వచనము.

యజ్ఞోపవీత మొనరించ దలచిన దినమునకు ముందు మూడుదినములుకాని ఒకదినముగాని, మూడు వ్రతములను లేదా యొక వ్రతమునుఁ బాలకునితోఁ జేయించ వలయును. ఆ వ్రతములందు బ్రాహ్మణ కుమారుడు, ఒక పర్యాయము గాని అనేక పర్యాయములు గాని దుగ్ధ పానము జేయఁదగును. క్షత్రియ కుమారుడు "యవాగూః" అనగా యవ్వలను బరపటించి బెల్లము గలిపి కాచినట్టి జావను ద్రాగఁదగును. వైశ్య

కుమారుఁడు "ఆమిక్షా" అనగా శ్రీఖండమును "అది నాలుగు భాగములు పెరుగును, ఒక భాగము పాలను, తగినంత చక్కెరను, కుంకుమపువ్వును కలిపి బట్టలో వడియగట్టి చేయఁబడుచున్నది." త్రాగి వ్రతము సలుపదగును. అనగా మూడు వర్ణముల బాలురు ఆకలి గలిగినప్పుడెల్ల నీ త్రివిధములైన పదార్థములనే సేవించుచుండ వలయును. ఇతర వస్తువు లేవియుఁ దినఁ ద్రాగఁ గూడదు.

౧౧— ఇంక ఉపనయనము జేయ నిశ్చయించిన దినమునకుఁ బూర్వముక దినము సామగ్రినంతఁ బ్రోగుజేసి యథాయోగ్యముగ సంశోధించి పెట్టి యుంచఁ దగును. ఉపనయన దినమున ౨—౬౬ వ పుటలలో వ్రాయఁబడినట్లు సామగ్రి నంతయు హోమకుండ సమీపమునను(ఁ)చి, నాటి ప్రాతఃకాలమందు బాలునకు క్షౌరమును, శుద్ధమైన జలముతో స్నానమును జేయించి, యుత్తమమైన వస్త్రముల ధరింపించి, మిష్టాన్నాదుల భోజనము చేయించి, యజ్ఞమండప మందలికి ఆచార్యుఁడుఁ గాని జనకుఁడుఁ గాని బాలుని తీసికొనివచ్చి, పశ్చిమభాగమందు సుందరమైన ఆసనము మీఁద పూర్వాభిముఖునిగా కూర్చుండఁబెట్ట వలయును. బాలుని తండ్రియు, ౨౩ వ పుటయందు వ్రాయఁబడిన ఋత్విజులును, పూర్వము చెప్పఁబడినట్లు తమతమ ఆసనములపై కూర్చుండి, ఆచమనాది క్రియలఁ గావించఁదగును. తదనంతరము కార్యకర్త బాలుని నోటనుండి—

బ్రహ్మచర్యమాగామ్, బ్రహ్మచార్యసాని.

పార. కాం. ౨. కం. ౨. సూ. ౬.

ఈ వచనముల నుచ్చరింపఁజేసి*ఆచార్యుఁడు—

"ఓం యేనేంద్రాయ బృహస్పతిర్వాసః పర్యదధాదమృతమ్,
తేన త్వా పరి దధామ్యాయుషే దీర్ఘాయుత్వాయ బలాయ వర్చసే ॥౧॥

పార. కాం. ౧. కం. ౨. సూ. ౭.

ఈ మంత్రము నుచ్చరించి బాలకునకు సుందరమైన వస్త్రములను, ఉపవస్త్రములను దొడగించవలయును. పిదప బాలకుఁడు ఆచార్యుని యెదుట కూర్చుండఁదగును యజ్ఞోపవీతము నాచార్యుడు చేతఁ బట్టుకొని—

ఓం యజ్ఞోపవీతం పరమంపవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్।
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచశుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥౧॥
యజ్ఞోపవీత మసి యజ్ఞస్య త్వా యజ్ఞోపవీతే నోపనహ్యామి ॥౨॥

పార. కాం. ౨. సూ. ౧౧.

---

* సాంగోపాంగముగ వేదములయొక్క శబ్దార్థసంబంధములను, వాని క్రియలను నెరుఁగువాడును, ఛలకపటములు లేనివాడును, కడుప్రేమతో నందరికి విద్య నేర్పువాడును, పరోపకారియు, తనుమనధనములచే నందరియొక్క సుఖాభివృద్ధికై పాటుబడువాడును, మహాశయుఁడును, ఒకరికిఁ బక్షపాతముఁ జేయఁ బూనని వాడును, సత్యోపదేశము చేయువాడును నందరి హితముగోరువాడును, ధర్మాత్ముఁడును, జితేంద్రియుఁడును నగు నతడు ఆచార్యుఁ డనఁబడుచున్నాడు.

ఈ మంత్రముల నుచ్చరించి యెడమభుజము మీఁద కంఠము దగ్గఱనుండి, తలను మధ్యఁజేసి కుడిచేతి చంకక్రింది నుండి కటివఱకు వేయఁదగును. అనంతరము బాలకుని తన కుడివైపున కూర్చుండఁబెట్టుకొని, ఈశ్వరస్తుతి ప్రార్థనోపాసనా స్వస్తివాచన శాంతిప్రకరణములఁ బాఠముచేసి, సమిధాధానా గ్న్యాధానముల నొనర్చి "ఓం అదితేను మన్యస్వ—" ఇత్యాది పూర్వోక్తమైన నాల్గు మంత్రములనుండి కుండమునకు నలు వైపుల నీటిని జిలుకరించి పిదప ఆజ్యాహుతు లొసఁగుట కారంభించ వలయును.

వేదికయందు ప్రదీప్తమైన సమిధలను లక్ష్యమునందుంచు కొని, ఆజ్యస్థాలియందు గరిటెను ముంచి ౪ నాలుగు ఆఘారా వాజ్యభాగాహుతులును, ౪ వ్యాహృత్యాహుతులును, అగ్రిమ ౩౨-౩౪వ పుటలలో వ్రాయఁబడిన ౮ అష్టాజ్యాహుతులును అనగా నన్నిగలిసి ౧౬ పదియాఱు ఘృతాహుతు లొసఁగి పిదప బాలకుని చేత నీక్రింద వ్రాయఁబడిన మంత్రములతో, ప్రధాన హోమమునకై విశేషముగా చేసి యుంచిన స్థాలీపాకాజ్యాహు తుల నిప్పించఁదగును. ౩౨వ పుటలో వ్రాయఁబడిన "ఓం భూర్భువస్స్వః । అగ్న ఆయూంషి..." అను మంత్రములతో ౪ నాలుగు ఆజ్యాహుతు లొసఁగ వలయును. తదనంతరము—

ఓం అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి తత్తే ప్రబ్రవీమి తచ్ఛకేయమ్।
తేనర్ధ్యాసమిదమహమనృతాత్సత్యముపైమి స్వాహా॥ ఇదమగ్నయే,
ఇదన్నమమ ॥౧

ఓంవాయో వ్రతపతే* స్వాహా॥ ఇదంవాయవే, ఇదన్న మమ ॥౨॥
ఓం సూర్య వ్రతపతే-స్వాహా॥ ఇదంసూర్యాయ, ఇదన్న మమ ॥౩॥
ఓం చంద్ర వ్రతపతే-స్వాహా॥ఇదంచంద్రాయ, ఇదన్న మమ ॥౪॥
ఓం వ్రతానాం వ్రతపతే-స్వాహా॥ ఇదమింద్రాయ వ్రతపతయే,
ఇదన్న మమ మం. బ్రా. ౧. ౬. ౯-౧౩॥ ॥౫॥

ఈ యైదు మంత్రములతో నైదు ఆజ్యాహుతుల నిప్పించవలెను. పిదప ౩౧వ పుటలో వ్రాయబడిన ౪ నాలుగు వ్యాహృత్యాహుతులును, ౧ స్విష్ట కృతాహుతియు, ౩౧వ పుటలోని ౧ ప్రాజాపత్యాహుతియు నీట్లే యారు ఘృతాహుతుల నొనర్పవలెను. అనగా నన్ని గలిసి ౧౫ పదియేను ఆహుతులు బాలకునిచేత నిప్పించవలెను. అనంతరమాచార్యుడు యజ్ఞకుండమున కుత్తరమున పూర్వాభిముఖుడై కూర్చుండ వలయును. ఆచార్యుని సమ్ముఖమున బాలకుడు పశ్చిమాభిముఖుడై కూర్చుండవలెను. అప్పుడాచార్యుడు బాలకుని వైపు చూచి—

ఓం ఆగంత్రా సమగన్మహి ప్రసు మర్త్యం యుయోతన। అరిష్టాః సంచరేమహి స్వస్తి చరతాదయమ్ మం. బ్రా. ౧. ౬. ౧౪. ॥౧॥

ఈ మంత్రమును జపించవలెను.

మాణవక వాక్యమ్—"ఓం బ్రహ్మచర్యమాగాముపమానయస్వ."
మం. బ్రా. ౧. ౬. ౧౬.

---

* దీనికనంతరము వ్రతం చరిష్యామి ఇత్యాది సంపూర్ణ మంత్రము నుచ్చరించ వలయును.

ఆచార్యోక్తిః—†"కోనామాసి"

బాలకోక్తిః—‡"ఏతన్నామాస్మి" మం. బ్రా. ౧. ౬. ౧.

ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే ॥౧॥

యోవః శివతమో రసస్తస్య భాజయతేహ నః । ఉశతీరివ మాతరః ॥౨॥

తస్మా అరంగమామ వో యస్య క్షయాయ జిన్వథ ఆపో జనయథా

చ నః ఋ. మం. ౧౦. సూ. ౯. తథా-యజు. ౧౧. ౫౦-౫౨. ॥౩॥

ఈ మూడు మంత్రములను పఠియించి వటువునొక్క కుడి దోసిలిని శుద్ధోదకముతో నింపవలెను, అట్లనే-ఆచార్యుడు తన దోసిలి నింపుకొని—

ఓం తత్సవితుర్వృణీమహే వయం దేవస్య భోజనమ్ । శ్రేష్ఠం సర్వ

ధాతమమ్ । తురం భగస్య ధీమహి ॥౧॥

ఋ. మం. ౫ అ. ౬ సూ. ౮౨.

ఈ మంత్రము నుచ్చరించి తన దోసిలియందలి జలమును బాలకుని దోసిలియందు విడిచి బాలకుని హస్తాంజలిని అంగుష్ఠ సహితముగా బట్టుకొని—

ఓం దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో

హస్తాభ్యాం హస్తం గృహ్ణామ్యసౌ* ॥౧॥

య. అ. ౫ మం. ౨౬ (అ. ౧, ౨, ౪.)

---

† నీ పేరేమని నడుగవలయును. ‡ నా పేరు ఇదియని పేరు జెప్పుకొనవలెను. * "అసౌ" అను పదస్థానమున సంబోధనాంతముగ బాలకుని నామమునంతట నుచ్చరింపఁ దగును.

ఈ మంత్రమును జదివి బాలకుని దోసిలి యందలి నీటిని క్రింద పాత్రిలో విడిపించఁదగును. ఇవ్విధముగనే రెండవ పర్యాయ మనగా మొదట ఆచార్యుఁడు తనదోసిలి నింపుకొని బాలకుని దోసిలియందు తనదోసిలియందలి నీటిని నింపి అంగుష్ఠ సహితముగఁ జేతిని బట్టుకొని—

"ఓం సవితా తే హస్తమగ్ర భీత్, అసౌ". మాన. ౧. ౨౨. ౫.||౧||

ఈ మంత్రముచే పాత్రలో విడిపించఁ దగును. మరల నీ ప్రకారముగానే మూడవ పర్యాయ మాచార్యుఁడు తనదోసిలి నింపుకొని, పునః బాలకుని దోసిలి నింపి అంగుష్ఠ సహితముగా జేతినిఁ బట్టుకొని—

ఓం అగ్ని రాచార్యస్తవ, అసౌ|| సా. మం. బ్రా. ౧. ౬. ౧౫.

మూడవ పర్యాయమట్లె బాలకుని దోసిలి యందలి జలమును విడిపించి, బయటికివచ్చి, సూర్యుని యెదుట నిలువబడి చూచుచు ఆచార్యుఁడు—

ఓం దేవ సవితరేష తే బ్రహ్మచారీ తే గోపాయ సమామృత ||౧||
మాన. ౨౨. ౫.

ఈ యొక మంత్రమును ౯౧వ పుటయందలి "తచ్చక్షుర్దేవహితమ్" అను నీ రెండవ మంత్రమును పఠియించి, బాలకునికి సూర్యావలోకనము చేయించి, బాలకుని యుక్తముగ నాచార్యుఁడు సభా మండపమందలి కేతెంచి యజ్ఞకుండమున కుత్తర దిశ యందు కూర్చుండి—

ఓం యువా సువాసాః పరివీత ఆగాత్ స ఉ శ్రేయాన్ భవతిజాయ
మానః । ఓం సూర్యస్యా వృతమన్వావర్తస్వ,* అసౌ ॥౧॥
ఋ. మం. 3 సూ. ౮ మం. ४.

ఈ మంత్రమును బఠియించఁ దగును. బాలకుడు ఆచా
ర్యునికి ప్రదక్షిణము చేసి వారి సమ్ముఖమున గూర్చుండఁ
దగును. అనంతర మాచార్యుఁడు బాలకుని కుడి భుజమును
తన కుడిచేతితో స్పృశించి తనచేతిని వస్త్రముతోఁ గప్పుకొని-

ఓం ప్రాణానాం గ్రంథిరసి మా విస్రసోఽన్తక ఇదం తే పరి
దదామి, అముమ్ మం. బ్రా. ౧. ౬, ౨౦. ॥౧॥

ఈ మంత్రము నుచ్చరించవలయును, పిదప
ఓం అహుర ఇదం తే పరిదదామి, అముమ్ ॥౨॥

ఈ మంత్రముతో నుదరము మీఁదను—
ఓం కృశన ఇదం తే పరి దదామి అముమ్ ॥3॥

ఈ మంత్రముతో హృదయము మీఁదను,—
ఓం ప్రజాపతయే త్వా పరి దదామి, అసౌ ॥४॥

ఈ మంత్రము నుచ్చరించి కుడి భుజము మీఁదను

---

* అసౌ, తథా అముమ్ అను నీరెండు పదముల స్థాన
మున నంతట బాలకుని నామము నుచ్చరించఁ దగును.

ఓం దేవాయ త్వా సవిత్రే పరి దదామి, అసౌ ॥౪॥

మం. బ్రా. ౧, ౬, ౨౧-౨౪.

ఈ మంత్రము నుచ్చరించి ఎడమ చేతితో నెడమ భుజము మీదను స్పృశించి బాలకుని హృదయముపై చేతి నుంచి-

ఓం తం ధీరాసః కవయ ఉన్నయన్తి స్వాధ్యో మనసా దేవయన్తః॥౬॥

ఋ. మం. ౩ సూ. ౮ మం. ४.

ఈ మంత్రము నుచ్చరించి ఆచార్యుఁడు సమ్ముఖముగ నుండి బాలకుని కుడి హృదయముపై తన చేతి నుంచి-

ఓం మమ వ్రతే తే హృదయం దధామి మమచిత్తమను చిత్తంతే అస్తు । మమ వాచమేకమనా జుషస్వ బృహస్పతిష్ట్వా నియునక్తు మహ్యమ్ పార. కాం. ౨ కం. ౨ సూ. ౧౬. ॥౭॥

ఆచార్యుఁడీ ప్రతిజ్ఞా మంత్రమును బఠించ వలయును. అనగా ఓయి శిష్యుఁడా! నేను నీహృదయమును స్వాధీనము జేసుకొనుచున్నాను. సదా నీ చిత్తము నాచిత్తమున కనుకూలమై యుండుగాక. నీవు స్థిర చిత్తుఁడవై నాయొక్క వాణిని ప్రీతితో నాలకించి, తదర్థమును గ్రహించి సేవించు చుండుము. నేటినుండి నీ ప్రతిజ్ఞకనుకూలముగ బృహస్పతియగు బరమాత్ముఁడు,నిన్ను నాతో సహాయుక్త పరచుగాక అని ఈ ప్రతిజ్ఞనుఁ జేయించఁ దగును.అట్లే శిష్యుడును ఆచార్యునితో బ్రతిజ్ఞ జేయించవలసిన దేమన, ఆచార్యా! ఉత్తమ శిక్షావిద్యలు నాయందు అభివృద్ధి

యగుటకుగాను, నేను మీయొక్క హృదయమును ధరించు కొనుచున్నాను. ఎలప్పుడు తమ చిత్తము నాచిత్తమున కను కూలించినదై యుండుగాక. తమరు స్థిరచిత్తులై నావాక్కు నాలకింపుడు. పరమాత్ముఁడు తమరిని నాకొఱ కెల్లప్పుడు నియుక్తపరచుగాక. ఇవ్విధముగ నుభయులును ప్రతిజ్ఞ చేసి—

ఆచార్యోక్తిః—

కో నామాఽసి॥ నీ పేరేమి?

బాలకోక్తిః—అహంభోః॥ నాపేరిదియని పేరు చెప్పవగును.

ఆచార్యః—కస్యబ్రహ్మచార్యసి॥ నీవెవరి బ్రహ్మచారివి?

బాలకః—భవతః॥ పార. కాం. ౨ కం. ౨. తమరియొక్క.

ఆచార్యుఁడు బాలకుని రక్షార్థము—

ఇంద్రస్య బ్రహ్మచార్యస్యగ్నిరాచార్యస్తవాహమాచార్యస్తవ, అసౌ॥
పార. కాం. ౨ కం. ౨.

ఈ మంత్రము నుచ్చరించఁ దగును. అనంతరము—

ఓం కస్య బ్రహ్మచార్యసి ప్రాణస్య బ్రహ్మచార్యసి కస్త్వాక ముపనయతే కాయ త్వా పరిదదామి మాన. ౧, ౨౨, ౫. ॥౧॥

ఓం ప్రజాపతయే త్వా పరిదదామి। దేవాయ త్వా సవిత్రే పరిద దామి। అద్భ్యస్త్వౌ షధీభ్యః పరిదదామి। ద్యావా పృథివీభ్యాం త్వా పరిదదామి। విశ్వేభ్య స్త్వా దేవేభ్యః పరిదదామి। సర్వేభ్య స్త్వాభూతేభ్యః పరిదదామ్యరిష్ట్యై॥ పార. కాం. ౨ కం. ౨.

ఈ మంత్రములఁ బఠించి, పాణినాది విద్యలకై యత్నవంతుడవు కమ్మని బాలకున కుపదేశముఁ జేయవలయును.

ఈ ఉపనయన సంస్కారము సమాప్తమైన పిదప, తండ్రియు నాచార్యుఁడును నాడే వేదారంభ సంస్కార మొనరించఁ దలచిన నొనరించవచ్చును. మరొక దిన మొనరించవలెనను తలంపు కలదేని ౩౬వ పుటయందు వ్రాయఁబడిన మహావామదేవ్యగానముఁ జేసి, సంస్కారమున కరుదెంచిన స్త్రీలను బాలకుని తల్లియు, బురుషులను తండ్రియు సత్కరించి సాగనంపఁ దగును. తల్లి, తండ్రి, ఆచార్యుడు, బంధువులు అట్లే ఇష్ట మిత్రులందరు కలసి బాలకుని—

ఓం త్వం జీవ శరదః శతం వర్ధమానః, ఆయుష్మాన్ తేజస్వీ, వర్చస్వీ భూయాః॥

ఈ ప్రకారముగ నాశీర్వదించి తమ తమ గృహములకుఁ బోవఁదగును.

ఇత్యుపనయన సంస్కారవిధిః సమాప్తః.

అథ వేదారంభసంస్కారవిధిర్విధీయతే.

గాయత్రీ మంత్రము మొదలుకొని సాంగోపాంగముగ* నాలుగు వేదములఁ జదువుకొనుటకై ధరింపఁబడు వ్రతమును 'వేదారంభ' మందురు.

సమయము—ఉపనయన సంస్కార దినమే వేదారంభ సంస్కారమునకు దినము. నాటి దినమున సాంగత్యక పోయినపుడుగాని చేసే తలంపు లేనప్పుడుగాని, రెండవ దినము చేయఁదగును. రెండవ దినము కూడ ననుకూలింపక పోయిన నొక సంవత్సరములోపల నేదినమునందైనఁ జేయవచ్చును.

విధిః—వేదారంభ సంస్కారము చేయ నిశ్చయించిన దినమున ప్రాతఃకాలము బాలకునకు శుద్ధోదకముతో స్నానము చేయించి

---

* అంగములు—శిక్షా, కల్ప, వ్యాకరణ, నిరుక్త, ఛంద, జ్యోతిషములు. ఉపాంగములు—పూర్వమీమాంసా, వైశేషికము, న్యాయము, యోగము, సాంఖ్యము, వేదాంతము. ఉపవేదములు-ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, అర్థవేదమనగా శిల్పశాస్త్రము. బ్రాహ్మణములు-ఐతరేయము, శతపథము, సామము, గోపథము, వేదములు—ఋక్, యజుః, సామ, అథర్వణములు. వీని నన్నిటిని క్రమముగ నభ్యసించవలయును.

మంచి యుడుపులఁ దొడగించి కార్యకర్త యనగా దండ్రి, తండ్రి లేకపోయెనేని ఆచార్యుఁడు, తోడ్కొనివచ్చి, వేదికకు పశ్చిమమున వేసి యుంచినమంచి యాసనముల మీద పూర్వాభిముఖులై కూర్చుండదగును. తదనంతరము ౨-౧౩ వ పుటలందు వ్రాయఁబడిన ఈశ్వరస్తుతి* ప్రార్థనోపాసనా- స్వస్తివాచన- శాంతిప్రకరణములఁ గావించి ౨౬ వ పుటలోని "ఓం భూర్భువః స్వః-" ఈ మంత్రముచే నగ్న్యాధానమును ౨౬-౨౭వ పుటలందలి "ఓం అయన్త ఇధ్మ -" ఇత్యాది ౪ మంత్రములతో సమిధాధానమును గావించఁదగును. ౨౭ వ పుటలోని "ఓం అదితేనుమన్యస్వ-" ఇత్యాది మూడుమంత్రములతోఁ గుండమునకు మూడు వైపులను ౨౬వపుటలోని "ఓం దేవసవితః-" అనుమంత్రముతోఁ గుండమునకు నలువైపులను నీటినిఁ జిలుకరించి ౨౯ వ పుటలోని "ఉద్బుధ్యస్వాగ్నే-" అనుమంత్రముచే నగ్నిని ప్రదీప్తపరచి ప్రదీప్తమైన సమిధలపై ౨౯-౩౦ వ పుటలందలి ౪ ఆఘారావాజ్యభాగాహుతులును, ౪ వ్యాహృత్యాహుతులును, ౩౩-౩౪ వ పుటలందలి అష్టాజ్యాహుతులును, అనగా నన్నికలిసి ౧౬ ఆజ్యాహుతులొనర్చిన పిదప ప్రధానమైన † హోమాహుతుల నిప్పించఁదగును. అనంతరము

* ఉపనయన సంస్కారానంతరమే వేదారంభ మొనరించ దలచిన, వేదారంభమునకు బూర్వము మరల ఈశ్వరస్తుతి ప్రార్థనోపాసన శాంతి ప్రకరణముల గావించవలసిన యవసరము లేదు.

† ముఖ్య సంస్కారమే ప్రధానహోమ మనఁబడును.

౩౧ వ పుటలోని ౪ వ్యాహృత్యాహుతులను, ౧ స్విష్టకృత్ ఆహుతిని, ౧ ప్రాజాపత్యాహుతిని, అన్నిగలిసి ౬ ఆజ్యాహుతులను బాలకునిచేత నిప్పించఁదగును, పిమ్మట-

ఓం అగ్నే సుశ్రవఃసుశ్రవసం మా కురు। ఓంయథాత్వమగ్నే సుశ్రవః సుశ్రవా అసి । ఓం ఏవం మాం సుశ్రవః సౌశ్రవసం కురు । ఓం యథా త్వమగ్నే దేవానాం యజ్ఞస్య నిధిపా అసి ఓం ఏవమహం మనుష్యాణాం వేదస్య నిధిపో భూయాసమ్ ॥౧॥

పార. కాం. ౨. కం. ౪.

ఈ మంత్రముచే వేదిక యందలి యగ్నిని యొకచోటఁ గూర్చఁదగును. పిదప బాలకుఁడు కుండముచుట్టు ప్రదక్షిణము చేసి ౨౮ వ పుటయందు వ్రాయఁబడిన రీతిని "అదితేనుమన్యస్వ-" ఇత్యాది ౪ మంత్రములతోఁ గుండమునకు నలువైపుల నీటినిఁ జిలుకరించి, కుండమునకు దక్షిణ భాగమున నుత్తరాభిముఖుఁడై నిలువఁబడి యొక సమిధను ఘృతము నందు ముంచి చేతఁ బట్టుకొని——

ఓం అగ్నయే సమిధమాహార్షం బృహతే జాతవేదసే । యథా త్వమగ్నే సమిధా సమిధ్యస ఏవమహమాయుషా మేధయావర్చసా ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన సమిన్ధే జీవపుత్రో మమాచార్యో మేధావ్యహమసాన్యనిరాకరిష్ణు ర్యశస్వీ తేజస్వీ బ్రహ్మవర్చస్యన్నాదో భూయాసంగ్ స్వాహా పార. కాం. ౨. కం. ౪. ॥౧॥

ఈ మంత్రము నుచ్చరించి వేదిక యందలి యగ్నిలో వేయవలయును. ఈ ప్రకారమే రెండవ సమిధను అట్లే మూడవ సమిధను వేయఁ దగును. మరల "ఓం అగ్నేను శ్రవః సుశ్రవసం-" అను మంత్రముతో వేదికయందలి యగ్నిని యొకచోట ప్రోగుజేసి ౨౬ వ పుటలో వ్రాయఁబడినట్లు "ఓం అదితేను మన్యస్వ-" ఇత్యాది ౪ మంత్రములతోఁ గుండమునకు నలువైపుల నీటినిఁ జిలుకరించి, బాలకుడు వేదికకు పశ్చిమమున, పూర్వాభిముఖుడై కూర్చుండి గుండమందలి యగ్నిపై రెండు చేతులను కొంచము కాపి నీటిని చేతుల కద్దుకొని—

ఓం తనూపా అగ్నే సి తన్వంమేపాహి ॥౧॥

ఓం ఆయుర్దా అగ్నే స్యాయుర్మే దేహి ॥౨॥

ఓం వర్చోదా అగ్నేఽసివర్చో మే దేహి ॥౩॥

ఓం అగ్నేయన్మే తన్వాఽ ఊనంతన్మ ఆపృణ ॥౪॥

ఓం మేధాం మే సవితా ఆ దదాతు ॥౫॥

ఓం మేధాం మే దేవీ సరస్వతీ ఆ దదాతు ॥౬॥

ఓం మేధాం మే అశ్వినా దేవా వా ధత్తాం పుష్కరస్రజా ॥౭॥

పార. కాం. ౨. కం. ౪. సూ. ౮.

ఈ యేడు మంత్రములతో నేడుసార్లు అరచేతులను గొంచము కాపుకొనుచు నీటినిచేతులకద్దుకొని ముఖమును స్పృశింప వలయును. తదనంతరము బాలకుడు—

ఓం వాక్ మ ఆప్యాయతామ్॥ ఈమంత్రముతో ముఖమును,

ఓం ప్రాణశ్చ మ ఆప్యాయతామ్॥ ఈ మంత్రముతో ముక్కుపుటములను,

ఓం చక్షుశ్చ మ ఆప్యాయతామ్॥ ఈ మంత్రముతో రెండు నేత్రములను,

ఓం శ్రోత్రంచ మ ఆప్యాయతామ్॥ ఈ మంత్రముతో చెవులను,

ఓం యశోబలంచ మ ఆప్యాయతామ్॥ ఈ మంత్రముతో రెండు బాహువులను స్పృశింపవలయును.

ఓం మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్ని స్తేజో దధాతు ।
మయిమేధాం మయిప్రజాం మయీంద్ర ఇంద్రియం దధాతు ।
మయిమేధాం మయిప్రజాం మయిసూర్యో భ్రాజో దధాతు ।
యత్తే అగ్నే తేజస్తేనాహం తేజస్వీభూయాసమ్ । యత్తే అగ్నే
వర్చస్తేనాహం వర్చస్వీభూయాసమ్ । యత్తే అగ్నే హరస్తే నాహం
హరస్వీభూయాసమ్ । తైత్తిరీ. ఆర. అ. ४४॥ (ఆ. ౧. ౨౦. ४.)

ఈ మంత్రములద్వారా పరమేశ్వరుని యుపస్థానమనగా బరమేశ్వరునకు సమీపస్థుడై కుండోత్తరదిక్కునకుఁ జని మోకాళ్లను భూమికానించి పూర్వాభిముఖుడై కూర్చుండవలయును. ఆచార్యుడు బాలకుని సమ్ముఖమందు పశ్చిమాభిముఖుడై కూర్చుండఁదగును.

బాలకోక్తిః—అధీహి భూః సావిత్రీమ్ భో అనుబ్రూహి.
అ. ౧. ౨౧. ౪.

అనగా—అచార్యా! మొదట నొక ఓంకారము, అనంతరము మూడు మహా వ్యాహృతులు, తదనంతరము సావిత్రీ—ఈ త్రిక్కనగా మూడు కలిసి యున్నట్టి పరమాత్మవాచకమైన మంత్రమును నాకు యుపదేశము చేయుమని బాలకుడాచార్యునితో ననవలయును. అప్పుడాచార్యుఁడొక వస్త్రమును తన భుజముమీదను, బాలకుని భుజముమీదను నుంచుకొని, తన చేతితో బాలకుని రెండు చేతుల వ్రేళ్లను బట్టుకొని బాలకునకు క్రిందవ్రాయఁబడిన ప్రమాణమున మూడు పర్యాయములుగ గాయత్రీ మంత్రోపదేశముఁ జేయఁదగును.

మొదటిపర్యాయము—

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్।"

అను నీభాగమును—బాలకునిచే నిందలి యొక్కొక్క పదమును శుద్ధముగా నుచ్చరింపజేసి, రెండవ పర్యాయము—

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్భర్గోదేవస్య ధీమహి ।"

సావధానముగ నొక్కొక్క పదమును సరిగా నుచ్చరింపఁజేసి, మూడవసారి—

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహిధియో యోనః ప్రచోదయాత్ ॥౧॥"

నిదానముగ నీమంత్రము నుచ్చరింపజేసి సంక్షేపముగా దీని యర్థమును క్రింద వ్రాయఁబడినట్లాచార్యుఁడు వినిపించఁదగును—

అర్థము—(ఓమ్) ఇయ్యది పరమేశ్వరుని ముఖ్యనామము. ఈ నామమునందితర నామములన్నియు నిముడుచున్నవి. (భూః) ఎవడు ప్రాణములకు గూడ ప్రాణమైనవాడో (భువః) ఎవడు సమస్త దుఃఖములనుండి తొలగఁజేయువాడో (స్వః) ఎవడు స్వయం సుఖస్వరూపుఁడును తన యుపాసకులందఱకు సమస్త సుఖములఁ బొందఁజేయువాఁడును నైయున్నాడో అట్టి (సవితుః) సకల జగదుత్పాదకుఁడును, సూర్యాది ప్రకాశకులకును ప్రకాశకుఁడును, సంపూర్ణైశ్వర్యముల దాతయు (దేవస్య) కామింపఁదగువాఁడును, సర్వత్ర విజయము చేయించువాఁడును నగుఁ బరమాత్మనియొక్క (వరేణ్యమ్) అతిశ్రేష్ఠమైనట్టియు, ధ్యానింపదగినట్టియు (భర్గః) సమస్త క్లేశములను భస్మము చేయునట్టియు, పవిత్రమైనట్టియు, శుద్ధస్వరూపమెయ్యదికలదో (తత్) దాని

మేము (ధీమహి) ధరింతుముగాక (యః) ఆ పరమాత్ముఁడు(నః) మాయొక్క (ధియః) బుద్ధులను యుత్తమ గుణ కర్మ స్వభావము లందు (ప్రచోదయాత్) ప్రేరేపించుగాత. ఈ ప్రయోజనార్థమే యా జగదీశ్వరుని స్తుతిప్రార్థనోపాసనముల సలుపఁదగును. ఆయనకంటె వేరుగ నెవరినైనను ఉపాస్యదేవుఁడనిఁగాని ఇష్టదేవుఁడనిఁగాని అతనికి దుల్యుఁడనిఁగాని అతనికంటె నధికుఁడనిఁగాని యెప్పుడును నమ్మఁగూడదు. ఈ ప్రకారముగ అర్థము వినఁజెప్పిన పిదప—

ఓం మమ వ్రతే హృదయం తే దధామి । మమ చిత్తమను చిత్తం తే అస్తు । మమ వాచ మేకవ్రతో జుషస్వ బృహస్పతిష్ట్వా నియునక్తు మహ్యామ్ ॥౧॥ పార. కాం. ౨. కం. ౨.

ఈ మంత్రముచే బాలకుఁడును ఆచార్యుఁడును పూర్వవత్ దృఢ ప్రతిజ్ఞఁజేసి—

ఓం ఇయం దురుక్తం పరిబాధమానా వర్ణం పవిత్రం పునతీ మ ఆగాత్ । ప్రాణాపానాభ్యాం బలమా దధానా స్వసా దేవీ శుభగా మేఖలేయమ్ ॥౧॥ మం. బ్రా. ౧. ౧. ౨౭.

ఈ మంత్రముచే నాచార్యుఁడు, మొదటఁజేయించి యుంచిన మంచి నునుపైన మేఖలా* అనగా మొలత్రాడును, బాలకుని నడుమునకుకట్టి—

* మేఖలా (మొలత్రాడు) ముంజతోగాని దర్భతోగాని జేయఁబడినది

ఓం యువా సువాసాః పరివీత ఆగాత్ । స ఉ శ్రేయాన్ భవతి జాయమానః । తం ధీరాసః కవయ ఉన్నయన్తి స్వాధ్యో మనసా దేవయన్తః ఋ. మం. ౩. సూ. ౮. ॥౧॥

ఈ మంత్రము నాచార్యుఁడు పఠియించి రెండు మంచి కౌపీనములను, రెండు అంగవస్త్రములను, ఒక ఉత్తరీయమును, రెండు కటి వస్త్రములను బ్రహ్మచారి కివ్వవలయును. అందలి యొక కౌపీనమును, ఒక కటి వస్త్రమును, ఒక ఉపర్ణా అనగా అంగవస్త్రమును, బాలకున కాచార్యుఁడు ధరింప జేయఁదగును. అనంతర మాచార్యుడు దండమును † చేతబట్టుకొని యెదుట

బ్రాహ్మణునకును, వల్కలతోగాని తృణముతోగాని జేయఁబడి నది క్షత్రియునకును, ఉన్నితోఁగాని జనుముతోగాని జేయఁబడి నది వైశ్యునకును, యుండఁదగును.

† బ్రాహ్మణ బాలకునకు భూమినుండి నొసటి వెంట్రుకలవరకు నిలువుగల మోదుగు లేక మూరెడి దండమును, క్షత్రియబాలకునకు భూమినుండి బొమ్మలవరకు నిలువుగల మర్రి లేక ఖదిర దండమును, వైశ్యబాలకునకు, భూమినుండి నాసికాగ్రభాగమువరకు నిలువుగల "పీలు" (గోలుగుచెట్టు) లేక మేడి దండమును చక్కగను నునుపుగను చేయించి యుంచఁదగును. ఆ దండములు అగ్నియందు కాలినవిగాని, వంకరైనవి గాని పురుగుతిన్నవిగాని యుండఁదగదు. కూర్చుండుట కొక మృగచర్మమును, ఒక జలపాత్రను, ఒక ఉప పాత్రను, ఒక ఆచమనీయమును, బ్రహ్మచారు లందర కివ్వఁదగును.

నిలువబడవలయును. బాలకుఁడును ఆచార్యుని యెదుట చేతులు జోడించి నిలుచుకొని—

ఓం యో మే దండః పరాపతద్వైహాయసోఽధిభూమ్యామ్ తమహం పునరాదద ఆయుషే బ్రహ్మణే బ్రహ్మవర్చసాయ ॥౧॥

పార. కాం. ౨. కం. ౨.

బాలకు డీమంత్రము నుచ్చరించి దండమును ఆచార్యుని చేతిలోనుండి తీసుకొనవలయును. అనంతరము తండ్రి క్రింద వ్రాయఁబడినట్లు బ్రహ్మచారికి బ్రహ్మచర్యాశ్రమమును గూర్చిన సాధారణమైన యుపదేశము జేయఁదగును—

బ్రహ్మచార్యసి అసౌ* ॥౧॥

అపోఽశాన ॥౨॥

కర్మ కురు ॥౩॥

దివా మా స్వాప్సీః ॥౪॥

ఆచార్యాధీనో వేద మధీష్వ ॥౫॥

ద్వాదశ వర్షాణి ప్రతివేదం బ్రహ్మచర్యం గృహాణ వా బ్రహ్మచర్యం చర ॥౬॥

---

* "అసౌ" అను పదస్థానమందు బ్రహ్మచారియొక్క నామము నంతట నుచ్చరించవగును.

ఆచార్యాధీనో భవాన్యత్రాధర్మాచరణాత్ ॥౭॥

క్రోధానృతే వర్జయ ॥౮॥

మైథునం వర్జయ ॥౯॥

ఉపరిశయ్యాం వర్జయ ॥౧౦॥

కౌశీలవగంధాంజనాని వర్జయ ॥౧౧॥

అత్యంతం స్నానం భోజనం నిద్రాం జాగరణం నిందా లోభ
మోహభయ శోకాన్ వర్జయ ॥౧౨॥

ప్రతిదినం రాత్రేః పశ్చిమే యామే చోత్థాయావశ్యకం కృత్వా
దంతధావనస్నాన సంధ్యోపాసనేశ్వరస్తుతిప్రార్థనోపాసనాయో
గాభ్యాసాన్నిత్య మాచర ॥౧౩॥

క్షురకృత్యం వర్జయ ॥౧౪॥

మాంస రూక్షాహారం మద్యాదిపానంచ వర్జయ ॥౧౫॥

గవాశ్వహస్త్యుష్ట్రాదియానం వర్జయ ॥౧౬॥

అంతర్గ్రామ నివాసోపానచ్ఛత్రధారణం వర్జయ ॥౧౭॥

అకామతః స్వయమింద్రియ స్పర్శేన వీర్యస్ఖలనం విహాయ వీర్యం
శరీరే సంరక్ష్యోర్ధ్వరేతాః సతతం భవ ॥౧౮॥

తైలాభ్యంగ మర్దనాత్యమ్లాతితిక్త కషాయక్షార రేచన ద్రవ్యాణి
మా సేవస్వ ॥౧౯॥

నిత్యంయుక్తాహారవిహారవాన్ విద్యోపార్జనే చ యత్నవాన్భవ॥౨౦॥

సుశీలో మితభాషీ సభ్యో భవ ॥౨౧॥

మేఖలాదండ ధారణ భైక్ష్యచర్య సమిదాధానోదక స్పర్శనాచార్య ప్రియాచరణ ప్రాతః సాయమభివాదన విద్యాసంచయ జితేంద్రియ త్వాదీన్యేతే తే నిత్యధర్మాః. పార. ౨. ౫. ౨౫-౨౬. ॥౨౨॥

అర్థము-నీవు నేటినుండి బ్రహ్మచారివి ॥౧॥ ప్రతిదినము సంధ్యోపాసనమును, భోజనమునకుం బూర్వము శుద్ధోదకముతో నాచమనమును చేయుచుండుము ॥౨॥ దుష్కర్మలం ద్యజించి ధర్మము నాచరించుచుండుము ॥౩॥ పగటియం దెప్పుడును శయనించకుము ॥౪॥ ఆచార్యుని కాధీనమైయుండి సాంగోపాంగముగ వేదాధ్యయనమందు ప్రతిదినము పురుషార్థ మొనరించుచుండుము ॥౫॥ ఒక్కొక్క వేదమును సాంగోపాంగముగ జదువుటకుం "పండ్రెండేసి సంవత్సరముల చొప్పున" ౪౮ సంవత్సరముల వరకుగాని, సాంగోపాంగముగ ౪ వేదములు సమాప్తమగు వరకుంగాని, అఖండబ్రహ్మచర్యమును సలుపుము ॥౬॥ ఆచార్యున కాధీనుడవై ధర్మాచరణమున బ్రవర్తించుచుండుము కాని ఆచార్యుండు అధర్మాచరణమున బ్రవర్తించుటకు గాని, యధర్మము నొనర్చుటకుగాని, యుపదేశము జేసిన, నంగీకరించక నీవు దాని నెన్నడు నాచరింపకుము ॥౭॥ క్రోధమును మిథ్యాభాషణమును ద్యజించుము ॥౮॥ ఎనిమిది* విధములైన మైథున

* స్త్రీలధ్యానము, స్త్రీలకథలు, స్త్రీస్పర్శము, క్రీడా

ముల వర్జించుము ||౯|| భూమి మీద శయనించుము, మంచము మున్నగువాని మీద నెప్పుడును పరుండ బోకుము ||౧౦|| కౌశీలన మనగా గానము, వాద్యము, నృత్యము మున్నగు నిందితములైన కర్మలను, గంధమును, అంజనము (కాటుక)ను సేవింపకుము ||౧౧|| అతిస్నానమును, అతిభోజనమును, అధిక నిద్రను, అధిక జాగరణమును, నిందా-లోభ-భయ శోకాదులను వర్జించుము ||౧౨|| రాత్రియొక్క యంత్యయామమున లేచి ఆవశ్యకములైన శౌచాది దంత ధావన, స్నాన, సంధ్యోపాసన, ఈశ్వర స్తుతి, ప్రార్థనోపాసన, యోగాభ్యాసముల నిత్య మాచరించుచుండుము ||౧౩|| క్షౌరము చేయించుకొనకుము ||౧౪|| మాంసమును రూక్షాహారమును దినకుము; మద్యాదుల ద్రాగకుము ||౧౫|| ఎద్దు, గుఱ్ఱము, ఏనుగ, ఒంటె మున్నగువానిపై నెక్కి స్వారి చేయకుము ||౧౬|| గ్రామ వాసమును, చెప్పులను అట్లే గొడుగును ధరించుటను వర్జించుము ||౧౭|| అల్పాచమానమునకుఁబోయినప్పుడుదప్ప నీవెప్పుడును యుపస్థేంద్రియమును స్పృశింపకుము. వీర్యము నెన్నడు స్ఖలితము గానీయక శరీరమందు నిలుపుకొని నీవు నిరంతర మూర్ధ్వరేతస్కుడవై అనగా వీర్యపతన మొకప్పుడును గాకుండునట్లు ప్రయత్న పూర్వకముగఁ ప్రవర్తించుము ||౧౮|| చమురు మున్నగువానిచే శరీరమర్దనమును, నలుగు పెట్టుకొనుటనుఁ త్యజించి మిక్కిలి పులుపైన

దర్శనము, ఆలింగనము, ఏకాంతవాసము, సమాగమము అనునీ యెనిమిది విధముల మైథునములనబడుచున్నవి. వీనిఁద్యజించిన వాడే బ్రహ్మచారి యగుచున్నాడు.

చింతపండు మున్నగునవియు, మిక్కిలి తీక్ష్ణములైన నెర్రమిరపకాయ మున్నగునవియు వగరైన కరక్కాయ మొదలగునవియు, అధికక్షారములైన లవణాదులును, రేచకములైన నేపాళాదులును నగు పదార్థముల నెన్నడును సేవింపకుము. ||౧౯|| ప్రతి నిత్యము యుక్తితో నాహారవిహారముల జేయుచు విద్యాగ్రహణమందు యత్నశీలుడవు కమ్ము ||౨౦|| సుశీలుడవును అల్పభాషివియునై సభయందు గూర్చుండఁదగు గుణముల గ్రహించుము ||౨౧|| మేఖలా, దండములను, ధరించి భిక్షాచరణమును, అగ్నిహోత్రమును, స్నానమును, సంధ్యోపాసనను, ఆచార్యునితోఁ ప్రియాచరణమును, ప్రాతఃసాయంకాలములం దాచార్యునకు నమస్కారమును జేయుట మున్నగునవి నీవు నిత్యమాచరింపవలసినకర్మలు. నిషేధింపబడిన కర్మల నీవెప్పుడు నాచరించఁదగదు ||౨౨||

తండ్రి యీ యుపదేశము జేసినతదుపరి బాలకుడు చేతులు జోడించు కొని తండ్రికి నమస్కారముచేసి, తాము యుపదేశము చేసినటులే చరింతు ననిఁ జెప్పవలయును. అనంతరము బ్రహ్మచారి యజ్ఞకుండము చుట్టు ప్రదక్షిణము జేసి, కుండమునకు పశ్చిమభాగమున నిలువఁబడి తల్లి, తండ్రి, అక్క, అన్న, మామ పిన్నమ్మ, పినతండ్రి మొదలగువారిని భిక్ష*మడుగవలయును.

---

* బ్రాహ్మణ బాలకుడు భిక్షమడుగునపుడు పురుషుని నుండి, "భవాన్ భిక్షాం దదాతు" అనియు, స్త్రీనుండి "భవతీ భిక్షాం దదాతు" అనియు, క్షత్రియ బాలకుడు "భిక్షాంభవాన్ దదాతు" అనియు, స్త్రీనుండి భిక్షాం భవతీ దదాతు" అనియు

దొరికినభిక్షమును ఆచార్యుని యెదుటఁబెట్టఁదగును. అప్పుడాచార్యుఁడందలినుండి కొంచెము అన్నమును గైకొని, ఆభిక్షమునంతను బాలకునకిన్వవలయును. బాలకుడాభిక్షమును తనభోజనమునకై యుంచుకొనఁదగును. తదనంతరము బాలకుని శుభాసనముపై కూర్చుండ బెట్టి ౩౫ వ పుటయందు వ్రాయబడిన వామదేవ్యగాన మొనరించవలయును. పిదప బాలకుడు పూర్వము పెట్టియుంచిన భిక్షములోనుండి భోజనముచేసి సాయంకాల పర్యంతము విశ్రమించఁదగును. గృహస్థాశ్రమ సంస్కారమున వ్రాయఁబడిన సంధ్యోపాసనమును బాలకునిచేఁ జేయించి ఆచార్యుడు బ్రహ్మచారి యుక్తముగ కుండమునకు పశ్చిమభాగమందు పూర్వాభిముఖముగ నాసీనుడై, స్థాలీపాకమనగా ౧౬వ పుటలో వ్రాయఁబడినట్లు అన్నము సిద్ధముచేసి యందు ఘృతమువేసి యొకపాత్రిలో దీసియుంచి ౨౬—౨౭ వ పుటలందు వ్రాసినట్లు సమిధాధాన మొనర్చుచు, సమిధల ప్రజ్వలింపజేసి ౪ ఆఘారావాజ్యభాగాహుతులును ౪ వ్యాహృత్యాహుతులను అనగా ౯ ఆజ్యాహుతులివ్వఁదగును. తదనంతరము బ్రహ్మచారి నిలుచుకొని ౧౨౩ వ పుటలోని "ఓం అగ్నే సుశ్రవః-" అను మంత్రముతో మూడు సమిదాహుతులొసగ్గిన పిదప, కూర్చుండి యజ్ఞకుండమందలి యగ్నిపై తనచేతులను కాచుకొని ౨౫ వ పుటయందు చెప్పఁబడినట్లుముఖస్పర్శమును, అంగస్పర్శమును చేసుకొనవలయును ఇఁక ౧౬ వ పుటలో వ్రాయఁబడినట్లు సిద్ధముచేసిన యన్నమును బాల

వైశ్య బాలకుడు "భిక్షాం దదాతు భవాన్" అనియు, స్త్రీనుండి "భిక్షాం దదాతు భవతీ" యనియు ననఁదగును.

కుడాచార్యునకు హోమార్థమును, భోజనార్థమును యివ్వవల యును. ఆచార్యుడా యన్నములో నుండి ఆహుతులకు తగినంతటి యన్నము నొక పాత్రలోఁ దీసికొని యందు ఘృతము మిశ్రముచేసి-

ఓం సదసస్పతిమద్భు తం ప్రియ మింద్రస్య కామ్యమ్। సనింమేధాము యాశిషంగ్ స్వాహా।ఇదం సదసస్పతయే-ఇదన్నమమ ॥౧॥

య. అ. ౩౨. మం. ౧౩.

తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోద యాత్॥ ఇదం సవిత్రే-ఇదన్నమమ ॥౨॥

ఓం ఋషిభ్యః స్వాహా॥ ఇదం ఋషిభ్యః-ఇదన్నమమ॥౩॥

ఈ మూడుమంత్రములతో మూడాహుతులను ౩౧ వ పుటలోని "ఓం యదస్యకర్మణో-" అను మంత్రముతో నొక ఆహుతియు నివ్వవలయును. పిదప ౨౬ వ పుటలో వ్రాయఁబడిన ౪ వ్యాహృత్యాహుతులును, ౩౩-౩౦వ పుటలందలి "ఓం త్వన్నో-" అను నీ ౮ మంత్రములతో నెనిమిది యాహుతులు ను అనగా నీ ౧౨ ఆజ్యాహుతు లొనర్చి, బ్రహ్మచారి పూ ర్వాభిముఖముగ శుభాసనముపై యాసీనుడై ౩౫ వ పుటయం దలి వామదేవ్యగానము నాచార్యునితోడ సలిపి____

"అముక గోత్రోత్పన్నో ఽహం భో భవన్తమభివాదయే॥"

అను వాక్యము నుచ్చరించి ఆచార్యునకు వందన మాచరించ దగును. ఆచార్యుడును____

"ఆయుష్మాన్ విద్యావాన్ భవ సౌమ్య."

అని ఆశీర్వదించవలెను. పిదప హోమము చేయుటవలన మిగిలిన హవిష్యాన్నమును, అట్లే ఇతరములైన మంచి మిష్టాన్నములను, ఆచార్యునితోడ సనగా వేరుగా కూర్చుండి భుజించవలయును. అనంతరము ముఖమును చేతులను కడుగుకొనవలయును. సంస్కారమునకు ఆమంత్రితులై వచ్చిన స్త్రీలను స్త్రీలును, పురుషులను పురుషులును యథాయోగ్యముగ భోజనము చేయించి ప్రీతి పూర్వకముగ సాగనంపదగును. జనులందరు క్రింద వ్రాయబడినట్లు బాలుని-

హే బాలక త్వమీశ్వరకృపయా విద్వాన్ శరీరాత్మబలయుక్తః కుశలీ వీర్యవానరోగః సర్వా విద్యా అధీత్యాఽస్మాన్ దిదృక్షుః సన్నాగమ్యాః॥

ఆశీర్వదించి తమతమ యిండ్లకుబోవదగును. తదనంతరము బ్రహ్మచారి ౩ దినములవరకు భూమిపైని శయనించుచుండవలెను. ఇంక నాచార్యుడు ప్రాతస్సాయంకాలములందు ౧౨౩వ పుటలో వ్రాయబడిన "ఓమగ్నే సుశ్రవః-" అను నీమంత్రముతో సమిధాహుతులను, హోమమును, ౧౨౧ వ పుటలందు వ్రాయబడినట్లు ముఖాది అంగస్పర్శమును, చేయించవలయును. అట్లే మూడు దినములవరకు ౧౩౬వ పుటలోని "సదసస్పతి-" ఇత్యాది మంత్రములతో ౪ స్థాలీపాకాహుతులను బ్రహ్మచారిచేత పూర్వోక్తరీతిని చేయించదగును. మూడు దినముల పర్యంతము బ్రహ్మచారి క్షార లవణ రహితములైన పదార్థ

ములనే భుజించు చుండవలయును. అటు పిమ్మట పాఠశాలకుఁ బోయి గురువు దగ్గర విద్యాభ్యాస కాలమందు చేయవలసిన ప్రతిజ్ఞఁజేయఁదగును. ఆచార్యుడు కూడ నట్లే ప్రతిజ్ఞ చేయఁదగును.

ఆచార్య ఉపనయమానో బ్రహ్మచారిణం కృణుతే గర్భమంతః తం
రాత్రీస్తిస్ర ఉదరే బిభర్తి తం జాతం ద్రష్టుమభిసం యంతి దేవాః॥౧॥

ఇయం సమి త్పృథివీ ద్యౌర్ద్వితీయో తాంతరిక్షం సమిధా పృణాతి ।
బ్రహ్మచారీ సమిధా మేఖలయా శ్రమేణ లోకాఁస్తపసా పిపర్తి॥౨॥

బ్రహ్మచార్యేతి సమిధా సమిద్ధః కార్ష్ణం వసానో దీక్షితో దీర్ఘ
శ్మశ్రుః । స సద్య ఏతి పూర్వస్మాదుత్తరం సముద్రం. లోకా
న్సంగృభ్య ముహురాచరిక్రత్ ॥౩॥

బ్రహ్మచర్యేణ తపసా రాజా రాష్ట్రం వి రక్షతి । ఆచార్యో బ్రహ్మ
చర్యేణ బ్రహ్మచారిణమిచ్ఛతే ॥౪॥

బ్రహ్మచర్యేణ కన్యా యువానం విందతే పతిమ్ ॥౫॥

బ్రహ్మచారీ బ్రహ్మ భ్రాజద్బిభర్తి తస్మిందేవా అధి విశ్వే సమోతాః
ప్రాణాపానౌ జనయన్నాద్ వ్యానం వాచం మనో హృదయం
బ్రహ్మ మేధామ్. అథర్వ-కాం. ౧౧. సూ. ౫. ॥౬॥

సంక్షేపముగ భావార్థము:-ఆచార్యుఁడు ప్రతిజ్ఞ పూర్వక
ముగ బ్రహ్మచారిని సమీపమందుంచుకొని మూడు రాత్రముల

వరకు గృహాశ్రమ ప్రకరణ మందు వ్రాయఁబడిన సంధ్యోపాస నాది సత్పురుషుల యాచారమును బోధించి, అతని యాత్మయం దు గర్భరూపముగ విద్యను స్థాపించుట కతని చేకొని, పూర్ణవి ద్వాంసుని గావించుచున్నాడు. అతడు పూర్ణబ్రహ్మచర్యమును విద్యను ముగించి, యింటికి వచ్చునపుడు, అతని సమ్ముఖమునకు విద్వాంసులందరు జూచుటకుఁబోయి యతని మిక్కిలి గౌరవించు చున్నారు ॥౧॥

వేదారంభ కాలమున మూడు సమిధలను అగ్నియందు హోమముచేసి, బ్రహ్మచర్యవ్రతమును నియమ పూర్వకముగ నలుపుచు, విద్యను పూర్ణము గా వించుటకు దృఢోత్సాహి యగు నీబ్రహ్మచారి, పృథివీ సూర్యాంతరిక్షముల వలె నన్ని టినిఁ బాలించుచున్నాడనిఁ నెరుగదగును. ఏలన నతడు సమిధా ధానమును, మేఖలాదిచిహ్నముల ధరించుటను, పరిశ్రమతో విద్యాధ్యయనమును పూర్ణముగావించి, యీ బ్రహ్మచర్యా నుష్ఠానరూపంబగు తపస్సుచేత, జనులందఱకు సద్గుణానందముల వల్ల తృప్తినిఁగలుగఁజేయు చున్నాడు ॥౨॥

ఎపుడు విద్యచే బ్రకాశితుఁడగుచు మృగచర్మాదుల ధరించుకొని దీక్షితుడై "దీర్ఘశ్మశ్రుః" ౪౮ సంవత్సరముల వరకు గడ్డము మీసము మున్నగు పంచ కేశముల నుంచుకొని బ్రహ్మచారి యగుచున్నాడో, యతడు పూర్వ సముద్రరూపం బగు బ్రహ్మచర్యానుష్ఠానమును పూర్ణముచేసి, గురుకులము నుండి వచ్చి యుత్తరసముద్రమ్మనఁబడు గృహాశ్రమమును శీఘ్ర

ముగా బొందుచున్నాడు. అతడందరిని సంగ్రహించుకొని, పలుమార్లు పురుషార్థముచేతను, సత్యోపదేశముచేతను, జగత్తును ఆనందింపఁ జేయుచున్నాడు ॥౩॥

పూర్ణబ్రహ్మచర్య రూపంబగు తపశ్చరణచేఁ బూర్ణవిద్వాంసుడును, సుశిక్షితుఁడును, సుశీలుడును, జితేంద్రియుడును నై యనేక విధములచేత రాజ్యపరిపాలనముఁ జేయునట్టి రాజే యుత్తమమైన రాజగుచున్నాడు. బ్రహ్మచర్యమును సక్రమముగ పాలించి సంపూర్ణముగ విద్యల నభ్యసించినవాడే, విద్వాంసుడైన బ్రహ్మచారి యందిచ్ఛగలవాడును, ఆచార్యుడగుట కర్హుడును నగును ॥౪॥

బాలురు పూర్ణబ్రహ్మచర్యమును పాలించి, సంపూర్ణముగ విద్యనభ్యసించి, పూర్ణయువావస్థను బొంది, తమకు సమానురాండ్రైన కన్యకల వివాహమాడదగును, అటులే కన్యకలును యఖండబ్రహ్మచర్య పూర్వకముగ విద్యనభ్యసించి, పూర్ణయువావస్థలబొంది, తమకు సమానులైన బూర్ణయువకులగు పతులఁబొందఁదగును ॥౫॥

బ్రహ్మచారి "బ్రహ్మ" అనగా సాంగోపాంగముగ నాలుగు వేదములను శబ్దార్థసంబంధములతో జ్ఞానపూర్వకముగ నెపుడు ధరించుచున్నాడో యపుడే ప్రకాశవంతుడగుచున్నాడు, అతని యందు సమస్త దివ్య గుణములు నివసించును. విద్వాంసులందరతనితో మిత్రత్వముఁబూనుదురు. ఆ బ్రహ్మచారి బ్రహ్మచర్యమును చేతనే ప్రాణమును, దీర్ఘజీవనమునుఁబొంది,

దుఃఖక్లేశముల నశింపజేసి, సంపూర్ణవిద్యలందు మంచిప్రవేశ మును, ఉత్తమవాక్కును, పవిత్రాత్మయు, శుద్ధమైన హృదయమును, గలవాడై పరమాత్మను అట్లే శ్రేష్ఠమైన ప్రజ్ఞలను ధరించుకొని, మనుజులందరి మేలుకొరకు సమస్త విద్యలం బ్రకాశపరచుచున్నాడు ॥౬॥

బ్రహ్మచర్యకాలః

ఇందుకు ఛాందోగ్యోపనిషత్తులోని తృతీయ ప్రపాఠక మందలి యారవ ఖండము ప్రమాణము.

మాతృమాన్ పితృమానాచార్యవాన్ పురుషోవేద ॥౧॥

పురుషోవావ యజ్ఞస్తస్య యాని చతుర్వింగ్ శతిర్వర్షాణి తత్ ప్రాతః సవనం చతుర్వింశత్యక్షరా గాయత్రీ గాయత్రం ప్రాతః సవనం తదస్య వసవోఽ న్వాయత్తాః ప్రాణావావ వసవ ఏతే హీదంగ్ సర్వం వాసయన్తి ॥౨॥

తం చేదే తస్మిన్ వయసి కిం చిదుపతపేత్ సబ్రూయాత్ ప్రాణా వసవ ఇదంమే ప్రాతః సవనం మాధ్యన్దినంగ్ సవనమనుసన్తనుతేతి మాహం ప్రాణానాం వసూనాం మధ్యే యజ్ఞో విలోప్సీయేత్యుద్ధైవ తత ఏత్య గదో హ భవతి ॥3॥

అథ యాని చతుశ్చత్వారింగ్ శద్వర్షాణి తన్మాధ్యన్దినంగ్ సవనం చతుశ్చత్వారింగ్ శదక్షరా త్రిష్టుప్ త్రైష్టుభం మాధ్యన్దినంగ్ సవ

నం తదస్య రుద్రాః అన్వాయత్తాః ప్రాణా వావ రుద్రా ఏతే హీదంగ్ సర్వంగ్ రోదయన్తి ॥౪॥

తం చేదేతస్మిన్ వయసి కించిదుపతపేత్ స బ్రూయాత్ ప్రాణా రుద్రా ఇదం మే మాధ్యన్దినంగ్ సవనం తృతీయ సవనమనుసన్తనుతేతి మాహంప్రాణానాంగ్ రుద్రాణాం మధ్యే యజ్ఞో విలోప్సీయేత్యుద్ధైవ తత ఏత్యగదోహ భవతి ॥౫॥

అథ యాన్యష్టా చత్వారింగ్ శద్వర్షాణి తత్ తృతీయసవనమష్టా చత్వారింగ్ శదక్షరా జగతీ జాగతం తృతీయ సవనం తదస్యాదిత్యా అన్వాయత్తాః ప్రాణా వావాదిత్యా ఏతే హీదంగ్ సర్వమాదదతే॥౬॥

తం చేదేతస్మిన్ వయసి కించిదుపతపేత్ సబ్రూయాత్ ప్రాణా ఆదిత్యా ఇదం మే తృతీయసవనమాయురనుసన్తనుతేతి మాహం ప్రాణానామాదిత్యానాం మధ్యే యజ్ఞో విలోప్సీయేత్యుద్ధైవ తత ఏత్యగదో హైవ భవతి ॥౭॥

అర్థము—బాలకునకు ఐదేండ్ల ప్రాయమువరకు తల్లియు, ఐదేండ్లనుండి ౮ ఎనిమిదేండ్లవరకు తండ్రియు సుశిక్షనొసంగవలయును. అనంతరము బాలకుడు ఎనిమిదేండ్లు మొదలుకొని ౪౮ నలుబదెనిమిది, ౪౪ నలుబదినాల్గు, ౪౦ నలుబది, 3౬ ముప్పదారు, 3౦ ముప్పది లేక ౨౫ ఇరువదైదేండ్ల వరకును, అట్లే బాలిక ఎనిమిదేండ్లు మొదలుకొని ౨౪ ఇరువది నాల్గు, ౨౨ ఇరువదిరెండు, ౨౦ ఇరువది, ౧౮ పదునెనిమిది లేక పదియారేండ్ల వరకును, ఆచార్యుని వద్ద శిక్షను బొంద

దగును. అప్పుడే స్త్రీ పురుషులు విద్యావంతులై ధర్మార్థ
కామ మోక్షాది వ్యవహారములం దతిచతురులగు చున్నారు
॥౧॥ ఈ మనుష్య దేహ యజ్ఞమనగా దీనికి మంచిరీతిగ
నాయువు బలము మున్నగునవి యలవడుటకు, ౨౪ [ఇరువది
నాల్గు] అక్షరములుగల గాయత్రీ ఛందువలె కనిష్ఠపక్షమందు
పురుషుడు ౨౪ ఇరువదినాలుగేండ్ల వరకును, స్త్రీ పదియా
రేండ్లవరకును, బ్రహ్మచర్యాశ్రమమును యథా ప్రకారముగ
పూర్ణము గావించ దగును. అది ప్రాతఃసవన మనఁ బడు
చున్నది. దానిఁ జేసి యీ మనుష్యదేహము నందు వసురూప
ములైన ప్రాణములుచేకూరి, అవి బలవంతములై సమస్త
శుభగుణములను శరీరాత్మ మనస్సు లందు వసింపజేయుచున్న
యవి ॥౨॥ ౨౫ ఇరువదైదేండ్ల ప్రాయమునకుఁ బూర్వము
బ్రహ్మచారిని వివాహము చేసుకొమ్మనిగాని, విషయములందు
చరించుమనిగాని, యుపదేశించు నట్టి పురుషున కాబ్రహ్మచారి
"చూడుడు! నా ప్రాణమును, మనస్సు, ఇంద్రియములు ౨౫
[ఇరువదైదు] సంవత్సరముల వరకు బ్రహ్మచర్యము ద్వారా
బలముగలవి కాకపోయినచో, మధ్యమ సవన మనెడి ౪౪
నలుబదినాల్గు సంవత్సరములవరకుఁ జెప్పఁబడిన బ్రహ్మచర్య
మును పూర్తిజేయు సామర్థ్యము నాయందుఁ గలుగఁజాలక
పోవును, ప్రథమకోటి బ్రహ్మచర్యమే మధ్యమకోటి బ్రహ్మ
చర్యమును సిద్ధింపజేయుచున్నది. కాన నీ శరీర-ప్రాణ-అంతః
కరణములను, ఆత్మయొక్క సంయోగరూపము లగు సమస్త
శుభగుణ-కర్మ-స్వభావములను సాధింపజేయు నీ సంఘాత
మును శీఘ్రముగ నష్టపరచి, యీ మనుష్యదేహమును ధరి

యించిన ఫలమునుండి విముఖుడనై యుండుటకును, ఆశ్రమము లన్నిటికి మూలమును, ఉత్తమ కర్మలం దుత్తమమైన కర్మయు, అన్నిటికి ముఖ్యకారణమును నగు బ్రహ్మచర్యమును ఖండితముచేసి మహాదుఃఖ సాగరమున బడి మునుగుటకును, ఏమి నేను నీవంటి మూర్ఖుడనా? అనియు నెవడు మొదటిప్రాయమందు బ్రహ్మచర్యమును బాలించు చున్నాడో యతడు బ్రహ్మచర్యమును సేవించుటచేత విద్యనుబొంది నిశ్చయముగ రోగరహితుడగుచున్నాడు. కావున నేను మీబోటి మూర్ఖులు చెప్పుటవలన బ్రహ్మచర్య లోపమెన్నటికిని జేయననియు నుత్తర మిడదగును ॥3॥ ౪౪ నలుబదినాల్గు సంవత్సరముల వరకు అనగా ౪౪ నలుబదినాల్గు అక్షరములుగల త్రిష్టుప్ ఛందమువలె నెవడు మధ్యమ బ్రహ్మచర్యము సలుపుచున్నాడో ఆ బ్రహ్మచారి రుద్రరూపములగు ప్రాణముల సంపాదించు కొనుచున్నాడు. అతని యెదుట నేదుష్టుని దుష్టత్వము చెల్లనేరదు. అతడు దుష్కర్మల నొనర్చువారల నెల్ల సదా యేడ్పించు చుండును ॥౪॥ మధ్యమ బ్రహ్మచర్యమును సేవించువానితో నెవడైన నీవీ బ్రహ్మచర్యమును త్యజించి, వివాహము చేసికొని, యానందమొందుమని నన్నచో వానికా బ్రహ్మచారి "బ్రహ్మచర్యాశ్రమ సేవనము వల్ల సుఖమధికముగా నలవడుచున్నదనియు, విషయ సంబంధమైన నానందము గూడ నధికముగా గలుగుచున్నదనియు బ్రహ్మచర్యమును బాలించినచో స్వప్నమందైన నట్టి సుఖమలవడదనియు, నేలయన సాంసారికములగు వ్యావహారిక విషయములను, పరమార్థ సంబంధమైన పూర్ణసుఖమును బ్రహ్మచారియే పొందుచున్నాడు; అన్యుడెవడు బొందడు, గాన నేనీ సర్వోత్తమ

మైన సుఖప్రాప్తికి సాధనమగు బ్రహ్మచర్యమును లోపము జేయక విద్వాంసుడను, బలవంతుడను, ఆయుష్మంతుడను, ధర్మాత్ముడను నై సంపూర్ణానందమును బొందుదు ననియు, మీబోటి బుద్ధిహీనులు చెప్పుటచేబట్టి శీఘ్రముగ వివాహమాడి, నేనును నాకులమును నష్టభ్రష్టులమగు నట్లెన్నడును జేయననియు" యుత్తర మిడదగును ॥౫॥ ఇంక నే ప్రకారముగ ౪౮ (నలుబదెనిమిది) అక్షరములు గలది జగతీ ఛందు కలదో యా ప్రకారముగా ౪౮ (నలుబదెనిమిది) సంవత్సరములవరకు బ్రహ్మచర్యమును సేవించి యీ యుత్తమ బ్రహ్మచర్యము ద్వారా పూర్ణవిద్య, పూర్ణబలము, పూర్ణప్రజ్ఞ, పూర్ణశుభగుణ కర్మ స్వభావములను వీనితో యుక్తుడగుచు సూర్యునివలె ప్రకాశవంతుడై బ్రహ్మచారి సమస్తవిద్యల గ్రహించుచున్నాడు ॥౬॥ ఎవడైన నీసర్వోత్తమ మైన ధర్మమునుండి బడదోయగోరిన వానికి బ్రహ్మచారి— "ఒరే పసిపిల్లలకు పిల్లడా! నాకు దూరముగ నుండుము నీ దుర్గంధ రూపములైన భ్రష్టవచనముల నుండి నేను తొలగి మెలగువాడను. నేనీ యుత్తమ బ్రహ్మచర్యము నెన్నడును లోపము జేయను, దీనిం బూర్ణముగావించి, సర్వరోగములనుండి రహితుడనై, సర్వవిద్యాది శుభగుణ, కర్మ స్వభావములతో యుక్తుడ నగుదును. నా యీ శుభ ప్రతిజ్ఞను, పరమాత్ముడు తన కృపచే బూర్ణపరచుగాక. దానిం జేసి నేను మీబోటి బుద్ధి హీనులకు యుపదేశము చేసి విద్య నేర్పుచు విశేషముగ మీ బిడ్డలను ఆనందయుక్తులనుగా జేతునని "యుత్తర మిడదగును॥౭॥

చతస్రోఽవస్థాః శరీరస్య వృద్ధి ర్యౌవ్వనం సంపూర్ణతా కించి త్పరి హాణిశ్చేతి। తత్రాషోడశాద్ వృద్ధిః। ఆపంచవింశతే ర్యౌవ్వనమ్। ఆచత్వారింశతస్సంపూర్ణతా । తతః కించిత్పరిహాణిశ్చేతి॥

పంచవింశే తతోవర్షే పుమాన్నారీతు షోడశే।
సమత్వా గతవీర్యౌతౌ జానీయాత్ కుశలో భిషక్ ॥౧॥

ఇయ్యది ధన్వంతరి గారిచే రచియింపఁబడిన సుశ్రుతగ్రంథ మందలి ప్రమాణము.

అర్థము-ఈ మనుష్య దేహమునకు ౪ అవస్థలు, ఒకటి వృద్ధి, రెండవది యౌవ్వనము, మూడవది సంపూర్ణత, నాల్గవది కించిత్పరిహాణి యను క్షీణించెడి యవస్థ. వీనియందు ౧౬ వది యేరవయేఁడు మొదలుకొని ౨౫ ఇరువదైదేండ్లు నిండువరకు వృద్ధ్యవస్థ యనబడును. ఈ వృద్ధ్యవస్థయందెవఁడు వీర్యాది ధాతువులను నశింపఁజేయునో యతఁడు గొడ్డలితో నరకబడిన వృక్షము వలె గాని కర్రచేఁబగిలిన కుండవలెగాని తన సర్వస్వమును నశింపఁజేసికొని పశ్చాత్తాపపడును. మరల వానిచే నేమియు సవరింపబడనేరదు. రెండవది యువావస్థఅది ౨౫ ఇరువదైదేండ్ల నుండి యారంభమై ౪౦ నలుబదవయేటివరకు పూర్ణమగును. దీని సక్రమముగ నెవఁడు పరిపాలించఁడో వాఁడు తన భాగ్యవంతమైన దశను నశింపఁజేసికొనును. మూడవది పూర్ణయువావస్థ యనునది ౪౦ నలుబదవయేట కలుగుచున్నది. బ్రహ్మచారి యయినవాఁడు పునః ఋతుగామిగాను, పరస్త్రీత్యాగిగాను, ఏకస్త్రీవ్రతుఁడుగాను గర్భము నిలిచిన పిదప ఒక సంవత్సరము వరకు. బ్రహ్మ

చాలిగాను నుండకపోయిన, సిద్ధమైన దంతయు నష్టమైపోవును. ఇంక నాల్గవది ౪౦ నలుబదేండ్లకు మీదట, నిర్వీర్యమగునంత వరకు, కించిన్మాత్రమైన క్షీణావస్థ కలదు, కించిత్ హానికి బదు లుగ వీర్యసంబంధమైన యధిక హాని యొనర్చినచో గూడ రాజ యక్ష్మా భగందరాది రోగములచే బీడితుండగును. ఈ నాల్గు యవస్థల నెవఁడు సురక్షితముగా నుంచుకొనునో యాతఁడు సదా ఆనందభరితుఁడును ప్రపంచమున కంతటికి సుఖమును గలుగఁ జేయువాడును నగును.

ఇందింకను యీ విశేషమును నెఱుఁగవలసినది. ఏ దేహమందు స్త్రీ పురుషుల శరీరములందు, పూర్వము చెప్పబడిన నాల్గు అవస్థలకు సమయ మొక విధముగ లేదు, కాని పురుషుని శరీర మందు ౨౫ వ యేట గలుగు సంతతి సామర్థ్యము ౧౬ వ యేట స్త్రీ శరీరమందు గలుగుచున్నది. మిక్కిలి శీఘ్రముగా వివా హము చేసుకొనఁగోరిన, ౨౫ ఏండ్ల పురుషుడును, ౧౬ ఏండ్ల స్త్రీయు, నిరువురు తుల్యమైన సామర్థ్యము గలవారగు చున్నారు, కాన నిట్టి యవస్థయందు వివాహము చేసుకొన వచ్చును. అది కనిష్ఠ వివాహ మనఁబడును. ౧౭ వ యేట స్త్రీయు, ౩౦ వ యేటఁబురుషుఁడును, ౧౮ వ యేట స్త్రీయు, ౩౬ వ యేటఁ బురుషుడును, అథవా ౧౯ వ యేట స్త్రీయు, ౩౮ వ యేట బురుషుడును వివాహము చేసుకొనిన దాని మధ్యమవివాహమని నెఱుఁగదగును. అట్లే ౨౦, ౨౧, ౨౨ లేక ౨౪ యేండ్ల స్త్రీయు, ౪౦, ౪౨, ౪౬ లేక ౪౮ యేండ్ల పురుషుడును వివాహము

చేసుకొనిన నది సర్వోత్తమమైనది. ఓ బ్రహ్మచారీ! నీవీమాటల ధ్యానమందుంచుకొనుము, రాగల ఆశ్రమము లందుపయోగ పడును, తమ సంతానమునకును, కులమునకును, దేశమునకును, ఔన్నత్యమును గలుగజేయ గోరువారలు పూర్వమునను పరమునను జెప్పఁబడినటుల యాచరించఁదగును.

శ్రోత్రంత్వక్ చక్షుషీ జిహ్వానాసికా చైవ పంచమీ।
పాయూపస్థం హస్తపాదం వాక్చైవ దశమీ స్మృతా ॥౧॥

బుద్ధీంద్రియాణి పంచైషాం శ్రోత్రాదీన్యనుపూర్వశః।
కర్మేంద్రియాణిపంచైషాం పాయ్వాదీని ప్రచక్షతే ॥౨॥

ఏకాదశం మనోజ్ఞేయం స్వగుణే నోభయాత్మకమ్।
యస్మిన్ జితే జితావేతౌ భవతః పంచకౌ గణౌ ॥౩॥

ఇంద్రియాణాంవిచరతాం విషయేష్వపహారిషు।
సంయమే యత్నమాతిష్ఠే ద్విద్వాన్ యంతేవ వాజినామ్ ॥౪॥

ఇంద్రియాణాం ప్రసంగేన దోషమృచ్ఛత్యసంశయమ్।
సంనియమ్య తు తాన్యేవ తతః సిద్ధిం నియచ్ఛతి ॥౫॥

వేదస్త్యాగశ్చ యజ్ఞాశ్చ నియమాశ్చ తపాంసి చ।
న విప్రభావదుష్టస్య సిద్ధిం గచ్ఛంతి కర్హిచిత్ ॥౬॥

వశే కృత్వేంద్రియగ్రామం సంయమ్యచ మనస్తథా।
సర్వాన్ సంసాధయే దర్థానాక్షిణ్వన్యోగతస్తనుమ్ ॥౭॥

యమాన్ సేవేత సతతం న నియమాన్ కేవలాన్ బుధః ।
యమాన్ పతత్యకుర్వాణో నియమాన్ కేవలాన్ భజన్ ॥౮

అభివాదనశీలస్య నిత్యం వృద్ధోపసేవినః।
చత్వారి తస్య వర్ధంతే ఆయుర్విద్యా యశో బలమ్ ॥౯॥

అజ్ఞో భవతి వై బాలః పితా భవతి మంత్రదః।
అజ్ఞం హి బాలమిత్యాహుః పితేత్యేవ తు మంత్రదమ్ ॥౧౦॥

న హాయనైర్న పలితైర్న విత్తేన న బంధుభిః।
ఋషయశ్చక్రిరే ధర్మం యోఽనూచానః స నో మహాన్ ॥౧౧॥

న తేన వృద్ధో భవతి యేనాస్య పలితం శిరః।
యో వై యువాప్యధీయానస్తం దేవాః స్థవిరం విదుః ॥౧౨॥

యథా కాష్ఠమయో హస్తీ యథా చర్మమయో మృగః।
యశ్చ విప్రోఽనధీయానస్త్రయస్తే నామ బిభ్రతి ॥౧౩॥

సంమానాద్ బ్రాహ్మణో నిత్యముద్విజేత విషాదివ।
అమృతస్యేవ చాకాంక్షేదవమానస్య సర్వదా ॥౧౪॥

వేదమేవ సదాభ్యస్యేత్తపస్తప్స్యన్ ద్విజోత్తమః।
వేదాభ్యాసో హి విప్రస్య తపః పరమిహోచ్యతే ॥౧౫॥

యో నధీత్య ద్విజో వేదమన్యత్ర కురుతే శ్రమమ్।
స జీవన్నేవ శూద్రత్వమాశు గచ్ఛతి సాన్వయః ॥౧౬॥

యథా ఖనన్ ఖనిత్రేణ నరో వార్యధిగచ్ఛతి
తథా గురుగతాం విద్యాం శుశ్రూషురధిగచ్ఛతి ॥౧౭॥

శ్రద్ధధానః శుభాం విద్యామాదదీతావరాదపి।
అన్త్యాదపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులాదపి ॥౧౮॥

విషాదప్యమృతం గ్రాహ్యం బాలాదపి సుభాషితమ్।
వివిధానిచ శిల్పాని సమాదేయాని సర్వతః ॥౧౯॥మను॥

అర్థము—శ్రోత్రములు, త్వక్కు, నేత్రములు, నాలుక, ముక్కు, పాయువు, ఉపస్థమను మూత్రస్థానము, హస్తములు, పాదములు, వాక్కుయను నీ ౧౦ పది ఇంద్రియము లీ శరీరము నందుగలవు ॥౧॥ ఇందు శ్రోత్రములు మున్నగునవి ౫ పంచజ్ఞానేంద్రియము లనియు, పాయువు మున్నగునవి ౫ పంచకర్మేంద్రియము లనియుఁ జెప్పఁబడును ॥౨॥ పదునొకండవ ఇంద్రియము మనస్సు. ఆమనస్సునకు స్మృత్యాది గుణములఁ బట్టి ద్వివిధము లగు నింద్రియములతో సంబంధము కలదు. కాన మనస్సును గెలిచిన, జ్ఞానేంద్రియములును, కర్మేంద్రియములును రెండుఁ గెలువఁబడుచున్నవి ॥౩॥ సారథి గుఱ్ఱములను కుపథమందు చొరనివ్వనట్లు, విద్వాంసుడగు బ్రహ్మచారి ఆకర్షింపఁ జేయు విషయము లందుఁ బ్రవేశించు నింద్రియముల నడ్డగించుట కెల్లప్పుడు ప్రయత్నము చేయు చుండవలయును ॥౪॥ బ్రహ్మచారి ఇంద్రియములతో మనస్సును చేర్చుట వలన నిస్సందేహముగ దోషియగుచున్నాడు. ఆపూర్వోక్తంబైనఁ ఇంద్రియములను వశపఱచుకొనిన పిదపయే సిద్ధినిఁ బొందుచున్నాడు ॥౫॥ ఎవని యొక్క బ్రాహ్మణత్వము (సన్మానమును గోరకుండుట, లేక ఇంద్రియము లను వశము చేసుకొనుట మున్నగునవి) చెడినదో, అథవా ఎవనియొక్క విశేషములైన ప్రభావములు (వర్ణాశ్రమ

ములయొక్క గుణకర్మలు) చెడియున్నవో, యాపురుషునికి వేదాధ్యయనము, త్యాగము (సన్యాసము పుచ్చుకొనుట) యజ్ఞము (అగ్నిహోత్రాదులు చేయుట) నియమ (బ్రహ్మచర్యాశ్రమాదులు) మొనర్చుట, తపస్సు (నిందా, స్తుతి, హాని, లాభాది ద్వంద్వముల సహనము) చేయుట, మున్నగు కర్మలు కదాపి సిద్ధింప నేరవు. కాన బ్రహ్మచారి, తననియమ ధర్మములను సక్రమముగఁ బాలించి సిద్ధినిఁబొందఁదగును ||౬|| బ్రహ్మచారి యగుఁ బురుషుఁడు ఇంద్రియముల నన్నిటిని వశము చేసికొని ఆత్మతో మనస్సునుచేర్చి, యోగాభ్యాసము గుండా కొంచెము కొంచెము శరీరమును పీడించుచు, తన సమస్త ప్రయోజనముల సిద్ధించుకొనఁదగును ||౭|| బుద్ధిమంతుడైన బ్రహ్మచారి యమముల నిత్యము సేవించఁదగును, కేవల నియమములనుగాదు. ఏలయన* యమములఁ సేవించక కేవల † నియమములఁ సేవించుచున్నను,

---

*. అహింసాసత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహా యమాః.

నిర్వైరము, సత్యము బలుకుట, దొంగతనము లేకుండుట, వీర్యరక్షణము అన్ని విషయభోగము లందు అసహ్యము. ఇవి ౫ యమములు.

† శౌచసంతోషతపః స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని నియమాః.

పవిత్రత, సంతోషము, తపము (హానిలాభాది ద్వంద్వముల సహనము) స్వాధ్యాయము (వేదములఁ జదువుట) ఈశ్వర-ప్రణిధానము (సర్వస్వము ఈశ్వరార్పణము.) ఇవి ౫ నియమములనఁబడును.

తన కర్తవ్యము నుండి పతితుఁడగుచున్నాడు. కావున యమముల సేవించుచు నియమములఁగూడ నిత్యము సేవించుచుండఁదగును ॥౮॥ అభివాదన మొనరించు స్వభావము గలవాడును, విద్యా అథవా వయోవృద్ధు లగుఁ బురుషులను నిత్యము సేవించువాడును నగు నతనికి, ఆయువు, విద్య, కీర్తి, బలము అను నీనాల్గు నిత్యము వృద్ధినొందుచుండును. కాన తన ఆచార్యునకు, తల్లికి, తండ్రికి, అట్లే అతిథులకు, మహాత్ములు మున్నగు పెద్దలకు నిత్యము నమస్కార మును, వారిసేవయుఁ జేయుచుండుట బ్రహ్మచారికి యుచితము ॥౯॥ అజ్ఞుడనగా నేమియుఁ జదువనివాడు, నిశ్చయముగా బాలకుఁ డనబడును. మంత్రద అనగా నితరులకు విచార మొసంగు వాడును, విద్వాంసుడును, విద్యావిచార మందు నిపుణుడును నగు నతడు పితృస్థానీయుఁ డగుచున్నాడు. ఏలన నేకారణముచేత సత్పురుషులు అజ్ఞులను బాలకు లనియు, మంత్రదను తండ్రియనియు ననిరో, దానిఁ జేసి మొదట బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై జ్ఞానవంతులును విద్యావంతులును నవశ్యముగ కాదగుననుట ॥౧౦॥ ధర్మవేత్తలగు ఋషులు అధిక సంవత్సరములను (వయస్సును) నరిసిన వెంట్రుకల ను, ఊగులాడుచున్న నంగములను, ధనమును, బంధుజనులనుఁ బట్టి గొప్పతనము నంగీకరించలేదు, కాని యెవడు మాలో వాద వివాదమందు యుత్తర మొసంగువాడో అనగా వక్తయో యతడే గొప్పయనియు నిదియే ధర్మమనియు నిశ్చయముఁ జేసి యున్నారు. కాన బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై విద్యావంతు లగుట యుచి తము. దానిఁ జేసి లోకమందు గొప్పతనమును, ప్రతిష్ఠనుఁ బొందఁనగును, ఇఁక నితరులకు యుత్తర మిచుట యందతి నిపుణు లును కావచ్చును ॥౧౧॥ తల వూగుచున్న కారణమ్ముఁ జేసి కాని॥

వెంట్రుకలు నెరసిన కారణమునఁ జేసికాని, వృద్ధుడు కాడు. కాని యువకుడైనను చదువుకొని విద్వాంసుడై యున్న, విద్వాంసులతనినే వృద్ధుండని దలచియు నంగీకరించియున్నారు. కావున బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై విద్య నేర్చుకొనవలయును ॥౧౨॥ విద్యాభ్యాసము చేయనట్టి విప్రుడనగా బ్రాహ్మణుడు, కర్రతోఁ జేయబడిన ఏనుగువలె గాని, చర్మముతోఁ జేయఁబడిన మృగము వలెగాని యగుచున్నాడు. ఈ చెప్పఁబడిన ఏనుగమృగములు విప్రులును మువ్వురు నామమాత్రావశిష్టులు. కాన బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై విద్య నేర్చుకొనఁదగును ॥౧౩॥ బ్రాహ్మణుఁడు సన్మానమును విషమువలె నెంచుచు సదా భయపడుచు నవమానము నెల్లప్పు డమృతమువలె నపేక్షించుచు నుండఁదగును. అనగా బ్రహ్మచర్యాద్యాశ్రమములందు కేవలము భిక్షమడుగుచున్నను సమ్మానము నెప్పుడు కోరఁగూడదు ॥౧౪॥ బ్రాహ్మణుఁడుగాని యొక బుద్ధిమంతుఁడుగాని ఈజగత్తునందు వేదాభ్యాసము చేయుటయే పరమతపముగఁ జెప్పఁబడియుండుట, ద్విజోత్తముఁడనగా బ్రాహ్మణాదులందు యుత్తముఁడైన సత్పురుషుఁడు సదా తపమాచరించుచు వేదాభ్యాసమే చేయుచుండవలయుననుట. కాన బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులగు యవశ్యముగ వేదవిద్య నభ్యసించఁదగును ॥౧౫॥ ఏ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు వేదముల జదువక నితర శాస్త్రములందు శ్రమ పడెదరో, వారు బ్రతికి యుండియే తమవంశముతో శీఘ్రముగ శూద్రత్వమును బొందుచున్నారు. కావున బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై వేదవిద్య నవశ్యముగా పఠించఁదగును. ॥౧౬॥ ఎట్లు నేలను త్రవ్వు మనుష్యుఁడు జలమునుబొందునట్లు, గురువు సేవజేయు

మనుష్యుడు గురుజను లార్జించిన విద్యనుఁ బొందుచున్నాడు. కాన బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై గురుజనుల సేవఁజేసి వారి నుండి సదుపదేశముల నాలకించుచు, వేదముల నభ్యసించఁదగును ॥౧౬॥ ఉత్తమ విద్య యందు శ్రద్ధజేయుఁ బురుషుఁడు తనకంటె చిన్నవాని నుండి విద్య లభించునేని గ్రహించఁదగును. నీచజాతి వారి నుండియు మంచి ధర్మమును గ్రహించవలయును. నిందిత కులము లందలి స్త్రీలయందుత్తమ స్త్రీని సహితము గ్రహించఁ దగును. ఇది నీతి యనఁబడును. కాన గృహస్థాశ్రమమునకుఁ బూర్వము బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై యెక్కడి నుండి యైనను మంచి విద్య నేర్చుకొనఁదగును. అట్లే ఉత్తమమైన ధర్మమును గ్రహించఁదగును. బ్రహ్మచర్యాశ్రమానంతరము గృహస్థాశ్రమమందు యుత్తమమైన స్త్రీని వివాహ మాడఁ దగును. ॥౧౭॥ ఏలయన, విష మందలి యమృతమును గూడ గ్రహించఁదగును, బాలకుని నుండి యైనను మంచిమాటలను గ్రహించ వలయును. నానావిధ శిల్పముల నందరి నుండి చక్కగా గ్రహించ వలయును. కాన బ్రహ్మచర్యాశ్రమ సంపన్నులై దేశ దేశముఁ దిరిగి యుత్తమగుణములఁ గ్రహించఁ దగును ॥౧౮॥

యాన్యనవద్యాని కర్మాణి। తాని సేవితవ్యాని। నో ఇతరాణి। యాన్యస్మాకంగ్ సుచరితాని। తాని త్వయోపాస్యాని। నో ఇతరాణి। యేకే చాస్మచ్ఛ్రేయాంగ్ సో బ్రాహ్మణాః। తేషాంత్వయాసనేన ప్రశ్వసితవ్యమ్॥

తైత్తిరీయ. ప్రపా ౭. అను ౧౧.

ఋతం తపః సత్యం తపః శ్రుతం తపః శాన్తం తపోదమస్తపశ్శమస్తపో

దానం తపో యజ్ఞస్తపో బ్రహ్మ భూర్భువః సువర్బ్రహ్మైతదుపా
స్స్వైతత్తపః తైత్తిరీ. ప్రపా. ౧౦ అను. ౮. ||౨||

ఆర్థము—ఓ శిష్యుడా! నీవు అన్యాయ అధర్మాచరణ
రహితములైన యానంద దాయకములును, పాపరహితములును
నగు న్యాయధర్మాచరణసహితములగు కర్మలనే సేవించుచుండు
ము. వీనికి విరుద్ధములయిన యధర్మాచరణములం దెన్నడును
చేయకుము. ఓ శిష్యుడా! నీవు నీతల్లిదండ్రులందును, ఆచార్యులును
లగు మాయందును గల మంచి ధర్మయుక్తములగు సుకర్మ
లనే యాచరించుము. మాయందు గల దుష్కర్మల నీ వెన్నడు
నాచరించకుము. ఓ బ్రహ్మచారీ! మా యందెవరు ధర్మాత్ము
లును, శ్రేష్ఠులును, బ్రహ్మవేత్తలును నగు విద్వాంసులు గలరో
వారివద్దనే నీవు కూర్చుండుము. వారి సాంగత్యము చేయుచు
వారిపై విశ్వాసము కలిగి యుండుము ||౧|| ఓ శిష్యుడా! నీవు
యథార్థమును గ్రహించుట, సత్యము నొప్పుకొనుట, సత్యము
బలుకుట, వేదాది సచ్ఛాస్త్రములు నాలకించుట, తన మనస్సును
యధర్మాచరణమందు చొరనివ్వకుండుట, శ్రోత్రాది జ్ఞానేంద్రియ
ములను దుష్టాచారము నుండి తొలగించి శ్రేష్ఠాచారమునందు
నిలుపుట, క్రోధాదుల దమించి శాంతముగా నుండుట, విద్యాది
శుభగుణముల దానము చేయుట, అగ్నిహోత్రానుష్ఠానములను,
విద్వాంసుల సాంగత్యమును జేసి భూమి యందును, అంతరిక్ష
మందును, సూర్యాది లోకములందును గల పదార్థములను
యథాశక్తి తెలుసుకొని, యోగాభ్యాస ప్రాణాయామముల
ద్వారా అద్వితీయ బ్రహ్మయగు పరమాత్మోపాసనము చేయుట
యును నీకర్మలన్నిటి నొనర్చుటయే తపమనబడు చున్నది ||౨||

ఋతంచ స్వాధ్యాయప్రవచనే చ । సత్యంచ స్వాధ్యాయ ప్రవచనే చ । తపశ్చ స్వాధ్యా...। దమశ్చ స్వాధ్యాయ...। శమశ్చ స్వాధ్యా...। అగ్నయశ్చ స్వాధ్యా... అగ్నిహోత్రంచ స్వాధ్యా । సత్యమితి సత్యవచారాథీతరః । తప ఇతి తపో నిత్యః పౌరుశిష్టః । స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః । తద్ధి తపస్తద్ధి తపః ॥౩॥

తైత్తిరీ-ప్రపా ౭. అను-౯.

అర్థము—ఓ బ్రహ్మచారీ! నీవు సత్యవ్రతుఁడవై చదువుచుండుము చదివించుచుండుము. సత్యోపదేశము జేయుట నెన్నఁడు మానకుము. సదాసత్యముఁ బలుకుచు చదువుచు చదివించుచు నుండుము. హర్ష శోకాదుల మాని ప్రాణాయామ యోగాభ్యాసముల జేయుచుండుము, అట్లే చదువుచు జదివించుచు నుండుము. తన ఇంద్రియములను చెడుకార్యముల నుండి తొలఁగఁజేసి మంచి కార్యములందు ప్రవేశపెట్టుచు విద్యను గ్రహించుచుండుము, గ్రహింపఁజేయుచుండుము తన యంతఃకరణములను, ఆత్మను అన్యాయాచరణము నుండి తొలగించి, న్యాయాచరణ మందు ప్రవర్తింపఁజేయుచు, జేయించుచు సదా చదువుచుండుము, చదివించుచుండుము. అగ్ని విద్యా సేవనముతో విద్యను జదువుచు జదివించుచు నుండుము. అగ్నిహోత్ర మొనర్చుచు జదువుచు జదివించుచు నుండుము సత్యవాది యగుట తపము, సత్యవచాః రాథీతరః ఆచార్యః న్యాయాచరణమునందు కష్టములోర్చుకొనుట తపము, నిత్యము పౌరుశిష్టి యందును ఆచార్యునియందును ధర్మమందును ప్రవర్తించుచు జదువుచు జదివించుచునుండుట అట్లే సత్యోపదేశము జేయుట తపమనబడును. ఇది

నాకోమౌద్గల్యాచార్యుల మతము. ఇఁక నాచార్య్య లందరి మతమందు, ఇదియే పూర్వోక్తంబగు తపము, ఇదియే పూర్వోక్తంబగు తపము అని నీ వెఱుంగుము ॥3॥ ఇత్యాది యుపదేశమును మూఁడుదినముల లోపల ఆచార్యుఁడు కానిఁ బాలకుని తండ్రికాని, చేయవలయును.

తదనంతరము గృహమును విడిచి గురుకుల మునకు వెళ్లఁ దగును. పుత్రుఁడయ్యె నేని బాలకుల పాఠశాలకును, కన్య యయ్యె నేని బాలికాపాఠశాలకును, బంపబడఁవలయును. ఇంట వర్ణోచ్చారణ శిక్ష సక్రమముగ నేర్పింపఁబడనిచో బాలకుల కధ్యాపకుఁడును బాలికల కధ్యాపికయును నొక మాసమందు పాణిని మునికృత వర్ణోచ్చారణశిక్షను నేర్పించ వలయును. పునః పాణిని మునికృత అష్టాధ్యాయిని, పాఠ-పదచ్ఛేద-అర్థ సహితముగ నెనిమిది మాసములందుగాని, ఒక సంవత్సరమందు గాని జదివించి, ధాతుపాఠమును పది లకారముల రూపములను అట్లే పదిప్రక్రియలను సయితము సాధింపఁ జేయవలయును. తిరిగి పాణినిమునికృత లింగానుశాసనమును, ఉణాదికోశమును, గణపాఠమును, అట్లే అష్టాధ్యాయియందలి ఏవుల్ తథా తృచ్ ప్రత్యయాద్యన్త సుబంత రూపములను ఆరుమాసములందు సాధింపఁజేయవలయును. రెండవపర్యాయము అష్టాధ్యాయిని పదార్థోక్తి, సమాస, శంకాసమాధాన, *ఉత్సర్గాపవాదములతో నన్వయ పూర్వకముగ జదివించ

* అధిక విషయము గల సూత్రమును ఉత్సర్గమనియు, నొక సూత్రమందలి గొప్ప విషయములోనుండి అల్పవిషయమందు ప్రవర్తించగల సూత్రమును అపవాదమనియు నందురు.

వలయును. సంస్కృత భాషణా భ్యాసమును జేయించు చుండ వలయును. అనగా నెనిమిది మాసము లం దింతమట్టునకు జదువ జదివింపఁదగును.

తదనంతరము పతంజలిముని కృతంబగు మహాభాష్యమును, దేనియందువర్ణోచ్చారణ శిక్షా, అష్టాధ్యాయీ, ధాతుపాఠము, గణపాఠము, ఉణాదికోశము, లింగానుశాసనము అను ఆరు గ్రంథముల వ్యాఖ్య సక్రమముగ వ్రాయఁబడియున్నదో దాని నొకటిన్నర సంవత్సర మందనగా బదు నెనిమిది మాసములందు చదువఁ జదివించఁదగును. ఈ ప్రకారముగ శిక్షను వ్యాకరణ శాస్త్రమును మూడు సంవత్సరములపైన ఐదు మాసములందు గాని, తొమ్మిది మాసము లందు గాని, నాలుగు సంవత్సరముల లోపలఁగాని ముగించి సంస్కృత విద్య యందలి మర్మస్థలముల నన్నిటిని దెలుసుకొనఁగల యోగ్యతను కలుగఁజేసుకొన వలయును. పిదప యాస్కమునిచే రచియింపఁబడిన నిఘంటు నిరుక్తములను అట్లే కాత్యాయనాది మునికృతంబైన కోశమును, ఒకటిన్నరసంవత్సర మందు జదివి, ఆప్తమునిచే రచియింపఁబడిన అవ్యయార్థమును వాచ్యవాచక సంబంధ రూపము లయిన *యౌగిక, యోగరూఢి, రూఢి యను త్రివిధ శబ్దముల యర్థమును చక్కగా నెరుగఁదగును. తదనంతరము పింగలాచార్యులచే

---

* యౌగికము—క్రియతో సంబంధముంచునది. ఉ—పాచక, యాజకాదులు. యోగరూఢి— ఉ—పంకజాదులు. రూఢి, ఉ-ధనము, వనము, ఇత్యాదులు.

రచియింపఁ బడిన పింగల సూత్రమును ఛందోగ్రంథమును భాష్య సహితముగ మూఁడు మాసములందు చదివి, అట్లే మూఁడు మాసములందుశ్లోకాదుల రచియించు విద్యను నేర్చుకొనఁదగును. అటు పిమ్మట యాస్కముని కృతంబగు కావ్యాలంకార సూత్రములను, వాత్స్యాయన మునికృత భాష్యసహిత మైన ఆకాంక్షా, యోగ్యతా, ఆసత్తి, తాత్పర్యార్థములను అన్వయపూర్వకముగ జదివి, వానితో మనుస్మృతిని, విదురనీతిని, వాల్మీకీయ రామాయణమున నేదోయొక ప్రకరణమందలి పది సర్గలను అనగా వీని నన్నిటినొక సంవత్సరము లోపల జదువ జదివింపఁ దగును. అట్లే సూర్యసిద్ధాంతాదులందేదో యొక సిద్ధాంత మూలకముగ నొక సంవత్సరమందు బీజగణిత, రేఖాగణిత, అంక గణితములను నేర్చుకొనఁదగును, నేర్పింపఁదగును. అనగా నిఘంటువు మొదలు కొని జ్యోతిషమువరకుఁ గల వేదాంగములను నాలుగు సంవత్సరముల లోపల పఠియింపఁదగును. పిదప జైమిని మునికృత సూత్రములను పూర్వమీమాంసను వ్యాసమునికృత వ్యాఖ్యసహితముగను. కణాదమునికృత వైశేషిక మను సూత్ర రూపశాస్త్రమును ప్రశస్తపాద భాష్యసహితముగను, గౌతమముని కృత సూత్రరూపమై యున్న న్యాయ శాస్త్రమును వాత్స్యాయ నముని కృత భాష్యసహితముగను, పతంజలి మునికృత సూత్ర రూపమైన యోగ శాస్త్రమును వ్యాసమునికృత భాష్యసహితముగను, కపిలాచార్యకృత సూత్రరూపమైన సాంఖ్య శాస్త్రమును జైమిని అథవా బౌద్ధాయనాది మునికృత వ్యాఖ్యాసహితముగను, వ్యాసమునికృత శారీరక సూత్రములను, ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, ఐతరేయ, తైత్తిరీయ,

ఛాందోగ్య, బృహదారణ్యకములను ౧౦ దశోపనిషత్తులను, అట్లే వేదాంతశాస్త్రములను వ్యాసాదిమునికృత వ్యాఖ్యా సహితముగను, అనగా నీ ఆరు శాస్త్రములను రెండు సంవత్సరములలో జదువుకొనఁదగును. తదనంతరము బహ్వృచము, ఐతరేయమను ఋగ్వేదబ్రాహ్మణము, ఆశ్వలాయనకృతశ్రౌత తథా గృహ్యసూత్రములు, * కల్పసూత్రపదక్రమము, వ్యాకరణము మున్నగువాని సహాయముగను, ఛంద-స్వర-పదార్థ-అన్వయ-భావార్థముల సహితముగను ఋగ్వేదాధ్యయనము మూడు సంవత్సరములలో జేయ వలయును. ఈ ప్రకారమే యజుర్వేదమును శతపథబ్రాహ్మణ యుక్తముగను, పదాదుల సహితముగ రెండు సంవత్సరములలోను, సామ వేదమును, సామ బ్రాహ్మణ పదాదిగానముల సహితముగ రెండు సంవత్సరముల లోను, అథర్వణ వేదమును గోపథ బ్రాహ్మణ పదాదుల సహితముగ రెండు సంవత్సరముల లోను జదువఁ జదివించఁదగును. అనగా నాలుగు వేదముల నన్నిటిని తొమ్మిది సంవత్సరములలోఁ జదువఁ జదివింప వలయు ననట. పిదప ఋగ్వేదమునకుప వేదమగు వైద్యశాస్త్రమనఁబడు ఆయుర్వేదమును, "అందు ధన్వంతరి కృతసుశ్రుత నిఘంటువులు, పతంజలి ఋషికృత చరకము మున్నగు గ్రంథములు గలవు వీని" మూఁడు సంవత్సరములలో జదువ వలయును. సుశ్రుతమున వ్రాయఁబడినట్లు శస్త్రములను

---

* బ్రాహ్మణములను గాని సూత్రములను గాని వేదవిరుద్ధములును హింసాపరకములును నైయున్న వాని బ్రమాణముగా నెంచ దగదు.

జేసుకొని శరీరావయవముల నన్నిటిని జీరి చూచుకొనఁదగును. అట్లే అందు వ్రాయఁబడిన శారీరికాది విద్యను సాక్షాత్తుగ నెరుగఁదగును.

అటుఁబిమ్మట శస్త్రాస్త్రవిద్య యనఁబడు యజుర్వేదమున కుపవేదమగు ధనుర్వేదమును "అందు అంగిరా మున్నగు ఋషి కృతములగు గ్రంథములు కలవు తరుచుగ నీసమయమందవి చిక్కుటలేదు," మూడు సంవత్సరములలో జదువ జదివించఁ దగును. సామవేదమున కుపవేదమగు గాంధర్వవేదమును "అందు నారద సంహితాది గ్రంథములు కలవు." వానిఁ జదివి స్వర-రాగ-రాగిణీ, కాల-వాదిత్ర-గ్రామ, తాళ-మూర్ఛనా మున్నగువాని యభ్యాసమును, సక్రమముగ మూడు సంవత్సరములలో, జేయఁ దగును. అనంతరము శిల్పశాస్త్రమనఁబడు అథర్వణ వేదమున కుపవేదమగు అర్థవేదమును, "అందు విశ్వకర్మ, త్వష్ట, మయ కృతములైన సంహితా గ్రంథములు కలవు" వాని నారు సంవత్సరములలోఁ జదివి విమానము, తంతి (టెలిఫోన్) భూగర్భము మున్నగు విద్యల సాక్షాత్కారము జేసుకొనఁదగును. శిక్షా మొదలుకొని అర్థవేదము వరకుఁగల ౧౪ పదునాలుగు విద్యలను, ౩౧ ముప్పదియొక సంవత్సరములలోఁ జదువుకొని గొప్పవిద్వాంసుడై తనయొక్కయు సమస్తజగత్తుయొక్కయు హితమును యభివృద్ధినిఁ గూర్చి సదా ప్రయత్నము చేయుచుండవలయును.

ఇతి వేదారంభసంస్కారవిధిః సమాప్తః.

అథ సమావర్తనసంస్కారవిధిం వక్ష్యామః

బ్రహ్మచర్యవ్రతమును, సాంగోపాంగముగ వేదవిద్యను, ఉత్తమశిక్షను, పదార్థవిజ్ఞానమును పూర్ణముగా బొందినవాడై వివాహవిధానపూర్వకముగ గృహాశ్రమమున బ్రవేశించుటకు విద్యాలయమును వదలి, ఇంటివైపు వచ్చుట, సమావర్తన సంస్కార మనఁబడుచున్నది.

ఇందుకు ప్రమాణము—

వేదసమాప్తిం వాచయీత। ఆ. ౧. ౨౨. ౧౬.
కల్యాణైః సహ సంప్రయోగః। ఆ. ౧. ౨౩. ౨౦.
స్నాతకాయోపస్థితాయ। రాజ్ఞేచ। ఆచార్యశ్వశురపితృవ్య మాతులానాం చ దధిని మధ్వానీయ। సర్పిర్వా మధ్వలాభే। విష్టరః పాద్యమర్ఘ్యమాచమనీయం మధు పర్కః॥ ఆ. ౧. ౨౪. ౨-౩.

ఇవి ఆశ్వలాయన గృహ్యసూత్రములు. అట్లే పారస్కర గృహ్యసూత్రములు కలవు—

వేదం సమాప్య స్నాయాద్ బ్రహ్మచర్యం వాష్టచత్వారింశకమ్। (పా. ౨. ౬. ౧-౨.)

త్రయః స్నాతకా భవన్తి। విద్యా స్నాతకో వ్రత స్నాతకో విద్యావ్రతస్నాతకశ్చేతి॥ పా. ౨. ౫. ౩౨-౩౫.

వేదాధ్యయనము సమాప్తమైనపుడు సమావర్తన సంస్కారమొనరించఁదగును. పుణ్యపురుషులయొక్క సమస్త వ్యవహారములందు సదా పాల్గొనఁదగును. రాజు, ఆచార్యుడు, మామ (శ్వశురః) చిన్నాయన మేనమామ మొదలైనవారల యొక్క అపూర్వాగమనము తటస్థించినపుడు మొదట (పాద్యమ్) కాళ్ళు కడుగుకొనుటకు నీళ్ళను (అర్ఘ్యమ్) ముఖప్రక్షాలనమునకును ఆచమనమునకును నీళ్ళను, యిచ్చి మంచి యాసనము మీఁద కూర్చుండబెట్టి, పెరుగులో మధు పదార్థమును గాని తేనెను గాని గలిపి, "తేనె జిక్కకపోయిన ఘృతమును గలుపదగును" ఒక మంచి పాత్రియందు దీసి యుంచి, వీరికి మధుపర్కమొసంగఁబడుచున్నది. విద్యాస్నాతకులనియు, వ్రతస్నాతకులనియు, విద్యావ్రతస్నాతకులనియు, స్నాతకులు * మూఁడు విధములై యున్నారు. కాన వేదాధ్యయనమును ౪౮ (నలుబదియెనిమిది) సంవత్సరముల బ్రహ్మచర్యమును సమాప్తముఁగాఁజేసి బ్రహ్మచారి విద్యావ్రత స్నానము జేయఁదగును.

---

* కేవలము విద్యను సమాప్తముజేసి, బ్రహ్మచర్యవ్రతమును సమాప్తముకానీయక స్నానము చేయుచున్నవాడు విద్యాస్నాతకుఁడనియు, బ్రహ్మచర్యవ్రతమును సమాప్తముఁగాజేసి విద్యను సమాప్తముఁగాజేయక స్నానము జేయువాడు వ్రతస్నాతకుఁడనియు, విద్యా తథా బ్రహ్మచర్యవ్రతమును నీ రెంటిని సమాప్తముఁగాజేసి స్నానముఁజేయువాడు విద్యావ్రతస్నాతకుఁడనియు ననఁబడుచున్నారు.

తాని కల్పద్ బ్రహ్మచారీ సలిలస్య పృష్ఠే తపోఽతిష్ఠత్తప్యమానః సముద్రే। సస్నాతో బభ్రుః పింగలః పృథివ్యాం బహురోచతే।

అథర్వ. కాం. ౧౧ ప్రపా. ౨౪ వ-౧౬ మం. ౨౬.

అర్థము—ఏ బ్రహ్మచారి సముద్రమువంటి గంభీరమైన యత్యుత్తమ వ్రతమగు బ్రహ్మచర్యమందు వసియించి, గొప్ప తప మొనరించుచు వేద పఠనమును, వీర్యనిగ్రహమును, ఆచార్యుని గురించిన ప్రియాచరణాది కర్మలను, పూర్ణముఁ గావించి, పిదప ౧౬౭ వ పుటయందు వ్రాయఁబడినట్లు స్నానవిధినొనర్చి, పూర్ణవిద్య నార్జించి సుందరమైన వర్ణముతోఁ గూడినవాడై, పృథివియం దనేక శుభగుణకర్మస్వభావములతోఁ బ్రకాశమానుఁ డగుచున్నాడో, యతడే ధన్యవాదమున కర్హుఁడగుచున్నాడు.

దీనికి సమయము, ౧౪౨-౧౪౬వ పుటలందు వ్రాయఁబడినట్లు తెలియనగును, కాని విద్యయు, చేతిపనులును, బ్రహ్మచర్యవ్రతమును పూర్ణమైనప్పుడే స్త్రీ పురుషులు గృహాశ్రమమునఁ బ్రవేశించఁ గోరవలయును. వివాహమునకు స్థానములు రెండు—ఒకటి ఆచార్యుని గృహము, రెండవది స్వంతగృహము. రెంటిలో నేదో యొకస్థానమందు, ముందుకు వివాహప్రకరణమున వ్రాయఁబడు ప్రమాణమున, సమస్త విధి గావించఁదగును. ఈ సంస్కారమును గురించిన విధిని పూర్ణముఁగావించిన పిదప వివాహము చేసుకొనవలయును.

విధి—సమావర్తనమునకై నిర్ణయింపఁబడిన శుభదినమునఁ ఆచార్యునియింట ౧౫౪ వ పుటలో వ్రాయఁబడినట్లు యజ్ఞకుండము మున్నగునవి సిద్ధముచేసుకొని, సంస్కార దినమున కొకదినము పూర్వమే సమస్త సాకల్యమును సామగ్రిని కూర్చి యుంచఁదగును. స్థాలీపాకము* చేయించి ఘృతాదులను, పాత్రాదులను, యజ్ఞశాలయందు వేదికదగ్గర పెట్టి యుంచఁదగును. అనంతరము ౨౬ వ పుటలో వ్రాసియున్నట్లు నాల్గువైపుల ఆసనముల వేసి ౨-౧౩ వ పుటలందుఁగల ఈశ్వరోపాసనమును, స్వస్తివాచనమును, శాంతికరణమును గావించవలయును. అక్కడికే తెంచియున్న పురుషు లందరును ఏకాగ్రచిత్తులై ఈశ్వరధ్యానమందు నిమగ్నులు కాఁదగును. పిమ్మట ౨౫-౨౬ వ పుటలందున్నట్లు అగ్న్యాధాన సమిదాధానము లొనర్చి ౨౪ వ పుటలో వ్రాసినట్లు జలమును చిలుకరించి, ఆచార్యుడు ఆసనముమీద పూర్వాభిముఖుడై కూర్చుండి, ౪ ఆఘారావాజ్యభాగాహుతులు ౩౬-౩౮ వ పుటలందలి అష్టాజ్యాహుతులు, ౧ స్విష్టకృత్యాహుతి, ౧ ప్రాజాపత్యాహుతి అనగా నన్నిగలిసి ౧౪ ఆహుతులొనర్చవలయును. అనంతరము బ్రహ్మచారి ౧౨౬వ పుటయందలి "ఓం అగ్నే సుశ్రవః..." అను మంత్రముతోఁ గుండములోని యగ్నినొకచోటఁ గూర్చి ౧౨౩వపుటలోఁ వ్రాయఁబడిన "ఓం అగ్నయే సమిధ..." అను నీ మంత్రముద్వారా 3 సమిధలతో హోమ

---

* పూర్వము ౧౭ వ పుటలోఁవ్రాయఁబడినట్లు అన్నాదుల సిద్ధము చేయుట.

మొనర్చి ౧౨౪వ పుటయందలి "ఓం తనూపా..." అను ౭ మంత్రములతో దక్షిణ హస్తాంజలిని యగ్నిపై కొంచెము కాపు కొని ఆజలముతో ముఖమును స్పృశించుకొనఁ దగును. పిదప ౨౨వ పుటలోని "ఓం వాఙ్మ..." ఇత్యాది మంత్రముల ద్వారా స్పృశించి, సుగంధాది యోషధయుక్తమైన జలముతో కుండమున కుత్తరమున పూర్వమే నింపి పెట్టి యుంచిన (౮)ఎని మిది కడవలలోనుండి—

"ఓంయేఅప్స్వన్తరగ్నయః ప్రవిష్టా గోహ్య ఉపగోహ్యోమయూషో మనోహాస్ఖలోవిరుజస్తనూ దూషురిన్ద్రియ హాతాన్ విజహామి యో రోచనస్తమిహ గృహ్ణామి॥ పార. కాం. ౨-కం. ౬. ౧౦."

ఈ మంత్రమును పఠియించి ఒక కడవను దీసుకొని యందలి జలముతో

"ఓం తేన మా మభిసించామిశ్రియై యశసే బ్రహ్మణే బ్రహ్మవర్చాయ"
పా. ౨. ౬. ౧౧.

ఈ మంత్రమును జదివి స్నానము చేయఁ దగును. అనంతర ముపర్యుక్త "ఓం యే అప్స్వన్తర..." మంత్రము నుచ్చరించి రెండవ కడవను దీసుకొని యందలినుండి చెంబుతో నీటిని గ్రహించి

ఓం యేన శ్రియమకృణుతాం యేనావమృశతాంగ్ సురాన్। యేనాక్ష్యావ భ్యసించతాం యద్వాం తదశ్వినా యశః॥
పార. కాం. ౨. కం. ౬. సూ. ౧౨.

ఈ మంత్రమును పఠించి స్నానము చేయవలెను. తదనంతరము పూర్వమువలెనె "ఓం యే అప్స్వన్తర..." అను పై మంత్రము నుచ్చరించి, వేదిక కుత్తరభాగమున బెట్టియుంచిన కడవలలోనుండి మూడుకడవలను దీసుకొని, ౧౧౫వ పుటలోని "ఆపోహిష్ఠా..." అను మూడు మంత్రములను పఠియించి, ఆకడవలోని జలముతో స్నానము చేయందగును. పిదప ఆ ఎనిమిది కడవలలో మిగిలిన 3 మూడు కడవలను గైకొని "ఓం ఆపోహిష్ఠా..." ఈ 3 మంత్రములను మనస్సునందు పఠియించుకొని, స్నానము చేయ వలయును. ఇంక—

ఓం ఉదుత్తమం వరుణ పాశమస్మదవాధమం విమధ్యమంగ్ శ్రథాయ।
అథావయమాదిత్య వ్రతే తవానాగసోఽదితయేస్యామ॥

ఋ. మం. ౧ సూ-౨౪. (యజు. ౧౨. ౧౨.)

ఈ మంత్రము నుచ్చరించి బ్రహ్మచారి మేఖలాదండము లను విసర్జించ వలయును. పిదప ఆస్నాతకుండైన బ్రహ్మచారి సూర్యుని కెదురుగ నిలుచుకొని—

ఓం ఉద్యన్ భ్రాజ భృష్ణురింద్రో మరుద్భిరస్థాత్ ప్రాతర్యావభిరస్థా ద్దశ సనిరసి దశసనిం మా కుర్వావిదన్ మా గమయ। ఉద్యన్ భ్రాజ భృష్ణురింద్రో మరుద్భిరస్థాద్దివా యావభిరస్థాచ్ఛత సనిరసిశత సనిం మా కుర్వావిదన్ మా గమయ। ఉద్యన్ భ్రాజ భృష్ణురింద్రో మరుద్భిరస్థాత్ సాయం యావభిరస్థాత్ సహస్ర సనిరసి సహస్ర సనిం మా కుర్వావిదన్ మాగమయ॥ పార. కాం. ౨. కం. ౬. సూ-౧౬.

ఈ మంత్రము ద్వారా పరమాత్మోపస్థానస్తుతుల నొనర్చిన పిదప తిలప్రాశనముగాని, దధిప్రాశనముగాని యొనరించి జటాలోమములను, నఖములను వపనమనగా ఛేదనము జేయించి-

ఓం అన్నాద్యాయ వ్యూహధ్వంగ్ సోమోరాజాఽయమాగమత్।
సమేముఖం ప్రమార్క్ష్యతే యశసా చ భగేన చ॥

పార. కాం. ౨. కం. ౬. సూ. ౧౭.

ఈ మంత్రమును పఠియించి బ్రహ్మచారి మేడిపుల్లతో దంతధావనమొనర్పఁదగును. అటువెనుక పరిమళ ద్రవ్యములను శరీరమునకు బాగుగ రాచుకొని శుద్ధమైనజలముతో స్నానము చేసి, శరీరమునుఁ దుడుచుకొని, అధోవస్త్రము ననగా ధోవతిని లేదా పీతాంబరమును ధరించుకొని సుగంధయుక్తంబగు చందనాదుల లేపనము చేసుకొనఁదగును. పిమ్మట నేత్రములను, ముఖమును, నాసికారంధ్రములను-

ఓం ప్రాణాపానా మేతర్పయ చక్షుర్మేతర్పయ శ్రోత్రంమేతర్పయ.

పా. ౨. ౬. ౧౮.

ఈ మంత్రము నుండి స్పృశించి, చేతిలో నీటినుంచుకొని అపసవ్యుడును దక్షిణ ముఖుడునుఁ గాఁదగును,

ఓం పితరఃశుస్థధ్వమ్॥ పార. కాం-౨.కం.౬సూ-౧౯(య.౧౯.౩౬.)

ఈ మంత్రముతోఁ జలమును భూమిమీఁదవదలి సవ్యుడై -

ఓం సుచక్షా అహమక్షీభ్యామ్ భూయాసంగ్ సువర్చాముఖేన।సుశ్రుత్కర్ణాభ్యాం భూయాసమ్॥ పార-కాం-౨ కం.-౬, ౧౯,

ఈ మంత్రజపము చేసి

ఓం పరిధాస్యై యశో ధాస్యై దీర్ఘాయుత్వాయ జరదష్టిరస్మి। శతంచ జీవామి శరదః పురూచీ రాయస్పోషమభిసంవ్యయిష్యే॥

పార. కాం. ౨. కం. ౬. ౨౦

ఈ మంత్రమునుండి సుందరమైనట్టియు, అతిశ్రేష్ఠమైనట్టియు యుపవస్త్రమును దాల్చగవలయును,

ఓం యశసా మా ద్యావాపృథివీ యశసేన్ద్రాబృహస్పతీ। యశో భగశ్చ మావిందద్యశో మా ప్రతిపద్యతామ్॥

పార. కాం. ౨. కం. ౬. ౨౧.

ఈ మంత్రముచే నుత్తమమైన యుపవస్త్రమును ధరియించుకొని-

ఓం యా ఆహరజ్జమదగ్నిః శ్రద్ధాయై మేధాయై కామాయేంద్రియాయ। తా అహం ప్రతిగృహ్ణామి యశసా చ భగేన చ॥

పార. కాం. ౨. కం. ౬. ౨౩.

ఈ మంత్రముచే సువాసనగల పుష్పహారమును చేకొని-

ఓం యద్యశోఽప్సరసామింద్రశ్చకార విపులం పృథు। తేన సంగ్రథితాః సుమనస ఆబధ్నామి యశో మయి॥ పార. కాం. ౨. కం. ౬. ౨౪.

ఈ మంత్రముచే ధరియించుకొన నగును. పిదప శిరోవేష్టన మనగా పాగ కులాయి మున్నగువానిం గాని ముకుటమును (కిరీటమును) గాని చేకొని ౧౧౭ వ పుటలో వ్రాయఁబడిన "యువా సువాసాః...అను మంత్రమును పఠించి ధరించుకొన దగును. తదనంతర మలంకారములఁ గైకొని-

ఓం అలంకరణమసి భూయోఽలంకరణం భూయాత్॥

పా. కాం. ౨. కం, ౬. ౨౬.

ఈ మంత్రముచే ధరించుకొన వలయును అక్షే-

ఓం వృత్రస్యాసి కనీనకశ్చక్షుర్దా అసి చక్షుర్మే దేహి॥

(యజు. అ. ౪. మం. 3) పా. ౨, ౬. ౨౭.

ఈ మంత్రముతో నేత్రములం దంజనముఁ బెట్టుకొనవలెను అనంతరము-

ఓం రోచిష్ణురసి॥ పార. కాం. ౨ కం. ౬. ౨౮.

ఈ మంత్రముతో దర్పణ మందు ముఖముఁ జూచుకొనఁ దగును. పిదప-

ఓం బృహస్పతేశ్ఛదిరసి పాప్మనో మామంతర్ధేహి తేజసో యశసో మామంతర్ధేహి॥ పార. కాం. ౨. కం. ౬-౨౯.

ఈ మంత్రముచే (ఛత్రము) గొడుగును ధరియించఁ నగును. పునః—

ఓం ప్రతిష్ఠేస్థో విశ్వతో మా పాతమ్॥

పార. కాం. ౨. కం. ౬-౩౦.

ఈ మంత్రము గుండా పాదరక్షలనఁబడు చెప్పులఁ దొడగవలెను పిమ్మట—

ఓం విశ్వాభ్యో మానాష్ట్రాభ్యస్పరిపాహి సర్వతః॥

పార. కాం. ౨. కం. ౬-౩౧.

ఈ మంత్రముచే వెదురు మొదలైనట్టి మంచిసొగసైన కర్రను చేతబట్టుకొనఁదగును. తదనంతరము బ్రహ్మచారియొక్క తల్లిదండ్రులు మున్నగువారు తన పుత్రుఁడు ఆచార్యకులము నుండి ఇంటికి వచ్చునపుడు, మంచి మన్నన ప్రతిష్ఠోత్సాహము లతో తమ యింటికిఁదోడ్కొని రావలయును. ఇంటికిఁ దోడ్కొనివచ్చి తల్లిదండ్రులు సంబంధులు మొదలగు బంధువులు ౧౬౨-౧౬౩వ పుటలందు వ్రాయఁబడినట్లు బ్రహ్మచారిని సత్కరించవలయును. పిదప సంస్కారమున కేతెంచిన ఆచార్యాదులకు యుత్తమాన్నపానాదులచే సత్కార పూర్వకముగ భోజనము చేయించి, ఆబ్రహ్మచారియు నతని తల్లిదండ్రులును ఆచార్యుని యుత్తమాసనముపై కూర్చుండఁబెట్టి పూర్వోక్త రీత్యా మధుపర్కము చేయించి, మంచి పూలహారమును,

వస్త్రములను, గోదానమును, ధనాదుల దక్షిణను, యథాశక్తి నొసంగి, అందరి సముఖమున నాచార్యుని యందుగల యుత్తమ గుణములను కొనియాడి, విద్యాదాన మొసంగినందులకు కృతజ్ఞుల మని యందరకు వినఁజెప్పఁదగును.

భద్రపురుషులారా! వినుఁడు— ఈ మహాశయులగు నాచార్యులు నామీద గొప్ప ఉపకారముఁ జేసియున్నారు. వీరు నన్ను పశుత్వము నుండి తొలగించి మంచి విద్వాంసునిఁగా జేసియున్నారు. నేను ప్రత్యుపకార మేమియుఁ జేయజాలను. దానికి బదులుగ నే నాచార్యుల వారి కనేక ధన్యవాదములు సమర్పించుచు, మీరు నాకు యుత్తమ శిక్షను, విద్యను దానము చేసి కృతకృత్యునిజేసి యున్నటులే అన్యవిద్యార్థులను గూడ కృతకృత్యుల జేయగల రని నమస్కారపూర్వకముగ ప్రార్థన జేయు చున్నాను. విద్యాదానముచే తాము నన్నానందింపఁజేసి యున్నటులె నేను గూడ నన్యవిద్యార్థులను కృతకృత్యులఁగా జేసి యానందింపఁజేయగలను. మీరు చేసినట్టి యుపకారము నెన్నడును మరవను. జగదీశ్వరుఁడు మిమ్మును, నన్నును, చదువు వారిని చదివించు వారి నందఱిని అట్లే జగత్తునంతను తన కృపా దృష్టితో సభ్యులుగాను, విద్వాంసులుగాను, శారీరిక, ఆత్మిక బలయుక్తులుగాను, పరోపకారాది శుభకర్మలఁ జేయుటకును జేయించుటకును చిరాయువులుగాను, స్వస్థచిత్తులుగాను, పురుషార్థులుగాను, ఉత్సాహము గలవారుగాను, జేయుఁగాత. దానిఁ జేసి యాపరమాత్మను సృష్టియందు అతని గుణకర్మ స్వభావముల కనుకూలముగ తమ గుణకర్మ స్వభావముల మార్చుకొని,

ధర్మార్థకామమోక్షముల సిద్ధింప జేసుకొని, యానంద మనుభవింతురు గాక.

ఇతి సమావర్తన సంస్కారవిధిః సమాప్తః

అథ వివాహసంస్కారవిధిం వక్ష్యామః

పూర్ణ బ్రహ్మచర్యవ్రతము సలిపి, విద్యాబలముల బొంది, అన్ని విధములచేత శుభగుణ కర్మ స్వభావములందు సమానులును, పరస్పర ప్రీతియుక్తులు నయి క్రిందవ్రాయఁబడిన ప్రమాణముగ సంతానోత్పత్తి కొఱకును, తమ తమ వర్ణాశ్రమముల కనుకూలముగ నుత్తమకర్మ లొనర్చుటకును గాను స్త్రీ పురుషులకు సంబంధము కలుగుట వివాహమనఁబడుచున్నది. ఇందుకు ప్రమాణము—

ఉదగయన ఆపూర్యమాణపక్షే పుణ్యేనక్షత్రే*।
చౌలకర్మోపనయన గోదాన వివాహాః ॥౧॥
సార్వకాలమేకే వివాహం ॥౨॥ అ. ౧. ౪_౧_౨.

ఇవి ఆశ్వలాయన గృహ్యసూత్రములు అట్లే—

ఆవసథ్యాధానం దారకాలే ॥3॥ పా. ౧. ౨. ౧.

ఇత్యాది పారస్కర గృహ్యసూత్రము లందును,

పుణ్యే నక్షత్రే దారాన్ కుర్వీత ॥౪॥ లక్షణ ప్రశస్తాన్ కుశలేన ॥౫॥
గో. ౨. ౧౦. ౧–౨.

---

* ఈ నక్షత్రాదుల విచారము కల్పనమాత్రమై యున్నది. కాన ప్రమాణము కాదు.

గోభిలీయ గృహ్య సూత్రములందును, ఇటులే శౌనక గృహ్య సూత్రముల యందును, గలదు.

అర్థము—ఉత్తరాయణ కాల శుక్లపక్ష యుక్తమైన మంచి దినమందనగా ప్రసన్నత గలిగియుండు దినమునందు వివాహము చేయఁదగును ॥౧॥ అన్ని కాలములందు వివాహము చేయవచ్చునని యనేకాచార్యుల మతము ॥౨॥ వివాహ కాలమున స్థాపింపఁబడు అగ్నికి ఆవసథ్యమను నామము గలదు ॥౩॥ ప్రసన్నత కలిగియున్న దినమున సర్వథా శుభగుణాదులతో గూడిన నక్షత్రమురాలగు స్త్రీతో పాణిగ్రహణ మొనరించఁదగును ॥౪-౫॥

దీనికి సమయము ౧౩౧ మొదలుకొని ౧౪౨వ పుటవరకు గనపరచిన, స్త్రైణిఁగవలయును. వధూవరుల వయస్సును, కులమును, వాస్తవిక స్థానమును, స్వభావమును శరీరాదుల సమర్థముగా పరీక్షించఁదగును. అనగా నిద్దరును సుజ్ఞానులును, వివాహేచ్ఛులునుగా నుండవలయును. స్త్రీకంటె పురుషుని వయస్సు న్యూనాతిన్యూనము ౧ కి ౧.౫ ంతయిన గాని అధికాధికము రెండింతలు గాని, యుండఁదగును. ఒండొరుల కులమును గూడ పరీక్షించఁదగును. ఇందుకు ప్రమాణము.—

వేదానధీత్య వేదౌ వా వేదం వాపి యథాక్రమం ।
అవిప్లుత బ్రహ్మచర్యో గృహస్థాశ్రమమావిశేత్ ॥౧॥

గురుణానుమతః స్నాత్వా సమావృత్తో యథా విధి ।
ఉద్వహేత ద్విజో భార్యాం సవర్ణాం లక్షణాన్వితామ్ ॥౨॥

అసపిండా చ యా మాతురసగోత్రా చ యా పితుః ।
సా ప్రశస్తా ద్విజాతీనాం దారకర్మణి మైథునే ||౩||

మహాన్త్యపి సమృద్ధాని గోఽజావిధనధాన్యతః ।
స్త్రీ సంబన్ధే దశైతాని కులాని పరివర్జయేత్ ||౪||

హీనక్రియం నిష్పురుషం నిశ్ఛన్దో రోమశార్శసమ్ ।
క్షయ్యామయావ్యపస్మారిశ్విత్రికుష్ఠికులాని చ ||౫||

నోద్వహేత్ కపిలాంకన్యాం నాధికాంగీం నరోగిణీమ్ ।
నాలోమికాం నాతిలోమాం న వాచాటాం న పింగలామ్ ||౬||

నర్క్షవృక్షనదీనామ్నీం నాన్త్యపర్వతనామికామ్ ।
నపక్ష్యహిప్రేష్యనామ్నీం న చ భీషణనామికామ్ ||౭||

అవ్యంగాంగీం సౌమ్యనామ్నీం హంసవారణ గామినీమ్ ।
తనులోమ కేశదశనాం మృద్వంగీముద్వహేత్ స్త్రియమ్ ||౮||

బ్రాహ్మో దైవస్తథైవార్షః ప్రాజాపత్యస్తథాసురః ।
గాంధర్వో రాక్షసశ్చైవ పైశాచష్టాష్టమోఽధమః ||౯||

ఆచ్ఛాద్య చార్చయిత్వా చ శ్రుతిశీలవతే స్వయమ్ ।
ఆహూయ దానం కన్యాయా బ్రాహ్మోధర్మః ప్రకీర్తితః ||౧౦||

యజ్ఞేతు వితతే సమ్యగృత్విజే కర్మ కుర్వతే ।
అలంకృత్య సుతాదానం దైవం ధర్మం ప్రచక్షతే ||౧౧||

ఏకం గోమిథునం ద్వే వా వరాదాదాయ ధర్మతః ।

కన్యాప్రదానం విధివదార్షో ధర్మః స ఉచ్యతే ॥౧౨॥

సహోభౌ చరతాం ధర్మమితి వాచానుభాష్య చ ।
కన్యాప్రదానమభ్యర్చ్య ప్రాజాపత్యో విధిః స్మృతః ॥౧౩॥

జ్ఞాతిభ్యో ద్రవిణం దత్త్వా కన్యాయై చైవ శక్తితః ।
కన్యాప్రదానం విధివదాసురో ధర్మ ఉచ్యతే ॥౧౪॥

ఇచ్ఛయాఽన్యోన్యసంయోగః కన్యాయాశ్చ వరస్య చ ।
గాన్ధర్వః స తు విజ్ఞేయో మైథున్యః కామసంభవః ॥౧౫॥

హత్వా ఛిత్త్వా చ భిత్త్వా చ క్రోశన్తీం రుదతీం గృహాత్ ।
ప్రసహ్య కన్యాహరణం రాక్షసో విధిరుచ్యతే ॥౧౬॥

సుప్తాం మత్తాం ప్రమత్తాం వా రహో యత్రోపగచ్ఛతి ।
స పాపిష్ఠో వివాహానాం పైశాచశ్చాష్టమోఽధమః ॥౧౭॥

బ్రాహ్మాదిషు వివాహేషు చతుర్ష్వేవానుపూర్వశః ।
బ్రహ్మవర్చస్వినః పుత్రా జాయన్తే శిష్టసమ్మతాః ॥౧౮॥

రూపసత్త్వగుణోపేతా ధనవన్తో యశస్వినః ।
పర్యాప్తభోగా ధర్మిష్ఠా జీవన్తి చ శతం సమాః ॥౧౯॥

ఇతరేషు తు శిష్టేషు నృశంసానృతవాదినః ।
జాయన్తే దుర్వివాహేషు బ్రహ్మధర్మద్విషః సుతాః ॥౨౦॥

అనిన్దితైః స్త్రీవివాహైరనిన్ద్యా భవతి ప్రజా ।
నిన్దితైర్నిన్దితా నౄణాం తస్మాన్నిన్ద్యాన్ వివర్జయేత్ ॥౨౧॥

మను॥ అ-౩. శ్లో, ౨౭-౪౨.

అర్థము—బ్రహ్మచర్య పూర్వకముగ ౪ (నాలుగు), ౩ మూడు, ౨ రెండు, వేదములఁగాని, లేదా ఒక వేదమునుగాని సక్రమముగ నభ్యసించి, అఖండ బ్రహ్మచర్యమును పాలించి గృహాశ్రమమున బ్రవేశించఁదగును॥౧॥ యథావిధి ఉత్తమ రీతిని బ్రహ్మచర్యమును, విద్యను గ్రహించి, గురువు యొక్క ఆజ్ఞానుసారముగ స్నానము చేసి, బ్రాహ్మణుఁడు గాని, క్షత్రియుడుగాని వైశ్యుఁడుఁగాని తమవర్ణపు మంచి లక్షణములతోఁగూడియున్న స్త్రీని వివాహమాడఁ దగును॥౨॥ తల్లి యొక్క ఆరు తరము లందలిదియు, దండ్రి యొక్క గోత్ర మందలిదియు గానట్టి స్త్రీనే ద్విజులు వివాహము చేసుకొనుట యుత్తమము॥౩॥ ఆవులు మున్నగు పశువులను, ధన ధాన్యముల నెంత కలిగియున్నను క్రిందవ్రాయఁబడు పది కులముల యందలి కన్యను వివాహము చేసుకొనఁరాదు ॥౪॥ ఇవి యా పదికులములు——౧ ఒకటి ఉత్తమ క్రియలులేనట్టి కులము. ౨ రెండవది ఉత్తమ పురుషుఁ డొకడును లేనట్టి కులము. ౩ మూడవది విద్వాంసు డెవడును లేనట్టి కులము. ౪ నాల్గవది ఒడలుమీద గొప్పరోమములు గల కులము. ౫ ఐదవది అర్శరోగము గల కులము. ౬ ఆరవది "రాజయక్ష్మ" క్షయరోగము గల కులము. ౭ ఏడవది అగ్నిమాంద్యము వలని యామాశయరోగము గల కులము. ౮ ఎనిమిదవది చొమ్మరోగము గల కులము. ౯ తొమ్మిదవది శ్వేత కుష్ఠురోగము గల కులము. ౧౦ పదియవది గలితకుష్ఠాది రోగములు గల కులము. ఉక్తకులముల యందలి కన్యలనుఁగాని పురుషులనుగాని, కదాపి వివాహమాడఁరాదు ॥౫॥ పీతవర్ణముగల దానిని, అధికమైన నంగములు కల దానిని, ఆరు వ్రేళ్లుగలది మున్నగుదానిని, రోగవతిని, దేహముమీద

నేమాత్రము రోమములు లేనిదానిని, శరీరము మీఁద పెద్దపెద్ద రోమములు గల దానిని, వ్యర్థముగా నధిక పరిసంగము చేయు దానిని, పసుపు వన్నె గల పిల్లివంటి నేత్రములు గల దానిని ॥౬॥ అశ్లేష (ఋక్ష) నక్షత్రనామమనగా రేవతీ, రోహిణీ ఇత్యాది నామములుగల దానిని, గంగా, యమునా, ఇత్యాది నదీనామములు కలదానిని, వింధ్యాచలాది పర్వతనామములు కలదానిని, కోకిల హంస మొదలగు పక్షుల నామములు కలదానిని, "అహి" అనగా ఉరగా, భోగినీ ఇత్యాది నామములు కల దానిని, దాసీ ఇత్యాది "ప్రేష్య" నామములు కలదానిని, కాలికా, చండికా, ఇత్యాది "భీషణ" నామములు కలదానిని వివాహము చేసుకొనఁరాదు ॥౭॥ కాని సుందరమైన యంగములును, ఉత్తమ నామమును, ఏనుగవంటియు హంసవంటియు నడకను సూక్ష్మమైన రోమ కేశములును, చిన్న దంతములును, మృదువైన యంగములునుగల స్త్రీని వివాహము చేసుకొనఁదగును ॥౮॥ బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, ఆసుర, గాంధర్వ, రాక్షస, పైశాచములను నీ యెనిమిదివిధముల వివాహము లనఁబడుచున్నవి ॥౯॥ బ్రాహ్మము—కన్యకకు తగినట్టి సుశీలుఁడును విద్వాంసుడునునగు బురుషునిఁబిలిచి సత్కరించి, ఆ యుత్తమ పురుషునకు అనగా నెవనిని కన్యకయు నిష్టపడినదో "ఆతనికి" కన్యకను వస్త్రాదులచే నలంకరించి యిచ్చుట, బ్రాహ్మవివాహ మనఁబడుచున్నది ॥౧౦॥ విస్తృతమైన యజ్ఞమున గొప్ప గొప్ప విద్వాంసులను వరించి, అందు కర్మ యొనర్చు విద్వాంసునకు, వస్త్రభూషణాదులచే సుశోభితురాలగు కన్యక నిచ్చుట, దైవ వివాహ మనఁబడును ॥౧౧॥ మూఁడవది గోవృషభముల యుగ

జతనుగాని రెండు జతలనుగాని వరుని నుండి తీసుకొని, ధర్మపూర్వక ముగ కన్యాదానము చేయుట అర్ష వివాహము।౧౨॥నాల్గవది యజ్ఞ శాలయందు విధ్యుక్తముగ వధూవరుల నందరి యెదుట, మీరు ఉభయులు కలిసి గృహాశ్రమ కర్మలను సక్రమముగ నొనర్పు డనిఁ జెప్పి ఇరువురి ప్రసన్నతపూర్వకముగ పాణిగ్రహణ మగుట ప్రాజాపత్య వివాహ మనఁబడుచున్నది. ఈ నాల్గు యుత్తమ వివాహములు ॥౧౩॥ ఐదవది వరకులమువారికిని కన్యకకును యథాశక్తి ధన మొసంగి హోమము మొదలగు విధి గావించి కన్యకనిచ్చుట ఆసుర వివాహమనఁబడుచున్నది. ॥౧౪॥ ఆరవది కన్యావరుల ఇచ్ఛానుకూలముగా నిరువురకు సంయోగము కలుగుటయు, వారు తమ మనస్సులందు మేమిరువురము స్త్రీ పురుషుల మని యొప్పుకొనుటయు ననునది కామముచేఁగలిగినందున గాంధర్వ వివాహ మనఁబడుచున్నది ॥౧౫॥ ఏడవది హనన ఛేదనము లనగా కన్యక నడ్డగించువారలను విదారణ మొనర్చుచు, క్రోశించునట్టియు, రోదనముఁజేయునట్టియు, వణుకుచున్నట్టియు, దిగులొందినట్టియు,కన్యకను బలాత్కారముగ హరించి వివాహము చేసుకొనుట రాక్షసము॥౧౬॥పరుండి యున్నట్టియు,పిచ్చియెత్తినట్టియు,మదకర పదార్థములను సేవించి ఉన్మత్తురాలై యున్నట్టియు, కన్యకనేకాంతమునగాంచి భంగపరచుట యనునది వివాహము లన్నిటిలో,నీచాతినీచమును,మహానీచమును,దుష్టాతిదుష్టమునగు పైశాచ వివాహము ॥౧౭॥ బ్రాహ్మ, దైవ, ఆర్ష,ప్రాజాపత్యము లను నీ నాల్గు వివాహములందు పాణిగ్రహణము జరిగియున్నట్టి స్త్రీ పురుషులకు కలుగు సంతానము వేదాదివిద్యలచేఁ దేజరిల్లు నదియు, ఆప్తపురుషులకు సమ్మతమైనట్టియు, అత్యుత్తమమైన

దియు నగుచున్నది ॥౧౮॥ ఆపుత్రీ పుత్రులు సుందరమైన రూప బలపరాక్రమ యుక్తులును, పవిత్రులును, బుద్ధి మొదలగు ఉత్తమ గుణయుక్తులును, బహు ధనవంతులును, పుణ్యకీర్తి మంతులును, పూర్ణభోగముల భోగించువారును, మిక్కిలి ధర్మాత్ములును నై ౧౦౦ శతవర్షముల వరకు జీవింతురు ॥౧౯॥ తక్కిన ఆసుర, గాంధర్వ, రాక్షస, పైశాచములనఁబడు నీ నాల్గు వివాహముల వలనఁ గలుగు సంతానము నిందిత కర్మలొనర్చునదియు, మిథ్యావాదియు, వేదధర్మ ద్వేషియుఁ గడునీచమైన స్వభావము గలదియు నగుచున్నది॥౨౦॥నిందిత వివాహముల వలన నీచమైన సంతానము కలుగును, కాన వానిఁదర్జించుటయు, నుత్తమైన వివాహముల వలన నుత్తమ సంతానము కలుగును గాన వానిఁ నాచరించుటయు మనుష్యులకు యోగ్యము ॥౨౧॥

ఉత్కృష్టాయాభిరూపాయ వరాయ సదృశాయ చ ।
అప్రాప్తామపితాం తస్మై కన్యాం దద్యాద్విచక్షణః ॥౧॥
కామమామరణాత్తిష్ఠేద్ గృహే కన్యర్తు మత్యపి ।
నచైవైనాం ప్రయచ్ఛేత్తు గుణహీనాయ కర్హిచిత్ ॥౨॥
త్రీణివర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీ సతీ ।
ఊర్ధ్వన్తు కాలాదేతస్మాద్విన్దేత సదృశం పతిమ్. మను, అ. ౯ ॥౩॥

తల్లిదండ్రులు తమ కుమార్తెను పెండ్లిచేసి యివ్వవలెననిఁ గోరిన, మిక్కిలి యుత్కృష్టములైన శుభగుణకర్మ స్వభావములు కలిగి కుమార్తెవంటి రూపలావణ్యాది గుణయుక్తుడైనట్టివరునకే "ఆకన్యక తల్లియొక్క యూరు తరము లందలిదై యున్నను అతనికే" కుమార్తెనివ్వవలెను, అన్యునకు కదాపి యివ్వరాదు.

ఏలనన నిరువురు మిక్కిలి ప్రసన్నచిత్తులై గృహాశ్రమమందున్న తిని, యుత్తమ సంతానమును కలుగజేసుకొని వర్తించవలెననుట ॥౧॥ కన్యక మరణపర్యంతము తండ్రి యింట వివాహము చేసుకొనక కూర్చుండి యున్నను సరియేకాని గుణహీనుడై నట్టియు, అసదృష్టుడైనట్టియు దుష్ట పురుషునకెంతమాత్రము కన్యనిచ్చి వివాహము చేసియివ్వరాదు. కన్యావరులైనను తాము తమ వంటి వారిని మాత్రమే వివాహము చేసుకొనఁదగును ॥౨॥ కన్యక వివాహము చేసుకొనఁదలచినపుడు, రజస్వలాయైనదినము మొదలుకొని మూడు సంవత్సరములు గడచిన వెనుక, నాల్గవ సంవత్సరమందు వివాహము చేసుకొనఁదగును ॥౩॥

(ప్రశ్న)—"అష్టవర్షా భవేద్గౌరి నవవర్షాచ రోహిణీ" అను నిత్యాది శ్లోకములయొక్క గతి యేమి యగును? (ఉత్తరము) ఈ శ్లోకములయొక్కయు వీని నంగీకరించు వారలయొక్కయు దుర్గతి ఏమని జెప్పవలయును, అనగా నెవరు ఈ శ్లోకముల ననుసరించి బాల్యావస్థయందు తమ సంతానమునకు వివాహము చేసి చేయించి, వారిని నష్టభ్రష్టులను, రోగులను, అల్పాయువులను చేయుచున్నారో వారు తమ కులమును సమూలముగ నశింపఁజేయుచున్నారని నెరుఁగవలయును. కాన శీఘ్రముగ వివాహము చేయఁదలచిన, వేదారంభమున వ్రాయఁబడినట్లు ౧౬ సంవత్సరముల కంటెఁ దక్కువ ప్రాయముగల కన్యకకును అట్లే ౨౫ సంవత్సరముల కంటెఁ దక్కువ ప్రాయముగల పురుషునకును, కదాపి వివాహము చేయఁజేయింపరాదు. ఇంతకంటె నెక్కువగా నెంతవరకు వారు బ్రహ్మచర్యముఁ సలు

పుదురో అంతయే యెక్కువగా యానంద మనుభవింతురు.

(ప్రశ్న) వివాహము సమీపవాసులతోఁజేయ వలయునా లేక దూరవాసులతో నా? (ఉత్తరము) "దుహితా దుర్హితా దూరేహితా భవతీతి." ఇది నిరుక్త మందలి ప్రమాణము. అనగా నెంత దూర దేశమున వివాహమగునో యంతయే యెక్కువ లాభము వారలకు కలుగును. (ప్రశ్న) స్వగోత్రమందు గాని పరస్పరమన్న చెల్లెండ్రకు గాని వివాహ మెందుకుఁగాదు? (ఉత్తరము) వీరలకు వివాహ మగుటవలన నొక దోష మేమన నెన్నడును ప్రీతి కలుగదు. ఏలనపరోక్ష పదార్థమందు కలుగు సంతటి ప్రీతి ప్రత్యక్షమందు కలుగదు. ఇఁక బాల్యావస్థ యందలి గుణ దోషములును తెలిసియుండును. అన్యోన్య భయాదులు కూడ నెక్కువగా నుండనేరవు. రెండవది యెంత వరకు దూర దేశమందుండు యొండొరుల కులము వారలకు సంబంధము కలుగదో, యంతవరకు శరీరాదుల పుష్టియుఁ బూర్ణము కానేరదు. మూడవది, దూర సంబంధమువలన పరస్పర ప్రీతియు, ఉన్నతియు, ఐశ్వర్యమును వృద్ధిఁబొందును, సమీప సంబంధము వలన నివి గలుగవు. యువావస్థయందే వివాహము కావలయు ననుటకు ప్రమాణము.—

తమస్మేరా యువతయో యువానం మర్మృజ్యమానాః పరి యన్త్యాపః । సశుక్రేభిః శిక్వభీ రేవదస్మే దీదాయానిధ్మో ఘృతనిర్ణిగప్సు ॥౧॥

అస్మై తిస్రో అవ్యథ్యాయ నారీర్దేవాయ దేవీర్దిధిష న్త్యన్నమ్ ।
కృతా ఇవోప హి ప్రసర్స్రే అప్సుస పీయూషం ధయతి పూర్వసూ
నామ్ ॥౨॥

అశ్వస్యాత్ర జనిమాస్య చ స్వర్ద్రుహో రిషః సమ్పృచః పాహి
సూరీన్ । ఆమాసు పూర్షు పరో అప్రమృష్యం నారాతయో వినశ-
న్నానృతాని. ఋ. మం. ౨. సూ. ౩౫. మం. ౪-౬॥ ॥౩॥

వధూరియం పతిమిచ్ఛన్త్యేతి య ఈం వహాతే మహిషీ మిషిరామ్ ।
ఆస్య శ్రవస్యాద్రథ ఆ చ ఘోషాత్పురూ సహస్రా పరివర్తయాతే ॥౪॥
ఋ. మం. ౫. సూ. ౩౭ మం. ౩॥

ఉప వ ఏషే వన్ద్యేభిః శూషైః ప్ర యహ్వీ దివశ్చితయద్భిరర్కైః ।
ఉషాసానక్తా విదుషీవ విశ్వమా హా వహతో మర్త్యాయ యజ్ఞమ్ ॥౫॥
ఋ. మం. ౫. సూ. ౪౧. మం. ౭॥

అర్థము.—ఏవరు (మర్మృజ్యమానాః) ఉత్తమ బ్రహ్మ
చర్య వ్రతము సలిపి, సద్విద్యలంబడసిన (యువతయః) ౨౦ ఇరు
వది మొదలుకొని ౨౪ ఇరువది నాల్గు సంవత్సరముల ప్రాయము
గలవారో, యట్టి కన్యకలు (ఆపః) జలము కాని లేదా నది
కాని సముద్రమును బొందు నటులే (అస్మైరాః) మమ్ము బొందు
వారలు, తమ కభీష్టమై నట్టియు, దమకంటె రెండంతల కొక
పాలు తక్కువగాని రెండంతలు గాని ప్రాయము గల్గి యున్న
ట్టియు (తమ్) ఆ బ్రహ్మచర్యమును, విద్యను పూర్ణము గావిం
చిన శుభలక్షణ యుక్తుండగునట్టియు, (యువానమ్) యువకు

డైన పతిని (పరియన్తి) సుప్రకారముగ బొందుచున్నారు. (సః) ఆ బ్రహ్మచారి (శుక్రేభిః) పరిశుద్ధమైన గుణములతోడను (శిక్వభిః) వీర్యాదులతోడను యుక్తుడై (అస్మే) మా నడుమ (రేవత్) మిక్కిలి శ్రేయస్కరమైనట్టి కర్మలను (దీదాయ) అట్లే తనకు దుల్యరాలగు యువతియైన స్త్రీని బొందుగాక. ఎట్లు (అప్సు) అంతరిక్షమందు గాని సముద్రమందు గాని (ఘృత నిర్ణిక్) జలమును శోధించునట్టి (అనిధ్మః) స్వప్రకాశితమగు విద్యుదగ్ని కలదో, ఆ ప్రకారమే స్త్రీ పురుషుల హృదయము లందు, ప్రేమ యను నది బయటికిఁజూడ నప్రకాశమానము గాను, లోపల సుప్రకాశితమైనదిగను నుండి గృహాశ్రమ మందు స్త్రీ పురుషు లిరువురు యుత్తమ సంతానమును, అత్యంతానం దమును బొందుదురుగాక ॥౮॥ స్త్రీ పురుషులారా! ఎట్లు (తిస్రః) ఉత్తమ, మధ్యమ కనిష్ఠ స్వభావ యుక్తులైన (దేవీః, నారీః) విద్వాంసులయొక్క విదుషీ స్త్రీలు (అస్మై) ఈ(అవ్యథాయ్యై) పీడచే రహితమైన (దేవాయ) కామమునకై (అన్నమ్) అన్నా ద్యుత్తమ పదార్థములను (దధిషన్తి) ధరించుచున్నారో (కృతా యివ) చేయబడిన శిక్షాయుక్తమైనటువంటి (అప్సు) ప్రాణము వలె ప్రీతి మొదలగు వ్యవహారము లందు ప్రవృత్తులగుటకు స్త్రీతోఁ బురుషునకును బురుషునితో స్త్రీనకును (ఉప, ప్రసర్స్రే) సంబంధము కలుగుచున్నదో (స, హి) అట్టి స్త్రీ పురుషులే ఆనందమనుభవించుచున్నారు. ఎట్లు జలములందు (పీయూషమ్) అమృతరూప రసంబును (పూర్వ్యసూనామ్) మొదటఁ గనునట్టి స్త్రీల యొక్క సంతానము (ధయతి) పాలనుఁగ్రోలి పెరుగుచున్నటులే ఈ బ్రహ్మచారి బ్రహ్మచారి

ణుల యొక్క సంతానము సక్రమముగ పెరుగుచున్న యది ॥౬॥ ఎట్లు-రాజు మొదలుగాగల వారలందరు (పూర్షు) తమ నగరములందును (ఆమాసు) తమ గృహములందును జన్మించిన పుత్రపుత్రీరూప, ప్రజలయందు యుత్తమ శిక్షలను (పరః) ఉత్తమ విద్వాంసులు (అప్రమృష్యమ్) శత్రువులకు సహించ నయోగ్యమైన బ్రహ్మచర్యముచే లభించిన శరీరాత్మలతో సమన్వితంబగు దేహములను (అరాతయః) శత్రుజనము (నవినశన్) వినాశ మొనరించ నేరదో మరివారు (న, అనృతాః) మిథ్యాభాషణాది దుష్టములైన దుర్వ్యసనములకుఁ లోబడరో, యటులే యుత్తమ స్త్రీపురుషులకుఁ (ద్రుహః) ద్రోహము మున్నగు దుర్గుణములును (రిషః) హింసాది పాతకములును (నసంపృచః) సంఘటించ నేరవు, కాన ఎవరు యువావస్థయందు వివాహముచేసుకొని ప్రసన్నత గలిగి విధ్యుక్తముగా సంతానము నుఁబడయుచున్నారో వారలకే(అస్య) ఈ(అశ్వస్య)గొప్ప గృహాశ్రమ మందుత్తమ శిశువులు (జనిమ) జన్మించుచున్నారు. కాన నో స్త్రీ లేక పురుషుడా! నీవు (సూరీన్) విద్వాంసులను (పాహి) కాపాడుము (చ) ఇట్టి గృహస్థులకు (అత్ర) ఈ గృహాశ్రమ మందు సదా (స్వః) సుఖము వృద్ధి నొందుచుండును ॥౭॥ మనుష్యులారా! (యః) పూర్వోక్త లక్షణయుక్తుఁడును పూర్ణ యువావస్థ సహితుడును నగు వాడు (ఈమ్) అన్ని విధములఁ బరీక్షించి (మహీషీమ్) ఉత్తమ కులమందుత్పన్నమైనట్టియు, విద్యాశుభగుణరూపంబగు సుశీలతాదులతోఁ గూడియున్నట్టియు (ఇషిరామ్) వరుని గోరునట్టియు, హృదయమునకు ప్రియమైనట్టియు స్త్రీని (పతి) బొందుచున్నాడు. అస్మై (పతిమ్)

వివాహపూర్వకముగ దన స్వామిని (ఇచ్ఛన్తి) కోరుచున్నట్టి (ఇయమ్) ఈ (వధూః) స్త్రీ తనవంటియు, హృదయమునకుం బ్రియమైనట్టియు పతిని (పతి) పొందుచున్నది. ఆ పురుషుండు గాని స్త్రీ కాని (అస్య) ఈ గృహాశ్రమమున (ఆశ్రివస్యాత్) అన్ని విధముల చేత సత్యంతమైన విద్యా - ధనధాన్యములతో యుక్తులై యుందురుగాక. వారిరువురు (రథః) రథమువలె (ఆఘోషాత్) పరస్పరము ప్రియ వచనములం జెప్పు కొనవలెను (చ) ఇంక గృహాశ్రమ మందలి భారము నంతయు (వహాతే) వారు మోయగల్గుదురు. అట్లే వారుభయులు (పురు) అనేక (సహస్రా) అసంఖ్యాకము లగు నుత్తమ కార్యములను (పరివర్తయాతే) అన్ని వైపుల నుండి సిద్ధించుకొనగల్గుదురు ॥౮॥ మనుష్యులారా! ఒక వేళ మీరు తమ సంతానమును పూర్ణబ్రహ్మచర్య పూర్వకముగ సుశిక్షితులనుగాను, విద్యాయుక్తులనుగానుం జేసి, స్వయంవర వివాహములం గావించితిరేని, వారు (వంద్యేభిః) కామింపం దగిన (చితయద్భిః) సమస్త సత్యవిద్యల నెరుంగు వారును (అర్కైః) సత్కారయోగ్యమైన (శూషైః) శరీరాత్మ బలములతో గూడినవారునై (వాః) మీకొరకు (పక్షే) సమస్త సుఖములనుం బొందజేయుటకు సమర్థులగుదురు, మరి వారు (ఉషాసానక్తా) రేయుం బగళ్ళ వలెను, (విదుషీవ) ఎట్లు విదుషీ స్త్రీయు విద్వాంసుడగు బురుషుమను (విశ్వమ్) గృహాశ్రమమును గూర్చిన సంపూర్ణంబగు వ్యవహారములను (ఆవవాతః) అన్ని వైపుల నుండి పొందుచున్నారో (హ) అటులే యీ (యజ్ఞమ్) సంగతరూపంబగు గృహాశ్రమ వ్యవహారముల నా స్త్రీ పురుషులు పూర్ణము గావించంగలుగుదురు. ఇంక (మర్త్యాయ) మను

ష్యుల కొఱకు యీ పూర్వోక్తమైన వివాహమే పూర్ణసుఖ దాయక మగుచున్నయది. మరి (యహ్వీ) అతిశయంబగు శుభ గుణకర్మస్వభావములు కల స్త్రీ పురుషు లిరువురు (దివః) కోరి కలను (ఉప, ప్రి, వహాతః) మంచి రీతిని నెరవేర్చుకొనఁగలరే కాని అన్యులు కాదు ॥౫॥

బ్రహ్మచర్య విషయమున, కన్యకకు బ్రహ్మచర్యము వేదోక్తమై యున్నటులే, పురుషు లందఱును బ్రహ్మచర్య పూర్వకముగ విద్య నభ్యసించి, పూర్ణయువావస్థను బొంది పరస్పరము పరీక్షించుకొని, ఎవరితో నెవరికి వివాహమగుటయందు పూర్ణప్రీతి కలదో వారితోడనే వారికి వివాహమగుట యత్యుత్తమము. ఎవరేని యువావస్థ యందు వివాహముఁజేయక, బాల్యావస్థయందు, అనిచ్ఛితులైనట్టియు నయోగ్యులైనట్టియుఁ గన్యావరులకు వివాహముఁ గావించిన, వారు వేదోక్తంబగు నీశ్వరాజ్ఞను విరోధించిన వారలై మహాదుఃఖసాగర మందేల మునుగ కుందురు. ఇఁకఁ బూర్వోక్తంబగు విధ్యుక్తముగ వివాహము చేయఁజేయించు చున్నవారు, ఈశ్వరాజ్ఞానుకూలమగుటఁ జేసి, పూర్ణ సుఖములఁ బొందుదురు. (ప్రశ్న) వివాహము తమ తమ వర్ణములందే కావలయునా, లేక అన్యవర్ణములందు కూడ గావలయునా (ఉత్తరము) తమ తమ వర్ణములందు గావలయును, కాని వర్ణవ్యవస్థగుణ కర్మ స్వభావాను సారముగ నుండ వలయును, జన్మమాత్రముఁబట్టి కాదు. పూర్ణవిద్వాంసులును, ధర్మాత్ములును, పరోపకార మొనరించువారును, జితేంద్రియులును, మిథ్యాభాషణాది దోషరహితులును, విద్యా ధర్మా-

చరణ మందు తత్పరులును నగు నిత్యాది సుగుణములు గల వారలే బ్రాహ్మణ బ్రాహ్మణీ లనఁ నొప్పుదురు. విద్యా, బల, శౌర్య, న్యాయకారిత్వాది గుణములతోఁగూడి యున్న వారు క్షత్రియ క్షత్రియాణులనఁబడుదురు. విద్యావంతులై కృషి, పశుపాలనము, వ్యాపారము, దేశభాషలందు చాతుర్యము మున్నగు గుణములతో గూడుకొని యున్న వారలు వైశ్యులును, వైశ్యరాండ్రును నగుదురు. విద్యావిహీనులును, మూర్ఖులును నగువారు శూద్రులనఁ బడుదురు, ఈ క్రమముగనే వివాహముఁ గావలయును, అనగా బ్రాహ్మణుఁడు బ్రాహ్మణీని, క్షత్రియుఁడు క్షత్రియాణిని, వైశ్యుడు వైశ్యురాలిని, శూద్రుడు శూద్రురాలిని వివాహము చేసుకొనుట వలననే యానందమల వడును, లేనిచో నలవడదు. ఈ వర్ణవ్యవస్థయందు ప్రమాణము.—

ధర్మచర్యయా జఘన్యో వర్ణః పూర్వం పూర్వం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ ॥౧॥

అధర్మచర్యయా పూర్వోవర్ణో జఘన్యం జఘన్యం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ ॥౨॥

ఆపస్తంభే శూద్రో బ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్ ।
క్షత్రియాజ్జాతమేవన్తు విద్యాద్వైశ్యాత్తథైవ చ మను ౧౦-౬౫. ॥౩॥

అర్థము.—ధర్మాచరణముచేత నీచమైన వర్ణము ఉత్తమోత్తమ వర్ణమును బొందుచున్నది. ఇఁక నావర్ణమందు ఏయే కర్మలు కర్తవ్యములును, అధికార రూపములు నై యున్నవో, ఆయాగుణకర్మస్వభావము లన్నియు నా పురుషునకును స్త్రీకిని

లభించఁదగును ॥౧॥ అటులే యధర్మాచరణముచే నుత్తమోత్తమ వర్ణములు క్రింది క్రింది వర్ణములనుఁ బొందును. ఇక వారు ఆయా వర్ణములకుఁ దగిన యధికారములను కర్మలను పాలించువారు కావలయును ॥౨॥ ఉత్తమగుణకర్మస్వభావములఁ బట్టి శూద్రుడు గానున్నవాడు, వైశ్య, క్షత్రియ బ్రాహ్మణాదులయొక్కయు, వైశ్యుడు గానున్నవాడు క్షత్రియ బ్రాహ్మణుల యొక్కయు, నట్లే క్షత్రియుఁడు గానున్నవాడు బ్రాహ్మణుని యొక్కయు, వర్ణాధి కారములను కర్మలనుఁబొందుచున్నాడు. అట్లే నీచమైన గుణకర్మలఁ బట్టి బ్రాహ్మణుడు గానున్నవాడు క్షత్రియ వైశ్య, శూద్రాదులయొక్కయు, క్షత్రియుఁడు గానున్నవాడు వైశ్య శూద్రులయొక్కయు, వైశ్యుడుగానున్నవాడు శూద్రుని యొక్కయు, వర్ణాధికారములను, కర్మలనుఁ బొందుచున్నాడు॥౩॥

ఈ ప్రకారముగా వర్ణవ్యవస్థ స్థిరపడుట వలననే పక్షుపాతము కలుగక సర్వవర్ణములు యుత్తమములై యుండును, అట్లే యుత్తమములగుటకుఁ బ్రయత్నించును. ఉత్తమ వర్ణస్థులకు నీచవర్ణము లందు పరిగణింపఁ బడగలమను భయమును కలుగును, గాన దుష్కర్మలఁద్యజించి యుత్తమకర్మలాచరించుచుందురు. దీని వలన లోకమునకు గొప్ప యున్నతి కలుగును. ఆర్యావర్త దేశమందెంత వర కిట్టి వర్ణవ్యవస్థయు బూర్వోక్తంబగు బ్రహ్మచర్యయుక్తముగ విద్యాగ్రహణమును, ఉత్తమరీత్యా స్వయంవర వివాహములును, జరుగుచుండెనో యప్పుడే దేశమభివృద్ధిలో నుండెను. ఆర్యావర్తదేశము తన పూర్వావస్థను బొంది యానందమం దుండవలెనన్న నిప్పుడు నట్లే కావలయును,

ఇఁక వధూవరులు పరస్పర గుణకర్మస్వభావముల నిట్లు పరీక్షించుకొనఁ దగును-ఇరువురు తుల్యమైన శీలమును, సమాన బుద్ధిని సమానాచారమును, సమానమైన రూపాది గుణములను, అహింసకత్వమును, సత్యమైన మధుర భాషణమును, కృతజ్ఞతను, దయాలుత్వమును, కామక్రోధాహంకారేర్ష్యాలోభ మత్సరాది రాహిత్యమును, దేశోద్ధారమును, విద్యాగ్రహణమును, సత్యోపదేశముఁజేయుట యందు నిర్భయత్వమును, ఉత్సాహమును, కపటము, ద్యూతము, చౌర్యము, మద్యము, మాంసము మున్నగువాని బరిత్యాగమును, గృహకృత్యము లందతి చాతుర్యమునుఁ గలిగి యుండవలెను. ప్రాతస్సాయంకాలములందు గాని, పరదేశము నుండి వచ్చి కలియునప్పుడుఁ గాని, నమస్తే అను పదపూర్వకముగ నొకరికొకరు నమస్కారముఁ జేయవలయును. ఇఁక స్త్రీ పతి యొక్క చరణములను స్పృశించి, పాదప్రక్షాలనముఁగావించి యాసన మొసంగదగును. అట్లే ఇరువురి యందు ప్రేమాధిక్యమును కలుగజేయువార్తాలాపము మున్నగు వ్యావహారిక ప్రసంగముల జేయుచు నానందింపఁదగును. పురుషుని శరీరమున కంటె స్త్రీ శరీరము పలుచగానుండి, యెత్తులో పురుషుని భుజము కొలత కుండవలయును. తదనంతరమాభ్యంతర పరీక్షల స్త్రీ పురుషులు వాఙ్మూలాది పద్ధతుల వల్ల చేసుకొనఁ దగును.

ఓం ఋతమగ్నే ప్రథమం జజ్ఞ ఋతే సత్యం ప్రతిష్ఠితమ్। యదియం కుమార్యభిజాతా తదియమిహ ప్రతిపద్యతామ్। యత్సత్యం తద్దృశ్యతామ్॥ ఆ. ౧. ౫. ౫.

అర్థము.—వివాహ మగుటకు సమయము నిశ్చయింపఁ బడినపుడు, కన్యక చతుర పురుషుల ద్వారా వరపరీక్షయుఁ బురుషుడు చతుర స్త్రీల ద్వారా వధూ పరీక్షయుఁ జేయించు కొనఁదగును. తదనంతర ముత్తములైన విద్యావంతు లగు స్త్రీ పురుషుల సభఁగావించి యిరువురు పరస్పరము సంవద మొనరించ వలసిన దేమన—"ఓ స్త్రీ లేక పురుషుడా! జగత్తునకుఁ బూర్వము బుతే మను యథార్థ స్వరూపంబగు మహాత్తత్వము త్పన్నమై యుండెను, ఆ మహాత్తత్వమందు సత్యము త్రిగుణాత్మకమును నాశరహితమునగు ప్రకృతిప్రతిష్ఠితమై యుండును. ఏప్రకారము ప్రకృతి పురుషుల యొక్క సంయోగము నుండి విశ్వమంతయు నుత్పన్నమై యున్నదో యటులే, కుమారినగు నేనున్న, కుమారుడనగు నేనున్న "ఈ సమయమున వివాహము చేసుకొనుటకు మేమిరువురము" సత్యమైన ప్రతిజ్ఞఁ జేయుచున్నారము దానిని యీకన్యకయు, వరుడ నగు నేను బొంది తమ ప్రతిజ్ఞల నిజపరుచుకొనుటకు దృఢమైన నుత్సాహమును గలిగియుండుదుము గాక.

విధి—కన్య రజస్వల యైన పిమ్మట ౮౩ వ పుటలో వ్రాయఁబడి నట్లు శుద్ధురాలై నపుడు గర్భాధాన రాత్రి యే దినము నిశ్చయింపఁబడునో నాటిదినము వివాహము జేయుటకు సామగ్రియంతయు మొదలే సంగ్రహించి యుంచుకొనవలయును. ౧౬-౨౮ వ పుటలలో వ్రాయఁబడినట్లు యజ్ఞశాల, వేదిక, ఋత్విజులు, యజ్ఞపాత్రలు, శాకల్యము మున్నగునవన్ని చూచుకొని సామగ్రిలను శుద్ధి చేసుకొని సంసిద్ధులై యుండుట యుచితము.

అనంతర మొక *గంట రాత్రి గడచినట్లు—

ఓం కామ వేద తే నామ మదో నామాసి సమానయా ముంగ్ సురా
తే అభవత్ । పరమత్ర జన్మాగ్నే తపసో నిర్మితో సి స్వాహా ॥౧॥

ఓం ఇమం తే ఉపస్థం మధునా సంగ్ సృజామి ప్రజాపతేర్ముఖమే
తద్ ద్వితీయమ్। తేన పుంగ్ సో౽భిభవాసి సర్వానవశాన్వశిన్యసి
రాజ్ఞి స్వాహా ॥౨

ఓం అగ్నిం క్రవ్యాదమకృణ్వన్ గుహానాః స్త్రీణాముపస్థమృషయః
పురాణాః। తేనాజ్యమకృణ్వంగ్ త్రైశృఙ్గం త్వాష్ట్రంత్వయి తద్
ధాతు స్వాహా. మంత్ర బ్రా ౧. ౧. ౧-౩. ॥౩।

ఈ మంత్రములచే పట్టి సుగంధితమైనట్టియు శుద్ధమైనట్టియు జలముతో పూర్ణముగా నిండియున్న కలశముల గైకొని వధూవరులు స్నానము జేయవలయును. అనంతరము కన్య మంచి వస్త్రాలంకారముల ధరియించుకొని సుందరమైన నాసనముపై పూర్వాభిముఖిగా కూర్చుండఁదగును. తదనంతరము ౨-౧౩ వ పుటల వరకు వ్రాయఁబడిన, ఈశ్వరస్తుతి, ప్రార్థనోపాసనములను స్వస్తివాచనమును శాంతి ప్రకరణమును గావించఁదగును. పిదప ౨౬-౨౭వ పుటలందు వ్రాయఁబడినట్లు-అగ్న్యాధాన సమి

---

* అర్ధరాత్రి వరకు విధిపూర్ణము గాజాలకపోయిన మధ్యాహ్నోత్తరము మొదలు పెట్టి మధ్యరాత్రి వరకు విధి పూర్ణమగునట్లేర్పరచు కొనఁదగును.

దాధానములను, ౧౭ వ పుటలోని స్థాలీపాకము మున్నగు వానిని యథోక్తంబుగ నొనర్చి వేదిక వద్ద పెట్టి యుంచవలయును. అట్లే వరుడుకూడ నేకాంతముగ దనయింట మంచి వస్త్రాలంకారముల ధరియించుకొని, యజ్ఞశాల ముందలి కేతెంచి, ఉత్తమాసనముపై పూర్వాభిముఖముగ గూర్చుండి ౨-౧౩ పుట లందు వ్రాయఁబడినట్లు

* ఈశ్వరస్తుతి ప్రార్థనోపాసనములఁ గావించి, వధూగృహమునకుఁ బోవు ప్రయత్న మొనరింపఁదగును. అనంతరము వధూవరుల పక్షపు పురుషులు గొప్ప సన్మానములతో నతనిఁ దోడ్కొని రావలయును. వరుడు వధూగృహమునఁ బ్రవేశించు నపుడు వధూ అట్లే కార్యకర్త, మధుపర్కముల నుండి, క్రింద వ్రాయఁబడినట్లు వరుని ఆదరించి సత్కరించఁదగును. ఆరీతి నొటు లనిన, వరుడు వధూగృహమునఁ బ్రవేశించి, పూర్వాభిముఖముగ నిలుచుకొనఁదగును; ఇఁక వధూ, కార్యకర్త వరుని సమీపమున, ఉత్తరాభిముఖముగ నిలువఁబడి—

“సాధు భవానాస్తామర్చయిష్యామో భవన్తమ్”॥

ఈ వాక్యము నుచ్చరింప వలయును, దానికి వరుడు—

“ఓం అర్చయ. పార. కాం. ౧. కం. ౩.

* వివాహమునకు విచ్చేసిన స్త్రీ పురుషులు వరాగ్రస్థులును, ధ్యానావస్థితులును నై యీ త్రికర్మానుష్ఠానమునగ, ఈశ్వర చింతనము చేయఁదగును.

ఇట్లు ప్రత్యుత్తర మొసంగవలయును. ఇంక వరునికై పెట్టియుంచిన మంచి యాసనమును, వధూ, కార్యకర్త చేతం బట్టుకొని వరుని యెదుట నిలువంబడి—

"ఓం విష్టరో విష్టరో విష్టరః ప్రతిగృహ్యతామ్".

ఇది యుత్తమమైన ఆసనము, దీని తాము గ్రహింపుడు. వరుడప్పుడు—

"ఓం ప్రతిగృహ్ణామి పార. కాం. ౧. కం. ౩."

ఈ వాక్యము నుచ్చరించి వధూ చేతినుండి యాసనము గైకొని, సభామండపమున వేసుకొని దానిపై పూర్వాభిముఖముగ గూర్చుండి—

"ఓం వర్ష్మోఽస్మి సమానానాముద్యతామివ సూర్యః। ఇమన్తమభితిష్ఠామి యో మా కశ్చాభిదాసతి. పార. కాం. ౧. కం. ౩."

ఈ మంత్రము నుచ్చరించవలెను. తదనంతరము కార్యకర్త యొక పాత్రలో పూర్తిగ నీళ్లునింపి కన్యచేతికివ్వవలెను. ఇంక కన్య—

"ఓం పాద్యం పాద్యం పాద్యం ప్రతిగృహ్యతామ్"

ఈ వాక్యము నుచ్చరించి, వరుని యెదుటం బెట్టవలెను. వరుడప్పుడు—

"ఓం ప్రతిగృహ్ణామి. పార. కాం. ౧. కం. ౩."

ఈ వాక్యము నుచ్చరించి, కన్యచేతినుండి యుదకముఁ గైకొని పాద * ప్రక్షాలన మొనర్చవలెను. ఆసమయమున—

"ఓం విరాజో దోహోఽసి విరాజో దోహమశీయ మయి పాద్యాయై విరాజో దోహః. పార. కాం. ౧. కం. ౩."

ఈ మంత్రము నుచ్చరింప వలయును. పిదప కార్యకర్త మరల నింకొక మంచి పాత్రలో శుద్ధమైన జలమును నింపి కన్య చేతికివ్వవలెను. తిరిగి కన్య—

"ఓం అర్ఘోఽర్ఘోఽర్ఘః ప్రతిగృహ్యతామ్"

అను నీవాక్యము నుచ్చరించి వరుని చేతి కివ్వఁదగును. వరుడు—

"ఓం ప్రతిగృహ్ణామి. పార. కాం. ౧. కం. ౩."

---

* గృహప్రవేశ ద్వారము పూర్వాభిముఖమై యున్నచో వరుఁడు యుత్తరాభి ముఖుఁడు గాను, వధువుయు కార్యకర్తయు పూర్వాభిముఖులుగాను, నిలుచుకొన నగును. బ్రాహ్మణవర్ణస్థుడైన మొదట కుడిపాదమును పిదప యెడమ పాదమును, ఇతర క్షత్రియాదులయిన మొదట యెడమ పాదమును పిదప కుడిపాదమును కడుగుకొన వలయును.

అను నీవాక్యము నుచ్చరించి కన్యచేతినుండి ఉదకపాత్ర నుఁ దీసికొని ముఖప్రక్షాలన మొనరించవలెను. ముఖము కడుగుకొని యప్పుడే వరుడు—

"ఓం ఆపస్థ యుష్మాభిః సర్వాన్ కామానవాప్నవాని । ఓం సముద్రం వః ప్రహిణోమి స్వాం యోనిమభిగచ్ఛత । అరిష్టా స్మాకం వీరా మా పరాసేచి మత్పయః॥ పార. కాం. ౧, కం. 3."

ఈ మంత్రము నుచ్చరింపవలెను. అనంతరము వేదికకు పశ్చిమమున వేసియున్న యా శుభాసనము మీదనే పూర్వాభిముఖుడై కూర్చుండవలయును. పిదప కార్యకర్త యొక సుందరమైన యుపపాత్రను నీళ్ళతో నింపి, అందు ఉద్ధరిణె నుంచి కన్య చేతికివ్వవలయును. కన్య ఆసమయమున—

"ఓం ఆచమనీయమాచమనీయమాచమనీయం ప్రతిగృహ్యతామ్,"

ఈ వాక్యము నుచ్చరించి, యెదుట నుంచఁదగును. వరుడు—

"ఓం ప్రతిగృహ్ణామి. పార. కాం. ౧, కం. 3."

ఈ వాక్యము నుచ్చరించి కన్యచేతినుండి ఉదకపాత్రనుఁ దీసుకొని, యెదుటఁ బెట్టుకొని కుడిచేతిలో వేళ్ళమూలమునకు రాగలుగు సంతటి జలమునుఁ దీసుకొని వరుడు—

"ఓం ఆమాగన్ యశసా సంసృజ వర్చసా । తం మాకురు ప్రియం

ప్రజానామధిపతిం పశూనామరిష్టం తనూనామ్,

పార కాం. ౧ కం. 3."

ఈ మంత్రము నుచ్చరించి యొక యాచమనము చేయవలయును. ఇటులే రెండవ మూడవ పర్యాయ మీ మంత్రము నుండియే రెండవ మూడవ యాచమనములఁ జేయవలయును. పిమ్మట కార్యకర్త మధుపర్క* పాత్రను కన్యచేతి కివ్వవలయును, కన్య—

"ఓం మధుపర్కో మధుపర్కో మధుపర్కః ప్రతిగృహ్యతామ్"

ఇట్టి విన్నపముఁ వరునితోఁ జేయవలయును, వరుడు—

"ఓం ప్రతిగృహ్ణామి. పార. కాం. ౧. కం. 3."

ఈ వాక్యము నుచ్చరించి కన్యచేతినుండి గైకొని, ఆసమయమున—

ఓం మిత్రస్య త్వా చక్షుషా ప్రతీక్షే. పార. కాం. ౧. కం. 3."

---

* మధుపర్కమనగా—పెరుగునందు ఘృతముఁగాని తేనెఁగాని మిశ్రము చేయఁబడుచున్నది; దాని పరిమాణము ౧౨ తులముల పెరుగులో ౪ తులముల నెయ్యినిఁగాని తేనెనుగాని కలుపవలయును. ఇక నీ మధుపర్కమును కంచుపాత్రయందుఁ జేయించుట యుచితము.

ఈ మంత్రస్థ వాక్యము నుచ్చరించి మధుపర్కమును కంటఁ జూచి——

“ఓం దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం ప్రతిగృహ్ణామి. య. అ. ౧. మం. ౧౦.”

ఈ మంత్రము నుచ్చరించి మధుపర్కపాత్రను ఎడమ చేతఁ దీసుకొని——

ఓం భూర్భువః స్వః । మధు వాతా ఋతాయతే మధు క్షరన్తి సింధవః । మాధ్వీర్నః సన్త్వోషధీః ॥౧॥

ఓం భూర్భువః స్వః। మధు నక్త ముతోషసో మధుమత్పార్థివం రజః । మధు ద్యౌరస్తు నః పితా ॥౨॥

ఓం భూర్భువః స్వః మధుమాన్నో వనస్పతిర్మధుమాఀ అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవన్తు నః. ఋ. మం. ౧. (య. ౧౩. ౨౭-౨౯.) ॥౩॥

ఈ మూడు మంత్రముల పఠించి మధుపర్కమువైపు అవలోకనముచేసి——

ఓం నమః శ్యావాస్యాయాన్నశనే యత్త ఆవిద్ధం తత్తే నిష్కృన్తామి॥

పార. కాం. ౧. కం. ౩. సూ. ౯.

ఈ మంత్రమునఁ జదివి కుడిచేతి అనామికాంగుష్ఠములతో మధుపర్కమును మూడుసార్లు కలిపి, వరుడా మధుపర్కములో నుండి——

అను నీ వాక్యపూర్వకముగ వానిఁ గ్రహింపఁదగును. ఇట్లు మధుపర్క విధిని సక్రమముగ ముగించి, వధువును కార్యకర్తయు వరుని సభామండపస్థానము*నుండి యింటి లోపలికిఁ దోడ్కొని పోయి, శుభాసనముమీద పూర్వాభిముఖముగఁ గూర్చుండఁబెట్టి, వరుని యెదుట వధువును పశ్చిమాభిముఖముగఁ గూర్చుండఁబెట్టవలయును. ఇఁక కార్యకర్త ఉత్తరాభిముఖుఁడై కూర్చుండి—

ఓం అముక‡ గోత్రోత్పన్నామిమామముక§ నామ్నీమలంకృతాం కన్యాం ప్రతిగృహ్ణాతు భవాన్.

ఈ ప్రకారముగాఁ జెప్పి వరుని చేతిని వెలికిఁ జేసి యతని చేతి మీఁద వధువుయొక్క కుడిచేతిని వెలికిఁ జేసి, యుంచఁ దగును. ఇకఁ నతఁడు—

"ఓం ప్రతిగృహ్ణామి."

---

* సభామండపము స్థాపనము చేయకున్నచో నేయింట మధుపర్కము జరిగినదో, దానికి రెండవ గృహమునకు వధువుఁ దోడ్కొని పోవలయును.

‡ "అముక" అను పదస్థానమందు వధువు పుట్టిన గోత్ర కుల నామముల నుచ్చరించఁ దగును.

§ "అముక నామ్నీం" అనుచోట స్త్రీలింగ ద్వితీయైక వచన యుక్తముగ వధూనామము నుచ్చరించఁ దగును.

ఇట్లు వచించి—

ఓం జరాం గచ్ఛ పరిధత్స్వ వాసో భవా కృష్టీనామభిశస్తిపావా। శతంచ జీవ శరదః సువర్చా రయిం చ పుత్రాననుసంవ్యయస్వా యుష్మతీదం పరిధత్స్వ వాసః॥ పార. కాం. ౧. కం. ౪.

ఈ మంత్రము నుచ్చరించి వధువునకు యుత్తమ వస్త్రముల నివ్వవలెను, పిదప—

ఓం యా అకృన్తన్నవయన్ యా అతన్వత యాశ్చ దేవీస్తన్తూనభితో తతన్థ। తాస్త్వా దేవీర్జరసే సంవ్యయస్వాయుష్మతీదం పరిధత్స్వ వాసః॥ పార. కాం. ౧. కం. ౪.

ఈ మంత్రము నుచ్చరించి వధువునకు వరుడు యుప వస్త్రము నివ్వవలెను. ఆమె ఆ యుపవస్త్రమును యజ్ఞోపవీతము వలె ధరించుకొనఁదగును.

ఓం పరిధాస్యై యశోధాస్యై దీర్ఘాయుత్వాయ జరదష్టిరస్మి। శతంచ జీవామి శరదః పురూచీ రాయస్పోషమభిసంవ్యయిష్యే॥

పార. కాం. ౨. కం. ౬.

అను నీ మంత్రమును జదివి వరుఁడగు తాను అధోవస్త్రమును ధరించుకొనఁ దగును. అట్లే—

ఓం యశసా మా ద్యావాపృథివీ యశసేన్ద్రాబృహస్పతీ। యశో భగశ్చ మా విన్దద్యశో మా ప్రతిపద్యతామ్.

పార. కాం. ౨. కం. ౬.

ఈ మంత్రము నుచ్చరించి యుపవస్త్రమును ధరించుకొన వలయును. ఇట్లు వధువు వస్త్ర పరిధాన మొనర్చి సంసిద్ధురాలగు నంతవరకు, కార్యకర్తకాని, అన్యుడెవడైనఁగాని, యజ్ఞమండపము లోనికి వెళ్ళి కుండమునకు సమీపస్థుడై ౨౭ వపుటయందు వ్రాయఁబడినట్లు సమిధలతోఁగాని, కర్పూరముతోఁగాని ఘృతముతోఁగాని కుండ మందలి యగ్నిని ప్రదీప్తపఱచఁదగును. ఇఁక నాహుతులకై సుగంధపదార్థములు వేయఁబడినట్టి ఘృతమును పాత్రలోఁదీసి, కుండమందలి యగ్నిపై కాచి, కంచుపాత్రియం దుంచఁదగును. అట్లే స్రువా మున్నగు హోమపాత్రలను శుద్ధోదకపాత్రలు మొదలుగాఁగల సామగ్రిలను, యజ్ఞకుండ సమీపమునఁజేర్చి పెట్టవలయును. వరపక్షపు పురుషుఁడొకడు మంచి వస్త్రములనుఁ దొడిగి, నిర్మలోదకముతో నిండియున్నట్టి కలశమును చేకొని, యజ్ఞకుండము చుట్టుఁ దిరిగి, యజ్ఞకుండమునకు దక్షిణభాగమందు భూమి మీదఁదన కెదురుగ నా కలశమునుఁ బెట్టియుంచి, వివాహకార్యము పూర్ణమగునంత వరకు, యుత్తరాభిముఖుడై కూర్చుండి యుండదగును. అట్లే వరపక్షపు మరొక పురుషుడు దుడ్డుకఱ్ఱ (దండము) నొకదాని చేతబట్టుకొని కుండమునకు దక్షిణమందు, కార్యము సమాప్తమగునంతవరకు యుత్తరాభిముఖుడై కూర్చుండి యుండఁదగును. ఇవ్విధముగానే సహోదరుడైన వధువు తమ్ముడు కాని, సహోదరుడు లేకపోయిన పిన్నతండ్రి కుమారుడు కాని, మేనమామ కొడుకు కాని, పినతల్లి కొడుకు కాని, బియ్యము లేక జొన్న పేలాలు వీనితో యెండిన శమీపత్రములను కలిపి, ఇట్టి శమీపత్రయుక్తమైన పేలములు నాలుగు దోసిళ్లు యొక మంచి చేటయందుంచి, ఆ

చేటను దీసుకొని, యజ్ఞకుండమునకు పశ్చిమమున, పూర్వాభిముఖుడై కూర్చుండి యుండవలయును. తదనంతరము కార్యకర్త యొక మంచి చొకమైన గాతిని, అట్లే వధూవరులను కుండ సమీపమున గూర్చుండబెట్టుటకు మొదట సిద్ధము చేసియుంచిన రెండు మంచి కుశాసనములను గాని, యజ్ఞీయ తృణాసనముల నుఁ గాని, యజ్ఞీయ వృక్షపు పట్టతోఁ జేయఁబడిన నాసనములనుఁ గాని, యటఁ బెట్టించ వలయును. పిదప వస్త్రధారణముచేసి యున్నట్టి కన్యకను, కార్యకర్త వరుని సమ్ముఖమునకుఁ దేవల యును. అప్పుడు వధూవరులు—

ఓం సమఞ్జన్తు విశ్వే దేవాః సమాపో హృదయాని నౌ । సంమాతరిశ్వా
సంధాతా సముదేష్ట్రీ దధాతు నౌ* ॥౧॥

ఋ. మం. ౧౦ సూ. ౮౫. ౪౭.

---

* వధూవరులు చెప్పుకొనవలసిన దేమన— (విశ్వేదేవాః) ఈ యజ్ఞశాలయందు గూర్చుండియున్న విద్వాంసులారా! మీరు, మా ఉభయులను, (సమఞ్జన్తు) తమ యిష్టానుసారముగ గృహాశ్రమమున కలిసి యుండుట కొకరి నొకరు స్వీకరించుచున్నారని నిశ్చయముగ నెరుఁగ దగును. ఇఁక (నౌ) మా యిరువురి (హృదయాని) హృదయములు (ఆపః) జలమువలె (సమ్) శాంతముగను ఒక్కటిగ కలిసియు నుండగలవు. ఎట్లు (మాతరిశ్వా) ప్రాణవాయువు మాకు ప్రియమై యున్నదో యటులే (సమ్) మేమిరువుర మొకరితో నొకరము ప్రసన్నులమై

ఈ మంత్రము నుచ్చరించఁదగును. అనంతరము వరుఁడు తనకు దక్షిణితో వధువుయొక్క కుడిచేతినిఁ బట్టుకొని—

ఓం యదైషి మనసా దూరం దిశోఽనుపవమానో వా। హిరణ్యపర్ణో వైకర్ణః స త్వా మన్మనసాం కరోతు అసౌ ||౨||

పార. కాం. ౧. కం. ౪.

యుందుము. ఎట్లు (ధాతా) ధారణకర్తయగు పరమాత్మ డందరియందు (సమ్) కలిసియుండి, సమస్త జగత్తును ధరించుచున్నాడో యటులే మేమిరువుర మొకరి నొకరము ధరింతుము. ఎట్లు (సముదేష్ట్రీ) ఉపదేశము చేయువాడు, శ్రోతలఁ బ్రేమించుచున్నాడో, యటులే (నౌ) మా యిరువురి యాత్మలు పరస్పరము దృఢమైన ప్రేమను (దధాతు) ధరించుగాక.

శ్రీ "అసౌ" అను పదస్థానమున, కన్యయొక్క నామము నుచ్చరించవలెను. ఓ వరాననా! (యన్మనసా) నీవు నీయిష్టము తోడనే, నన్ను ఎట్లు (పవమానః) పవిత్రమైన వాయువు (వా) అథవా (హిరణ్యపర్ణో, వైకర్ణః) తేజోమయమగు జలాదులను కిరణముల ద్వారా గ్రహించు సూర్యుడు (దూరమ్) దూరస్థ పదార్థములను (దిశోను) దిక్కులను బొందుచున్నాడో, యటులే నీవు ప్రేమ పూర్వకముగ నన్ను బొందు చున్నావు. (త్వా) అట్టి నిన్ను (సః) ఆపరమేశ్వరుఁడు (మన్మనసామ్) నామనస్సున కనుకూలముగ (కరోతు) చేయుగాక. అట్లే ఓ వీర! స్వమనఃపూర్వ

ఈ మంత్రము నుచ్చరించి యామెను చేకొని, యింటి వెలుపల మండపస్థానమందలి కుండముదగ్గర వధూవరు లిరువురు చేతులు పట్టుకొని నిలువఁబడి—

ఓం భూర్భువఃస్వః । అఘోరచక్షురపతిఘ్న్యేధి శివా పశుభ్యః సుమనాః సువర్చాః । వీరసూర్దేవృకామా స్యోనా శన్నో భవ ద్విపదే శం చతుష్పదే* ॥3॥

కముగ నన్ను (ఏహి) బొందుచున్న నిన్నా జగదీశ్వరుఁడు సదా నామనస్సున కనుకూలముగ నుంచుగాత.

* ఓ వరాననే! (అపతిఘ్ని) పతితో విరోధము పెట్టుకొనని దానవగు నీవు ఎవనికి (ఓమ్) రక్షించువాఁడు (భూః) ప్రాణదాత (భువః) సర్వదుఃఖముల దూరపరచువాడు (స్వః) సుఖస్వరూపుఁడు అక్లే సర్వసుఖములఁ బొందఁజేయువాడు మున్నగు నామములు కలవో యట్టి పరమేశ్వరుని కృపచేతను తమ ఉత్తమమైన పురుషార్థముచేతను (అఘోరచక్షుః) ప్రియదృష్టివి (ఏధి) కమ్ము (శివా) మంగళకారివి (పశుభ్యః) సకల పశువులకు సుఖము కలుగజేయుదానవు (సుమనాః) పవిత్రాంతఃకరణయుక్తమై ప్రసన్న చిత్తము కలదానవు (సువర్చాః) సుందరమైన శుభ గుణ-కర్మస్వభావములు కలిగి విద్యచేఁ బ్రకాశితమైన (వీరసూః) మంచి వీరపురుషుల నుత్పన్నముఁజేయుదానవు (దేవృకామా) దేవరుని కోరుచు, అనగా (ఆపత్కాలమందు) నియోగేచ్ఛయుఁ గలదానవు నగు నీవు (స్యోనా) సుఖములతో యుక్తమై (నః)

ఓం హూష్మవః స్వ్యః । సానః పూషా శివతమామైరయసా న ఊరూ ఉశతి విహర । యస్యాముశన్తః ప్రహరామ శేఫం యస్యాము కామా బహవో నివిష్ట్యై ఋ. మం. ౧౦ సూ. ౮౫. ॥౪॥

ఈ నాలుగు మంత్రములను నుచ్చరించి, వధూవరు లిరువురు యజ్ఞకుండము చుట్టు ప్రదక్షిణము చేసి, కుండమునకు పశ్చిమముగ, మొదట వేయఁబడియున్నట్టి, యాసనములపై పూర్వాభిముఖులై "వరుని దక్షిణ భాగమున వధువు, వధూ వామభాగమున వరుడు" కూర్చుండి, వధూః-

ఓం ప్రేమే పతియానః పన్థాః కల్పతాంగ్ శివా అరిష్టా పతి లోకం గమేయమ్. మం. బ్రా. ౧. ౧. ౮.

ఈ మంత్రము నుచ్చరించవలెను. అనంతరము ౭౨ వ పుటలో వ్రాయఁబడినట్లు, యజ్ఞకుండము దగ్గర దక్షిణభాగమం దుత్తరాభిముఖముగఁ బురోహితుని కూర్చుండఁ బెట్టఁవలయును. పిదప ౨౮ వ పుటలో వ్రాయనైన

ఓం అమృతోపస్తరణమసి స్వాహా।

మాతో సంబంధముగల(ద్విపదే) మనుష్యాదులకు (శమ్)సుఖము గలుగఁజేయు దానవు (భవ) సదాకమ్ముర, ఇఁక (చతుష్పదే) ఆవు మున్నగు పశువులకుఁ గూడ (శమ్) సుఖముకలుగఁజేయు దానవు కమ్ము. అట్లే నీపతినగు నేను కూడ వర్తింతునుగాక.

ఇత్యాది మూడు మంత్రములం దొక్కొక్క మంత్రముతో నొక్కొకటి అనగా మూడు ఆచమనములను వధూవరులును, పురోహితుడును, కార్యకర్తయు జేసి, హస్తశుద్ధి, ముఖప్రక్షాలనము యొక్క మంచి పాత్రయందు జేసి దూరముగా బెట్టించవలెను. ఇక చేతులు ముఖము తుడుచుకొని ౨౩వ పుటలో వ్రాయబడినట్లు యజ్ఞకుండమున "ఓం భూర్భువస్స్వర్ద్యౌరివ" అను మంత్రముతో నగ్న్యాధానమును ౨౩-౨౪వ పుటలో వ్రాయబడిన "ఓం అయన్త ఇధ్మ—" మున్నగు మంత్రములతో సమిదాధానము చేసి ౨౪-౨౫వ పుటలో వ్రాయబడిన "ఓం అదితేऽనుమన్యస్వ—" ఇత్యాది మూడు మంత్రములతో గుండమునకు మూడు వైపులను "ఓం దేవ సవితః ప్రసువ—" అను మంత్రముతో గుండమునకు నలువైపులను, కుడిచేతి యంజలితో శుద్ధోదకమును చిలకరించి, గుండమున వేయబడిన సమిధలు ప్రదీప్తమైనట్లు, వధూవరులను, పురోహితుడును, కార్యకర్తయు ౨౫వ పుటలో వ్రాయబడిన ఆఘారావాజ్యభాగాహుతులనబడు నాల్గు ఘృతాహుతుల నివ్వవలయును. పిదప ౩౧వ పుటలో వ్రాయబడిన నాల్గు వ్యాహృత్యాహుతులను, ౩౩-౩౪వ పుటయందు వ్రాయబడిన అష్టాజ్యాహుతులను, అనగా నివన్నియుగలసి పదునారు ఆజ్యాహుతుల నొసగి, ప్రధానహోమము నారంభించవలెను. ప్రధానహోమము మొదలుపెట్టునపుడు, వధువు తన కుడిచేతితో వరుని కుడిభుజమును తాకి ౩౫వ పుటయందు వ్రాయబడిన "ఓం భూర్భువస్స్వః అగ్న ఆయూంషి—" ఇత్యాది నాల్గుమంత్రములతో నాల్గు అనగా క్రమముగ నొక్కొక్క మంత్రముతో నొక్కొక్క యాజ్యా

హుతి యొనర్చ వలయును. ఇక—

ఓం భూర్భువః స్వః। త్వమర్యమా భవసి యత్కనీనాం నామ స్వధావన్గుహ్యం బిభర్షి। అఞ్జన్తి మిత్రం సుధితం న గోభిర్యద్దమ్పతీ సమనసా కృణోషి స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్న మమ॥

ఋ. మం. ౫. సూ. ౩. మం. ౨.

ఈ మంత్రము నుచ్చరించి ౫వ ఆజ్యాహుతి యొసర్చం దగును, పిదప-

ఓం ఋతాషాడ్ ఋతధామాగ్నిర్గన్ధర్వః। స న ఇదం బ్రహ్మక్షత్రం పాతు తస్మై స్వాహా వాట్। ఇదమృతాసాహే ఋతధామ్నే అగ్నయే గంధర్వాయ-ఇదన్న మమ ॥౧॥

ఓం ఋతాషాడృతధామాగ్ని ర్గన్ధర్వస్తస్యౌషధయోఽప్సరసో ముదో నామ। తాభ్యః స్వాహా। ఇదమోషధిభ్యోఽప్సరోభ్యో ముద్భ్యః ఇదన్న మమ ॥౨॥

ఓం సంగ్హితో విశ్వసామా సూర్యో గన్ధర్వః। స న ఇదం బ్రహ్మక్షత్రం పాతు తస్మై స్వాహా వాట్। ఇదం సంహితాయ విశ్వసామ్నే సూర్యాయ గన్ధర్వాయ ఇదన్న మమ ॥౩॥

ఓం సంగ్హితో విశ్వసామా సూర్యో గంధర్వస్తస్య మరీచయోఽప్సరస ఆయువో నామ తాభ్యస్స్వాహా। ఇదం మరీచిభ్యోఽప్సరోభ్య ఆయుభ్యః-ఇదన్న మమ ॥౪॥

ఓం సుషుమ్నః సూర్యరశ్మిశ్చన్ద్రమా గంధర్వః । స న ఇదం బ్రహ్మ
క్షత్రం పాతు తస్మై స్వాహా వాట్ । ఇదం సుషుమ్నాయ సూర్య
రశ్మయే చన్ద్రమసే గంధర్వాయ ఇదన్న మమ ॥౫॥

ఓం సుషుమ్నః సూర్యరశ్మిశ్చన్ద్రమా గంధర్వస్తస్య నక్షత్రాణ్యప్సరసో
భేకురయో నామ తాభ్యః స్వాహా। ఇదం నక్షత్రేభ్యోఽప్సరోభ్యో
భేకురిభ్యః- ఇదన్న మమ ॥౬॥

ఓం ఇషిరో విశ్వవ్యచా వాతో గన్ధర్వః । స న ఇదం బ్రహ్మక్షత్రం
పాతు తస్మై స్వాహా వాట్ । ఇదమిషిరాయ విశ్వవ్యచసే వాతాయ
గన్ధర్వాయ_ఇదన్న మమ ॥౭॥

ఓం ఇషిరో విశ్వవ్యచా వాతో గన్ధర్వస్తస్యాపో అప్సరస ఊర్జో
నామ । తాభ్యః స్వాహా । ఇదమద్భ్యోఽప్సరోభ్య ఊర్గ్భ్యః_ఇదన్న
మమ ॥౮॥

ఓం భుజ్యుః సుపర్ణో యజ్ఞో గన్ధర్వః । స న ఇదం బ్రహ్మక్షత్రం పాతు
తస్మై స్వాహా వాట్ । ఇదం భుజ్యవే సుపర్ణాయ యజ్ఞాయ, గన్ధ
ర్వాయ, ఇదన్న మమ ॥౯॥

ఓం భుజ్యుః సుపర్ణో యజ్ఞో గన్ధర్వస్తస్య దక్షిణా అప్సరసస్తావా
నామ । తాభ్యః స్వాహా । ఇదం దక్షిణాభ్యో అప్సరోభ్యః స్తావా
భ్యః–ఇదన్న మమ ॥౧౦॥

ఓం ప్రజాపతిర్విశ్వ కర్మా మనో గన్ధర్వః । స న ఇదం బ్రహ్మక్షత్రం
పాతు తస్మై స్వాహా వాట్ । ఇదం ప్రజాపతయే విశ్వకర్మణే
మనసే గన్ధర్వాయ_ఇదన్న మమ ॥౧౧॥

ఓం ప్రజాపతిర్విశ్వకర్మా మనో గన్ధర్వస్తస్య ఋక్సామాన్యప్సరస ఏష్టయో నామ తాభ్యః స్వాహా। ఇదమృక్సామేభ్యోఽప్సరోభ్య ఏష్టిభ్యః-ఇదన్న మమ ॥౧౨

పార. కాం. ౧ కం. ౫. (యు. ౧౮. ౩౮-౪౩.)

ఈ ౧౨ పండ్రెండు మంత్రములతో ౧౨ [రాష్ట్రభృత] ఆజ్యాహుతులొసఁగదగును. పిదప "జయాహోమము" నొనర్చవలయు.

ఓం చిత్తం చ స్వాహా। ఇదం చిత్తాయ, ఇదన్న మమ ॥౧॥

ఓం చిత్తిశ్చ స్వాహా। ఇదం చిత్త్యై. ఇదన్న మమ ॥౨॥

ఓం ఆకూతం చ స్వాహా। ఇదమాకూతాయ, ఇదన్న మమ ॥౩॥

ఓం ఆకూతిశ్చ స్వాహా। ఇదమాకూత్యై, ఇదన్న మమ ॥౪॥

ఓం విజ్ఞాతం చ స్వాహా। ఇదం విజ్ఞాతాయ, ఇదన్న మమ ॥౫॥

ఓం విజ్ఞాతిశ్చ స్వాహా। ఇదం విజ్ఞాత్యై. ఇదన్న మమ ॥౬॥

ఓం మనశ్చ స్వాహా। ఇదం మనసే, ఇదన్న మమ ॥౭॥

ఓం శక్వరీశ్చ స్వాహా। ఇదం శక్వరీభ్యః, ఇదన్న మమ ॥౮॥

ఓం దర్శశ్చ స్వాహా। ఇదం దర్శాయ. ఇదన్న మమ ॥౯॥

ఓం పౌర్ణమాసం చ స్వాహా। ఇదం పౌర్ణమాసాయ, ఇదన్న మమ ॥౧౦॥

ఓం బృహచ్చ స్వాహా। ఇదం బృహతే, ఇదన్న మమ ॥౧౧॥

ఓం రథన్తరఞ్చ స్వాహా । ఇదం రథన్తరాయ, ఇదన్న మమ ॥౧౨॥

ఓం ప్రజాపతిర్జయానిన్ద్రాయ వృష్ణే ప్రాయచ్ఛదుగ్రః పృతనా జయేషు తస్మై విశః సమనమన్త సర్వాః స ఉగ్రః స ఇహవ్యో బభూవ స్వాహా । ఇదం ప్రజాపతయే జయానిన్ద్రాయ, ఇదన్న మమ పార. కాం. ౧. కం. ౫. ॥౧౩

ఈ యొక్కొక మంత్రముతో నొక్కొకటిగ జయాహోమమునుగురించిన ౧౩ పదమూడాజ్యాహుతులొనర్చవలయును, అనంతరమభ్యాతనహోమ మొనరించఁదగును. ఇవి వానిఁగురించిన మంత్రములు—

ఓం అగ్నిర్భూతానామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదమగ్నయే భూతానామధి పతయే, ఇదన్న మమ ॥౧॥

ఓం ఇన్ద్రోజ్యేష్ఠానామధిపతిః సమావత్వస్మిన్ బ్రహ్మణస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదమిన్ద్రాయ జ్యేష్ఠానామధిపతయే, ఇదన్న మమ ॥౨॥

ఓం యమః పృథివ్యాఽధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా। ఇదం యమాయ పృథివ్యా అధిపతయే, ఇదన్న మమ ॥ 3 ॥

ఓం వాయురన్తరిక్షస్యాధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽ స్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా। ఇదంవాయవే, అన్తరిక్షస్యాధిపతయే, ఇదన్న మమ ॥౪॥

ఓం సూర్యో దివోఽధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽ స్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం సూర్యాయ దివోఽ ధిపతయే, ఇదన్న మమ ॥౫॥

ఓం చంద్రమా నక్షత్రాణామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధా యామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం చంద్రమసే నక్షత్రాణామధిపతయే, ఇదన్న మమ ॥౬॥

ఓం బృహస్పతిర్బృహ్మణోఽ ధిపతిః సమావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా। ఇదం బృహస్పతయే బ్రహ్మణోఽ ధిపతయే, ఇదన్న మమ ॥౭॥

ఓం మిత్రః సత్యానామధిపతిః సమావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం మిత్రాయ సత్యానామధిపతయే, ఇదన్న మమ ॥౮॥

ఓం వరుణోఽ పామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం

దేవహూత్యాగ్ం స్వాహా॥ ఇదం వరుణాయాపామధిపతయే,
ఇదన్న మమ ॥౯॥

ఓం సముద్రః స్రోత్యానామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్
క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్యస్యాం
దేవహూత్యాగ్ం స్వాహా॥ ఇదం సముద్రాయ స్రోత్యానామధి
పతయే, ఇదన్న మమ ॥౧౦॥

ఓం అన్నగ్ం సామ్రాజ్యానామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్య
స్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్య
స్యాం దేవహూత్యాగ్ం స్వాహా॥ ఇదమన్నాయ సామ్రాజ్య
నామాధిపతయే, ఇదన్న మమ ॥౧౧॥

ఓం సోమ ఓషధీనామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్
క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్యస్యాం
దేవహూత్యాగ్ం స్వాహా॥ ఇదం సోమాయ ఓషధీనామధిపతయే,
ఇదన్న మమ ॥౧౨॥

ఓం సవితా ప్రసవానామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్
క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్యస్యాం
దేవహూత్యాగ్ం స్వాహా॥ ఇదం సవిత్రే ప్రసవానామధిపతయే,
ఇదన్న మమ ॥౧౩॥

ఓం రుద్రః పశూనామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్
క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్యస్యాం

దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం [illegible] ఇదన్న మమ ॥౧౪॥

ఓం త్వష్టా రూపాణామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం త్వష్ట్రే రూపాణామధిపతయే ఇదన్న మమ ॥౧౫॥

ఓం విష్ణుః పర్వతానామధిపతిః స మావత్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం విష్ణవే పర్వతానామధిపతయే ఇదన్న మమ ॥౧౬॥

ఓం మరుతో గణానామధిపతయస్తే మావన్త్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం మరుద్భ్యో గణానామధిపతిభ్యః ఇదన్న మమ ॥౧౭॥

ఓం పితరః పితామహాః పరేఽవరే తతాస్తతామహాః ఇహ మావన్త్వస్మిన్ బ్రహ్మణ్యస్మిన్ క్షత్రేఽస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మణ్యస్యాం దేవహూత్యాంగ్ స్వాహా॥ ఇదం పితృభ్యః పితామహేభ్యః పరేభ్యోఽవరేభ్యస్తతేభ్యస్తతామహేభ్యః ఇదన్న మమ॥ ॥౧౮॥

[illegible]

ఈ ప్రకారముగా "అభ్యాతాన" [illegible] ౧౮ పదునెనిమిది ఆజ్యాహుతులు [illegible] —

ఓం అగ్నిరైతు ప్రథమో దేవతానాంగ్ సోఽస్యై ప్రజాం ముంచతు మృత్యుపాశాత్ । తదయంగ్ రాజా వరుణోఽను మన్యతాం యథేయంగ్ స్త్రీ పౌత్రమఘన్న రోదాత్ స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్న మమ ॥౧॥

ఓం ఇమామగ్నిస్త్రాయతాం గార్హపత్యః ప్రజామస్యై నయతు దీర్ఘమాయుః । అశూన్యోపస్థా జీవతామస్తు మాతా పౌత్రమానన్దమభివిబుధ్యతామియంగ్ స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్న మమ ॥౨॥

మం. బ్రా. ౧. ౧౨.

ఓం స్వస్తినోఽగ్నే దివా పృథివ్యా విశ్వాని ధేహ్యయథా యజత్ర । యదస్యాం మయి దివి జాతం ప్రశస్తం తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రంగ్ స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్న మమ ॥౩॥

ఓం సుగన్ను పన్థాం ప్రదిశన్న ఏహి జ్యోతిష్మద్ధ్యేహ్యజరన్న ఆయుః । అపైతు మృత్యురమృతం న ఆగాద్వైవస్వతో నో అభయం కృణోతు స్వాహా॥ ఇదం వైవస్వతాయ-ఇదన్న మమ ॥౪॥

ఓం పరం మృత్యో అనుపరేహి పన్థాం యస్తే స్వ ఇతరో దేవయానాత్ । చక్షుష్మతే శృణ్వతే బ్రవీమి మా నః ప్రజాంగ్ రీరిషో మోత వీరాన్త్స్వాహా॥ ఇదం మృత్యవే-ఇదన్న మమ ॥౫॥

పార. కాం. ౧. క౦. ౫.

ఓం ద్యౌస్తే పృష్ఠంగ్ రక్షతు వాయురూరూ అశ్వినౌ చ । స్తనంధయస్తే పుత్రాన్త్సవితాభిరక్షత్వావాససః పరిధానాద్ బృహస్పతిర్విశ్వే

దేవా అభిరక్షన్తు పశ్చాత్స్వాహా॥ ఇదం విశ్వేభ్యో దేవేభ్యః-ఇదన్న మమ ||౬||

ఓం మా తే గృహేషు నిశి ఘోష ఉత్థాదన్యత్ర త్వద్రుదత్యః సంవిశన్తు। మా త్వంగ్ దదత్యుర ఆవధిష్ఠా జీవపత్నీ పతిలోకే విరాజ పశ్యన్తీ ప్రజాంగ్ సుమనస్య మానాంగ్ స్వాహా॥ ఇద మగ్నయే-ఇదన్న మమ ||౭||

ఓం అప్రజస్య పౌత్రమర్త్యం పాప్మానముత వా అఘమ్। శీర్ష్ణః స్రజమివోన్ముచ్య ద్విషద్భ్యః ప్రతిముఞ్చామి పాశంగ్ స్వాహా॥ ఇద మగ్నయే-ఇదన్న మమ మం. బ్రా. ౧. ౧. ౧-౩. ||౮||

ఈ యొక్కొక మంత్రముతో నొక్కొకటిగ నెనిమిది ఆజ్యాహుతులొసర్చఁదగును. తదనంతరము ౩౧ వ పుటలో వ్రాయఁబడినట్లు—

"ఓం భూరగ్నయే స్వాహా"॥

ఇత్యాది నాల్గుమంత్రములతో నాల్గు ఆజ్యాహుతు లివ్వవలెను. ఇట్లు హోమ మొనర్చి వరుడు ఆసనమునుండి లేచి, ప్రాగ్భిముఖముగఁ గూర్చుండియున్న వధూసమ్ముఖమున, పశ్చిమాభిముఖముగఁ నిలువఁబడి, తన వామహస్తముచేత, వధువు కుడిచేతిని వెలికిఁ జేసి పైకి లేపవలయును. ఇఁక తన కుడి చేతితో, పైకి లేపఁబడిన వధువుయొక్క దక్షిణహస్తాంజలిని అంగుష్ఠసహితముగ వెలికిల గ్రహించి వరుడు—

ఓం గృభ్ణామి తే సౌభగత్వాయ హస్తం మయా పత్యా జరదష్టిర్యథాసః। భగో అర్యమా సవితా పురన్ధిర్మహ్యం త్వాదుర్గార్హపత్యాయ దేవాః॥* ఋ మం. ౧౦. సూ. ౮౫. మం. ౩౬॥ ॥౧॥

---

* ఓ వరాననే! నేను (సౌభగత్వాయ) ఐశ్వర్యము, సుసంతానము మొదలుగాగల సౌభాగ్యాభివృద్ధికొఱకు (తే) నీ యొక్క (హస్తమ్) చేతిని (గృభ్ణామి) గ్రహించుచున్నాను. నీవు (మయా) (పత్యా) పతినగు నాతోడ (జరదష్టిః) జరావస్థను బొందిన సుఖపూర్వకముగ (అసః) నుండుము. అర్థ- ఓ వీర! నేను సౌభాగ్యవృద్ధికొఱకు, నీ హస్తమును గ్రహించుచున్నాను నీవు, పత్నినగు నాతో, వృద్ధావస్థ పర్యంతము ప్రసన్నముగను, అనుకూలముగను నుండుము. మీకు నేనును, నాకు మీరును, నేటినుండి పతి పత్నీ భావము చేసి, ప్రాప్తమై యున్నారము. (భగః) సకలైశ్వర్యయుక్తుడును (అర్యమా) న్యాయకారియు (సవితా) సకల జగదుత్పాదకుడును (పురన్ధిః) అనేక విధములగు జగత్తుల ధరించు వాడు నగు పరమాత్ముడు, అర్థ (దేవాః) ఈ సభామండపమున కూర్చుండి యున్న విద్వాంసు లందరు (గార్హపత్యాయ) గృహాశ్రమ కర్మానుష్ఠానముకై (త్వా) నిన్ను (మహ్యమ్) నాకు (అదుః) ఇచ్చుచున్నారు- నేటినుండి నేను, నీచేతను, నీవు నాచేతను, అమ్ముబడి యున్నారము. ఎన్నడును మొకరితో నొకరము అప్రియముగ నాచరించకుందుము.

ఓం భగస్తే హస్తమగ్రభీత్ సవితా హస్తమగ్రభీమ్ । పత్నీ త్వమసి ధర్మణాహాం గృహపతిస్తవ§ ॥౨॥

మమేయమస్తు పోష్యామహ్యాం త్వాదాద్ బృహస్పతిః।మయాపత్యా ప్రజావతి శంజీవ శరదః శతమ్‡ ॥3॥

---

§ ఓ ప్రియే! (భగః) ఐశ్వర్యయుక్తమైన నేను, (తే) నీయొక్క (హస్తమ్) చేతిని (అగ్రభిత్) గ్రహించు చున్నాను. అట్లే (సవితా) ధర్మయుక్తమైన మార్గమున ప్రేరేపించు నేను నీ (హస్తమ్) చేతిని (అగ్రభీత్) గ్రహించి యున్నాను (త్వమ్) నీవు (ధర్మణా) ధర్మముచేత నా "పత్నీ" భార్యవై (అసి) యున్నావు. (అహమ్) నేను ధర్మముచేత (తవ) నీయొక్క (గృహపతిః) గృహపతిని. మన మిరువురము కలిసి గృహకార్యము లను సిద్ధించుకొను చుందుము. ఇరువుర కప్రియాచరణమగు వ్యభిచారమెన్నడును జేయకుందుము. దానిజేసి గృహకార్యము లన్నిటి సిద్ధియు, ఉత్తమసంతానమును, కలిగి ఐశ్వర్యమును సుఖమును సదా వృద్ధినొందుగాక.

‡ ఓ అనఘే! (బృహస్పతిః) సకల జగత్పాలకుఁడగు పరమాత్మకు (త్వా) నిన్ను (మహ్యామ్) నాకు (అదాత్) ఇచ్చి యున్నాడు (ఇయమ్) ఈ నీవే సంపూర్ణజగత్తునందు నాచే (పోష్యా) పోషింపబడుటకు యోగ్యమైన పత్నివి (అస్తు) అగుదువు గాక. ఓ ప్రజావతీ! నీవు (మయా, పత్యా) పతినగు నాతో (శతమ్) నూరు (శరదః) శరదృతువులనగా నూ రేండ్లవరకు

త్వష్టా వాసో వ్యదధాచ్ఛుభే కం బృహస్పతేః ప్రశిషా కవీనామ్।
తేనేమాం నారీం సవితా భగశ్చ సూర్యామివ పరిధత్తాం ప్రజయా*॥౪॥

(శం, జీవ) సుఖపూర్వకముగ జీవించి యుండుము. అట్లే వరుడు కూడ వధువునుండి ప్రతిజ్ఞ చేయించఁదగును. ఓ భద్రవీర! పరమేశ్వరుని కృపవలన మీరు నాకు లభించియున్నారు. మీరు గాక నాకీ జగత్తునందు వేఱొకపతి అనగా స్వామి, పాలించు వాఁడును, సేవ్యుఁడును, ఇష్టదేవుఁడును, మఱొకఁడు లేఁడు. నేను మిమ్ముగాక మఱొకని నన్నెన్నఁడు నంగీకరించను. ఎట్లు మీరు నన్నుఁదప్ప మఱొకతెను ప్రేమించకుందురో, యట్లే నేనుఁగూడ నితర పురుషునితోఁ బ్రీతిభావముగ వర్తించకుందును. మీరు నాతో నూఱేండ్లవరకు ఆనందముగా సజీవులై యుండుడు.

* ఓ సౌభాగ్యవతీ! ఎట్లు (బృహస్పతేః) పరమేశ్వరుని యీ సృష్టియందు, అనేక విధములగు (కవీనామ్) ఆప్తులగు విద్వాంసుల యొక్కయు (ప్రశిషా) శిక్షచేత సంపతుల మగుచున్నారో, (త్వష్టా) ఎట్లు విద్యుత్తు విశ్వమునందంతట వ్యాపించుచున్నదో, యాగతి నేను నాయొక్క (వాసః) సుందరమైన వస్త్రములను (శుభే) శుభకార్యములను అట్లే (కమ్) నావలన సుఖమును బొందుము. ఈ నాయొక్కయు నీయొక్కయు కోరికను పరమాత్మయే (వ్యదధాత్) పూర్తిచేయుగాక. ఎట్లు (సవితా) సకల జగదుత్పాదకుడు (చ) మరియు (భగః) పూర్ణైశ్వర్యయుక్తుడు

ఇంద్రాగ్నీ ద్యావాపృథివీ మాతరిశ్వా మిత్రావరుణా భగో అశ్వి
నోభా. బృహస్పతిర్మరుతో బ్రహ్మ సోమ ఇమాం నారీం ప్రజయా
వర్ధయన్తు ||౫||

నకు పరమాత్ముడు (ప్రజయా) ఉత్తమ ప్రజలతో (ఇమామ్)
ఈ (నారీమ్) నా స్త్రీవగు నిన్ను (పరిధత్తామ్) ఆచ్ఛాదితముగను
సౌభాగ్యయుక్తముగను జేయునో, యట్లే నేను (తేన) ఈయంతటితో
(సూర్యామివ) సూర్యుని కిరణములవలె, నిన్ను వస్త్రాభూష
ణాదులతోడ సదా సుశోభింపఁజేయుదును. ఓ ప్రియుడా! నేను
నిన్ను యీ ప్రకారమే సూర్యునివలె సుశోభితమైనట్టియు
ఆనందమైనట్టియు అనుకూలమైనట్టియు ప్రియాచరణమొనర్చి
(ప్రజయా) ఐశ్వర్య, వస్త్రాభూషణాదులచేత, సదా యానందింపఁ
జేయుదును.

ఓ నా సంబంధులగు పురుషులారా! ఎట్లు (ఇన్ద్రాగ్నీ)
విద్యుత్తును ప్రసిద్ధమగు నగ్నియు (ద్యావాపృథివీ) సూర్యు
డును, భూమియు (మాతరిశ్వా) అన్తరిక్షస్థంబగు వాయువయు
(మిత్రావరుణా) ప్రాణమును, ఉదానమును అట్లే (భగః) ఐశ్వ
ర్యమును (అశ్వినా) సద్వైద్యుడును సత్యోపదేశకుడును (ఉభా)
ఇరువురు (బృహస్పతిః) శ్రేష్ఠమైన న్యాయకారియను గొప్ప
ప్రజలను పాలించు రాజుయు (మరుతః) సభ్యజనులును, (బ్రహ్మా)
అందరికంటె గొప్పవాడగు పరమాత్మయు నట్లే (సోమః) చంద్రు
డును సోమలతాది ఓషధీవర్గమును, ప్రజ లందరియొక్క వృద్ధియుఁ

అహం విష్యామి మయి రూపమస్యా వేదదిత్పశ్యన్మనసా కులాయమ్।
న స్తేయమద్మి మనసోదముచ్యే స్వయం శ్రథ్నానో వరుణస్య
పాశాన్* అథర్వ కాం. ౧౪. అ. ౧. మం. ౫౧-౫౭॥ ॥౬॥

బోలసమును జేయుచున్నవో యటులే [ఇమాంనారీమ్] ఈ నా స్త్రీని (ప్రజయా) ప్రజలతోడ వర్ధిల్లఁజేయుచున్నవి. ఆప్రకారమే మీరుకూడ (వర్ధయన్తు) వర్ధిల్లఁజేయుఁడు. ఎట్లు నేను ఈ స్త్రీని సదా ప్రజాములతోడ వర్ధిల్లఁజేయుదునో, యటులే స్త్రీ కూడ నేనును యీ నాపతిని సదా ఆనందైశ్వర్యములతోను ప్రజలతోను వర్ధిల్లఁ జేయుచుందునని ప్రతిజ్ఞ జేయవలసినది. ఎట్లీ ద్యావిశేషవర్గము కలసి ప్రజలను వర్ధిల్లఁజేయుచున్నదో యటులే, నీవును నేనును కలసిగృహాశ్రమమునుగురించిన అభ్యుదయమును వర్ధిల్లఁజేయుచుందుము గాక.

* ఓకల్యాణక్రీడే! ఎట్లు [మనసా] మనస్సుతో [కులాయమ్] కులాభివృద్ధిని (పశ్యన్) చూచుచు [అహమ్] నేను (అస్యాః) ఈనీ (రూపమ్) రూపమును [విష్యామి] ప్రీతితోఁబొంది యందు ప్రేమతో వ్యాప్తుగుచున్నానో యటులే నా వధువగు నీవు (మయి) నాయందు ప్రేమతో వ్యాప్తనై అనుకూలమైన వ్యవహారమును [వేదత్] పొందుదువుగాక. ఎట్లు నేను(మనసా) మనస్సుచేతను, వధువగు నీతో (స్తేయమ్) దొంగతనమును[ఉదముచ్యే] మానుకొనుచున్నానో, దొంగతనముచేత నెట్టియుత్తమ పదార్థమునైన [నాద్మి] భోగించకుందునో [స్వయమ్] స్వయముగ

ఈ పాణిగ్రహణమును గురించిన ఆరు మంత్రములను పఠియించిన పిదపవరుడు వధువు యొక్క హస్తాంజలినిం బట్టి లేప వలయును. ఆమెను వెంబడించుకొని, దిరుగునపుడు, మొదటం గుండమునకు దక్షిణమున కలశస్థాపనము చేసి, దాని దగ్గఱ నే కూర్చుండియున్న పురుషుడు, వధూవరుల వెంబడి కలశము నెత్తుకొని నడవ వలయును. ఇట్లిరువురు యజ్ఞకుండ ప్రదక్షిణము చేసి-

ఓం అమోఽహమస్మి సా త్వంగ్ సా త్వమస్యమోఽహం। సామాహమస్మి ఋక్త్వం ద్యౌరహం పృథివీ త్వం తావేవ వివహావహై. సహ రేతో దధావహై। ప్రజాం ప్రజనయావహై। పుత్రాన్ విన్దావహై బహూన్। తే సన్తు జరదష్టయః సం ప్రియౌ రోచిష్ణూ సుమనస్యమానౌ పశ్యేమ శరదః శతమ్ జీవేమ శరదః శతంగ్ శృణుయామ శరదః శతమ్* పార. కాం. ౧. కం. ౬. ॥౧౪॥

[శ్రథ్నానః] పురుషార్థముతోడ, శిథిలుండ నైనను [వరుణస్య] ఉత్కృష్టమైనవ్యవహారమందు విఘ్న రూపంబగు దుర్వ్యసనములుగల పురుషునియొక్క [పాశాన్] బంధనములను దూరము చేయుచుందునో, యటులే [ఇత్] ఈ వధువు కూడం జేయుచుండును గాక, ఇవ్విధముగనే వధూకూడ నేనును మీతో సిప్రకారమే వర్తించుచుందునని స్వీకరించవలయును.

* ఓ వధూ ఎట్లు (అహమ్) నేను (అమః) జ్ఞానవంతుండనై జ్ఞానపూర్వకముగ నిన్ను గ్రహించువాడను (అస్మి) అగు

ఈ ప్రతిజ్ఞా మంత్రముద్వారా యిరువురు ప్రతిజ్ఞ చేసిన పిదప వరుఁడు వధువు వెనుక నుండి వధువుయొక్క కుడిప్రక్కనే ని

చున్నానో, యటులే (సా) ఆ (త్వమ్) నీవును జ్ఞానపూర్వకముగ నన్ను గ్రహించు దానవు (అసి) యగుచున్నావు. ఎట్లు (అహమ్) నేను నా నిండుప్రేమతో నిన్ను (అముః) గ్రహించు చున్నానో, (సా) ఆ నాతో గ్రహింపఁబడిన (త్వమ్) నీవును నన్ను గ్రహించు చున్నావు. (అహమ్) నేను (సామ) సామవేదము వలె ప్రశంసి తుఁడనై (అస్మి) యున్నాను. ఓవధూ! నీవు (ఋక్) ఋగ్వేదము వలె ప్రశంసితురాలవై యున్నావు. (త్వమ్) నీవు (పృథివీ) పృథివివలె గర్భము మొదలుగాగల గృహాశ్రమ వ్యవహారము లను ధరించు దానవై యున్నావు. నేను (ద్యౌః) వర్షముఁగురి పించు సూర్యునివలెను న్నాను. అట్టి నీవును నేనును (తావేవ) ఇరువురమును (వివహావహై) ప్రేమపూర్వకముగ పరిణయమందు దుము గాక (సహ) పరస్పరము గలసి (రేతః) వీర్యమును (దధావహై) ధరింతుము గాక. (ప్రజామ్) ఉత్తమ ప్రజలను (ప్రజనయావహై) ఉత్పన్నము చేయుదుము గాక (బహూన్) అనేక (పుత్రాన్) పుత్రుల (విన్దావహై) పొందుదుము గాక (తే) ఆ పుత్రులు (జరదష్టయః) జరావస్థయువరకు సజీవులై (సన్తు) ఉందురు గాక (సంప్రియౌ) మంచి రీతిని నొందువారలము ప్రసన్న చిత్తులమును (రోచిష్ణూ) పరస్పరము రుచిగలవారమును (సుమనస్యమానౌ) సుప్రకారముగ విచారము జేయువారమునై (శతమ్) నూరు (శరదః) శరదృతువులనగా నూరేండ్లవఱకు నొకరి నొక

దగ్గఱకువచ్చి, యుత్తరాభిముఖుఁడై నిలుచుండి వధువుయొక్క దక్షిణాంజలిని, తన దక్షిణాంజలితోఁ బట్టుకొని యిరువురు నిలువఁ బడఁదగును. ఇఁక నాపురుషుఁడు మరల కలశమునుఁ దీసికొని కుండమునకు దక్షిణభాగమున గూర్చుండఁదగును. ఇఁక నటులే, మొదట బియ్యమును జొన్న పేలములను తీసి పెట్టి యుంచిన చేటను, వధువు తల్లి గాని సోదరుఁడుగాని యెడమచేతఁ బట్టుకొని, కుడిచేతితో వధువుయొక్క కుడిపాదమును, లేవ జేసి రాతి శిలపై పెట్టించవలయును. అప్పుడు వరుడు—

ఓం ఆరోహేమమశ్మానమ శ్మేవ త్వంగ్ స్థిరా భవ। అభితిష్ఠ పృతన్యతోఽవబాధస్వ పృతనాయతః..పార. కాం. ౧. కం. ౭. ॥౧॥

ఈ మంత్రము నుచ్చరించ వలయును, పిదప వధూవరులు కుండముగ్గఱకే తెంచి, యిరువురు పూర్వాభిముఖులై నిలువ బడఁదగును. ఇఁట వధువు కుడిదిక్కున కుండి తన హస్తాంజలిని వరుని హస్తాంజలిపై యుంచవలెను. అనంతరము వధువుయొక్క తల్లిగాని సోదరుఁడుగాని నిలువబడి ఎడమ చేత బట్టుకొని యున్నట్టి పేలముల చేటను భూమి మీద నుంచియైనను లేదా యొకరి చేతికిచ్చియైనను వధూవరులొకచోట జేర్చియుంచిన "అనగా క్రింద వరునియొక్క

రము ప్రేమ దృష్టితో (పశ్యేమ) చూచు చుందుముగాక (శతం, శరదః) నూరేండ్లవరకానందముగ (జీవేమ) జీవించియుందుము గాక నిఁక (శతం, శరదః) నూరేండ్లవరకు ప్రియమైన వచనముల (శృణుయామ) వినుచుందుముగాక.

[illegible] ఇదన్నమమ” హాస్తాంజలియందు [illegible] ఘృతమును [illegible] హాస్తాంజలియందు [illegible] సోదరుడు తీసికొని [illegible] చేట [illegible] లాజములను హాస్తాంజలియందు వేయవలెను. పిమ్మట [illegible] లాజములపై కొంచెము ఘృతసించవలెను. వేసి [illegible] హాస్తాంజలియందున్నముగ తన హాస్తాంజలిని ముందుకు చాచివలెను—

ఓం అర్యమణం దేవం కన్యా అగ్నిమయక్షత । స నో అర్యమా దేవః ప్రేతో ముంచతు మా పతేః స్వాహా॥ ఇదమర్యమ్ణే, అగ్నయే ఇదన్నమమ ॥౧॥

ఓం ఇయం నార్యుపబ్రూతే లాజానావపంతికా । ఆయుష్మానస్తు మే పతిరేధన్తాం జ్ఞాతయో మమ స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్నమమ ॥౨॥

ఓం ఇమాంల్లాజానావపామ్యగ్నౌ సమృద్ధికరణం తవ । మమ తుభ్యం చ సంవననం తదగ్నిరనుమన్యతామియం స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్నమమ పార. గృ. ౧. ౬. ౨. ॥౩॥

ఈ మూడు మంత్రము లంతమొందిన మంత్రములతో [illegible] కొంచెము కొంచెముగ లాజములను తీసికొని [illegible] ప్రజ్వలితమైన సమిధలపై వాని యాహుతుల నొసంగవలెను. వరుడు—

ఓం సరస్వతి ప్రేదమవ సుభగే వాజినీవతి। యాం త్వా విశ్వస్య భూతస్య ప్రజాయామస్యాగ్రతః। యస్యాం భూతంగ్ సమభవ ద్యస్యాం విశ్వమిదం జగత్ । తామద్య గాథాం గాస్యామి యా స్త్రీణాముత్తమం యశః పార. కాం. ౧. కం. ౭. ॥౧॥

ఈ మంత్రములను పఠించి తన కుడిచేతి హస్తాంజలితో వధువుయొక్క హస్తాంజలినిఁ బట్టుకొని—

ఓం తుభ్యమగ్రే పర్యవహన్త్సూర్యాం వహతు నా సహ। పునః పతిభ్యో జాయాం దా అగ్నే ప్రజయా సహ ॥౧

ఋ. మం. ౧౦. సూ. ౮౫. మం. ౩౮.

ఓం కన్యలా పితృభ్యః పతిలోకం యతీయమవదీక్షామయష్ట। కన్యా ఉత త్వయా వయం ధారా ఉదన్యా ఇవాతిగాహేమహి ద్విషః ॥౨॥

మం. బ్రా. ౧. ౨. ౫.

ఈ మంత్రములనుచ్చరించి యజ్ఞకుండము చుట్టు ప్రదక్షిణము జేసి, యజ్ఞకుండమునకు పశ్చిమభాగమున తూర్పు దిక్కునకు ముఖముచేసి, యిరువురు కొంతసేపు నిలువఁబడఁ దగును. తదనంతరము పూర్వము చెప్పఁబడినట్లు కలశయుక్తముగ యజ్ఞకుండము చుట్టు ప్రదక్షిణముజేసి, మరల రెండుసార్లు యీ ప్రకారముగనే, అనగా నన్నిఁగలసి నాల్గు, పరిక్రమలఁ జేసి, యన్తమందు యజ్ఞకుండమునకు పశ్చిమమునఁ గొంత నెమ్మదిగ నుండి, చెప్పఁబడిన విధముగ మూఁడు పర్యాయములు

క్రియాపూర్వకముగ నగ్ని యజ్ఞకుండమునకు పశ్చిమ భాగమునందు వధూవరులు పూర్వాభిముఖులై నిలువఁబడవలెను. ఇఁక వధువు యొక్క తల్లిగాని, సోదరుఁడుగాని, యాచేటను వంకరగానుంచి యందు మిగిలిన పేలములను వధువుయొక్క హస్తాంజలి యందు వేయఁ దగును. పిమ్మట—

ఓం భగాయ స్వాహా॥ ఇదం భగాయ-ఇదన్న మమ॥

[పా. ౧. ౩. ౫.]

ఈ మంత్రము నుచ్చరించి ప్రజ్వలితమైన యగ్నిలో నా పేలములతో నొక యాహుతి నొసఁగవలయును. ఇఁక వరుఁడు వధువును కుడి భాగమునుంచి, కుండమునకు పశ్చిమమున పూర్వాభిముఖముగఁ గూర్చుండి—

ఓం ప్రజాపతయే స్వాహా॥ ఇదం ప్రజాపతయే-ఇదన్న మమ.

(పా. ౧. ౩. ౬.)

ఈ మంత్రము నుచ్చరించి స్రువముతో నొక యాజ్యాహుతి నొసఁగవలెను. అనంతర మేకాంతస్థానమునకుఁ బోయి వరుఁడు నిల్చుండియున్న వధువుయొక్క శిరోజములను అనఁగా—

ఓం ప్రత్వా ముఞ్చామి వరుణస్య పాశాద్యేన త్వా బధ్నాత్సవితా సుశేవః। ఋతస్య యోనౌ సుకృతస్య లోకే రిష్టాం త్వా సహ పత్యా దధామి ॥౧॥

ప్రేతో ముంచామి నాముతస్సుబద్ధామముతస్కరమ్। యథేయమింద్ర
మీఢ్వః సుపుత్రా సుభగా సతీ ॥౨॥

ఋ. మం. ౧౦. సూ. ౮౫ మం. ౨౪-౨౫.

ఈ రెండు మంత్రములం బఠియించి మొదట వధువు యొక్క శిరోజములను విడదీయం దగును. పిదప సభా మండపము మందలికి వచ్చి సప్తపదీవిధి నారంభించ వలయును. ఈ సమయమున వరుని యుపవస్త్రముతోడ వధువుయొక్క యుత్తరీయవస్త్రమును ముడివేయందగును. ఇయ్యది "దాంపత్యము" బ్రహ్మగ్రంథి యనంబడుచున్నది. వధూవరు లిరువురు ఆసనముల నుండి లేచి, వరుడు తనకుడిచేతితో వధువుయొక్క హస్తాంజలినిం బట్టుకొని, యజ్ఞకుండమున కుత్తరభాగమునకుం బోవలయును, పిమ్మట వరుండు తన కుడిచేతిని వధువుయొక్క కుడి భుజము మీఁద నుంచి, యిరువురు దగ్గఱగాం జేరి యుత్తరాభిముఖులై నిలువంబడం దగును. తదనంతరము వరుండు—

"మాసవ్యేన దక్షిణమతిక్రామ—" (గో. ౨. ౨. ౧౩.)

అనిం జెప్పి, కుడికాలు నెత్తం జేసి నడచుటకు వధువున కాజ్ఞాపించ వలయును, అట్లే—

ఓం ఇషే ఏకపదీ భవ సా మామనువ్రతా భవ విష్ణుస్త్వా నయతు
పుత్రాన్ విన్దావహై బహూంస్తే సన్తు జరదష్టయః ॥౧॥

ఈ మంత్రము నుచ్చరించి వరుడు వధువును వెంబడించు కొని, ఈశాన్య దిక్కున నొక యడుగు* నడవ వలయును నడ పించ వలయును.

ఓం ఊర్జే ద్విపదీ భవ—§॥ ఈ మంత్రముతో రెండవ యడుగు,
ఓం రాయస్పోషాయ త్రిపదీభవ—ఈ మంత్రముతో ౩ వ యడుగు,
ఓం మయోభవాయ చతుష్పదీభవ—ఈమంత్రముతో ౪వ యడుగు,
ఓం ప్రజాభ్యః పంచపదీ భవ—ఈమంత్రములో ౫వ యడుగు,
ఓం ఋతుభ్యః షట్పదీ భవ—ఈమంత్రముతో ౬ వ యడుగు,
ఓం సఖే సప్తపదీ భవ—పార. కాం. ౧. కం. ౮.

---

* ఈ యడుగుఁ బెట్టవలసిన విధ మెట్లనఁ-వధువు మొదట తన కుడిపాదము నెత్తి ఈశాన్యమూలకు మున్ముందుగ బెట్టవలెను, పిదప రెండవ యెడమ పాదము నెత్తి కుడికాలి మడమదగ్గఱ కనగా కుడిపాదమునకు కొంచెము వెనుకకు యెడమ పాదము నుంచ వలెననుట. దీని నొక యడుగుగాఁ బరిగణింప దగును. ఇవ్విధముగానే ముందుఁగల ఆరు మంత్రములతోఁ గ్రియ నొనర్చుచుఁ బోవలయును, అనగా నొక్కొక మంత్రముతో నొక్కొక యడుగు, ఈశాన్య దిక్కునకుఁ బెట్టుచుఁ బోవలయును.

§ భవ శబ్దమున కనంతరము పై మంత్రమందుగల పాఠము నీయారు మంత్రములందును పూర్ణముగా నుచ్చరించుచు, యడుగుఁ బెట్టె క్రియ నొనర్పఁదగును.

ఈ మంత్రముతో నేడవ యడుగు నడవఁదగును. ఇవ్విధముగ నీయేడు మంత్రములతో నేడడుగులు ఈశాన్యదిక్కునకు నడిపించి ముళ్లు వేసికొనియున్నట్టివధూవరులిరువురు శుభాసనముల మీఁదఁ గూర్చుండవలయును. అనంతరము మొదట కలశముఁబెట్టుకొని యజ్ఞకుండమునకు దక్షిణభాగమునఁ గూర్చున్న పురుషుఁడు, పూర్వము స్థాపించిన యా జలకుంభమును చేకొని, వధూవరుల దగ్గఱకు వచ్చి యందులోనుండి కొంచెము నీళ్లనుఁదీసికొని వధూవరుల మస్తకముల మీఁదఁ జల్లవలయును. ఇఁక వరుడు——

ఓం ఆపో హిష్ఠా మయోభువస్తాన ఊర్జేదధాతన । మహే రణాయ
చక్షసే ||౧||

యో వః శివతమో రసస్తస్య భాజయతే హ నః । ఉశతీరివ
మాతరః ||౨||

తస్మా అరంగమామ వో యస్య క్షయాయ జిన్వథ ఆపోజనయథా
చనః ఋ. మం. ౧౦. సూ. ౯. మం. ౧-౩. ||౩||

ఓం ఆపః శివాః శివతమాః శాన్తాః శాన్తతమాస్తాస్తే కృణ్వన్తు
భేషజమ్. పార. కాం. ౨. కం. ౬. ||౪||

ఈ నాల్గుమంత్రములను బఠియించఁదగును. పిదప వధూవరులు అక్కడినుండి లేచి——

ఓం తచ్చక్షుర్దేవ హితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్ । పశ్యేమ శరదః
శతం జీవేమ శరదః శతంగ్ శృణుయామ శరదః శతం ప్రబ్రవామ

శరదః శతమదీనాః స్యామ శరదః శతం భూయశ్చ శరదః శతాత్॥౧॥

యజు. అ. ౩౬. మం. ౨౪.

ఈ మంత్రము నుచ్చరించి సూర్యావలోకనము చేయఁదగును. అనంతరము వరుఁడు వధువుయొక్క కుడి భుజము మీఁది నుండి తన కుడి చేతిని వేసి, దానితో వధువు యొక్క హృదయమును స్పృశించి——

ఓం మమ వ్రతే తే హృదయం దధామి మమ చిత్తమను చిత్తం తే అస్తు। మమ వాచమేకమనా జుషస్వ ప్రజాపతిష్ట్వా నియునక్తు మహ్యమ్*॥ పార. కాం. ౨. కం. ౮.

ఈ మంత్రము నుచ్చరించవలెను. ఆప్రకారమే వధువు

---

* ఓ వధూ! (తే) నీయొక్క (హృదయమ్) అంతఃకరణములను ఆత్మను (మమ) నాయొక్క (వ్రతే) కర్మకనుకూలముగ (దధామి) ధరించుకొను చున్నాను (మమ) నాయొక్క (చిత్తమను) చిత్తమున కనుకూలముగ (తే) నీయొక్క (చిత్తమ్) చిత్తము సదా (అస్తు) యుండుగాక (మమ) నాయొక్క (వాచమ్) వాక్కును నీవు (ఏకమనాః) ఏకాగ్రచిత్తముతో (జుషస్వ) సేవించుచుండుము (ప్రజాపతిః) ప్రజా పాలకుఁడగు పరమాత్మను (త్వా) నిను (మహ్యమ్) నా కొఱకు (నియునక్తు) నియుక్తపరచుఁగాత

కూడ తనకుడిచేతితో వరునియొక్క హృదయమును స్పృశించి, యీపై వ్రాయఁబడిన మంత్రమునే పఠియించఁ దగును.§

అనంతరము వరుడు వధువు యొక్క నొసలు మీఁద చేతి నుంచి___

సుమంగలీరియం వధూరిమాం సమేత పశ్యత। సౌభాగ్య మస్యై దత్త్వా యాథాస్తం విపరేతన॥

ఋ. మం. ౧౦. సూ. ౮౫. మం. ౩౩.

ఈ మంత్రము నుచ్చరించి కార్యార్థమే తెంచిన వారల నెల్ల నవలోకించ వలయును. అప్పుడందరు___

---

§ అటులే, ఓ ప్రియవీర స్వామిన్! తమయొక్క హృదయమును ఆత్మాఽన్తః కరణములను నాయొక్క ప్రియాచరణంబను కర్మ యందు ధరించుకొను చున్నాను. నా చిత్తమున కనుకూలముగ తమచిత్తము సదా యుండుగాక. తామేకాగ్రచిత్తులై నా వాక్కును, అనగా నేను తమతో నేమి జెప్పినను దాని నెల్లప్పుడు, సేవించుచుండుడు. ఎందుకన నేటినుండి ప్రజా పతియగుఁ బరమాత్ముడు ఎట్లునన్ను తమ యాధీనముఁ జేసి యున్నాడో యట్లే తమరిని నాయాధీనముఁ జేసి యున్నాడు. కాన నీ ప్రతిజ్ఞానుసారముగ నిరువురము వర్తింతుము గాక దానిఁ జేసి సర్వదా యానందితులమును, కీర్తిమంతులమును, పతివ్రతా అట్లే స్త్రీవ్రతులమునై, సర్వవిధ వ్యభిచారములను, అప్రియమైన భాషణాదులనుఁ ద్యజించి, పరస్పరము ప్రీతియుక్తముగ వర్తింతుము గాక.

"ఓం సౌభాగ్యమస్తు। ఓం శుభం భవతు॥"

అను వాక్యములతో నాశీర్వదించ దగును. పిదప వధూవరులు యజ్ఞకుండ సమీపమున పూర్వవదాసీనులై పునః ౩౧ వ పుటలో వ్రాయఁబడినట్లు "ఓం యదస్య కర్మణో_" అను స్విష్టకృత్ మంత్రముతో హోమాహుతి యనగా నొక యాజ్యాహుతిని, ౩౧ వ పుటలో వ్రాయఁబడిన "ఓం భూరగ్నయే స్వాహా" ఇత్యాది నాల్గుమంత్రములతో ౪ ఆజ్యాహుతుల నొనర్పఁ దగును. ఈ ప్రమాణముగ వివాహవిధి పూర్ణమైన పిదప యిరువురు విశ్రమించవలె ననగా యాలసటఁ దీర్చుకొనఁదగును. ఇట్లు కొంత విశ్రమించి, వివాహోత్తర విధిని గావించ వలయును. విశేషముగ వధూ గృహమున కీశాన్య దిశయందు పూర్వమేర్పాటుచేసి యుంచినట్టి గృహమునకుఁ బోయి యట నీ యుత్తర విధినంతఁ నొనర్పఁదగును. అనంతరము సూర్యుడస్తమించి, ఆకాశమున నక్షత్రము లగుపడు సమయమున, వధూవరులు యజ్ఞకుండమునకు పశ్చిమ భాగమందు పూర్వాభిముఖులై యాసనముల మీదఁ గూర్చుండి, ౨౬ వ పుటలో వ్రాయఁబడినట్లు "ఓం భూర్భువః స్వర్ద్యౌ-" అను మంత్రముతో నగ్న్యాధాన మొనర్చవలెను. మొదలే సభామండప మీశాన్య దిశయందేర్పడి అగ్న్యాధాన మొనరింపఁబడినచో, అగ్న్యాధాన మొనర్పవలదు. "ఓం అయన్త ఇధ్మ-" ఇత్యాది ౪ మంత్రములతో సమిదాధాన మొనర్చి, అగ్ని ప్రదీప్తమైనట్లు ౨౧ వ పుటలో వ్రాయఁబడిన ప్రమాణమున-

ఓం అగ్నయే స్వాహా॥

ఆశ్వలా. గృ. అ. ౧. కం. ౧౦. సూ. ౧౩.

ఇత్యాది ౪ మంత్రములతో ౪ ఆఘారావాజ్యభాగాహుతులను ౩౧ వ పుటలో వ్రాయఁబడినట్లు—

ఓం భూరగ్నయే స్వాహా॥

ఇత్యాది ౪ మంత్రములతో ౪ వ్యాహృత్యాహుతులను అనగా నన్ని ౮ ఆజ్యాహుతు లొనర్పఁదగును. పిదప క్రింద వ్రాయఁబడిన మంత్రములతో ప్రధానహోమ మొనరించవలయును.

ఓం లేఖాసంధిషు పక్ష్మస్వావర్తేషు చ యాని తే। తాని తే పూర్ణాహుత్యా సర్వాణి శమయామ్యహం స్వాహా॥ ఇదం కన్యాయై-ఇదన్న మమ ॥౧॥

ఓం కేశేషు యచ్చ పాపకమీక్షితే రుదితే చ యత్ । తాని— ॥౨॥

ఓం శీలేషు యచ్చ పాపకం భాషితే హసితే చ యత్ । తాని—॥౩॥

ఓం ఆరోకేషు దన్తేషు హస్తయోః పాదయోశ్చ యత్ । తాని—॥౪॥

ఓం ఊర్వ్యోపస్థే జంఘయోః సంధానేషు చ యాని తే । తాని—॥౫॥

ఓం యాని కాని చ ఘోరాణి సర్వాంగేషు తవాభవన్ । పూర్ణాహుతిభిరాజస్య సర్వాణి తాన్యశీశమం స్వాహా॥ ఇదం కన్యాయై-ఇదన్న మమ

మం. బ్రా. ౧. ౩. ౧-౬. ॥౬

ఇవి యారుమంత్రములు-ఇందలి యొక్కొక మంత్రము నుచ్చరించుచు నారు యాజ్యాహుతు లొనర్పఁదగును. అనంతరము ౩౧వ పుటలో వ్రాయఁబడిన—

ఓం భూరగ్నయే స్వాహా॥

ఇత్యాది ౪ వ్యాహృతి మంత్రములతో నాలు గాజ్యాహుతు లొనర్చి, వధూవరు లక్కడి నుండి లేచి సభామండపము నకుఁ బయట నుత్తర దిశకుఁ బోవలయును. అప్పుడు వరుడు—

"ధ్రువం పశ్య" అని జెప్పి వధువునకు ధ్రువ నక్షత్రమునుఁ జూపఁ దగును* ఇఁక వధువు వరునకు నేను "పశ్యామి" ధ్రువ నక్షత్రమునుఁ జూచుచున్నానని జెప్పవలెను. మరల వధువు—

ఓం ధ్రువమసి ధ్రువాహం పతికులే భూయాసమ్ (అముష్య§ అసౌ)
గోభిల గృ. ప్ర. ౨. ఖం. ౩. సూ. ౮.

---

* ఓ వధూ అథవా వరుడా! ఈ ధ్రువ మెట్లు దృఢమై స్థిరముగ నున్నదో యటులే తాము, నేనును పరస్పర ప్రియాచరణము లందు దృఢముగను, స్థిరముగను నుందుము గాక.

§ "అముష్య" అను పదస్థానమున షష్ఠీ విభక్త్యంతముగ పతినామము నుచ్చరించ వలెను. ఉ-శివశర్మయని పతి

ఈ మంత్రము నుచ్చరించ వలెను. పిదప వరుడు—

అరుంధతీం పశ్య॥ గోభిల గృ. ప్ర. ౨. ఖం. ౩.

ఈ వాక్యము నుచ్చరించి వధువునకు అరున్ధతీ నక్షత్రమును జూప వలయును. ఇఁక వధువు—

పశ్యామి॥ గోభిల గృ. ప్ర. ౨. ఖం. ౩.

అనిఁ జెప్పి—

ఓం అరున్ధత్యసి రుద్ధాహమస్మి (అముష్య*అసౌ)
గో. ౨. ౩. ౧౦-౧౧.

ఈ మంత్రము నుచ్చరించ వలెను. ఇఁక వరుఁడు వధువు దిక్కునకుఁ జూచి వధువుయొక్క నొసలు మీఁదఁ జేతినుంచి—

నామమున్ను "శివ శర్మణః" అనియు నట్లే "అసౌ" అను పదస్థానమున వధువు తన నామమును ప్రథమా విభక్త్యంతముగను, యుచ్చరించి, ఈమంత్రమును పూర్ణముగఁ జదువ దగును. ఎట్లన- "భూయాసం సౌభాగ్యదాహం శివశర్మణాస్తే" ఇవ్విధముగ రెండు పదములఁ జేర్చి యుచ్చరించఁ దగును.

* "అముష్య" అను పదస్థానమున పతినామమును షష్ఠ్యంతముగను, "అసౌ" అను పదస్థానమున వధూనామమును ప్రథమాన్తముగను, చేర్చి చెప్పవలెను. ఓ స్వామిన్!

ఓం ధ్రువా ద్యౌర్ధ్రువా పృథివీ ధ్రువం విశ్వమిదం జగత్ । ధ్రువాసః పర్వతా ఇమే ధ్రువా స్త్రీ పతికులే ఇయమ్§॥

మం. బ్రా. ౧. ౩. ౬.

ఓం ధ్రువమసి ధ్రువన్త్వా పశ్యామి ధ్రువైధి పోష్యే మయి। మహ్యం త్వాదాత్ బృహస్పతిర్మయా పత్యా ప్రజావతీ సంజీవ శరదః శతమ్‡॥

పార. కాం. ౧. కం. ౮. ౧౯.

సౌభాగ్యదా (అహమ్) నేను (అముష్య) శివశర్మయగు మీ యొక్క అర్ధాంగిని (పతికులే) మీకులమున (ధ్రువా) నిశ్చలురాలనై, ఎట్లు మీరు (ధ్రువమ్) దృఢనిశ్చయము గలిగి నాకు స్థిరమైనపతి (అసి) యై యున్నారో, యటులే నేనుఁ గూడ మీకు స్థిరమైన దృఢపత్నిని (భూయాసమ్) అగుదు గాక.

§ ఓ వరాసనే! ఎట్లు (ద్యౌః) సూర్యకాంతి కాని విద్యుతము కాని (ధ్రువా) సూర్యలోకమందును అథవా పృథివ్యాదు లందును నిశ్చలమై యున్నదో ఎట్లు (పృథివీ) భూమి తన స్వరూపమందు (ధ్రువా) స్థిరమై యున్నదో, ఎట్లు (ఇదమ్) ఈ (విశ్వమ్) సమస్త (జగత్) ప్రపంచము ప్రవాహ రూపమున (ధ్రువమ్) స్థిరమై యున్నదో, ఎట్లు (ఇమే) ఈ ప్రత్యక్షమైన (పర్వతాః) పర్వతములు (ధ్రువాసః) తమ స్థితియందు స్థిరములైయున్నవో, యటులే (ఇయమ్) ఈ నా స్త్రీ వగు నీవు (పతికులే) నా కులమున (ధ్రువాః) సదా స్థిరముగ నుండుము.

‡ ఓ స్వామిన్! ఎట్లు తాము నా సాన్నిధ్యమున (ధ్రువమ్) దృఢసంకల్పముచే స్థిరముగ (అసి) యున్నారో

ఈ రెండు మంత్రముల నుచ్చరించఁదగును. పిదప వధూవరు లిద్దరు యజ్ఞకుండమునకు పశ్చిమమున, పూర్వాభిముఖులై కూర్చుండ వలయును. ఇఁక ౨౮ వ పుటలో వ్రాయఁబడిన—

ఓం అమృతోపస్తరణమసి స్వాహా॥

ఇత్యాది మూడు మంత్రములతో మూడు పర్యాయము

అథవా ఎట్లు నేను (త్వా) తమను (ధ్రువమ్) స్థిరమై, దృఢమై యున్నట్లు (పశ్యామి) చూచు చున్నానో యటులే నాతోడ తమరు దృఢమై యుండుడు. ఎందుకన నామనస్సున కనుకూలముగ (త్వా) తమరిని (బృహస్పతిః) పరమాత్ముఁడు (అదాత్) సమర్పించి యున్నాడు, అట్లే పత్నినగు నాతో నుత్తమైన) ప్రజాయుక్తుఁడవై (శతం, శరదః) నూరేండ్లవరకు (సమ్, జీవ) జీవించి యుండుము. అట్లే ఓ వరాననే! పత్ని! (పోష్యే) పోషింపఁబడుటకు యోగ్యురాల వగు నీవు (మయి) పతివగు నా సాన్నిధ్యమున (ధ్రువా) స్థిరమై (ఏధి) యుండుము. (మహ్యమ్ నా మనస్సున కనుకూలముగ నిన్ను నాకు పరమాత్మ డొసంగి యున్నాడు నీవు (మయా) (పత్యా) పతినగు నాతోడ (ప్రజావతీ) బహు యుత్తమైన ప్రజాయుక్తురాలవై నూరేండ్లవఱకు ఆనందపూర్వకముగ జీవించి యుండుము. ఒకప్పుడును విపరీతముగ విరోధ మార్గమున నాచరించ కుండుటకుఁగాను వధూవరు లిట్టి దృఢమైన ప్రతిజ్ఞలఁ జేయఁ దగును.

లిరువురాచమనము చేయందగును. అనంతరము ౨౬-౨౭ వ పుటలలో వ్రాయంబడినట్లు, యజ్ఞకుండమందు సమిధలతో నగ్ని ని ప్రదీప్త పరిచి ౧౭ వ పుటలో వ్రాయంబడినట్లు ఘృతమును స్థాలీపాక మను యన్నమును అప్పుడే సిద్ధము చేసుకొనందగును. పిదప "ఓం అయన్త ఇధ్మ-" ఇత్యాది ౫ మంత్రములతో నిరువురు సమిధాధాన మొనర్చి ౨౯-౩౦వ పుటలందు వ్రాయబడిన నట్లు ౪ ఆఘారావాజ్యభాగాహుతులు, ౪ వ్యాహృత్యాహుతులు అనగా నెనిమిది యాజ్యాహుతులను సమర్పింపం చందగును. అనంతరము పూర్వము సిద్ధముచేసి యుంచిన ఓద నము ననగా నన్నమును గైకొని పాత్రలోనికిం దీసి దానిపై స్రువతో ఘృతసించనముచేసి, బాగుగా ఘృతమును, అన్నమును మిశ్రముచేసి, కుడిచేతితోం గొంచెము కొంచెముగ నన్నము నిరువురు తీసికొని—

ఓం అగ్నయే స్వాహా॥ ఇదమగ్నయే-ఇదన్న మమ.
ఓం ప్రజాపతయే స్వాహా॥ ఇదం ప్రజాపతయే-ఇదన్న మమ.
ఓం విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా॥ ఇదం విశ్వేభ్యో దేవేభ్యః-ఇదన్న మమ. ఓం అనుమతయే స్వాహా॥ ఇదమనుమతయే-ఇదన్న మమ॥

సా. ౧. ౧-౨. ౩.

ఇందలి యొక్కొక మంత్రముతో నొక్కొక్కటిగ ౪ స్థాలీపాకాహుతు లనగా నన్నాహుతు లొసర్పందగును. తదనం తరము ౩౧ వ పుటలో వ్రాయంబడిన "ఓం యదస్య కర్మణో-" అను మంత్రముతో నొక స్విష్టకృత్ ఆహుతి యొసర్చవలెను.

ఇక 3౧ వ పుటలో వ్రాసినట్లు ౪ వ్యాహృత్యాహుతులను, 33–3౪ వ పుటలోని ౮ అష్టాజ్యాహుతులను అనగా నన్ని గలిసి ౧౨ ఆజ్యాహుతు లొనర్చవలెను. మిగిలిన యన్నము నొకపాత్రిలోనికిఁ దీసి, ఘృతసించనము చేసి, కుడిచేతి యం దుంచుకొని—

ఓం అన్నపాశేన మణినా ప్రాణసూత్రేణ పృశ్నినా। బధ్నామి సత్యగ్రన్థినా మనశ్చ హృదయం చ తే* ॥౧॥

ఓం యదేతద్ధృదయం తవ తదస్తు హృదయం మమ। యదిదంగ్ హృదయం మమ తదస్తు హృదయం తవ✻ ॥౨॥

---

* ఓ వధువా, అథవా వరుడా! ఎట్లు అన్నముతోఁ బ్రాణముయొక్కయు బ్రాణముతో నన్నము యొక్కయు నట్లే అంతరిక్షముతో నన్న ప్రాణముల యొక్కయు సంబంధమున్నదో యటులే (తే) నీయొక్క (హృదయమ్) హృదయమును (చ) ఇక (మనః) మనస్సును (చ) మరి చిత్తము మున్నగువానిని (సత్యగ్రన్థినా) సత్యమను ముడితో (బధ్నామి) కట్టుచున్నాను. (ఇరువురి కీ కట్టుచున్నానను క్రియాపద ముపయుక్తము).

✻ ఓ వరుడా! ఓ స్వామీ అథవా ఓ పత్నీ! (యదేతత్) ఇయ్యదెద్ది (తవ) నీయొక్క (హృదయమ్) ఆత్మ లేక అంతఃకరణము కలదో (తత్) అయ్యది (మమ) నాయొక్క (హృదయమ్) ఆత్మాఽన్తఃకరణముల వలె ప్రియమై (అస్తు) ఉండుగాక (మమ)

ఓం అన్నం ప్రాణస్య షడ్వింగ్ శస్తేన బధ్నామి త్వా అసౌ‡ ॥౩॥
మం. బ్రా. ౧. ౩. ౮-౧౧.

ఈ మూడు మంత్రములను మనసున జపియించి ముందు వరుడా యన్నము లోనుండి కొంచెము భక్షించి, మిగిలిన యుచ్ఛిష్టాన్నమును, తన పత్నికిఁ దినుట కివ్వవలయును. వధువు దానిఁదినిన పిదప, వధూవరులు సన్నద్ధులై శుభాసనములమీఁద నియమ పూర్వకముగఁ బూర్వాభిముఖులై కూర్చుండఁదగును. అనంతరము ౨-౧౩ వ పుటలందు వ్రాయఁబడిన ఈశ్వరస్తుతి, ప్రార్థనోపాసనములను స్వస్తివాచన-శాన్తికరణములనుఁ గావించి క్షార-లవణ రహితమై మిష్ట-దుగ్ధ-ఘృతాదుల సహితమైన భోజనము చేయ వలయును. పిదప ౭౨వ పుటలో వ్రాయఁబడినట్లు పురోహితాదులకును, సద్ధర్మప్రవర్తకులకును, కార్యార్థము విచ్చేసిన వారలకును, సమ్మానార్థ ముత్తమ భోజనము

నాయొక్క (యదిదమ్) ఇయ్యదేది (హృదయమ్) ఆత్మా-ప్రాణము, అట్లే మనస్సు కలదో (తత్) అది (తవ) నీయొక్క (హృదయమ్) ఆత్మాదులవలె ప్రియమై (అస్తు) సదా యుండు గాక.

‡ (అసౌ) ఓ యశోదా! (ప్రాణస్య) ప్రాణమును పోషించునట్టి (షడ్వింశః) ౨౬వ తత్వము (అన్నమ్) అన్నమై యున్నయది. (తేన) దానితో (త్వా) నిన్ను (బధ్నామి) దృఢ ప్రేమచేతఁ గట్టు చున్నాను. (స్త్రీ పురుషుల కిరువుర కీ ప్రతిజ్ఞకలదు.)

చేయించఁ దగును. అనంతరము పురుషులను పురుషులును, స్త్రీలను స్త్రీలును తగు మన్నన సత్కారములఁజేసి సాగనంప వలయును. ఇఁక రాత్రి పది గంటల కాలము కాగా, వధూవరులు వేర్వేరు స్థానములందు భూమి మీద పడక వేసుకొని మూఁడు రాత్రులు గడుచువరకు, బ్రహ్మచర్యవ్రతయుక్తముగ శయనించఁ దగును. స్వప్నమందును వీర్యపతనము కాకుండు నట్టి భోజనము చేయుచుండ వలయును. అటుపిమ్మట నాల్గవ దినము విధిపూర్వకముగ గర్భాధాన సంస్కార మొనరించఁ దగును. నాల్గవ దిన మేమైన విఘ్నము తటస్థించినట్లైన పెక్కు నాళ్లు బ్రహ్మచర్య వ్రతము నందు దృఢముగానుండి, యిరువుర కిష్టమైన దినము ననగా గిగీన పుటలో వ్రాయఁబడినట్లు, గర్భాధానమునకు దగియున్నట్టి రాత్రియందు, యథావిధి గర్భాధాన మొనర్ప వలయును. ఇఁక రెండవ దినముకాని, మూఁడవ దినముకాని, ప్రాతఃకాలమున వరపక్షపువారు, వధూవరులను రథమందుఁ గూర్చుండఁబెట్టుకొని, గొప్ప సమ్మాన పూర్వకముగ తమ గృహమునకుఁ దేవలెను. వధువు తన తల్లిదండ్రుల గృహమును విడనాడునపుడు కంట నీరుఁదెచ్చు కొనినచో—

జీవం రుదన్తి వి మయన్తే అధ్వరే దీర్ఘామను ప్రసితిం దీధియుర్నరః।
వామం పితృభ్యో య ఇదం సమేరిరే మయః పతిభ్యో జనయః పరిష్వజే॥ ఋ. మం. ౧౦. అ ౩. సూ. ౪౦. మం. ౧౦.

వరుఁడీ మంత్రము నుచ్చరించి, రథమందు కూర్చుండు

నపుడు వరుడు తనతోడ వధువును కుడిభాగమునఁ గూర్చుండఁ బెట్టుకొనఁ దగును. వరుఁడా సమయమున—

పూషా త్వేతో నయతు హస్తగృహ్యాశ్వినా త్వా ప్రవహతాం రథేన।
గృహాన్గచ్ఛ గృహపత్నీ యథాసో వశినీ త్వం విదథ మా వదాసి ॥౧॥

సుకింగ్ శుకంగ్ శల్మలిం విశ్వరూపంగ్ హిరణ్యపర్ణంగ్ సువృతంగ్ సుచక్రమ్। ఆరోహ సూర్యే అమృతస్య లోకంగ్ స్యోనం పత్యే వహతుం కృణుష్వ ॥౨॥

ఋ. మం. ౧౦. అ. ౭ సూ. ౮౫ మం. ౨౬, ౨౦.

ఈ రెండు మంత్రములఁ బఠించి రథమును నడిపించ వలయును. ఒక వేళ అక్కడినుండి వధువును యింటికిఁ దోడ్కొని వచ్చునపుడు, పడవలోఁ గూర్చుండవలసి వచ్చిన, నీ క్రింద వ్రాయఁబడిన మంత్రములను మొదట పఠించి, ఓడలోఁ గూర్చుండఁ దగును.

అశ్మన్వతీ రీయతే సం రభధ్వముత్తిష్ఠత ప్రతరతా సఖాయః।

ఇఁక పడవనుండి దిగునపుడు—

అత్రా జహామ యే అసన్న శేవాః శివాః శివాన్వయముత్తరేమాభి వాజాన్॥ ఋ. మం. ౧౦. అ. ౪. సూ. ౫౩. మం. ౮.

ఈ యుత్తరార్ధ మంత్రమును పఠించి, పడవనుండి దిగ వలయును. ఇఁక నిటులే నాల్గుబాటలుకాని, బాటల సంయోగ

ముకాని, నదీకాని, వ్యాఘ్రముకాని, తస్కరాదుల భయము కాని, భయంకరస్థానముకాని, ఎత్తువంపులుకాని మిట్ట భూమి (పల్లపునేల) కాని, గొప్ప వృక్షముల గుంపుకాని, శ్మశానభూమి కాని తటస్థించినచో—

మా విదన్ పరిపన్థినో య ఆసీదన్తి దంపతీ । సుగేభిర్దుర్గమ తీతామప ద్రాన్త్వరాతయః॥ ఋ. మం. ౧౦. అ. ౩. సూ. ౮౫ మం. ౩౨.

ఈ మంత్రము నుచ్చరించఁ దగును. ఇఁక వధూవరులు కూర్చుండిపోవు రథముయొక్క యేదోయొక భాగము విరిగి పోయినను, లేదా యకస్మాత్తుగ నేదైన యుపద్రవము కలిగినను, మార్గమున నొక మంచి స్థానమునుఁ జూచి నివాసము చేయ వలయును. వెంట నుంచఁబడిన వివాహాగ్నిని ప్రదీప్త పరచి ౩౧ వ పుటలో వ్రాయఁబడినట్లు ౪ వ్యాహృత్యాజ్యాహుతు లొనర్పఁదగును. పిదప ౩౫వ పుటయందలి వామదేవ్యగానము చేయఁదగును. ఇఁక వధూవరుల రథము వరుని యింటి యెదుటికి వచ్చి చేరినపుడు, కులీనురాలైన పుత్రవతికాని, సౌభాగ్యవతికాని, బ్రాహ్మణ స్త్రీకాని, తమ కులస్త్రీకాని, యెదురుగా ముందుకు వచ్చి వధువు చేతినిఁబట్టి వరునితోడ రథమునుండి దించుకొనవలెను. ఇఁక వరునితోడ సభామండపము లోనికిఁ దీసుకొని పోవలయును. సభామండప ద్వారము రాగా, యక్కడికి కార్యార్థమే తెంచిన వారల వైపుఁజూచి వరుఁడు—

సుమంగలీరియం వధూరిమాం సమేత పశ్యత । సౌభాగ్యమస్యై దత్వా యాథాస్తం విపరేతన ॥౧॥

ఋ. మం. ౧౦. అ. ౩. సూ. ౮౫. మం. ౩౩.

ఈ మంత్రము నుచ్చరించఁదగును. కార్యార్థమే తెంచిన వారలు—

"ఓం సౌభాగ్యమస్తు, ఓం శుభం భవతు"

అని ఆశీర్వదించఁ దగును. తదనంతరము వరుఁడు—

ఇహ ప్రియం ప్రజయా తే సమృధ్యతామస్మిన్గృహే గార్హపత్యాయ జాగృహి। ఏనా పత్యా తన్వం సం సృజస్వాధా జివ్రీ విదథమా వదాథః॥ ఋ. మం. ౧౦. అ. ౩. సూ. ౮౫. మం. ౨౭.

ఈ మంత్రము నుచ్చరించి వధువును సభామండపము లోనికిఁ దోడ్కొని పోవలయును. పిదప వధూవరులు పూర్వము స్థాపింపఁబడినట్టి యజ్ఞకుండము దగ్గఱకు పోవలయును, వరుఁడా సమయమున—

ఓం ఇహ గావః ప్రజాయధ్వమిహాశ్వా ఇహ పూరుషాః। ఇహో సహస్రదక్షిణోఽపి పూషా నిషీదతు॥

అథర్వ. కాం. ౨౦. సూ. ౧౨౭. పా. ౧. ౮. ౧౦.

ఈ మంత్రమునుఁ బఠించి యజ్ఞకుండమునకు పశ్చిమ భాగమున పీఠాసనము మీఁదఁగాని, తృణాసనము మీఁదఁగాని, వరుడు వధువును తన కుడిభాగమందు పూర్వాభిముఖముగఁ గూర్చుండఁ బెట్టుకొనఁ దగును, పిదప ౨౭వ పుటలో వ్రాయఁబడినట్లు—

"ఓం అమృతోపస్తరణమసి."

ఇత్యాదిది మూడు మంత్రములతో (అనగా నొక్కొక్క దానితో నొక్కొకటిగ) మూడేసి యాచమనములఁ జేయఁ దగును. పిమ్మట ౨౬వ పుటలో వ్రాయఁబడినట్లు యజ్ఞకుండ మున యథావిధిగ సమిధలఁ జేర్చి అగ్న్యాధాన మొనరించఁ దగును. కుండమున నగ్ని ప్రజ్వలితమైనట్లాయగ్నిపై ఘృత మును సిద్ధము చేసుకొని, ౨౬-౨౭వ పుటలలో వ్రాయఁబడినట్లు సమిదాధాన మొనర్చి ప్రదీప్తమైన యగ్నియందు ౨౯-౩౦ వ పుటలందు వ్రాసినట్లు ౪ ఆఘారావాజ్యభాగాహుతులు, ౪ వ్యాహృత్యాహుతులు ౮ అష్టాజ్యాహుతులు, అన్నిఁగలసి ౧౬ ఆజ్యాహుతులు వధూవరు లొనరించి, క్రింద వ్రాయఁబడిన మంత్రములతోఁ బ్రధాన హోమ మారంభించఁ దగును.

ఓం ఇహ ధృతిః స్వాహా॥ ఇదమిహ ధృత్యై-ఇదన్న మమ ।
ఓం ఇహ స్వధృతిస్స్వాహా॥ ఇదమిహ స్వధృత్యై-ఇదన్న మమ ।
ఓం ఇహ రన్తిః స్వాహా॥ ఇదమి హరన్త్యై-ఇదన్న మమ ।
ఓం ఇహ రమస్వ స్వాహా॥ ఇదమి హరమాయ-ఇదన్న మమ ।
ఓం మయి ధృతిః స్వాహా॥ ఇదం మయి ధృత్యై ఇదన్న మమ ।
ఓం మయి స్వధృతిః స్వాహా॥ ఇదం మయి స్వధృత్యై-ఇదన్న మమ ।
ఓం మయి రమః స్వాహా॥ ఇదం మయి రమాయ- ఇదన్న మమ ।
ఓం మయి రమస్వ స్వాహా॥ ఇదం మయి రమాయ-ఇదన్న మమ ।

మం. బ్రా. ౧. ౩. ౧౪.

ఈ మంత్రములనుండి యొక్కొక్కదానితో నొక్కొకటిగ ౮ ఆజ్యాహుతు లొనరించి——

ఓం ఆ నః ప్రజాం జనయతు ప్రజాపతిరాజరసాయ సమనక్త్వర్యమా।
అదుర్మంగలీః పతిలోకమావిశ శన్నో భవ ద్విపదే శం చతుష్పదే*
స్వాహా॥ ఇదం సూర్యాయై సావిత్ర్యై-ఇదన్న మమ ॥౧॥

ఓం అఘోరచక్షురపతిఘ్న్యేధి శివా పశుభ్యః సుమనాః సువర్చాః
వీరసూర్దేవృకామా స్యోనా శన్నో భవ ద్విపదే శం చతుష్పదే
స్వాహా§॥ ఇదం సూర్యాయై సావిత్ర్యై, ఇదన్న మమ ॥౨॥

---

* ఓ వధూ! [అర్యమా] న్యాయకారియైన దయామయుఁడగు (ప్రజాపతిః) పరమాత్ముఁడు, కృపజేసి [ఆజరసాయ] జరావస్థవరకు జీవించియుండుటకు [నః] మాయొక్క (ప్రజామ్) ఉత్తమ ప్రజలను శుభగుణకర్మ స్వభావముల తో [అజానయతు] ఖ్యాతినొందజేయుగాక. (సమనక్తు) దానిఁజేసి, యుత్తమ సుఖమునుఁబొందఁజేయుగాక. ఇఁక నా శుభగుణయుక్తులైన [మంగలీః] స్త్రీలు కుటుంబము వారి కందరి కానందమును (అదుః) యొసంగుదురు గాక. వారిలోనొకదానవగు నీవు ఓవరాననే (పతిలోకమ్) పతియొక్క గృహమున (ఆవిశ) ప్రవేశించిసుఖమునుపొందుము, [నః] మాయొక్క (ద్విపదే) తండ్రి మున్నగు మనుష్యులకు (శమ్) సుఖమొసంగుదానవును [చతుష్పదే] గవాదులకు [శమ్] సుఖముకలుగజేయు దానవును [భవ] కమ్ము.

§ ఈ మంత్రముయొక్క యర్థమును ౨౦౭ వ పుటలో వ్రాయఁబడినట్లెరుగఁ దగును.

ఓం ఇమాం త్వమిన్ద్ర మీఢ్వః సుపుత్రాం సుభగాం కృణు। దశా
స్యాం పుత్రానాధేహి పతిమేకాదశం కృధి‡ స్వాహా॥ ఇదం
సూర్యాయై సావిత్ర్యై, ఇదన్న మమ ॥౩॥

---

‡ ఈశ్వరుఁడు స్త్రీ పురుషులకాజ్ఞాపించున దేమన—ఓ (మీఢ్వః) వీర్యసేచన మొనర్చువాడా [ఇన్ద్ర] పరమైశ్వర్య ముతోఁ గూడిన యీ వధువునకు స్వామివగు (త్వమ్) నీవు [ఇమామ్] ఈ వధువును [సుపుత్రామ్] ఉత్తమ పుత్రయుక్తురా లను [సుభగామ్] మంచిసౌభాగ్యము నొందుదానినుగ [కృణు] చేయుము [అస్యామ్] ఈ వధువునందు (దశ) పదిమంది[పుత్రాన్] పుత్రులను(ఆ ధేహి)ఉత్పన్నముచేయుము,అధికముగ నుత్పన్నము చేయకుము. ఇఁక నో స్త్రీ! నీవును అధికముగా కోరిక నుంచకుము కాని పదిమంది పుత్రులను(ఏకాదశమ్)పదునొకండవ(పతిమ్)పతినిఁ బొంది[కృధి] సంతోషించుము. లోభముచేత నింతకంటె నెక్కువ సంతానమును కలుగఁజేయఁ గోరితి రేని, మీకు దుష్టసంతాన మును అల్పాయువును నిర్బుద్ధియు గల సంతానము కలుగును మీరు నుఅల్పాయువు గలవారు ను రోగగ్రస్తులు నై పోదురు. కాన నధిక సంతానమును కలుగఁజేయఁరాదు. (తథా పతిమేకా దశం, కృధి) ఈ పదమునకు నియోగమందుమరొక యర్థము గును, అనగా—ఎట్లు పురుషునకు వివాహిత స్త్రీ యందు పదిమంది పుత్రులఁ గను టకుఁ బరమేశ్వరు డాజ్ఞ యొసంగి యున్నాడో యటులే స్త్రీకి నాజ్ఞకలదు, ఏమన పదిమంది పుత్రులవరకు వివాహితపతి వలననో, అథవా విధవరాలైనచో నియోగము వలననో, కలిగించుకొనదగును, గలుగ జేయఁదగును.

ఓం సమ్రాజ్ఞీ శ్వశురే భవ సమ్రాజ్ఞీ శ్వశ్ర్వాం భవ। ననాన్దరి సమ్రాజ్ఞీ భవ సమ్రాజ్ఞీ అధి దేవృషు* స్వాహా॥ ఇదం సూర్యాయై సావిత్ర్యై-ఇదన్న మమ ౪ ॥॥

ఋ. మం. ౧౦. అ. ౩. సూ. ౮౫. మం. ౪౩_౪౬.

అటులైన యొక స్త్రీ యొకే పురుషునితో నొక పురుషుం డొకే స్త్రీతో నొకసారియే వివాహము చేసుకొనుట కాజ్ఞ కలదు. ఇంక నెట్లు విధవా స్త్రీ నియోగము వలన సంతాన ముత్పన్నము చేసుకొని పుత్రవతియగునో యటులే పురుషుండు కూడ విగత స్త్రీ యైయున్న నియోగము వలన పుత్రవంతుండు కావచ్చును.

* ఓ వరాననే! నీవు (శ్వశురే) నీకు నాతిమామయగు నాతనియందు, ప్రీతి కలిగి యుండి [సమ్రాజ్ఞీ] మంచి ప్రకాశ యుక్తురాలైన రా రాజుయొక్క రాణివలె, పక్షపాతములేకుండ, ప్రకాశమానదానవు [భవ] కమ్ము (శ్వశ్ర్వామ్) నీ యత్త యగు నాతల్లియందును ప్రేమ గలదానవై, ఆమె యాజ్ఞలోనే (సమ్రాజ్ఞీ) మంచిగ భాసిల్లుచు [భవ] మెలగు చుండుము (ననాన్దరి) నీ వదినయగు నాతోఁబుట్టినవారందును [సమ్రాజ్ఞీ] ప్రీతిగలదానవును (దేవృషు) నీ భావమరదులగు నా అన్న దమ్ములయందును (సమ్రాజ్ఞీ) ప్రేమగల దానవును నై తేజరిల్లుచు (అధి, భవ) అధికార యుక్తురాలవు కమ్ము. అనఁగా నందరితో నవిరుద్ధముగను, ప్రేమపూర్వకముగను, వర్తించు చుండుము.

ఈ నాల్గు మంత్రముల నుండి యొక్కొకదానితో నొక్కొకటిగ నాలుగాజ్యాహుతు లొసర్చి ౩౧ వ పుటయందు వ్రాయఁబడినట్లు ౧ స్విష్టకృత హోమాహుతియు ౪ వ్యాహృత్యాహుతులును ౧ ప్రాజాపత్యాహుతియు ననగా నన్ని ౬ ఆజ్యాహుతు లొనరించి—

సమంజన్తు విశ్వే దేవాః సమాపో హృదయాని నౌ। సంమాతరిశ్వా సంధాతా సముదేష్ట్రీ దధాతు నౌ*॥

ఋ. మం. ౧౦. అ. ౭. సూ. ౮౫. మం. ౪౭.

ఈమంత్రమును బఠించి యిరువురు దధిప్రాశనము చేయఁ దగును. పిదప—

అహం భో అభివాదయామి§॥

---

* ఈ మంత్రార్థమును ౨౦౫ వ పుటలోఁ వ్రాయఁబడి నట్లెఱుగఁ దగును.

§ దీనికంటె నుత్తమమైనది "నమస్తే" అను నీ వేదోక్తమైన వాక్యమభివాదనార్థము కలదు. ప్రతి నిత్యము స్త్రీ పురుషులు, పితా పుత్రులు అథవా గురుశిష్యులు మున్నగువారు ప్రాతఃసాయంకాలము లందును, నూతన సమాగమమునందును, సంధించు కాలము లందెల్లప్పుడును, ఈ వాక్యముతోడనే పరస్పర వందనము లాచరించఁ దగును.

ఈ వాక్యము నుచ్చరించి వధూవరు లిరువురు, వరుని తల్లిదండ్రులు మున్నగు వృద్ధులకు ప్రీతిపూర్వకముగ నమస్కారము చేయఁదగును. పిదప సుభూషితులై శుభాసనములపై కూర్చుండి ౩౫వ పుటయందు వ్రాయఁబడినట్లు వామదేవ్య గానము చేసి, యప్పుడే ౨-౬ పుటలందు వ్రాయఁబడినట్లు, ఈశ్వరోపాసనము సలుపఁదగును. ఆసమయమున కార్యార్థము విచ్చేసిన స్త్రీ పురుషు లందరు ధ్యానావస్థితులై, పరమేశ్వరుని ధ్యానించఁ దగును. అట్లే వధూవరులు తండ్రికిని, ఆచార్యునకును, పురోహితాదులకును చెప్పవలసిన దేమన—

ఓం స్వస్తి భవన్తో బ్రువన్తు॥
ఆశ్వలాయ. గృ. అ. ౧. కం. ౯. సూ ౧౫.

తాము స్వస్తివాచనము సలుపుడు. తదనంతరము విద్వాంసులైరేని, పితా, ఆచార్య, పురోహితులు కాని, వారి యభావమందు వధూవరులు వేదవిత్ విద్వాంసులైరేని, వారే యిరువురు కాని ౬-౧౦వ పుటలందు వ్రాయఁబడినట్లు స్వస్తి వాచన పాఠము కడుప్రేమతోఁ జేయఁదగును. పాఠమైనట్లు కార్యార్థము విచ్చేసిన స్త్రీ పురుషు లందరు—

"ఓం స్వస్తి ఓం స్వస్తి ఓం స్వస్తి"

అను నీవాక్యము నుచ్చరించఁ దగును. అనంతరము కార్యకర్తయగు తండ్రి, చిన్నాయన, సహోదరుఁడు మున్నగు వారలు పురుషులను, అట్లే తల్లి, చిన్నమ్మ, చెల్లెలు మున్నగు వారలు స్త్రీలను, తగురీతిని సత్కరించి సాగనంప వలయును.

ఇఁక నేదోయొక విశేష కారణముఁజేసి, శ్వశురగృహమున, గర్భాధానసంస్కారము కానేరకపోయినచో, వధూవరులు క్షారాహార రహితులును విషయతృష్ణారహిత వ్రతస్థులునై 3౭-౫వ పుటలందు వ్రాయఁబడినట్లు, వివాహమునకు నాల్గవ దినమున గర్భాధాన సంస్కారము గావించఁ దగును. అథవా యా దినము ఋతుకాలము కాక యుండిన,మరొకదినము గర్భస్థాపనఁ జేయవచ్చును. ఇఁక వరుఁడు మరొక దేశము నుండి వివాహార్థ మేతెంచియున్న, వరుడెచ్చోట వివాహము కొఱకు బస యేర్పరచుకొని యుండెనో, యాస్థానమందే గర్భాధాన మొనర్పఁ దగును. మరల తనయింటికి వచ్చి భర్త, అత్త, మామ, వదినె, మరది, మరదిభార్య, బావ, ఏరాలు మున్నగు కుటుంబమువారలు వధువును పూజించఁ దగు ననగా సత్కరించఁ దగును. సదా ప్రీతిపూర్వకముగా నొండొరులు వర్తించఁ దగును. ఇఁక వధువును మంచి మాటలతోడను, వస్త్రాభూషణాదులతోడను, సదా ప్రసన్న పరచుచు సంతోషింపఁ జేయఁ దగును. అట్లే వధువు యందరిని ప్రసన్నింపఁ జేయుఁ దగును. వరుఁడా వధువుతోడ పత్నీవ్రతాది సద్ధర్మాచరణ యుక్తముగ వర్తించః దగును. అట్లే పత్నియు పతితోడ పతివ్రతాది సద్ధర్మాచరణయుక్తముగ మెలుగుచు సదా పతి యాజ్ఞయందు తత్పరురాలై, ఉత్సాహము కలిగి యుండఁ దగును. ఇఁకవరుడు కూడ స్త్రీయొక్క సేవయందును, సంతోషమందును, తత్పరుఁడై యుండఁ దగును.

ఇతి వివాహసంస్కారవిధిః సమాప్తః.

అథ గృహాశ్రమసంస్కారవిధిం వక్ష్యామః

ఐహికాముష్మిక సుఖప్రాప్తికొఱకు, వివాహము చేసి కొని తమ శక్తికొలది పరోపకార మొనర్చుటయు, నియత కాలమున విధ్యుక్తముగ నీశ్వరోపాసనమును, గృహకృత్యము లను గావించుటయు, సత్యధర్మమందే తమతను-మన-ధనము లను వినియోగించుటయు అట్లే ధర్మానుసారముగ సంతాన ముత్పన్నము చేయుటయు ననునది గృహాశ్రమ సంస్కార మనఁ బడుచున్నది.

అత్రప్రమాణాని—సోమో వధూయురభవదశ్వినాస్తాముభా వరా।
సూర్యాం యత్పత్యే శంసన్తీం మనసా సవితా దదాత్ ॥౧॥

ఇహైవ స్తం మా వి యౌష్టం విశ్వమాయుర్వ్యశ్నుతమ్। క్రీడన్తౌ
పుత్రైర్నప్తృభిర్మోదమానౌ స్వేగృహే ॥౨॥

ఋ. మం. ౧౦. అ. ౩. సూ. ౮౫. మం. ౯-౪౨.

అర్థము:—(సోమః) సుకుమార శుభగుణయుక్తుఁడగు (వధూయుః) వధువును కామించు పతి, అట్లే పతిని కామించు వధువు (అశ్వినా) ఇరువురు బ్రహ్మచర్యపూర్వకముగ విద్యను (అభవత్) పొంది (ఉభా) ఇద్దరు (వరా) శ్రేష్ఠమైనట్టి సమాన గుణకర్మ స్వభావములు కలవారు (ఆస్తామ్) అగుదురు గాక. (యత్) (సూర్యామ్) సూర్యకిరణములవంటి సౌందర్య గుణ

యుక్తుఁడైన (పత్యే) పతికొఱకు (మనసా) మనస్సుతో (శంసన్తీమ్) గుణకీర్తనముల జేయునట్టి వధువునకు పురుషుని, అట్టి గుణములుగల పురుషునకు స్త్రీని (సవితా) సకల జగదుత్పాదకుఁడగు పరమాత్ముఁడు (దదాత్) ఒసంగుచున్నాఁడు. అనగా దుర్లభమైన గుణకర్మస్వభావములుకల స్త్రీ పురుషు లిరువురు గొప్ప యదృష్టము వలననే జత గూడుచున్నా రనుట ॥౧॥ ఓ స్త్రీ పురుషులారా! పరమేశ్వరుఁడ నగు నేనాజ్ఞాపించున దేమన, మొదట వివాహమందు మీ విషయమున విధింపఁబడిన ప్రతిజ్ఞను మీ రిరువురు స్వీకరించి యున్నారుకదా, (ఇహైవ)అందే (స్తమ్) తత్పరులై యుండుడు (మా, వియౌష్టమ్) ఆ ప్రతిజ్ఞనుండి వియుక్తులు కాకుఁడు (విశ్వమాయుర్వ్యశ్నుతమ్) ఋతుగాములై, వీర్యము నెక్కువగా పాడుచేయక, నూరేండ్లకు దక్కువకానట్టి పూర్ణాయువును పొందుడు. అట్లే పూర్వోక్త ధర్మప్రకారముగ (పుత్రైః) పుత్రుల తోడను (నప్తృభిః) మనుమండ్ల తోడను (క్రీడంతౌ) క్రీడించుచు (స్వస్తకౌ) ఉత్తమ గృహస్థులును (మోదమానౌ) ఆనందితులునై, గృహాశ్రమమున ప్రీతిపూర్వకముగ వసించుడు ॥౨॥

సుమంగలీ ప్రతరణీ గృహాణాం సుశేవా పత్యే శ్వశురాయ శంభూః।
స్యోనా శ్వశ్ర్వై ప్ర గృహాన్ విశేమాన్ ॥౩॥

స్యోనా భవ శ్వశురేభ్యః స్యోనా పత్యే గృహేభ్యః। స్యోనాస్యై
సర్వస్యై విశే స్యోనా పుష్టాయైషాం భవ ॥౪॥

యా దుర్హార్దో యువతయో యాశ్చేహ జరతీరపి। వర్చోఽన్వస్యై
సం దత్తాథాస్తం విపరేతన ॥౫॥

ఆరోహ తల్పం సుమనస్యమానేహ ప్రజాం జనయ పత్యే అస్మై ।
ఇన్ద్రాణీవ సుబుధా బుధ్యమానా జ్యోతిరగ్రా ఉషసః ప్రతి జాగరాసి ॥౬॥
అ. కాం. ౧౪. అ. ౨. సూ. ౨. మం. ౨౬. ౨౭. ౨౯. ౩౧.

అర్థము—ఓ వరాననే! నీవు (సుమంగలీ) మంచి మంగళాచరణ మొనర్చు దానవును (ప్రతరణీ) దోషశోకాదుల నుండి వేరై యుండుదానవును (గృహాణామ్) గృహకార్యములందు చతురురాలవును తత్పరురాలవునునై (సుశేవా) మంచిసుఖముతో గూడిన దానవగుచు (పత్యే) పతిని (శ్వశురాయ) మామను (శ్వశ్రై) అత్తను (శంభూః) సుఖము కలుగజేయు దానవును (స్యోనా) స్వయముగ ప్రసన్నురాలవునై (ఇమాన్) ఈ (గృహాన్) గృహములందు సుఖపూర్వకముగ (ప్రవిశ) ప్రవేశించుము ॥౭॥ ఓ వధూ! నీవు (శ్వశురేభ్యః) మామ మున్నగు వారలకును (స్యోనా) సుఖ మొసంగు దానవును (పత్యై) పతికిని (స్యోనా) సుఖ మొసంగు దానవును (గృహేభ్యః) గృహమున నుండు సంబంధులకును (స్యోనా) సుఖ మొసంగు దానవును (భవ) కమ్ము (అస్యై) ఈ (సర్వస్యై) సకల (విశే) ప్రజలకు (స్యోనా) సుఖ మొసంగుదానవును (ఏషామ్) వీరి (పుష్టాయ) పోషణార్థము తత్పరురాలవును (భవ) కమ్ము ॥౮॥ (యాః) ఎవరు (దుర్హార్దః) దుష్ట హృదయము గలవారలనగా దుష్టాత్ములైన (యువతయః) పడుచు స్త్రీలు కలరో (చ) మరియు (యాః) ఎవరు (ఇహ) ఈ స్థానమందు (జరతీః) వృద్ధురాండ్రైన దుష్ట స్త్రీలు కలరో వారలు (అపి) కూడ (అస్యై) ఈ వధువునకు (ను) శీఘ్రముగ (వర్చః) తేజస్సును (సం, దత్త) ఒసంగుదురుగాక (అథ) దీని

కనంతరము (అస్మత్) తమతమ గృహములకు (విపరేతన) చనుదెంతురుగాక మరల ఈమె దగ్గఱ కెప్పుడును రాకుందురు. గాక ॥౫॥ ఓ వరాననే! నీవు (సుమనస్యమానా) ప్రసన్నచిత్తురాలవై (తల్పమ్)[పర్యంకము] మంచముపై (ఆరోహ) యెక్కి శయనించుము. ఇంక (ఇహ) ఈ గృహాశ్రమమున స్థిరముగ నుండి(అస్మై) ఈ (పత్యే)పతికొఱకు[ప్రజాం,జనయ]జనుల నుత్పన్నము చేయుము. (సుబుధా) మంచి జ్ఞానివి (బుధ్యమానా) ఉత్తమ శిక్షను గ్రహించిన దానవు (ఇన్ద్రాణీవ) సూర్యకాంతితో తుల్యమైన దానవగు నీవు (ఉషసః) ఉషః కాలమందలి (అగ్రే) మొదటి (జ్యోతిః) జ్యోతివలె (ప్రతి జాగరాసి)ప్రత్యక్షముగా సమస్త కార్యము లందు మేల్కొని యుండుము ॥౬॥

దేవా అగ్రే న్యపద్యన్త పత్నీః సమస్పృశన్త తన్వస్తనూభిః । సూర్యేవ నారి విశ్వరూపా మహిత్వా ప్రజావతీ పత్యా సం భవేహ ॥౭॥

సం పితరావృత్వియే సృజేథాం మాతా పితా చ రేతసో భవాథః । మర్య ఇవ యోషామధిరోహయైనాం ప్రజాం కృణ్వాథా మిహ పుష్యతం రయిమ్ ॥౮॥

తాం పూషం ఛివత మామేరయస్వ యస్యాం బీజం మనుష్యా వపన్తి । యా న ఊరూ ఉశతీ విశ్రయాతి యస్యాముశన్తః ప్రహరేమ శేపః అ॰ కాం॰ ౧౪, అ॰ ౨॰ సూ॰ ౨ మం॰ ౩౨॰ ౩౭॰ ౩౮॰ ॥౯॥

అర్థము—ఓ సౌభాగ్యప్రదా! (నారి) నీవు యెట్లు (ఇహ) ఈ గృహస్థాశ్రమమున (అగ్రే) పూర్వము (దేవాః) విద్వాం

నులు (పత్నీః) ఉత్తమ స్త్రీలనెట్లు (సశ్చపదశ్చన్త) పొందుచున్నా రో మరి (తనూభిః) శరీరములతో (తన్వః) శరీరములను (సమ స్పృశన్త) స్పృశించు చున్నారో, యటులే (విశ్వరూపా) వివిధ ములగు సుందర రూపములను ధరించు దానవై (మహిత్వా) సత్కారమునుబొంది (సూర్యేవ) సూర్యునివలె (పత్యా) తన పతితోఁగూడి (ప్రజావతీ) ప్రజలను బొందుదానవు (సంభవ) బాగుగా గమ్ము ॥౭॥ ఓ స్త్రీపురుషులారా! (పితరా) బాలకుల జనకులగు మీరు (ఋత్వియే) ఋతు కాలమందు సంతానమును (సంసృజేథామ్) సుప్రకారముగ నుత్పన్నము చేయుడు (మాతా) జననియు (చ) మరియు (పితా) జనకుడును యిరువురు (రేతసః) వీర్యసేచనము జేసి గర్భాధాన మొనర్చువారలు (భవాథః) కండు. ఓ పురుషుడా! (ఏనామ్) ఈ (యోషామ్) నీ స్త్రీని (మర్య, ఇవ) పొందబోవు పతితో సమానముగ (అధి, రోహయ) సంతానముతో వర్ధిల్ల జేయుము. ఇంక నిరువురు (ఇహ) ఈ గృహాశ్రమ మందు కలసి (ప్రజామ్) ప్రజలను (కృణ్వాథామ్) ఉత్పన్నము చేయుఁడు. (పుష్యతమ్) పాలించుడు, పోషించుడు, అట్లే పురుషార్థముచే (రయిమ్) ధనమును బొందుడు ॥౮॥ ఓ (పూషన్) వర్ధిల్లఁజేయు పురుషుడా! (యస్యామ్) దేనియందు (మనుష్యాః) మనుష్యులు (బీజమ్) వీర్యమును (వపన్తి) స్థాపించు చున్నారో (యా) ఎవతి (నః) మమ్ము (ఉశతీ) కామించుచు (ఊరూ) తొడలను అందముతో (విశ్రయాతి) విశేషముగ నాశ్ర యింపఁ జేయుచున్నదో (యస్యామ్) దేనియందు (ఉశన్తః) సంతానమును గోరుచు మేము (శేపః) ఉపస్థేంద్రియమును (ప్రహరేమ), ప్రహారము చేయుచున్నామో (తామ్) ఆ (శివ

తమా) అతిశయకల్యాణము గలుగజేయు స్త్రీని సంతానోత్పత్తి కొఱకు (ఏరయస్వ) ప్రేమతో ప్రేరేపించుము ||౯||

స్యోనాద్యోనేరధి బుధ్యమానౌ హసాముదౌ మహసా మోదమానౌ।
సుగూ సుపుత్రౌ సుగృహౌ తరాథో జీవావుషసో విభాతీః ||౧౦||

ఇహేమావిన్ద్ర సం నుద చక్రవాకేవ దమ్పతీ। ప్రజయైనౌ స్వస్తకౌ
విశ్వమాయుర్వ్యశ్నుతామ్ ||౧౧||

జయన్తి నావగ్రవః పుత్రియన్తి సుదానవః అరిష్టాసూ సచేవహి
బృహతే వాజసాతయే ||౧౨||

అ. కాం. ౧౪. అ. ౨. సూ. ౨. మం. ౪౩. ౬౪. ౭౨.

అర్థము:-ఓ స్త్రీ పురుషులారా! ఎట్లుషఃకాలసూర్యుడు (విభాతీః) సుప్రకాశయుక్తుడై [ఉషసః] ప్రాతఃకాలమునందుదయించుచున్నాడో యటులే (స్యోనాత్) సుఖముగ (యోనేః) గృహము నందు (అధి, బుధ్యమానౌ) సంతానోత్పత్తి మొదలుగాగల క్రియల భాగుగా నెరుగువారును, సదా (హసాముదౌ) హాస్యానందయుక్తులును, (మహసా) కడుప్రేమతో (మోదమానౌ) అత్యంత ప్రసన్నులునునై [సుగూః] ఉత్తమమైన నడత గలిగి ధర్మయుక్తంబగు వ్యవహారమున భాగుగా వర్తించువారును (సుపుత్రౌ) మంచి పుత్రులు గలవారును (సుగృహౌ) శ్రేష్ఠమైన గృహాది సామగ్రిలతో గూడిన వారునై (జీవౌ) సుప్రకారముగ జీవులను ధరించుచు (తరాథః) గృహాశ్రమ వ్యవహారములం దరించుడు ||౧౦|| ఓ (ఇన్ద్ర) పరమైశ్వర్య యుక్తుడవగు

విద్వాన్ రాజన్! నీవు (ఇహ) ఈ సంసారమున (ఇమౌ) ఈ స్త్రీ పురుషులకు సమయానుకూలముగ వివాహము చేసుకొనుట కాజ్ఞ యొసంగుము. ఇంక ౧౩౪-౧౪౧వ పుటలందు వ్రాయఁబడిన ప్రమాణమునకుఁ బూర్వముకాని, విపరీతముగఁ గాని, యే స్త్రీపురుషులైనను వివాహమాడనేరనట్టి వ్యవస్థను గలుగ జేయుము. అట్లే (సంముద) ప్రసిద్ధముగ నందఱను ప్రేరేపించుము. దానిఁజేసి బ్రహ్మచర్యపూర్వకముగ శిక్షను బొంది (దమ్పతీ) దంపతులు (చక్రవాకేవ) చకోరపక్షులవలె నొండొరులు ప్రేమ బద్ధులై యుందురుగాక. ఇకఁ గర్భాధానసంస్కారోక్తంబగు విధిపూర్వకముగ (ప్రజయా) వర్ధిల్లిన ప్రజలతో (ఏనౌ) ఈ యిరువురు (స్వస్తకౌ) సుఖయుక్తులై (విశ్వమ్) సంపూర్ణముగ ౧౦౦ నూరేండ్ల (ఆయుః) ఆయుస్సును (వ్యశ్నుతామ్) పొందుదురు గాక ||౧౧|| ఓ మనుష్యులారా! ఎట్లు (సుదానవః) విద్యాదుత్తమగుణములఁ దానముచేయునట్టి (అగ్రివః) ఉత్తమ స్త్రీ పురుషులు (జనయన్తి) పుత్రుల నుత్పన్నము చేయుచున్నారో మరి (పుత్రీయన్తి) పుత్రులను గోరుచున్నారో యటులే (నః) మాకును యుత్తమ సంతానము కలుగుగాక. అట్లే (అరిష్టాసు) బలమును ప్రాణములను నశింప జేయని వారమై (బృహతే) గొప్ప (వాజసాతయే) పరోపకారార్థముఁ విజ్ఞాన తథా అన్నాదుల దానమునకుగాను (సచేవహి) సదా కటిబద్ధులమై, యుందుము గాక. దానఁజేసి మా సంతానముకూడ నుత్తమమైన దగు గాత ||౧౨||

ప్ర బుధ్యస్వ సుబుధా బుధ్యమానా దీర్ఘాయుత్వాయ శత శార-
దాయ । గృహాన్ గచ్ఛ గృహపత్నీ యథాసో దీర్ఘంత ఆయుః
సవితా కృణోతు అ. కాం. ౧౪. అ. ౨ సూ. ౨. మం. ౭౫. ॥౧౩॥

సహృదయం సాంమనస్యమవిద్వేషం కృణోమి వః । అన్యోఅన్య-
మభిహర్యత వత్సం జాతమివాఘ్న్యా ॥౧౪॥
అ. కాం. ౩. అ. ౬. సూ. ౩౦. మం. ౧.

అర్థము—ఓ పత్నీ! నీవు (శతశారదాయ) నూరేండ్ల పర్యంతము (దీర్ఘాయుత్వాయ) దీర్ఘకాలము జీవించి యుండుటకు (సుబుధా) ఉత్తమబుద్ధి యుక్తురాలవును (బుధ్యమానా) సజ్ఞానివియునై (గృహాన్) నా గృహములను (గచ్ఛ) పొందుము. (గృహపత్నీ) గృహస్వామినవగునో నా పత్నీ! (యథా) ఎట్లు (తే) నీయొక్క (దీర్ఘామ్) దీర్ఘకాలపర్యన్తమైన (ఆయుః) జీవనము (అసః) కలదో, యటులే (ప్రబుధ్యస్వ) ప్రకృష్టజ్ఞానమును, ఉత్తమ వ్యవహారములను యున్నదై పొందుము. ఈ నాయాశను (సవితా) సకల జగదుత్పాదకుడును, సంపూర్ణైశ్వర్యముల నొసంగు వాడును నగు పరమాత్ముడు (కృణోతు) తనకృపతో సదా సిద్ధింపజేయుగాక. దానివల్ల నీవును నేనును సదా యున్నతి శీలులమై యానందింతుము గాక ॥౧౩॥ ఓ గృహస్థులారా! ఈశ్వరుడనగు నేను మీకెట్లా జ్ఞాపించుచున్నానో యటులే వర్తించుచుండుడు. దానిజేసి మీ కక్షయ సుఖము మరును అనగా (వః) మీయొక్క (సహృదయమ్) హృదయము తమకొఱకెట్లు సుఖమును గోరుచు, దుఃఖమును గోరుట లేదో, యటులే తల్లిదండ్రులగు మీరు సంతానము, స్త్రీపురుషులు,

భృత్యులు, మిత్రులు, పొరుగువారలు మొదలుగాగల నితరు లందరితో సమానహృదయులై యుండుడు. (సాంమనస్యమ్) మనస్సుతో మంచి ప్రసన్నతను (అవిద్వేషమ్) వైరవిరోధాదులు లేనట్టి వ్యవహారమును, మీకొఱకు (కృణోమి) స్థిర పఱచు చున్నాను. మీరు (అఘ్న్యా ఇవ) చంపఁదగని గోవు (వత్సం, జాతమివ) పుట్టినలేగల ప్రతి, వాత్సల్యభావముతో నెట్లు వర్తించు చున్నదో, యటులే (అన్యోఽన్యమ్) ఒకరితో నొకరు (అభి, హర్యత) ప్రేమ పూర్వకమైన కోరికతో వర్తించు చుండుడు॥౧౪॥

అనువ్రతః పితుః పుత్రో మాత్రా భవతు సంమనాః । జాయా పత్యే మధుమతీం వాచం వదతు శాన్తివాన్ ॥౧౫॥

మా భ్రాతా భ్రాతరం ద్విక్షన్మా స్వసారముత స్వసా । సమ్యఞ్చః సవ్రతా భూత్వా వాచం వదత భద్రయా ॥౧౬॥

అ. కాం. ౩. అ. ౬, సూ. ౩౦. మం. ౨-౩

అర్థము—ఓ గృహస్థులారా! ఎట్లు మీ (పుత్రః) పుత్రుడు (మాత్రా) తల్లితోడ (సంమనాః) ప్రీతియుక్తమైన మనస్సుగల వాడును (అనువ్రతః) అనుకూలమైన నాచరణముంతోఁ గూడిన వాడును (పితుః) తండ్రియొక్క విషయమందుఁ గూడ సేవ్రికా రమే ప్రేమఁగల వాఁడును (భవతు) అగునో, యటులే మీరు గూడ పుత్రులతోడ వర్తించు చుండుడు. ఎట్లు (జాయా) పత్ని (పత్యే) పతియొక్క ప్రసన్నతకొఱకు (మధుమతీమ్) మాధు ర్యముతోఁ గూడిన (వాచమ్) వాణిని (వదతు) చెప్పునో యటులే పతికూడ (శాన్తివాన్) శాంతుఁడై తనపత్నితో సదా

మధురభాషణ మొనరించుచుండవలెను ॥౧౨॥ ఓ గృహస్థులారా! మీలో (భ్రాతా) సోదరుడు (భ్రాతరమ్) సోదరునితో (మా, ద్విక్షన్) ద్వేష మొన్నడును జేయరాదు (ఉత) మరియు (స్వసా) సోదరి (స్వసారమ్) సోదరితో ద్వేష మొన్నడును (మా) చేయరాదు. అట్లే సోదరీ సోదరులుకూడ నొకరితో నొకరు ద్వేషము చేయరాదు. కాని (సమ్యంచః) మంచి ప్రేమాదిగుణ యుక్తులును (సవ్రతాః) సమాన గుణకర్మస్వభావములు కలవారలును (భూత్వా) అయ్యి (భద్రయా) మంగళకరమగు రీతితో నొకరితో నొకరు (వాచమ్) సుఖదాయకమైన వాణిని (వదత) చెప్పుచుండుడు ॥౧౩॥

యేన దేవా న వియన్తి నో చ విద్విషతే మిథః । తత్కృణ్మో
బ్రహ్మ వో గృహే సంజ్ఞానం పురుషేభ్యః ॥౧౪॥

అ. కాం. ౩. అ. ౬. సూ. ౩౦. మం. ౪.

అర్థము—ఓ గృహస్థులారా! ఈశ్వరుఁడనైన నేను (యేన) ఎట్టి వ్యవహారముచేత (దేవాః) విద్వాంసులైనవారు (మిథః) పరస్పరము (న, వియన్తి) వేరుభావముకలవారు కారో (చ) మరియు (నో, విద్విషతే) పరస్పరము ద్వేష మొన్నడును చేయరో (తత్) అట్టికర్మనే (వః) మీయొక్క (గృహే) గృహమునందు [కృణ్మః] నిశ్చయించుచున్నాను [పురుషేభ్యః] పురుషులకు [సంజ్ఞానమ్] బాగుగా తెలియఁజేయుచున్నాను. మీరు పరస్పరము ప్రీతితో వర్తించుచు గొప్ప [బ్రహ్మ] ధనైశ్వర్యములఁ బొందుడు ॥౧౪॥

జ్యాయస్వన్తశ్చిత్తినో మా వియౌష్ట సంరాధయన్తః సధురాశ్చరన్తః।
అన్యో అన్యస్మై వల్గు వదన్త ఏత సధ్రీచీనాన్వః సంమనసస్కృ-
ణోమి.   అ. కాం. 3. అ. ౬. సూ. 30. మం. ౫. ||౧౭||

అర్థము—ఓ గృహస్థాది మనుష్యులారా! మీరు (జ్యాయస్వన్తః) ఉత్తమవిద్యాది గుణయుక్తులును [చిత్తినః] విద్వాంసులును, సజ్ఞానులును (సధురాః) ధురంధరులును నై (చరన్తః) విచరించుచు (సంరాధయన్తః) ఒండొరులు కలసి ధన, ధాన్య, రాజ్య, సమృద్ధులనుఁబొందుచు (మా, వియౌష్ట) విరోధులు కాక, భిన్నభావములు కలవారు కాని కాకుఁడు. (అన్యః) ఒకఁడు (అన్యస్మై) మరొకనికొఱకు (వల్గు) సత్యమైన మధురభాషణమును (వదన్తః) నుడువుచు నొకరినొకరు (ఏత) పొందుడు. ఇందువలననే (సధ్రీచీనాన్) సమానమైన లాభాలాభములఁబట్టి యొకరినొకరికి సహాయకులనుగాను (సంమనసః) ఐకమత్యులనుగాను(వః)మిమ్ములను(కృణోమి) చేయుచున్నాను. అనగా నీశ్వరుఁడనైన నేను, మీకాజ్ఞాపించుఁదాని నాలస్య రహితులై యాచరించుడు ||౧౭||

సమానీ ప్రపా సహ వోఽన్నభాగః సమానే యోక్త్రే సహ వో
యునజ్మి। సమ్యఞ్చోఽగ్నిం సపర్యతారా నాభిమివాభితః ||౧౯||

సధ్రీచీనాన్వః సంమనసస్కృణోమ్యేకశ్నుష్టీన్త్సంవననేన సర్వాన్।
దేవా ఇవామృతం రక్షమాణాః సాయంప్రాతః సౌ మనసో వో
అస్తు.   అ. కాం. 3. అను. ౬. సూ. 30. మం. ౬-౭. || ౨౦||